ముహూర్తం

శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: శుద్ధ తదియ తె. 4.04 వరకు, అనంతరం చవితి; నక్షత్రం: పూర్వాభాద్ర ఉ. 12.09 వరకు, అనంతరం ఉత్తరాభాద్ర; అమృతకాలం: లేదు; వర్జ్యం: రా. 9.55 నుండి 11.35 వరకు; దుర్ముహూర్తం: సా. 4.24 నుండి 5.12 వరకు; రాహుకాలం: సా. 4.30 నుండి 6.00 వరకు; యమగండం: మ. 12.00 నుండి 1.30 వరకు;

Estd 1938

ఆంధ్రప్రభ

www prabhanews com

Journalism first!

సంపుటి:56 • సంచిక:308 • ఆదివారం 18 ఫిబ్రవరి 2018 • హైదరాబాద్ * పేజీలు:12+4 • వెల: 6.00 • Published from:Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

టీవీ + సెల్ కోపం..!

పిల్లల్లో పెరుగుతున్న మానసిక రుగ్మత



• ఎలక్ట్రానిక్ ఆటలతో శరీరానికి తగ్గిన శ్రమ • తల్లిదండ్రుల ప్రేమకు చిన్నారులు దూరం • పేద, ధనిక కుటుంబాల్లో అదే సమస్య • హింసాత్మక చర్యలకు పాల్పడే అవకాశం • పిల్లలకు సమయం కేటాయించాలంటున్న వైద్యులు



న్యూఢిల్లీ: మీకు ఎదుగుతున్న అబ్బాయి.. లేదా అమ్మాయి.. ఉన్నారా..? ఏం పని చెప్పినా చిరాకు.. కోపం ప్రదర్శిస్తున్నారా..? చిన్న విషయానికే పెద్ద గొడవ చేస్తున్నారా..? అయితే ఇది వైద్య పరిభాషలో మాత్రం వ్యాధి అని చెప్పుకోవచ్చు. దీనికి ప్రధాన కారణం విచ్చలవిడిగా సెల్‌ఫోన్ వాడకం. తదేకంగా టీవీ చూస్తుండటమే.. ఫలితంగా వారి శరీరంలో అనూహ్యమైన మార్పులు వస్తుంటాయి. భవిష్యత్తులో ఇది ఎలాంటి పరిస్థితికైనా అనగా.. చావడానికి అయినా... చంపడానికైనా దారి తీయొచ్చని వైద్యులు చెబుతున్నారు. సీనియర్ ఫిజిషియన్

➪ 2వ పేజీలో...

• పండుగలా జననేత జన్మదిన వేడుకలు...



హైదరాబాద్: జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి శనివారంనాడు ప్రగతిభవన్‌కు విచ్చేసిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులకు సీఎం కేసీఆర్ అభివాదం

2 లో

పెట్టుబడికి భరోసా ఏది?

రెండుసార్లు ఆర్థికమంత్రి జైట్లీని కలిసినా స్పందన కరవు

కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

71.75 లక్షల మంది

లబ్దిదారులకు రూ.6 వేల కోట్లు

కొనసాగుతున్న కరెన్సీ కొరత

ప్రత్యామ్నాయ మార్గాలపై కసరత్తు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ మొదులకుని అమలు చేయనున్న 'పెట్టుబడి మద్దతు పథకం'పై తెలంగాణ ప్రభుత్వం విస్తృతస్థాయిలో సమాలోచనలు జరుపుతోంది. ఈ పథకానికి అవసరమైన కరెన్సీని సమకూర్చాల్సిందిగా ఇప్పటికే రెండు సార్లు కేంద్ర ఆర్థికమంత్రిని కలిసి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై అధికార యంత్రాంగం దృష్టిపెట్టింది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే ఏ విధంగా ముందడుగు వేయాలన్న అంశంపై మంత్రివర్గ ఉపసంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో కరెన్సీ కొరత తీవ్రంగానే కనిపిస్తోంది. ఇప్పటికే లబ్ధిదారులుగా గుర్తించిన 71.75 లక్షల మంది రైతులకు అవసరమైన రూ.6వేల కోట్లు సమకూర్చడంపై అంతర్మధనం కొనసాగుతోంది. దేశంలోనే ప్రప్రథమంగా సరికొత్త ఆలోచనతో సీఎం కేసీఆర్ తలపెట్టిన పెట్టుబడి పథకం పట్ల అన్ని వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతున్నప్పటికీ అమలు క్రమంలో రకరకాల చిక్కులు ఎదురవుతున్నాయి.

మొన్నటివరకు నిర్దేశిత మొత్తాన్ని రైతులకు ఏ రూపంలో ఇవ్వాలన్న కోణంలో ఆలోచించిన ప్రభుత్వానికి తాజాగా కరెన్సీ కొరతతో కొత్త సమస్య వచ్చిపడింది. అన్ని కోణాల్లో సమాలోచనలు జరిపి చెక్కుల రూపంలోనే పంపిణీ చేయాలని మంత్రివర్గ ఉపసంఘం తుది నిర్ణయం తీసుకుంది. కానీ ఆ చెక్కులను నగదు రూపంలోకి మార్చేందుకు బ్యాంకుల్లో సరిపడేంత కరెన్సీ లేదని ఎస్ఎల్‌బీసీ స్పష్టం చేస్తోంది. ఈ అంశంపై ఉపసంఘం నిర్వహించిన మొదటి సమావేశంలోనే ఆర్థిక శాఖ అధికారుల వాస్తవ నివేదిక మంత్రులను

➪ 10వ పేజీలో...

నిధుల కోసం ఎదురుచూపు!

కేంద్రం తీరుపై సర్వత్రా అనుమానాలు

ప్రతిష్టాత్మక పథకాలను పట్టించుకోరా?

ఆర్థిక సంఘం మెచ్చుకున్నా అంతేనా?

ఆర్థిక సాయం చేయరెందుకు?

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రశంసలు కురిపిస్తున్న కేంద్రం అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేస్తుందా? లేదా అనే విషయమై అనుమానాలు నెలకొన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా చేపడుతున్న బృహత్తర కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం చేయూత నివ్వకపోతే పరిస్థితి ఎలా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ కాకతీయ ,మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులు, రైతులకు పెట్టుబడిగా రూ.4,000 ,మోడల్ స్కూల్స్‌పై కేంద్ర మంత్రులతో

➪ 10వ పేజీలో...

2553 లైన్‌మెన్ ఉద్యోగాలకు నోటిఫికేషన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న 2553 లైన్‌మెన్ ఉద్యోగాల భర్తీకి శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. వీటిలో సర్కిళ్లవారీగా వరంగల్ పరిధిలో 575, కరీంనగర్‌లో 674, ఖమ్మంలో 365, నిజామబాద్‌లో 500, అదిలాబాద్‌లో 439 ఖాళీలు ఉన్నట్టు సంస్థ చైర్మన్ ఏ.గోపాల్ రావు తెలిపారు. మరిన్ని వివరాలను సంస్థ వెబ్‌సైట్‌లో ఉంచినట్టు ఈమేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్టీసీలో 200 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

అనుమతి ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: టిఎస్ఆర్‌టిసిలో 200 మంది కానిస్టేబుళ్ళ భర్తీకి ప్రభుత్వం పాలనా పరిమితి అనుమతిస్తూ ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ పోస్టులను తెలంగాణ రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (టిఎస్ఎల్‌పి ఆర్‌బి) ద్వారా భర్తీ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ప్రకటన పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



స్టీరింగ్ కమిటీ భేటీకి వస్తున్న రాహుల్, సోనియా

మార్చి 16న ఏఐసీసీ ప్లీనరీ

మూడ్రోజుల పాటు సమావేశాలు

రాహుల్ ఎన్నికకు ఆమోదం

యువతకు పెద్దపీట: రాహుల్

11 లో




11

బడాబాబులకు పరమాన్నాలు అన్నదాతకు పస్తులు

• జోరుగా మొండి బకాయిల రద్దు • రైతు రుణమాఫీకి మోకాలడ్డు • ఆర్బీఐ నిర్లక్ష్యపూరిత వైఖరి • కేంద్రానిదీ అదే తీరు • కునారిల్లుతున్న వ్యవసాయ రంగం • రాష్ట్రాల వినతులు బుట్టదాఖలు

ప్రమాద పట్టాలపై రైళ్ల పరుగు!



వ్యవస్థ డొల్ల... భద్రత కల్ల!!

కొత్త ఉద్యోగాలు సృష్టిస్తానన్న కేంద్రం ఖాళీ ఉద్యోగాల్ని కూడా భర్తీ చేయడంలేదు. ఏటా కొత్తగా పదిలక్షల ఉద్యోగాల్ని సృష్టిస్తామంటూ అధికారంలోకి రాకముందు బిజెపి ప్రకటించింది. కానీ గతనాలుగేళ్లుగా కొత్త ఉద్యోగాల సృష్టిమాటెలా ఉన్నా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కూడా ప్రయత్నించడంలేదు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల స్థానే కొత్తవారి నియామకాలక్కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంలేదు. ఆఖరకు అత్యంత కీలకరంగాలైన రక్షణ, రైల్వేల వంటివాటి విషయంలో కూడా ఉదాశీనత పాటిస్తోంది. ఇది దేశ భద్రతకు, ప్రయాణీకుల భద్రతకు ముప్పుగా పరిణమిస్తోంది. వ్యయాన్ని వీలైనంతగా తగ్గించుకోవాలన్న తాపత్రయంలో కీలకరంగాల్లో ఖాళీల కొనసాగింపు దేశ ప్రజల ప్రాణాలు, ఆస్తుల హననానికి దారితీసే ప్రమాదముందన్న భయం సర్వత్రా వ్యక్తమౌతోంది.

• నాలుగేళ్లుగా సుశిక్షిత సిబ్బందే లేరు • ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాలు • ఇందులో 63 వేల పోస్టులు టెక్నికల్‌వి • 26 వేల డ్రైవర్లు, సహాయకులూ లేరు • 40 వేల పోస్టులు ట్రాక్, సిగ్నలింగ్‌కు చెందినవే • తాజాగా రైల్వే మంత్రి రిక్రూట్‌మెంట్ ప్రకటన • అయినా... రెండేళ్ల పట్టే అవకాశం • అప్పటి వరకూ జనం ప్రాణాలు దైవాదీనమే!


వివరాలు 3లో...




వరంగల్ జిల్లా, వేలేరు మండలం కుమ్మరిగూడెంలో దేవాదుల పైప్‌లైన్ లీకేజీ శనివారం ఉదయం చోటుచేసుకున్నది. ధర్మసాగర్ నుంచి టపాన్‌పల్లివైపు దేవాదుల పైప్‌లైన్‌లో రెండు చోట్ల లీకేజీ అయ్యి 20మీటర్ల మేర నీరు ఎగిసిపడుతోంది. నీరంతా కాలువలా పారుతూ పంటపొలాలను ముంచెత్తింది. ఈ విషయాన్ని రైతులు నీటిపారుదల శాఖ అధికారులకు తెలియజేశారు. లీకేజీ అరికట్టడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినట్టు సమాచారం.

- ప్రభన్యూస్, వేలేరు

ఔరా...!



భూమితో అంతరిక్ష కారు ఢీ!



దాదాపు రెండు వారాల క్రితం ఫాల్కాన్ హెవీ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి చేరుకున్న టెస్లా రోడ్‌స్టర్ కారు భూమిని ఢీకొనేందుకు ఆరు శాతం అవకాశాలు ఉన్నాయని ప్లానెటరీసైన్సెస్ సెంటర్ డైరెక్టర్ హన్నో రీన్, సహ పరిశోధకులు డాన్ టమయో తెలిపారు. ఈ మేరకు వారు తమ పరిశోధనా పత్రాన్ని ఎఆర్ఎక్స్ఐవి డాట్ ఓఆ ర్‌జి వెబ్‌సైట్ ద్వారా విడుదల చేశారు. అరిజోనాలో టెనగ్రా అబ్జర్వేటరీకి చెందిన వర్చువల్ టెలిస్కోప్ ప్రాజెక్టు కారు కదలి కలను గమనిస్తున్నది. ప్రస్తుతం అంగారక గ్రహం కక్ష్యకు ఆవల కారు పరిభ్ర మిస్తున్నది. అది అంతరిక్షంలో అలా కోట్లాది సంవత్సరాలు పరిభ్రమించిన తర్వాత భూమి లేదా శుక్ర గ్రహాన్ని ఢీకొని

చెక్, కెనడా పరిశోధకుల వెల్లడి

అంతరించిపోనుంది. పరిశోధనా పత్రం ప్రకారం అంతరిక్ష కారు ప్రప్రథమంగా 2091లో భూగ్రహానికి అత్యంత సమీపంగా వస్తుంది. అలా పరిభ్రమిస్తున్న క్రమంలో అది సౌర మండలంలో ఇతర గ్రహాలకు చేరువ అవుతుంది. అలా కోట్లాది సంవత్సరాలు పరిభ్రమించిన తర్వాత అంతరిక్ష కారు భూగ్రహాన్ని ఢీకొనే అవకాశాలు 6 శాతం ఉండగా, శుక్ర గ్రహాన్ని ఢీకొనే అవ కాశం 2.5 శాతంగా ఉంది.

అయితే అలా జరగడానికి కోట్లాది సంవత్సరాలు పడుతుంది కాబట్టి భయాం దోళనలకు గురికావాల్సిన అవసరం లేదని హన్నో రీన్ భరోసా ఇస్తున్నారు. భూమికి సమీపంగా పరిభ్రమిస్తున్న ప్రతిసారి అంతరిక్ష కారు గురుత్వాకర్షణ శక్తి ప్రభావానికి లోనవుతుందని డాన్ టమయో తెలిపారు. స్టాక్ మార్కెట్లో ఉత్థాన పతనాల తరహాలో ఇతర గ్రహాల ప్రభావానికి అది సౌర మండలంలో తిరుగాడుతూ ఉంటుంది అని చెప్పారు. ఒకవేళ అంతరిక్ష కారు భూగ్రహాన్ని ఢీకొనేటప్పుడు మనం జీవించి ఉన్న పక్షంలో ఆ సంఘటన ఒక లిప్తపాటు మెరుపును తలపిస్తుంది. భూమిని చేరుకునేసరికి కారులో అత్యధిక భాగం తగలబడిపోతుంది కాబట్టి ఆందోళన చెందాల్సిన పనిలేదని పరిశోధకులు చెబుతున్నారు.

పండుగలా జననేత జన్మదిన వేడుకలు



- రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు
- రక్తదాన శిబిరాలు..అన్నదాన కార్యక్రమాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆంధ్రాలోనూ..అదిరిపోయేలా వేడుకలు
- సూదిరంధ్రంలో కేసీఆర్ బంగారు విగ్రహం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా సంబురంగా జరిగాయి. ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌కు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జననేత వర్ధిల్లాలి అంటూ దీవించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో శనివారం అంబరాన్ని తాకేలా జరిగిన సంబురాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కెసిఆర్ అభిమానులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా నిర్వహించిన వేడుకలతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఐటీ మంత్రి కెటిఆర్, ఎంపీ కవిత ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలపడంతో పాటు స్వయంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. రాష్ట్రమంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వరరావు, పోచారం శ్రీనివాసరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్, లక్ష్మారెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. జలవిహార్‌లో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా వేడుకలు జరగ్గా, పేదలకు కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్‌చైర్లు పంపిణీచేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శులు సంతోష్‌కుమార్, పల్లా రాజేశ్వరరెడ్డిలు ఇందులో పాల్గొన్నారు. రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ స్టేడియంలో జిహెచ్ఎంసి మేయర్ బొంతు రామ్మో హన్ ఆధ్వర్యంలో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించగా, మంత్రులు నాయిని నర్సిం హారెడ్డి, మహేం దర్‌రెడ్డి పాల్గొన్నారు. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో జరిగిన వేడుకల్లో ఎంపీ కల్వకుంట్ల కవిత పాల్గొని కేక్ కట్ చేశారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో కూడా ఘనంగా వేడుకలు జరగ్గా, కార్యక్రమాల్లో ఎమ్మెల్సీలు కర్నెప్రభాకర్, శ్రీనివా సరెడ్డి, గెల్లు శ్రీనివాసయాదవ్, మహిళానేతలు మూల విజ యారెడ్డి, సుశీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల అన్నదాన కార్యక్ర మా లు, రక్తదాన శిబి రా లు జరిగాయి. చిత్రపురి కాలనీలో నిర్వహిం చిన వేడుకల్లో మంత్రి హరీష్ అతిధిగా పాల్గొని సిఎం జన్మ దిన కేక్ కట్‌చేశారు.

సూదిరంధ్రంలో ఇమిడేలా కెసిఆర్ విగ్రహం

ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని సూక్ష్మకళాకారుడు ముంజంపల్లి విద్యాధర్ సూదిరంధ్రంలో ఇమిడే బంగారువిగ్రహాన్ని తయారు చేశారు. నగరంలోని హస్తినాపురంకు చెందిన విద్యాధర్ 14మిల్లీ గ్రాముల బంగారంలో వారంరోజులు శ్రమించి సూదిరంధ్రంలో ఇమిడే కెసిఆర్ బంగారు విగ్రహాన్ని రూపొందించడం విశేషం. విద్యాధర్ గతంలో తలవెంట్రుకపై జై కెసిఆర్.. జై తెలంగాణ అని రాసి సిఎం కెసిఆర్‌కు బహు కరించి ఆయన ప్రశంసలు అందుకున్నారు.



పేదల ముఖాల్లో చిరునవ్వే ఆశయం: ఎంపీ కల్వకుంట్ల కవిత

పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశయమని నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు.శనివారం సీఎం జన్మనదినాన్ని పురస్కరించుకొని మంత్రి తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ఆయుష్షు హోమం, ప్రత్యేక పూజలతో దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపి కవితలు పాల్గొన్నారు. ఈ హోమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బన్సీలాల్‌పేట డివిజన్‌లోని చాచా నెహ్రూనగర్‌లో 20.64 కోట్ల ఖర్చుతో చేపట్టనున్న 265 డబుల్ బెడ్ రూం ఇండ్లకు భూమిపూజ చేశారు.

ఆంధ్రాలోనూ..

ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు పొరుగురాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోనూ ఘనంగా జరిగాయి. గుంటూరుజిల్లా తెనాలిలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమాని ఖదీర్ భారీఫ్లెక్సీలు ఏర్పాటుచేయడంతో పాటు అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. పేద మహిళలకు చీరెలు పంపిణీచేశారు. తెలంగాణ సిఎం కెసిఆర్ తమ దృష్టిలో గొప్పహీరో అన్నారు.



వీరాధివీరుడు అతడు : కేటీఆర్ ట్వీట్

వీరాధివీరుడు అతడు: కెటిఆర్ ట్వీట్



వీరాధివీరుడు అతడు.. విజయానికి బావుట అతడు. ఆవేశపు విల్లంబతడు.. ఆలోచన శిఖరం బతడు. తలవంచని యోధుడు.. అభ యానికి బాసట అతడు. జనహితమే అభిమతమై సాగుతున్న గౌతముడు.. అంటూ తెలంగాణ మంత్రి ఐటీ కెటిఆర్ తన తండ్రి కెసిఆర్ గురించి గొప్పగా చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సంద ర్భంగా ఆయన వినూత్నంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్నా.. ఆయురారోగ్యంతో ఎల్లప్పు డూ సంతో షంగా ఉండాలని కోరుకుంటున్నా.. అంటూ పైలైన్లను పోస్ట్ చేశారు. తర్వాత దీనిపై బందూక్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో రూపొం దించిన వీడియోపాటను రీట్వీట్ చేశారు.



హ్యాపీ బర్త్‌డే డియర్ నాన్నా... నీ కూతురుగా పుట్టడం నా అదృష్టం



ట్వీట్‌చేసిన కల్వకుంట్ల కవిత

ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర రావుకు ఆయన గారాలపట్టి కల్వకుంట్ల కవిత ట్విట్టర్‌లో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. హ్యాపీ బర్త్ డే డియర్ ఫాదర్...అంటూ ట్విట్టర్‌లో శనివారం ట్వీట్ చేశారు. అంతేగాక ప్రౌడ్ టు బి యువర్ ఫాలోయర్..మీ అనుచరురాలిగా ఉండడం గర్వకారణం... అండ్ బ్లెస్డ్ టు బి యూవర్ డాటర్...మీ కూతురుగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నాను.... అంటూ కన్న తండ్రిపై తనకున్న ప్రేమను చాటారు. కవిత చేసిన ట్వీట్‌కు వందల సంఖ్యలో టీఆర్ఎస్ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు లైక్‌లు కొట్టారు.

విగ్నేష్ కోరిక తీర్చిన కేసీఆర్

- పుట్టిన రోజు సందర్భంగా ప్రగతిభవన్‌కు పిలిపించి కరచాలనం



ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చిన్నారి విఘ్నేష్‌తో

హైదరాబాద్, ఆంధ్రప్రభ : అనారోగ్యంతో బాధ పడుతూ ప్రభుత్వ సాయాన్ని అర్థించిన 11 ఏళ్ళ విగ్నేష్‌కు ముఖ్యమంత్రి అండగా నిలిచారు. తన జన్మదినం సందర్భంగా శనివారం వరంగల్ నుంచి ఆ బాలుడిని పిలిపించుకుని వైద్య సహాయం చేసేందుకు హామీ ఇచ్చారు. విగ్నేష్ కోరిక మేరకు ముఖ్యమంత్రి షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆనందింపజేశారు. బాలుడి యోగక్షేమాలను స్వ యంగా అడిగి తెలుసుకున్నారు. విగ్నేష్ వైద్యానికి అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.



సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న హస్తకళల సంస్థ చైర్మన్ బొల్లం సంపత్‌కుమార్ గుప్త



కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న తెరాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీన్యూస్ ఎండీ సంతోష్ కుమార్, ఎంపీ కవిత దంపతులు



కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి.

కేసీఆర్‌కు ప్రముఖుల శుభాకాంక్షల వెల్లువ



శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ శనివారం ఉదయం స్వయంగా కేసీఆర్‌కు ఫోన్‌చేసి జన్మదిన శుభాభినందనలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో నిండు జీవితం గడపాలని ఆకాంక్షించారు. అలాగే ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రకాశ్ నడ్డా, రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్, మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్ విద్యాసాగరరావు, బీహార్ గవర్నర్ సత్యపాల్ మాలిక్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చత్తీస్‌గఢ్ సీఎం రమణ్ సింగ్ తదితరులు ఫోన్ ద్వారా కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అసెంబ్లీ ప్రతిపక్ష నేత కె.జానారెడ్డి, ఎంపీ జ్యోతిరాదిత్య సింధియా కూడా సీఎంకు ఫోన్‌చేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఉదయం నుంచే ప్రగతి భవన్ వద్ద సందర్శకుల తాకిడి కనిపించింది. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులతో పాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు స్వయంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉదయం ప్రగతి భవన్ ఆవరణలోని అమ్మవారి ఆలయంలో తన జన్మదినాన్ని పురస్కరించుకుని సీఎం కేసీఆర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రాన్ని సుభిక్షంగా ముందుకు నడిపించేందుకు దీవించాలని ప్రార్థించారు. అనంతరం తనను కలిసేందుకు వచ్చిన విఐపీలు, సందర్శకులతో భేటీ అయ్యారు.

ఇప్పుడు విద్యుత్ మిగులు రాష్ట్రం

త్వరలోనే ఇంటింటికీ తాగునీటి రాష్ట్రం

- ముందుచూపున్న నాయకత్వం మాది
- ప్రజల ప్రాథమిక అవసరాలకే పెద్ద పీట
- మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సదస్సులో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వినూత్న విధానాలు, ముందు చూపు ఉన్న నాయకత్వం ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని ఐటిశాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. తెలంగాణను స్టార్టప్ రాష్ట్రంగా పేర్కొంటామని, అదే తీరుగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అత్యుత్తమ పరిపాలనా ప్రమాణాలు, వినూత్నమైన విధానాలతో ముందుకు తీసుకువెళుతున్నామని మంత్రి చెప్పారు. మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ప్రజల ప్రాథమిక అంశాలైన విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు విద్యుత్ కొరత నుంచి మిగులు రాష్ట్రంగా మారామని, త్వరలోనే ప్రతిఇంటికి తాగునీరు అందించే రాష్ట్రంగా మారనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే ఫైబర్‌గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందిస్తామని, దీంతో విద్య, వైద్యం, గవర్నెన్స్ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు తెలంగాణ రాష్ట్రం వేదిక కానుందన్నారు. అత్యుత్తమ విధానాలను ఆదర్శంగా తీసుకుని పారిశ్రామిక విధానాన్ని రూపొందించామని, వ్యక్తుల కేంద్రీకృత పాలసీల స్థానంలో వ్యవస్థీకృత ఆధారిత టిఎస్-ఐపాస్ పాలసీ రూపొందించామని ఆయన చెప్పారు. తమ ఆలోచనలు ఫలించి ఇప్పటిదాకా దాదాపు 6వేలకుపైగా టిఎస్-ఐపాస్ ద్వారా అనుమతించామని, ఇందులో సగానికిపైగా కంపెనీలు తమ కార్యకలాపాలు ప్రారంభించాయని కేటీఆర్ చెప్పారు.

ముఖ్యంగా దేశానికి ఉన్న యువశక్తితో రానున్న రోజుల్లో దేశం మరింత ముందుకు వెళుతుందని, యువత ఆశలు, ఆకాంక్షలకు ప్రభుత్వాలు చేయూత ఇస్తే ప్రపంచాన్ని జయించే శక్తి ఉందని ఆయన అన్నారు. యువశక్తి ఆలోచనకు ఊతమిచ్చేందుకే తమ ప్రభుత్వం టి-హబ్, టి-వర్క్స్ కార్యక్రమాలు ప్రారంభించిందని చెప్పారు. మరింత వేగంగా అభివృద్ధి జరగాలంటే ప్రైవేట్ సంస్థల్లాగా ప్రభుత్వాలు ఆలోచించి తమ పనితీరు మెరుగుపరచుకోవాలని కేటీఆర్ సూచించారు. ప్రైవేట్ సంస్థలు కూడా ప్రభుత్వాల మాదిరి ఆలోచించి సమాజ హితం కోసం పనిచేయాలని ఆయన కోరారు. దేశాభివృద్ధి దిశగా నేర్చుకునే అనుభవాలకు తెలంగాణ సాధించిన విజయాలు స్ఫూర్తినిస్తాయన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, అనేక రాష్ట్రాలు తెలంగాణ ప్రభుత్వ విధానాలు, పథకాలపట్ల ఆసక్తి చూపిస్తున్నాయని కేటీఆర్ చెప్పారు.





సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జలవిహార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్‌చేసిన అనంతరం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎంపీ కల్వకుంట్ల కవిత. కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాస్‌యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

(మొదటిపేజీ తరువాయి)

టీవీ + సెల్ కోపం

డాక్టర్ ఎస్‌కే కల్రా తెలిపిన వివరాల ప్రకారం.. సెల్‌ఫోన్ పట్టుకుని నిర్విరామంగా గేమ్స్ ఆడటమే వారి ప్రవర్తనలో మార్పునకు కారణం. ఒక్కో సారి చాలా హింసాత్మకంగా, దూకుడుగా వ్యవహరిస్తుంటారు. దీనికి కారణం మెదడులో న్యూరో ట్రాన్స్‌మిషన్స్, డోపమైన్, ఆండ్రినలైన్ స్థాయి పెరగడమే. సెల్‌ఫోన్, టీవీలకు అలాగే అత్తుకుపోతే మాత్రం మెదడులో వచ్చిన మార్పులు శాశ్వతమైపోతాయి. కానీ వైద్యం అందిస్తుంటే మాత్రం మెదడులోని న్యూరో ట్రాన్స్‌మీటర్‌ల స్థాయిని తగ్గించొచ్చు. ఇదే చివరి ప్రయత్నం అవుతుంది. దీనికి ముందు నుండే తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి ప్రవర్తలో నియంత్రణలు తీసుకొస్తే బాగుంటుంది.

మెదడులో మార్పులు వస్తే మాత్రం రికవరీ చేయడానికి కొన్నేళ్ల సమయం పడుతుంది. ఒకవేళ పరిస్థితి చేయి దాటిపోతే మాత్రం ఇక నయం చేయడం అసంభవం. దీన్నే వైద్య పరిభాసలో ఈ వ్యాధిని ఇంటర్‌మింటిసెంట్ ఎక్స్‌ప్లోజీవ్ డిస్‌ఆర్డర్ (ఐఈడీ) అంటారు.

చిన్నారులు హింసాత్మకంగా వ్యవహరిస్తున్న సమయంలోనే వ్యాధిని ఫిజియోథెరఫీ ద్వారా తగ్గించే వీలుంటుంది. అది సాధ్యం కాని పక్షంలో మందులపైనే ఆధారపడాల్సి వస్తుంది. ఇలాంటి కొత్తరకం వ్యాధులు కేవలం సంపన్నుల కుటుంబాల్లోనే కాకుండా నిరుపేద కుటుంబాల పిల్లల్లో కూడా కనిపిస్తుంటాయి.

ప్రస్తుత కాలంలోనే చిన్నారుల్లో సెల్‌ఫోన్, టీవీల వాడకం చాలా పెరిగిపోయింది. దీంతో వారు మానసిక వ్యాధుల బారినపడుతున్నారు. ఇది ధనిక, నిరుపేద కుటుంబాల పిల్లల్లో కనిపిస్తున్నాయి. అటెన్షన్ డిఫిసిట్ అండ్ హైపర్ యాక్టివిటీ డిసార్డర్ (ఏడీహెచ్‌డీ), ఇంటర్ మింటిసెంట్ ఎక్స్‌ప్లోజీవ్ డిస్‌ఆర్డర్ అనే మానసిక రుగ్మతలు చిన్నారుల్లో తారా స్థాయి చేరుతున్నాయి అని హిందుస్థానీ బిరాదరీ అనే ఓ సంఘానికి చెందిన వైస్ చైర్మన్ విశాల్ శర్మ అన్నారు.

ప్రస్తుతం ప్రతీ చిన్నారి చేతిలో పెద్ద సైజు సెల్‌ఫోన్ కనిపిస్తున్నది. అదేవిధంగా అందరి పడక గదుల్లో మొబైల్‌ఫోన్లు, భారీ తెర టీవీలు తప్పనిసరి వస్తువులుగా మారిపోయాయి. పెద్ద శబ్దంతో టీవీలు, సెల్‌ఫోన్లు నడుస్తూనే ఉంటున్నాయి. దీంతో పిల్లల్లో పడుకునే సమయసారిణిలో మార్పు వస్తున్నది.

ఇది వారి చదువుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఎలక్ట్రానిక్ ఆటలపై ఆధారప డుతుండటంతో శరీరానికి శ్రమ లేకుండా పోయింది. అలాంటి ఆటలకు పిల్లలు దూరం అవుతున్నారు. బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా ఎలక్ట్రానిక్ పరికరాలే తమకు అన్నీ అనే విధంగా తయారవుతున్నారు.

పిల్లలు హింసాత్మకంగా ప్రవర్తించడానికి కారణం వారి తల్లిదండ్రులే అని విశాల్ శర్మ అంటున్నారు. ముందుగా తల్లిదండ్రుల ప్రవర్త మార్చుకోవాలి. చిన్న పట్టణాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను థియేటర్‌కు తీసుకెళ్లి సినిమా చూపిస్తారు.

ఇది ఆగ్ర వంటి నగరాల్లో కనిపిస్తుంది. కొన్ని ఉమ్మడి కుటుంబాల్లో ఇది సాధ్యం కాని పరిస్థితి. తాము లేని సమయంలో ఏ తల్లిదండ్రి కూడా తమ పిల్లల గురించి ఆలోచించడం లేదు. ఇలాంటి సందర్భాల్లోనే పిల్లలు మానసికంగా ఇబ్బందుల పాలవుతారు. అందుకే పిల్లలకు వారి తల్లిదండ్రుల తోడు, నీడ ఎంతో అవసరం. పిల్లలు స్కూల్ లేదా ట్యూషన్ నుండి వచ్చిన తరువాత తల్లిదండ్రులు వారి కోసం కొంత సమయం కేటాయించాలని విశాల్ శర్మ కోరుతున్నారు. కానీ ఇది చాలా కుటుంబంలో సాధ్యం కావడం లేదు. ఎప్పుడు అయితే పిల్లలు హింసాత్మకంగా, దూకుడుగా వ్యవహరిస్తున్నారో.. అప్పుడే తల్లిదండ్రులు దీన్ని గుర్తించాలి. వెంటనే వారికి ఫిజియో థెరపీ అందజేయాలి. అదేవిధంగా ఎలక్ట్రానిక్ వస్తువులను మెల్లిమెల్లిగా దూరం పర్యావరణానికి దగ్గర చేస్తే ఎలాంటి మానసిక సమస్యలు పిల్లల్లో కనిపించవని హిందుస్థానీ బిరాదరీ సంఘం వైస్ చైర్మన్ విశాల్ శర్మ అభిప్రాయపడుతున్నారు.

ప్రణబ్ ముఖర్జీకి గౌరవ డాక్టరేట్



కోల్‌కతా: మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందజేయనుంది. మార్చి 4న జరుగనున్న స్నాతకోత్సవంలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఐఐఈఎస్‌టి డైరెక్టర్ ప్రొఫెసర్ అజయ్ రాయ్ మాట్లాడుతూ రాజకీయ రంగంలో ప్రణబ్ ముఖర్జీ దశాబ్దాలుగా చేసిన ప్రజాసేవకు గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవ పురస్కారాన్ని అందిస్తున్నామన్నారు. కాగా గత డిసెంబర్‌లో జాదవ్‌పూర్ యూనివర్సిటీ మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందజేసి సత్కరించింది.

ఆన్‌లైన్‌లో ట్రైన్లు, బోగీల రిజర్వేషన్

న్యూఢిల్లీ: రైల్వే బోర్డు ప్రయాణికులకు శుభవార్త అందించింది. ఇక నుంచి ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా రైళ్లను లేదా రైలులో ప్రత్యేకంగా ఒక బోగీ ఇలా ప్రయాణికులు తమ అవసరాల మేరకు రిజర్వు చేసుకోవచ్చు. వివాహాలకు, విహారాలకు అధిక సంఖ్యలో ప్రయాణించేవారికి ఈ సదుపాయం ఉపయోగపడనుంది. ఈ మేరకు రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యేక రైళ్లు, కోచ్‌లను సింగిల్ విండో పద్ధతి ద్వారా బుక్ చేసుకొనే వెసులుబాటు కల్పిస్తూ ఇండియన్ రైల్వే టూరిజం అండ్ కేటరింగ్ కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఏర్పాటు చేసింది. ఇకనుంచి వ్యక్తిగత పార్టీలకు అవసరమైన రైళ్లను, బోగీలను ఫుల్ టారిఫ్ రేట్ (ఎఫ్‌టీఆర్) ప్రకారం బుక్ చేయాలనుకుంటే ఐఆర్‌సీటీసీని సంప్రదిస్తే సరిపోతుందన్నారు. ఐఆర్‌సీటీసీ వారి తరఫున అవసరమైన ప్రత్యేక రైలు లేదా ప్రత్యేక బోగీలను రిజర్వు చేస్తుందని రైల్వే బోర్డు తెలిపింది.

రిజర్వేషన్ చార్టులు అతికించొద్దు

న్యూఢిల్లీ: రైల్వే బోగీలపై రిజర్వేషన్ చార్టులను అతికించే పద్ధతికి స్వస్తి చెప్పాలని రైల్వే మంత్రిత్వ శాఖ జోనల్ రైల్వే కార్యాలయాలను ఆదేశించింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ఈ విధానం మార్చి 1వ తేదీ నుంచి అమలు లోకి వస్తుంది. ఎ1, ఎ, బి కేటగిరీ రైల్వే స్టేషన్లలో ఈ విధానాన్ని అమలు చేస్తారు. రిజర్వేషన్ చార్టులను రైల్వే స్టేషన్లలోని నిర్దేశిత ప్రాంతాల్లో అతికిస్తారు. ఎలక్ట్రానిక్ ఛార్ట్ డిస్‌ప్లే స్క్రీన్లు అందుబాటులో ఉన్న స్టేషన్లలో కూడా ఛార్టులను ప్రదర్శిస్తారు. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, సీల్దా స్టేషన్లలో మూడు నెలపాటు ప్రయోగాత్మకంగా రిజర్వేషన్ ఛార్టులను అతికించడం మానేసిన తరువాత ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా విస్తరించనున్నారు.

ఆశాభోస్లేకు యశ్‌చోప్రా అవార్డు



ముంబై: ప్రముఖ గాయని ఆశా బోస్లేకు యశ్ చోప్రా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ప్రముఖ నటి రేఖ మాట్లాడుతూ ఈరోజు నేను ఇంతటి ఉన్నతి స్థితి పొందటానికి ఇద్దరు కారణమన్నారు. వారే యశ్‌జీ, ఆశాబోస్లేన్నారు. ఆశాతన జీవితంలో ఒక భాగం అన్నారు. మంగేష్కర్ కుటుంబం నుంచి తాను ఎంతో నేర్చుకున్నాను అన్నారు. లతాజీ, ఆశాజీ ఇద్దరూ లెజెండ్ సింగర్స్ అన్నారు. తొలుత ఆశాజీ అంటే తనకు భయం ఉండేదన్నారు. ఆమె పాడిన పాటలకు కళ్లతోనే అభినయించేదాన్నని అన్నారు. అన్నివేళలా నవ్వుతూ ఉండటం ఆమె నుంచి నేర్చుకున్నానని రేఖ అన్నారు. యశ్ చోప్రా అవార్డును ఆశా బోస్లేకంటే ముందు లతా మంగేష్కర్, బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, రేఖ, సూపర్‌స్టార్ షారూఖ్ ఖాన్‌కు అందజేశారు. తాజాగా ఈ అవార్డు ఆశాబోస్లేకు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఆశాబోస్లే మాట్లాడుతూ తనకు యశ్ చోప్రా అవార్డు రావటం సంతోషంగా ఉందన్నారు. తనకు లభించిన పురస్కారాల్లో ఇది ప్రత్యేకమైందన్నారు. యశ్ చోప్రా నాకు సోదరుడిలాంటి వారన్నారు. యశ్ చోప్రాతో గడిపిన గతస్మృతులను తెలియజేసి సంతోషం వ్యక్తం చేశారు.

ప్రమాద పట్టాలపై రైళ్లపరుగు!

వ్యవస్థ డొల్ల... భద్రత కల్ల!!

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

భారతీయ రైల్వేల్లో సుమారు లక్ష పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లుగా రైల్వే మంత్రి పియూష్ గోయల్ ఎంతో గర్వంగా చేసిన ప్రకటన రైల్వే ప్రయాణి కులతో పాటు 130 కోట్ల మంది భారతీయుల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పోస్టుల్లో 62,907 సాంకేతిక పరమైనవి. ఇందులో 26,502 ఇంజన్ డ్రైవర్లు, వారి సహాయకులే. మరో 40 వేల పోస్టులు రైల్వే ట్రాక్‌ల నిర్వహణ, సిగ్నలింగ్ వ్యవస్థ, రైల్వేలైన్లపైగల వంతెనలు, ఇతర భద్రతా ప్రమాణాల్ని నిత్యం పర్యవేక్షించే సిబ్బంది. మరో 20 వేల మంది రైల్వేల్లో వివిధ కేటగిరిల్లో సహాయం అందించే ఉద్యోగులు. ఈ పోస్టులన్నీ నాలుగేళ్ళుగా ఖాళీగానే ఉన్నాయంటూ ప్రభుత్వమే ప్రకటించింది. ఇన్నాళ్ళకు వీటికి మోక్షం కల్పిస్తున్నట్లుగా మంత్రి స్పష్టం చేశారు. ఇన్నాళ్ళు తగినంతమంది సుశిక్షితులైన డ్రైవర్లతో పాటు భద్రతా ప్రమాణాల్ని పర్యవేక్షించే వ్యవస్థ లేకుండానే రోజూ పది కోట్ల మంది ప్రయాణికుల్ని దేశవ్యాప్తంగా గల 1.64 లక్షల కిలోమీటర్ల పొడవునా రోజూ ప్రయాణించే 18వేలకు పైగా రైళ్లు గమ్యానికి చేరుస్తున్నాయి. నాలుగేళ్ళుగా భారతీయ రైల్వేలన్నీ ప్రమాదపు పట్టాల పైనే పరుగులు తీస్తున్నాయి. అరకొర సిబ్బందితోనే రైల్వేలు తమ విధుల్ని నిర్వహిస్తున్నాయి. రోజూ పదికోట్ల మంది ప్రాణాలతో చెలగాటలాడు తున్నాయి. ఇటీవల తరచూ రైల్వే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిలో కోట్ల విలువైన ఆస్తులతో పాటు వెలకట్టలేని ప్రాణాలు గాల్లో కలసిపోతు న్నాయి. ఇంతకాలం రైల్వే ఆదాయ, వ్యయాల నిష్పత్తుల్ని మాత్రమే కేంద్రం బేరీజు వేస్తోందన్న విషయం తాజా ప్రకటనతో తేటతెల్లమౌతోంది. దేశ, రాష్ట్రాల అధినేతలు తరచూ విదేశాల్లో పర్యటనలు చేస్తున్నారు. అక్కడి రైల్వే వ్యవస్థల పనితీరును ఎవరూ అధ్యయనం చేయడంలేదు. యూరోప్ దేశాల్లో ప్రభుత్వాలు రైల్వేల్లో భద్రత కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నాయి. గత ఏడాది జర్మనీ 17 బిలియన్ యూరోలు, ఫ్రాన్స్ 13.2 బిలియన్ యూరోలు, ఇటలీ 7.6 బిలియన్ యూరోలు కేవలం తమ దేశాల్లోని రైల్వేల్లో భద్రతా ప్రమాణాల మెరుగుకు వెచ్చించాయి. స్పెయిన్, యునైటెడ్ కింగ్‌డమ్, స్విట్జర్లాండ్, బెల్జియం, నెదర్లాండ్, ఆస్ట్రియా, డెన్మార్క్ తదితర దేశాలు కూడా బిలియన్ల యూరోలు వ్యయం చేస్తునాయి.



కొన్నేళ్ళుగా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల స్థానాల్ని భర్తీ చేయకపోవడంతో మిగిలిపోయిన ఉద్యోగాలే. సహజంగా సాంకేతిక, భద్రతాపరమైన అంశాల్లో ఏ సంస్థ కూడా నిర్లక్ష్యం వహించదు. భారతీయ రైల్వేలు పండుగలు, పర్వదినాలు, ఇతర రద్దీ సమయాల్లో ప్రయాణికుల నుంచి ఒకటిన్నర, రెండున్నర రెట్లు అదనపు మొత్తాల్ని వసూలు చేస్తున్నాయి. రద్దీ సమయాల్లో ప్లాట్‌ఫారం టికెట్ ధరల్ని రెట్టింపు చేస్తున్నాయి. కానీ భద్రతా ప్రమాణాల విషయంలో మాత్రం ఈ ప్రత్యేక కనబర్చడం లేదు. కేంద్ర మంత్రి తాజా ప్రకటనతో ఇంతకాలం రైల్వేల్లో ప్రయాణించిన వారి గుండెలు ఒక్కసారిగా దడదడ లాడుతున్నాయి. తాము ఇప్పటి వరకు భద్రతా వ్యవస్థ, తగినంత మంది సాంకేతిక నిపుణుల్లేని రైళ్ళలోనే ప్రయాణం చేశామా అంటూ విస్తుబోతున్నారు. తాము క్షేమంగా రైలు దిగి బట్టకట్టామంటే ఆ భగవంతుడి కృపతప్ప తమ నుంచి టికెట్లు వసూలు చేసిన రైల్వే తీసుకున్న శ్రద్ధేమీ లేదని ఆశ్చర్యపోతున్నారు.

భారత్‌లో రైల్వేల అభివృద్ధికి టికెట్ల ధరతోనే ప్రభుత్వం బేరీజు వేస్తోంది. విమానయాన సంస్థలతో పోటీపడి రైలు టికెట్ల ధరల్ని పెంచుతోంది. ఇందు కోసం అనేక కొత్త విధానాల్ని అమల్లోకి తెస్తోంది. ఆఖరకు ప్రైవేటు విమానయాన సంస్థల తరహాలో డైనమిక్ టికెట్ ధర విధానాన్ని కూడా అమల్లోకి తెచ్చింది. కానీ భద్రతా ప్రమాణాల విషయంలో ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ పెట్టడంలేదన్న విషయం తాజా ప్రకటనతో రుజువైంది.

ఇవేవీ కొత్తగా సృష్టించిన ఉద్యోగాలు కాదు. నాలుగేళ్ళ తర్వాత సుమారు లక్ష ఉద్యోగాల భర్తీకిచ్చిన నోటిఫికేషన్‌ను అనుసరించి మార్చి 12వ తేదీలోగా అర్హులు దరఖాస్తు చేయాలి. వీరికి పరీక్షలు నిర్వహించి రిజర్వేషన్లకు అనుగుణంగా నియామకాలు పూర్తి చేసేందుకు కనీసం రెండేళ్లు పడుతుంది. ఈ రెండేళ్ళలో మరికొన్ని వేలమంది పదవీ విరమణ చేస్తారు. దీంతో ప్రస్తుత పరిస్థితి కూడా మరింత దిగజారుతుంది. వీటన్నింటిని భర్తీ చేసేంతవరకు భారతీయ రైల్వేల్లో ప్రస్తుత పరిస్థితే కొనసాగక తప్పేట్టులేదు.

మంత్రి జోగురామన్నకు తృటిలో తప్పిన ప్రమాదం



మంచిర్యాల, ప్రభన్యూస్ : అటవీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నకు తృటిలో ప్రమాదం తప్పింది. మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని ఆండాలమ్మ కాలనీలో మున్నూరు కాపు సంఘం భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందు కు శనివారం జోగు రామన్న వచ్చారు. ఈ కార్యక్రమంలో టపాసులు పేలవడంతో నిప్పంటుకొని సభా వేదిక ప్రాంగణంలోని టెంట్‌లపై పడటంతో మంటలు చెలరేగాయి. మంత్రి మాట్లాడుతున్న సమయంలోనే ఈ ప్రమాదం చోటు చేసు కుంది. మంటలు రేగిన సమయంలో సభా వేదికపైన మంత్రితో పాటు పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు ఉన్నారు. మంటలు తీవ్రం కాకముందే సభా ప్రాంగణం నుంచి అందరు బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది.

11 మంది జేఎల్స్‌కి ప్రిన్సిపల్స్‌గా పదోన్నతులు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్లుగా పనిచేస్తున్న 11 మందికి పదోన్నతులు లభించాయి. జోన్ -5, 6లో శనివారం జెఎల్స్‌కు వీడియో కౌన్సిలింగ్ నిర్వహించి పదోన్నతులు కల్పించారు. పదోన్నతులు పొందిన వారిలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్‌రెడ్డి కూడా ఉన్నారు. ఆయనను మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమించారు. జోన్-5లో 18 మంది కౌన్సిలింగ్‌కు హాజరుకాగా వారిలో 4 మందికి పదోన్నతులు కల్పించారు. జోన్-6లో 43 మంది కౌన్సిలింగ్‌కు హాజరుకాగా వారిలో 7 మందికి పదోన్నతులు కల్పించారు. పదోన్నతులు పొందిన వారు 15 రోజుల్లోగా ఆయా ప్రాంతాల్లో జాయిన్ కావాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి అశోక్ సర్క్యులర్ జారీ చేశారు.

శ్రీరాంసాగర్ వరద కాలువపై 11 తూములు

ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: శ్రీరాంసాగర్ వరదకాలువ నుండి చెరువులను నింపేందుకు గాను ఈ కాలువలపై 11తూముల నిర్మాణానికి ప్రభుత్వం శనివారం ఆమోదం తెలిపింది. కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లోని పలు చెరువులు వాటితో ముడిపడి ఉన్న గొలుసుకట్టు చెరువులను వరదకాలువ నీటితో నింపడానికి ఇరిగేషన్ శాఖ కార్యాచరణ ప్రణాళికను ఖరారుచేసినట్లు మంత్రి హరీష్‌రావు తెలిపారు. కల్వకోట గ్రామానికి చెందిన వీరన్నకుంట చెరువుతో పాటు గొలుసుకట్టు చెరువులను నింపడానికి గాను తూము నిర్మిస్తున్నారు. మల్యాల మత్తడిచెరువు, దాంతో పాటు గొలుసుకట్టు చెరువులను నింపడానికి, నందగిరి బజారికుంట దాంతో గొలుసుకట్టు చెరువులను నింపేందుకు గట్టుబూత్కూరు ఊరచెరువు నింపడానికి, నర్సింగాపూర్ చెరువునింపేందుకు తూములు నిర్మించాలని తలపెట్టారు. ఎస్సారెస్పీ రెండోదశ కార్యక్రమంలో భాగంగా వరదకాలువను ఏర్పాటుచేశారు. అయితే ఇన్‌ఫ్లో తగ్గడంతో కాలువ ఉనికి ప్రశ్నార్ధకమైంది. ఇప్పటికి రెండుసార్లు మాత్రమే వరదకాల్వల ద్వారా నీటిని వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండితే తప్ప వరదకాలువ నీటిని వదిలే అవకాశం లేకుండాపోయింది. ప్రాజెక్టు ఎగువప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై అనేక ప్రాజెక్టులు ఏర్పాటుచేయడంతో ఇన్‌ఫ్లో తగ్గిపోయింది. వరదకాలువ నిండుగా ప్రవహించిన సందర్భంలో తూముల నుండి విడుదలయ్యేజలాలు డిస్ట్రిబ్యూటరీ కాల్వల ద్వారా చెరువులకు చేరేలా ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఇదివరకే బాల్కొండతో పాటు మోర్తాడ్ మండలంలోని దొన్‌కల్, పాలెం, కమ్మరిపల్లి మండలం ఉప్లూర్‌ల వద్ద ఈ తూములను ఏర్పాటుచేశారు. ఇపుడు జగిత్యాల, కరీంనగర్ జిల్లాలోనూ వరదకాలువపై తూములను నిర్మించబోతున్నారు. వరదకాలువ, ఎస్సారెస్పీ లింక్ ఎత్తిపోతల పథకానికి గత జూన్‌లో సిఎం కెసిఆర్ ఆమోదం తెలిపారు. వరదకాలువ నుండి 60రోజుల పాటు రోజుకు 1టిఎంసి చొప్పున మూడుదశల్లో తరలించేలా ప్రభుత్వం ఎత్తిపోతల పథకానికి డిజైన్ చేసింది. ఎత్తిపోతలతో పాటు కాల్వలను కూడా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయనున్నారు.

వన్యప్రాణుల మలిదశ సర్వే

24,25 తేదీల్లో అడవుల్లోకి అధికార యంత్రాంగం
వేసవి నేపథ్యంలో ముందస్తు చర్యలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా అడవుల్లో ఉన్న పుల్లులు, వన్యప్రాణుల సంఖ్యపై సర్వే నిర్వహించిన ప్రభుత్వం మరోసారి కసరత్తుకు నిర్ణయించింది. సీఎం ఆదేశాల మేరకు అభయారణ్యాల్లో ఈనెల 24, 25 తేదీల్లో సర్వే నిర్వహించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోనున్నారు. అడవుల్లో వన్యప్రాణులు నివసించేందుకు అవసరమైన వసతిపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక నివేదిక రూపొందిస్తున్నారు. ఇందుకు సంబంధించి శనివారం అటవీ సంరక్షణ ప్రధాన అధికారి పీకే ఝా, వన్యప్రాణి విభాగం ప్రత్యేక అధికారి ఎ.శంకరన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు, సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థల వాలెంటీర్లను కూడా భాగస్వాములను చేసి వన్యప్రాణుల లెక్కలు ధృవీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టుతో పాటు ఏటూరునాగారం, కిన్నెరసాని, పోచారం అభయారణ్యాలు, రక్షిత అటవీ ప్రాంతాల్లో ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి వల్ల వన్యప్రాణులు చనిపోకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

కేంద్రం ఏమిచ్చిందో చర్చకు సై

- అసెంబ్లీ వేదికగా లెక్కలిస్తాం
- కొందరు వ్యక్తిగత అజెండాతో రాజకీయం
- రాష్ట్రం కోసం రాజీలేని పోరు
- విభజనతో నష్టపోయాం
- మేలు కోసమే భాజపాతో పొత్తు
- బడ్జెట్‌లో సరైన కేటాయింపుల్లేవు
- 29 సార్లు ఢిల్లీ చుట్టూ తిరిగా
- హామీలన్నీ నెరవేర్చాల్సిందే
- 5 కోట్ల మంది తరపున డిమాండ్ చేస్తున్నా
- ప్రధాని, మంత్రులే సరిదిద్దాలి
- కోటప్పకొండ బహిరంగ సభలో ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి, ఆంధ్రప్రభ: తెలుగు జాతికి అన్యాయం జరిగితే సహించేది లేదు.. ఎలాంటి త్యాగానికైనా సిద్ధం.. అన్యాయం జరిగిందని నిరుత్సాహపడితే సాధించేది ఏమీలేదు.. బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు లేవు.. హామీలన్నీ నెరవేర్చాలని ఐదు కోట్ల ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నా.. కేంద్రం రాష్ట్రానికి ఏమిచ్చిందో చర్చకు సిద్ధం.. అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలిసారిగా నిరసన గళం విప్పారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని 17 రోజుల అనంతరం మొదటిసారిగా సీఎం చంద్రబాబు బహిరంగంగా తన ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులపై తెదేపా ఎంపీల సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు బహిరంగంగా తన వాదనను వినిపించలేదని విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో చంద్రబాబు గుంటూరు జిల్లా కోటప్ప కొండ సమీపంలో శనివారం జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహి రంగ సభలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీపై ప్రత్యక్ష్యంగా విపక్ష వైకాపా, జనసేనాని పవన్‌కళ్యాణ్‌పై పరోక్షంగా సీఎం ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజన, అనంతరం జరిగిన పరిణామాలపై సీఎం ఆవేదనగా, ఆక్రోశంగా, ఆగ్రహంగా తన భావాన్ని వ్యక్తం చేశారు.



విభజన హామీల అమలు కోసం టీడీపీ అలుపెరుగని పోరాటం చేస్తోంది. రాష్ట్ర ప్రయోజనాకన్నా తమకేమీ ఎక్కువకాదు. బడ్జెట్‌కు ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఏకంగా కేంద్రంపై పోరాటానికి దిగింది. పార్లమెంటు సాక్షిగా రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని దేశ ప్రజలకు తెలియజేశారు. హేతుబద్ధంగా లేని విభజనతో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయింది. రాష్ట్రానికి న్యాయం చేయాలనే బీజేపీతో ఆరోజు పొత్తు పెట్టుకున్నాము. విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ 29 సార్లు ఢిల్లీకి వెళ్లినా, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సరైన కేటాయింపులు లేవు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల న్నింటినీ నెరవేర్చా ల్సిందేనని డిమాండ్ చేస్తున్నాను. దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణా కంటే రాష్ట్ర తలసరి ఆదాయం తక్కువగా ఉంది. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ఎదిగే వరకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఆరోజు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని కేంద్రాన్ని మరోమారు డిమాండ్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగించాలని చంద్రాబాబు పిలుపునిచ్చారు. అందరి సహకారంతో రాష్ట్ర హక్కులను సాధించుకోవాలన్నారు. పార్లమెంటులో ఇచ్చిన హామీలు, రాజ్యసభలో ఆనాటి

నిరుత్సాహ పడితే జీవితంలో ఏమీ చేయలేం..

రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నిరుత్సాహ పడితే జీవితంలో ఏమీ చేయలేమని చంద్రబాబు అన్నారు. ఇంకో రకంగా మారితే అస్సాం, ఈశాన్య రాష్ట్రాల మాదిరిగా నష్టపో తాం. విభజన తర్వాత రాష్ట్రమంతా అయోమయ వాతా వర ణం నెలకొంది. ఈ నేపథ్యంలో సంక్షోభాలను సైతం అధిగ మించి రాష్ట్రాభివృద్ధి కోసం దీక్షచేపట్టాం. హక్కుల కోసం ఎక్క డా రా జీ పడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. హేతు బద్ధతతో విభజ న జరగకపోవడంతో రాష్ట్రంలో ఈపరిస్థితి ఏర్పడింది. చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తు న్నామని చంద్రబాబు ఆవేదన చెందారు.

ఏ త్యాగానికైనా సిద్ధమే

ప్రధాని చేసిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిందేనని సీఎం ఖరాఖండిగా మాట్లాడారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు సరిదిద్దాలి. విభజన తర్వాత రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నాను. ఆ స్థానంలో నవ నిర్మాణ దీక్ష, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రోజున మహాసంకల్ప దినోత్సవాన్ని చేస్తున్నాము. మన హక్కుల కోసం ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదు. సంఘటితంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలి. ఐదు కోట్ల జనాభాకు కేంద్రానికి సంబంధించిన విషయం. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి కొనసాగిస్తాం.

కేంద్రం ఏమిచ్చిందో చర్చకు సిద్ధం..

రాష్ట్రానికి కేంద్రం ఏమిచ్చిందో చర్చకు సిద్ధమని సీఎం చంద్రబాబు ప్రకటించారు. తెలుగుజాతికి అన్యాయం జరిగితే ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. ఇలాంటి కీలక సమయాలలో కొందరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తున్నారని విపక్ష వైకాపాపై పరోక్షంగా మండిపడ్డారు. ఇంకొందరు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారనీ, మరికొందరు లెక్కలు అడుగుతున్నారని సీఎం ప్రస్తావించారు. లెక్కలు చెప్పాల్సిన అవసరం తమకు లేదని సీఎం స్పష్టం చేశారు.

నిధుల వినియోగంపై రాష్ట్రాలకు స్వయం పతిపత్తి ఉందనీ ఏదైనా చెప్పదలచుకుంటే కేంద్రం పార్లమెంటులో రాష్ట్రం అసెంబ్లీలో చెప్తుందన్నారు. అంతేకాని తాము ఎవరికీ లెక్కలు చెప్పాల్సిన అవసరంలేదని పరోక్షంగా పవన్‌కళ్యాణ్‌పై చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ అనంతరం గత 15 రోజులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రులు కేంద్రంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ వ్యాఖ్యలతో దాడిచేయగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం బహిరంగంగా కేంద్ర ప్రభుత్వంపై తన అసంతృప్తిని వ్యక్తం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

ఇదిలా ఉంటే కేంద్రంలో టీడీపీ ఎంపీలు మంత్రులుగా, రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా వ్యవహరిస్తున్నారనీ, అవసరమైతే త్యాగానికి సిద్ధమని చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్లో అంతరార్థమేమిటన్నదీ అర్థం కావడం లేదు. అంతేకాకుండా బీజేపీకి చెందిన దేవాదాయ శాఖామంత్రి మాణిక్యాలరావు బహిరంగసభలో వేదికపై ఉన్నప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ధ్వజమెత్తడంతోపాటు బీజేపీ నాయకుల లెక్కలపై చర్చకు సిద్ధమేనని సవాల్ విసరడం కూడా ఈ సందర్భంగా గమనార్హం.

తెదేపా హామీలపై పవన్ ఎందుకు ప్రశ్నించరు?

- తెదేపా, వైకాపా రాజీనామా డ్రామాలు
- పొత్తుల అంశం కేంద్రం చూసుకుంటుంది: ఎమ్మెల్సీ వీర్రాజు

శ్రీకాకుళం, ప్రభ న్యూస్ బ్యూరో: విభజన హామీలను, బీజేపీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారంటూ ప్రశ్నిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2014 ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎందుకు ప్రశ్నించడంలేదని ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రశ్నిం చారు. ఇటీవలకాలంలో బీజేపీలో ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్న సోము వీర్రాజు శనివారం జిల్లా పర్యటనకు విచ్చేశారు. జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరోసారి తెలుగుదేశం పార్టీ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగభృతి హామీ, రైతు రుణమాఫీపై పవన్ ఎందుకు రాష్ట్ర ప్రభు త్వాన్ని ప్రశ్నించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. కేంద్రప్రభుత్వం విభజన హామీలను అమలుచేసేందుకు 2022 వరకూ గడువు ఉందని, అయినప్పటికీ, ఇంతవరకూ 80 శాతం వరకూ హామీలు నెరవేర్చడం జరిగిందని, దీనిని కాదని తెలుగుదేశం పార్టీ నాలుగు సంవత్సరాలకే కేంద్రంపై నిందలు వేయడం ఎంతవరకు సమం జసమన్నారు. కేంద్రం ఏమేరకు ఇవ్వాలో అంతవరకూ ఇస్తోం దని, అయినప్పటికీ ఇంకా రావాలంటే ఏవిధంగా ఎంతమేరకు రావాలన్నది ముఖ్య మంత్రి తెలియచేయాలని ఆయన అన్నారు. గత నాలుగేళ్లలో కేంద్రం సహాయం అందిస్తోందని చెబుతూ వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి, కేంద్ర మంత్రులు ఇప్పుడు ఒక్కసారిగా మాటమార్చి కేంద్రం సహకరిం చడం లేదని, బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని చెప్పడం దారుణమన్నారు. ప్రధానిమోడీ బడుగు వర్గాలకు చెందిన వారు కావడంతో అయనకు పెరుగుతున్న పేరు, ప్రతిష్ఠలను చూసి ఓర్వలేక కొంత మంది రాజకీయ నాయకులు ప్రధానిని నిం దిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోతే, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోతే రాజీనామాలు చేస్తామంటూ వైకాపా, తెదేపాలు డ్రామాలు ఆడుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు.





నేతల తీరుతోనే జనం బలి!

- విభజన సమయంలో స్పందించని ఎంపీలు
- అందువల్లే ఇప్పుడు అనర్థాలు
- హామీలు అమలు కానందునే ఉద్యమాలు
- వాస్తవాలు ప్రజల ముందుంచుతాం
- త్వరలో కార్యాచరణ: పవన్
- ముగిసిన జేఎఫ్‌సీ రెండు రోజుల భేటీలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ విభజనపై రాజకీయ నాయకులు చేసిన దానికి ప్రజలు బలవుతున్నారని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంట్ సభ్యులు సరైన రీతిలో స్పందించలేదని, దీంతో ఇప్పుడు అనర్థాలు ఎదుర్కోవలసి వస్తోందని ఆయన ఆరోపించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ కమిటీ (జెఎఫ్‌సి) రెండవ రోజు సమావేశం అనంతరం శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సభ్యులు అధిష్టానానికి భయపడి ఏ ఒక్క డిమాండ్‌ను కూడా పార్లమెంట్‌లో లేవనెత్తలేదని, విభజన తర్వాత వచ్చే పరిణామాల గురించి ప్రస్తావించ లేదని పవన్ దుయ్యబట్టారు. అప్పటి ఎంపీలు ప్రభుత్వం నుంచి లబ్ధి పొంది ఉండవచ్చునని, కానీ ప్రజలు మాత్రం నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పాలకుల నిర్ణయాలు ప్రజలకు అనుకూలంగా లేనందునే గతంలో జై ఆంధ్రా, జై తెలంగాణ ఉద్యమాలు వచ్చాయని ఆయన గుర్తుచేశారు.

గతంలో ఆంధ్రా, తెలంగాణను విలీనం చేసినపుడు పెద్ద మనుషుల ఒప్పందం కుదుర్చుకున్నారని, అయితే దాన్ని అమలు చేయనందునే ప్రజల నుంచి అసంతృప్తులు వ్యక్తమయ్యాయని చెప్పారు. రెండు ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటు చేసినపుడు కూడా ఎన్నో హామీలు ఇచ్చారని, అవి అమలు కానందునే 10 లక్షల మంది ప్రజలు తమ రాష్ట్రం తమకు కావాలంటూ పోరాడారని చెప్పారు.

అదే రీతిలో విభజన సమయంలో యుపిఎ ప్రభుత్వం హామీలు ఇచ్చిందని, కానీ ఇంతవరకు అవి అమలుకు నోచుకోలేదని పవన్ అన్నారు. పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయాలని ప్రజలు బలవంతం చేయడం లేదని, అయితే అది వారికి సంబంధించిన వ్యవహారమని అన్నారు. విభజన హామీల అమలు సాధనకు తాము చేపడుతున్న ఉద్యమం ప్రజలకు ప్రయోజనం కల్పించేలా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు మరోసారి జరగకూడదని, ఖచ్చితమైన ఆలోచనలతో హక్కుల సాధనకు అందరిని కలుపుకుని పోతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సమాచారం ఆధారంగా వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతామని, ఆ తర్వాత రాజకీయంగా ఎలా ఉద్యమించాలో త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టంచేశారు.

అవిశ్వాసమే ఆయుధం : ఉండవల్లి

కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్రా ఎంపీలు పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం పెడితే విభజన అంశాలపై ప్రత్యేక చర్చ జరుగుతుందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పారు. విభజన చట్టంలోని హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సమాధానంతో సంతృప్తి చెందలేదంటూ ఆ తర్వాత తమ సభ్యత్వానికి రాజీనామాచేస్తే తమ డిమాండ్‌పై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని ఆయన చెప్పారు. రాజీనామా చేస్తామంటూ వైకాపా అధ్యక్షుడు జగన్ చేసిన ప్రకటన గురించి ఒక విలేకరి ప్రస్తావించగా, ఉండవల్లి పై విధంగా స్పందించారు. రాజీనామాలు చేస్తే ఉపఎన్నికలు కూడా రావని, దీనివల్ల ఫలితం ఏం ఉంటుందని ఆయన అన్నారు. రాజీనామాలు చేశామని చెబుకునేందుకు మాత్రమే అవి పనికి వస్తాయని ఉండవల్లి ఎద్దేవా చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల మంజూరుపై పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నాయని, మొత్తం గణాంకాలు పరిశీలిస్తేనే వాస్తవాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. ఎంతో అభివృద్ధి చెందిన ఆంధ్రాను రాజకీయ కోణంతో దెబ్బతీశారని, దీన్ని ప్రజలు సహించలేక పోతున్నారని ఉండవల్లి అన్నారు. ప్రత్యేక కేటగిరిపై అందరూ అడుగుతున్నారని, దీనికోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు స్పష్టమైన అవగాహనతో ఉన్నామని ఆయన చెప్పారు. తమ కమిటీ సభ్యుల వద్ద కొంత సమాచారం ఉందని, భాజపా విడుదల చేసిన సమాచారం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే లెక్కలతో బేరీజువేసి వాస్తవాలను నిగ్గుతేల్చి ప్రజల ముందుంచుతామని ఉండవల్లి చెప్పారు.

మూడు గడువులు ఒక మోడీ



మొన్న శుక్రవారం ఒక అరుదైన సందర్భం..ఒకవంక హైదరాబాదులో జనసేన నిజనిర్ధారణ కమిటీ సమావేశం..మరోవంక ఢిల్లీలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు మీడియా సమావేశం..వీటితో సంబంధం లేకుండా ఇంకోవైపు అదే ఢిల్లీలో తల్కతోరా స్టేడియంలో ప్రధాని మోడీ విద్యార్థులతో ముఖాముఖి. అవతల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రజలు విభజన హామీలు అమలు కాక వత్తిడికి గురై ఆవేదన చెందుతున్న వేళ..ప్రధాని మోడీ ఎలాంటి వత్తిడికి గురికావద్దంటూ భావిభారత పౌరులకు సందేశం..ఈ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి నిర్దేశ స్థానంలో ఉన్న ప్రధానమంత్రి మోడీ..తానిప్పటికీ విద్యార్థినేనంటూ బడి పిల్లలకు పాఠాలు..ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం...పరీక్షల్లాంటి సంక్షోభ సమయాల్లో మానసిక ప్రశాంతతతో ఎలా నెగ్గుకురావాలో సూక్ష్మంలో మోక్షంలాంటి సందేశం...అలాంటి ప్రయత్నమే ఆంధ్రప్రదేశ్ ప్రజల విషయంలో చేయొచ్చు కదా అన్నది ఆ రాష్ట్ర ప్రభుత్వ ఆవేదన..మాటలకు చేతలకు పొంతన ఉండాలని నమ్మేవారికి ఇందులోని వైరుధ్యం వింతగానే అనిపిస్తుంది. ప్రధానమంత్రి మోడీ ఆ విద్యార్థులకు వత్తిడికి గురికావద్దని చెప్పే బదులు ఎవ్వర్నీ వత్తిళ్లకు గురిచేయకూడదని హితబోధ చేసిఉంటే ఆ రేపటి పౌరులు రేపటి రోజున భిన్నంగా ఆలోచన చేసే అవకాశమిచ్చినట్టయ్యేది! ప్రధాని మోడీ తన మాటలతో మంత్రిస్తారని యావద్దేశం ఎప్పుడో గ్రహించింది. కాని చేతలతో క్షతగాత్రుల్ని చేస్తారని ఆలస్యంగా తెలుస్తున్నది. మనుషులనే కాదు..ఏకంగా రాష్ట్రాలను అలా చేయగలరని తాజా ఉదంతాలు తెలుపుతున్నాయి. ఇది తెలుగు ప్రజల ఘోష. ఆత్మనివేదన!

ఈ మొత్తం ఉదంతం నాలుగు స్తంభాలాట! కేంద్రం..తెలుగుదేశం..వైకాపా..జనసేన. సమస్య ఒకటే. దారులు వేరు. లక్ష్యాలు ఒకటే..నాలుకలు వేరు. గురి ఒకరిపైనే. బాణాలు భిన్నం. అందుకే ప్రధాని మోడీకి మూడు గడువుల సౌలభ్యం దొరికినట్టయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రస్తుతం కార్యోన్ముఖుడి పాత్ర పోషిస్తున్నారు. ఆదిలో తడబడినట్టు అనిపించినా ఆ తర్వాత మాత్రం ఒక పద్ధతిలో ఒక ప్రణాళిక ప్రకారం నడుస్తున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఒంటరిగా మొదలైన ఆయన ప్రయాణం సమూహంగా మారుతున్నది. రాజకీయ పంథాను వదిలి ఆచరణాత్మక వైఖరితో అడుగులేస్తున్నారు. నిజనిర్ధారణ కమిటీతో కాలయాపన తప్ప మరేమీ జరగదన్న విమర్శల్లో ఎంత పస ఉందో కాలం నిర్ణయిస్తుంది. వివిధ పక్షాలను ఆయన ఒకచోట చేర్చడం నిస్సందేహంగా మంచి ప్రయోగం. ఎప్పుడో 70-80 దశకాల్లో ఉన్న అఖిలపక్షం అనే సంప్రదాయాన్ని మళ్లీ ఇన్నేళ్ల తర్వాత పవన్ కల్యాణ్ మరో రూపంలో తెరమీదికి తేవడం అభినందనీయం. ఆంధ్రప్రదేశ్లో ఇప్పటిదాకా ఎవరి దారిన వారు వెళుతున్నారు. కలిసొచ్చే వారిని ఒకచోట చేర్చి ఉమ్మడి కార్యాచరణకు పూనుకోవాలని నిర్ణయించడమే తొలి విజయంగా భావించాలి. నిజనిర్ధారణ ఎలా తేలుతుందన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా ఉంది. అటు తెలుగుదేశం, ఇటు కేంద్రంలోని బీజేపీ..ఈ విషయంలో ఒకే గొంతు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం ఇందులో దౌత్యనీతిని ఆశ్రయిస్తున్నది. జేఎఫ్సీ విషయంలో ఏ పంథా అవలంబించాలన్నది తెలీక మొదట రాజకీయ పార్టీలు తడబడ్డాయి. ఎందుకంటే పవన్ కల్యాణ్ సరికొత్త ప్రయోగానికి తెరతీశారు. రాజకీయ పార్టీ అధినేతే అయినా రాజకీయ పార్టీ వ్యవహారశైలికి భిన్నంగా ఆయన ఒక కార్యాచరణకు ఉపక్రమించారు. దాన్ని ఉద్యమం అనాలా? పోరాటం అనాలా? అనేది ఇప్పుడే నిర్ణయించలేని పరిస్థితి. మొత్తం మీద ఒక దిశలో వెళ్లే ప్రయత్నమైతే మొదలైంది. ఇది ఎవరికి వ్యతిరేకం? ఇంకెవ్వరికి అనుకూలం?

అనేదానిమీద రకరకాల వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. తెలుగుదేశం నుంచి మౌన మద్దతు అయితే ఉన్నదని వివిధ పరిణామాలు సూచిస్తున్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన సాయం కోసమే పవన్ మౌలికంగా మాట్లాడుతున్నారు కాబట్టి తెలుగుదేశం ఈ కార్యక్రమం పట్ల సానుకూలంగా ఉండటంలో అనౌచిత్యమేమీ ఉండదు. కాకపోతే పవన్ పెట్టిన రెండు రోజుల మీటింగుకి తెలుగుదేశం హాజరవ్వడం కష్టమేనని అందరికీ తెలుసు. పవన్ కల్యాణ్ కార్యాచరణ అంతా ఆయన స్వీయ కార్యక్రమమన్న సంకేతాలివ్వడం తెలుగుదేశం వ్యూహం కావచ్చు. అందుకే ఆయన చర్యలకు మద్దతుగా ఉన్నా చేతులు కలపకపోవడం. ఇక జగన్మోహన్రెడ్డి నేతృత్వంలోని వైకాపా ఆది నుంచి ఎవ్వరితోను కలవకుండా తన దారిన తాను వెళుతున్నది. పవన్ కల్యాణ్తో కలిసి నడవడం పట్ల దానికి అనేక అభ్యంతరాలున్నాయి. కాకపోతే అవేవీ బాహాటంగా వెల్లడించడం దానికి ఇష్టముండదు. అందుకే పవన్ మీటింగుకి వెళ్లలేకపోవడానికి కారణాలను అది ఇదమిత్థంగా చెప్పలేకపోయింది. తమని ఆహ్వానించలేదని చెప్పి దానికి అంతటితో ఫుల్స్టాప్ పెట్టింది. నిజానికి వైకాపా పవన్ కల్యాణ్ కార్యకలాపాలను నమ్మదలుచుకోలేదు. అందుకే ఆ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నది. ఇదంతా ఒక ఎత్తయితే పవన్ కల్యాణ్ ఒకవంక కార్యాచరణ గురించి జేఎఫ్సీలో చర్చిస్తుండగా..ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు ఢిల్లీలో మరోమారు సుదీర్ఘమైన ప్రకటన చేశారు. కేంద్ర నాయకత్వం సలహా మేరకు ఆయన అది చేశారని ఇట్టే అనుకోవచ్చు. పవన్ కల్యాణ్ లెక్కలు అడుగుతూ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చిస్తుండగా ఆయనీ ప్రకటన చేయడమే రాజకీయ వ్యూహం. దీన్నిబట్టి ప్రధాన రాజకీయ పక్షాలు ఎవరి పట్టు మీద వారున్నారని అర్థమవుతున్నది. ఈ పరిస్థితుల్లో అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని లెక్కలు చెప్పాలని అడిగితే అవి ఇస్తాయా అన్నది ఇట్టే ఊహించుకోవచ్చు. ఇది పవన్ కల్యాణ్ బృందానికి తెలీదనుకోనక్కర్లేదు. తమ కార్యాచరణను అర్థవంతంగా ఎక్కడో ఒకచోటు నుంచి మొదలుపెట్టాలి కాబట్టి..అది ఆ లెక్కలతోనే మొదలుపెట్టాలి కాబట్టి అందుకే అడిగారు. దానిమీద అపోహలు తొలిగాయి. ఇక పవన్ మలి అడుగు ఎలా ఉంటుందన్నది ఆసక్తికరం. హరిబాబు పునరుద్ఘాటించిన దాని ప్రకారం హోదా రాదుగాక రాదన్నది ఒక విస్పష్ట సందేశం. చేయాల్సినవి చేస్తున్నామన్నది మరొక ముఖ్యమైన సంకేతం. నిధులన్నీ అప్పటికప్పుడే ఒక్కసారే ఇవ్వరన్నది ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సందేశం. అంటే కేంద్రం వైపు నుంచి చెప్పాల్సింది చాలా స్పష్టంగా..చాలాచాలా గట్టిగా చెప్పేసినట్టే. పవన్కల్యాణ్ కూడా కేంద్రానికి గడువు పెట్టే క్రమంలోనే కసరత్తు చేస్తున్నారు. మొత్తం మీద తెలుగుదేశం ఈ వివాద క్రమంలో ఎదురయ్యే ప్రతి అవకాశాన్ని తనకు అనుకూలంగా మలుచుకుంటున్నది. పవన్ కల్యాణ్ బృందం అడిగిన వివరాలు పంపింది. బీజేపీ ఈ పనిచేయకుండా తనవాదనకే కట్టుబడి ఉండటం వల్ల ఇక్కడ ఆ పార్టీ మీదే అనుమానపు దృక్కులు ప్రసరించే ప్రమాదం ఉంది.

ఆంధ్రప్రదేశ్లో నెలకొన్న పరిస్థితినిఎవరికి వారు రాజకీయంగా తమకు అనుకూలంగా మలుచుకునే బృహత్ యజ్ఞంలో రాజకీయ పార్టీలు తలమునకలై ఉన్నాయి. ఎవరైతే మొదటి అడుగేస్తారో వారిదే అంతిమంగా పైచేయి అవుతుందన్న సాదాసీదా సూత్రాన్ని పాటించే ప్రయత్నంలో ఎవరికి వారున్నారు. అందులో భాగంగానే వైకాపా ముందుగా రాజీనామాల పర్వాన్ని తెరమీదికి తెచ్చింది. తమ పార్టీ ఎంపీలను రాజీనామా చేయిస్తానని వైకాపా అధినేత జగన్ గతంలో ఒకసారి ప్రకటించారు. దానికి అనంతర పరిణామంగా ఆయనిప్పుడు కేంద్రానికి గడువుని, తమపార్టీ ఎంపీల రాజీనామాలకు తేదీని ఖరారు చేశారంతే. అయినా దాన్ని అంత తేలిగ్గా తీసిపారేయలేని పరిస్థితి. జగన్ మొదట ప్రకటించినప్పటి పరిస్థితులు వేరు. ఇప్పటి రాజకీయ వేడి వేరు.అది తెలుసు గనకే తెలుగుదేశం పార్టీ ఒక్కసారిగా జూలు విదిల్చింది. బీజేపీ మీద విమర్శల దాడిని తీవ్రం చేసింది. పనిలో పనిగా పార్లమెంటు మళ్లీ ప్రారంభమయ్యే రోజుదాకా..అంటే మార్చిఅయిదు దాకా గడువు పెట్టారు. ఇదీ ఒకరకంగా పాత గడువే. కాకపోతే ఇప్పుడా గడువుని తెలుగుదేశం సాధికారికంగా అమలు చేయాల్సిన అగత్యం ఏర్పడింది. పోటాపోటీలు పడి మంత్రుల చేత ఒకరు..ఎంపీల చేత మరొకరు రాజీనామాలు చేయించినంత మాత్రాన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దిగివస్తుందన్న గ్యారంటీ ఉందా అంటే ఎవ్వరూ చెపప్లేని స్థితి. అదీగాక పట్టుమని పది పన్నెండు నెలల్లో ఎన్నికల రానున్న తరుణంలో ఈ రాజీనామాల బెదిరింపులు ఏ స్థాయిలో పనిచేస్తాయో కూడా ఆలోచించాలి.

ఆంధ్రప్రదేశ్లో నెలకొన్న పరిస్థితిని ఎవరికి వారు రాజకీయంగా తమకు అనుకూలంగా మలుచుకునే బృహత్ యజ్ఞంలో రాజకీయ పార్టీలు తలమునకలై ఉన్నాయి. ఎవరైతే మొదటి అడుగేస్తారో వారిదే అంతిమంగా పైచేయి అవుతుందన్న సాదాసీదా సూత్రాన్ని పాటించే ప్రయత్నంలో ఎవరికి వారున్నారు. అందులో భాగంగానే వైకాపా ముందుగా రాజీనామాల పర్వాన్ని తెరమీదికి తెచ్చింది. తమ పార్టీ ఎంపీలను రాజీనామా చేయిస్తానని వైకాపా అధినేత జగన్ గతంలో ఒకసారి ప్రకటించారు. దానికి అనంతర పరిణామంగా ఆయనిప్పుడు కేంద్రానికి గడువుని, తమపార్టీ ఎంపీల రాజీనామాలకు తేదీని ఖరారు చేశారంతే. అయినా దాన్ని అంత తేలిగ్గా తీసిపారేయలేని పరిస్థితి. జగన్ మొదట ప్రకటించినప్పటి పరిస్థితులు వేరు. ఇప్పటి రాజకీయ వేడి వేరు.అది తెలుసు గనకే తెలుగుదేశం పార్టీ ఒక్కసారిగా జూలు విదిల్చింది. బీజేపీ మీద విమర్శల దాడిని తీవ్రం చేసింది. పనిలో పనిగా పార్లమెంటు మళ్లీ ప్రారంభమయ్యే రోజుదాకా..అంటే మార్చి అయిదు దాకా గడువు పెట్టారు. ఇదీ ఒకరకంగా పాత గడువే. కాకపోతే ఇప్పుడా గడువుని తెలుగుదేశం సాధికారికంగా అమలు చేయాల్సిన అగత్యం ఏర్పడింది. పోటాపోటీలు పడి మంత్రుల చేత ఒకరు..ఎంపీల చేత మరొకరు రాజీనామాలు చేయించినంత మాత్రాన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దిగివస్తుందన్న గ్యారంటీ ఉందా అంటే ఎవ్వరూ చెప్పలేని స్థితి. అదీగాక పట్టుమని పది పన్నెండు నెలల్లో ఎన్నికలు రానున్న తరుణంలో ఈ రాజీనామాల బెదిరింపులు ఏ స్థాయిలో పనిచేస్తాయో కూడా ఆలోచించాలి. అందుకే ప్రజల్లో ఈ రాజీనామాల పర్వం మీద ఎంతమాత్రం సానుకూలత కనిపించడం లేదు. మోడీని ఒప్పించే నిర్మాణాత్మక చర్యలను ప్రజలు కోరుకుంటున్నారు. ఆత్మాభిమానానికి చిహ్నంగా రాజీనామాల అంశం పనికొస్తుందేమో గాని మోడీ మీద ఒత్తిడి తేవడానికి ఎంతమాత్రం చాలదన్నది జనాభిప్రాయంగా ఉంది.

ఏతావాతా తేలుతున్నదేమిటంటే..అటు కేంద్రంలోని బీజేపీ..ఇటు ఏపీలోని తెలుగుదేశం ఎవరికి వారు పట్టుదలగానే ఉన్నారు. కేంద్రం స్థూలంగా ఒక సిద్ధాంతాన్ని రూపొందించుకున్నది. తెలుగుదేశం ఒత్తిడికి లొంగకూడదన్నది దాని సారాంశం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిది నిధుల సమస్య. అభివృద్ధి ఎజెండా. అందులోనూ తెలుగుదేశం ప్రభుత్వం మిత్రపక్షం. మిత్రులతో దూకుడుగా పోతున్నదన్న అపప్రధ రాకుండా చంద్రబాబు నాయుడు సకల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దానివల్ల ఆయనకు లాభమెంతో..నష్టమూ అంతే ఉన్నది. కేంద్రంతో లాలూచీ పడిన భావనకు ఆస్కారమివ్వకూడదు. అది ఆంధ్రుల సెంటిమెంటుకి సంబంధించిన అంశం. ఇక రెండోది..కేంద్రంతో తెగేదాకా లాగితే వచ్చేది కూడా రాకుండా చేశారన్న అపఖ్యాతి మూటకట్టుకోవాల్సి వస్తుంది. మౌలికంగా ఇదంతా రాజకీయాలతో ముడిపడి ఉన్నందున..రాజకీయాల్లోఎప్పుడే గాలి ఎటు తిరుగుతుందో చెప్పలేము కాబట్టి బొమ్మా బొరుసు రెంటినీ సమతూకంతో చూసుకోక తప్పదు. అందుకే ఈ మొత్తం వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం తెలుగుదేశం బలహీనతగా భావిస్తున్నదేమోననిపిస్తున్నది. దానికితోడు అంచెలంచెలుగా నడవాల్సిన వత్తిడి రాజకీయాలు ఒక్కుమ్మడిగా నడపాల్సి రావడంతో కోతిపుండు బ్రహ్మ రాక్షసి అయినట్టు కనిపిస్తున్నది. నాలుగేళ్ల దాకా ఇద్దరూ మేల్కొలేదా అని ప్రశ్నిస్తున్న వాళ్ల సంఖ్య ఇందుకే రానురాను ఎక్కువవుతున్నది. తెలుగుదేశం ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఇది చాలామందికి మంచి ఆయుధంగా ఉపకరిస్తున్నది. నిజానికి ఇది నిజమైన ప్రశ్నే. ఎన్నికల తరుణం సమీపిస్తున్నందున అందరూ మేల్కొంటున్నారన్న విమర్శల్లోనూ సహజత్వం ఉంది. కాని దీని లోతుల్లోకి వెళితే నాలుగేళ్ల ఎదురుచూపు అనేది 2014 పరిస్థితుల దృష్ట్యా అనివార్యమనిపిస్తోంది. ఎలాగంటే..సహజంగా ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆరు మాసాల పాటు హనీమూన్ కాలంగా భావిస్తారు. కొత్త ప్రభుత్వం కాబట్టి..నిలదొక్కుకోవాలి.. మంచీచెడూ తెలుసుకోవాలి..అవగాహనకు రావాలి. అందుకే అటు కేంద్రంలోనైనా ఇటు రాష్ట్రాల్లోనైనా ప్రభుత్వాలు ఏర్పడగానే అటు ప్రజలు గాని, ప్రతిపక్షాలు గాని సంయమనంతో వ్యవహరిస్తాయి. పరిశీలనకే పరిమితమవుతాయి. ఆంధ్రప్రదేశ్లోనూ. చంద్రబాబుకి ముఖ్యమంత్రి పదవి కొత్త కాకపోయినా..ప్రభుత్వాన్ని నడపడం మొదటిసారి కాకపోయినా ఆనాడున్న ప్రత్యేక పరిస్థితుల్లో అదొక విషమ స్థితి. కాలూచెయ్యీ కూడదీసుకోవాల్సిన స్థితి..పుల్లాపుడకా సమకూర్చుకోవాలి. నీడ లేదు. ఇంకా చెప్పాలంటే తాడూ బొంగరం లేదు. అలాంటప్పుడు చంద్రబాబు ప్రభుత్వం విషయంలో ఏపీ ప్రజలు సహజంగానే బోలెడంత సమయం అవసరమవుతుందని భావించారు. ఇది వారి విజ్ఞతకు నిదర్శనం. ఈలోగా రాజకీయ సవాళ్లు..ఊహించని విధంగా కొన్ని సందర్భాల్లో హఠాత్ నిర్ణయాలతో దారి మార్చుకోవాల్సిన పరిస్థితులు..వీటన్నింటినీ ఎదుర్కొంటూ పాలన సాగుతూ వచ్చింది. కొత్త రాష్ట్రానికి బోలెడు అవసరాలు. ప్రాధాన్యతాక్రమంలో చేసుకురాగలిగేంతటి సమయం లేదు. ఏకకాలంలో అనేకాంశాలు పరిష్కరించుకోవాల్సి రావడం..కొత్త రాష్ట్రానికి ప్రాథమిక ఏర్పాట్లు చేసుకోవడం..దానికెవ్వరి సహకారం ఉండదు.. సొంత పలుకుబడితో..సమయస్ఫూర్తితో నెగ్గుకొచ్చు కోవాల్సిందే. కొత్త మిత్రత్వంలో మొదట్లో బోలెడంత విశ్వాసం ఉంటుంది..ఆశతో ఎదురుచూడటం ఉంటుంది.. కాస్తంత ఎదురుచూసి..సౌమ్యంగా గుర్తుచేయ డం ఉంటుంది..ఆ తర్వాత సాధికారికంగా వినతిపత్రాలతో విజ్ఞాపనలు చేయడం ఉంటుంది..ఈలోగా ఏవేవో కొన్నికొన్ని విదిలింపులు వస్తుంటాయి. పరిస్థితి పర్వాలేదనిపిస్తుంది. మొహమాటాలు పోయి క్షేత్రస్థితి తెలిసొచ్చేసరికి పుణ్యకాలం అయిపోతుంది. విషాదమేమిటంటే.... కేంద్రంలోనూ ఆ సమయంలోనే కొత్త ప్రభుత్వం. కొత్త ప్రధానమంత్రి. ఆమాటకొస్తే కొత్త ప్రధాని మోడీకి ఢిల్లీయే కొత్త. ఆయనకూ చాలా సమయం అవసరమన్న భావన. ఈ రెండు కారణాలతో మొదటి సంవత్సరం త్వరగా గడిచిపోయింది. ఆర్నెలల హనీమూన్ అన్న సంప్రదాయ భావనని అటు ఢిల్లీలోనూ ఇటు ఆంధ్రప్రదేశ్లోనూ సడలించినట్టయింది. ప్రధాని మోడీ దేశీయ సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో అధ్యయనం చేసి వాటి మీద దృష్టి పెట్టాల్సిన తరుణంలో ఆయన విదేశీ పర్యటనల మీద మోజు పడ్డారు. తొలి ఏడాది ప్రథమార్థంలోనే ఆయన విదేశీ టూర్లకు వెళ్లిపోయారు. నిజానికి సంకీర్ణ ప్రభుత్వంలో మిత్రపక్షరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ సమస్యల మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఒక కార్యాచరణ కార్యక్రమాన్ని అప్పుడే రూపొందించి ఉంటే ఈరోజు మోడీ ఇన్ని నిందలు భరించే అవకాశం వచ్చి ఉండేది కాదు. ఆ కార్యాచరణకు అనుగుణంగా అటుఇటుగా పథకాలు గాని, ప్రాజెక్టులు గాని నడుస్తుండేవి. ఆదిలో నిర్వహించాల్సిన బాధ్యతలను నిర్వహించకపోవడం దీనికంతటికీ మరొక కారణం!!

✦ వయ్యస్సారెస్

ఆఫ్ డ్రైవ్

వన్డేల్లో విరాడ్రూపం



క్రికెట్ అంటే భారతీయ యువతరం గంగవెర్రులెత్తిపోతుంది. భారతీయ జట్టు గెలిస్తే సంబర పడిపోతుంది. ఓడిపోతే దిగాలుపడుతుంది. ఏదో కోల్పోయిన బాధ వారి మనసుల్ని ఆవహించేస్తుంది. ఓవర్ ఎక్స్పెక్టేషన్ దీనికి కారణం. ఆటను ఆటగా చూడరు. అన్ని మ్యాచుల్లోనూ మనమే నెగ్గాలనుకుంటారు. మనదే పైచేయి కావాలనుకుంటారు. అలా ఆశించి.. ఆశించి.. నీరసించిన మ్యాచ్లెన్నో ఉన్నాయి. వరల్డ్ కప్ దీనికి మినహాయింపు కాదు. భారత జట్టు ఫైనల్కి చేరిందంటే స్టేడియాలలో పెద్దపెద్ద స్క్రీన్లను ఏర్పాటుచేసి, మరీ ఆనందిస్తారు. ఇంతవరకూ భారత్లో క్రికెట్ అభిమానులకు దేవుడంటే సచిన్ టెండూల్కరే. అంతగా ఉర్రూతలూగించేశాడు సచిన్. సచిన్ రిటైరైన తరవాత అంతటి ఖ్యాతిని విరాట్ కోహ్లీ పొందుతున్నాడు. జట్టు నాయకత్వ బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి అతని బ్యాట్ మరింత పదును తేలింది. పరుగులు ధారాళంగా కురుస్తున్నాయి. దుందుడుకు వైఖరికీ, పరుష వ్యవహార శైలికి అతను పెట్టింది పేరు. మహేంద్ర సింగ్ ధోని ఎంత కూల్గా ఉంటాడో.. కోహ్లీ అందుకు పూర్తి వ్యతిరేకంగా ఉంటాడు. పరుగులతో పాటూ.. విజయాల వరద పారిస్తున్న విరాట్రూపాన్ని ప్రదర్శిస్తున్నాడు.

సరిగ్గా పదేళ్ళ క్రితం ఓ కుర్రాడు సాధించిన ఘనత యావద్దేశ దృష్టినీ ఆకర్షించింది. భారతీయులలో అధికశాతం మక్కువ చూపే క్రికెట్లో 19ఏళ్ళ లోపు యువకుల విభాగంలో ప్రపంచ కప్ను సాధించి తెచ్చాడీ యువకుడు. అతడే విరాట్ కోహ్లీ. 5 అడుగుల 9 అంగుళాల పొడవున్న కోహ్లీ పిచ్పైకి దిగాడంటే విశ్వరూపాన్ని చూపిస్తాడు. పరుగుల వర్షం కురిపిస్తాడు. మధ్యలో ఛేంజ్ బౌలర్గానూ ఉపయోగపడతాడు. ఒక ద్వైపాక్షిక సిరీస్లో 500 పరుగులు సాధించిన ఏకైక బ్యాట్స్మ్యాన్ కోహ్లీ. దక్షిణాఫ్రికాతో శుక్రవారం ముగిసిన 6 వన్డేల సిరీస్లో అతనీ ఘనతను సొంతం చేసుకున్నాడు. సిరీస్ కూడా 5-1తేడాతో భారత్ వశమైంది. ఆరో వన్డేలో బౌండరీ కొట్టి 71 పరుగులు చేరుకున్నప్పుడు 500 పరుగుల మైలు రాయిని చేరాడు. ఇదే సమయంలో వన్డేల్లో 35వ సెంచరీని కూడా పూర్తిచేశాడు. మొత్తం ఆరు వన్డేల్లో 558 పరుగులు సాధించాడు. ఇంతవరకూ అత్యధిక పరుగుల రికార్డు రోహిత్ శర్మ పేరుమీద ఉంది. 2013-14 సీజన్లో అతను ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్లో 491 పరుగులు చేశాడు. అదే సిరీస్లో ఆసీస్ ఆటగాడు. 478 పరుగులు సాధించాడు. 2008 కోహ్లీ అంతర్జాతీయంగా వేగంగా 17వేల పరుగులు సాధించిన ఆటగాడిగా కూడా ఘనతను అందుకున్నాడు. 200 వన్డేల్లో 9500 పరుగులు చేసిన ఆటగాడు కోహ్లీ. దక్షిణాఫ్రికాకు చెందిన డివిలీర్స్ 215 వన్డేల్లో ఈ ఘనతను సాధించాడు. వంద పైనా క్యాచ్లు అందుకున్న క్రికెటర్ల క్లబ్లో కూడా చేరాడు విరాట్. ఈ ఘనత సాధించిన 30వ ఆటగాడితడు. భారత్ తరపున సౌరవ్ గంగూలీ, సురేష్ రైనా వంద పైన క్యాచ్లు పట్టిన క్రీడాకారుల జాబితాలో చోటు సంపాదించారు.

ఆగస్టు 18న కోహ్లీ శ్రీలంకతో తొలి మ్యాచ్ ఆడాడు. 2011లో టెస్ట్ మ్యాచ్ల్లో అరంగేట్రం చేశాడు. ఇంతవరకూ 66 టెస్టు మ్యాచ్లాడి 21 సెంచరీలు సాధించాడు. మొత్తం 5554 పరుగులు చేశాడు. 55 టీ ట్వంటీల్లో 1956 పరుగులు సాధించాడు. అందులో 18 అర్ధసెంచరీలు. టెస్టు మ్యాచ్ల్లో 243, వన్డేల్లో 183, టి ట్వంటీల్లో 90 కోహ్లీ అత్యుత్తమ స్కోర్లు.

1988 నవంబర్ 5న ఢిల్లీలో కోహ్లీ జన్మించాడు. అతని తండ్రి ప్రేమ్ కోహ్లీ క్రిమినల్ లాయర్. మూడేళ్ళ వయసుకే బ్యాట్ చేతబూని బంతి విసరమంటూ తండ్రిని అడిగేవాడట. అతనిలోని ఆసక్తిని గమనించిన కుటుంబం ప్రోత్సహించింది. ఓ అరుదైన క్రికెటర్ను దేశానికి అందించింది.


✦ కెవిఎస్

కొండముచ్చు కానుక!



కొండముచ్చులను చూస్తే కోతులు పారిపోతాయి. కోతుల బెడదను ఎదుర్కోవడానికి కొండముచ్చును పెంచే వారున్నారు. కొండముచ్చును కట్నం ఇచ్చిన వారి గురించి ఇంతవరకూ ఎక్కడా కనలేదు, వినలేదు. హర్యానాలో ఓ గ్రామంలో ఒక రైతు తన కుమార్తె పెళ్ళికి కట్నంగా వియ్యాల వారికి కొండముచ్చును ఇచ్చాడట. తమను ఆటపట్టిస్తున్నాడని వియ్యాల వారు ఆ రైతుపై దాడి చేస్తారేమోనని అంతా అనుకున్నారు. వియ్యాల వారికి కోపం రాలేదు సరికదా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బు అయ్యారట. అసలింతకీ కొండముచ్చు ప్రస్తావనను తెచ్చింది వరుని తల్లితండ్రులే. పెళ్ళిచూపులకు వరునితో పాటు వచ్చిన అతడి తల్లితండ్రులు పిల్ల నచ్చిందని చెప్పగానే కట్నం ఏమి ఇమ్మంటారని వధువు తండ్రి అడగగానే, మా ఇంట్లోఅన్నీ ఉన్నాయి. ఏమిస్తారు ?అని ప్రశ్నించి, వీలుంటే ఒక కొండముచ్చును కట్నంగా ఇప్పించమని అడిగారట. ఇదేదో ఆటపట్టించడానికి అడిగేరేమోననుకుని వధువు తండ్రి గుచ్చిగుచ్చి అడిగారట. లేదు, నిజంగానే కొండముచ్చు ఎక్కడైనా దొరికితే పట్టుకొచ్చి ఇవ్వండి అన్నారట. వధువు తండ్రి ఎక్కడెక్కడో తిరిగి మొత్తం మీద కొండముచ్చును సంపాదించి ఇవ్వగానే, వరుని తల్లితండ్రులు ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసి తర్వాత తేరుకున్నారట. నిశ్చితార్థానికి వచ్చిన మహిళలు బుగ్గలు నొక్కుకున్నారట. వరుని తండ్రి మాత్రం సరదగా అన్నా, నిజంగానే కొండముచ్చును తెచ్చి ఇచ్చిన వధువు తండ్రిని అదే పనిగా ప్రశంసించారట. తమ పొలాల్లో చేతికంది వస్తున్న పంటలను కోతులు ధ్వంసం చేస్తున్నాయనీ, వాటి నుంచి నివారణకు కొండముచ్చు బాగా పని చేస్తుందని తెగ సంబర పడిపోయాడట.

టెన్షన్ అంటే చెప్పిన సినిమా అది



సాయినాథ్ సంభాషణం

తోటపల్లి సాయినాథ్
9394449777

సినిమా టెన్షన్ అంటే ఏమిటో తెలియచెప్పింది. నేను మాటల రచయితగా పనిచేసిన కుర్రది - కుర్రాడు చిత్ర షూటింగ్లో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. దాన్ని మేము జన్మలో మరిచిపోలేము. హీరో హీరోయిన్లు తప్పించుకుని ఓ ఇసుకలారీ ఎక్కి పారిపోతుండగా చిత్రీకరించే సన్నివేశమది. నరసింహారావు గారి కెమెరామ్యాన్ వివిఎస్ఆర్ స్వామి. ఇసుక హైడ్రాలిక్ లారీతో ఇసుక పోసేస్తుంది. అప్పుడు వీరిద్దరు లారీ ఎడ్జ్ని గట్టిగా పట్టుకోమని చెప్పారు. కానీ అది గుర్తులేక చేతులు వదిలేసారు. క్రేన్ పైన ఉన్న స్వామిగారు కేకలు పెట్టారు. కింద ఉన్న రేలంగిగారు గట్టిగా పట్టుకోండని కేకలుపెట్టాం. పట్టుదొరక్క వారు కిందపడ్డారు. ఇసుకలో కూరుకుపోయారు. వెంటనే నాతో సహా షూటింగ్లో ఉన్న అందరం చేతులతోనే ఇసుక తోడి హరీష్, దీప్తిని బయటికి తెచ్చాం. అప్పటికి షాక్ తిన్న దీప్తి స్పృహ తప్పింది. వాళ్ళ అమ్మ గారు గగ్గోలు పెట్టారు. ఆ సమయంలో చల్లటి నీళ్ళు తెచ్చి, రేలంగి గారు ఆమె మొహంపై చల్లారు. దీనితో ఆమె తేరుకుని కళ్ళు తెరిచింది. ఆ సంఘటన తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు గగుర్పొడుస్తుంది. చిత్రం నిర్మాణంలో ఎన్నిరకాల టెన్షన్లు ఉంటాయో చెప్పడానికి ఇదో ఉదాహరణ.



నవ్వించిన సందర్భం

సినిమాల పబ్లిసిటీ గురించి మాట్లాడుతూ కూడా ఓ జోక్ చెప్పినవ్వించారు రేలంగి. చరిత చిత్ర బ్యానర్ లో అప్పట్లో సుమన్, భానుచందర్లని హీరోలుగా పెట్టుకొని రేలంగి దర్శకత్వంలో తమ్మారెడ్డి భరద్వాజ ఇద్దరు కిలాడీలు అనే యాక్షన్ చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రం పబ్లిసిటీ లో తమ్మారెడ్డి భరద్వాజ, రేలంగి నరసింహా రావు అని రెండు పేర్లు రాశారు. ఇది చూసి, మీరిద్దరూ కిలాడీలని పబ్లిసిటీ చేస్తున్నారేంటని జనం జోక్ చేసేవారు.

డాక్టర్ శ్రీరంగ నాయకులు పాలకొల్లులో ప్రముఖ వైద్యులు. రేలంగి నరసింహారావు తండ్రి. ఆయన తన కుమారుడి ఆశ - ఆశయం తెలుసుకుని డాక్టర్ని చేయాలన్న ప్రయత్నాన్ని విరమించుకున్నారు. చెన్నైలో - అందరితోపాటు రైటర్గా ఉంటున్న దాసరిగారికి పరిచయం చేశారు. అలా జరిగిన పరిచయం బి.వి.ప్రసాద్గారి దగ్గర ఊరికి ఉపకారి చిత్రం, కె.ఎస్.ఆర్. దాస్ గారి దగ్గర అప్రెంటిస్గా ఓనమాలు దిద్దుకుంది. దాసరి నారాయణరావు తీసిన సంసారం- సాగరం చిత్రంతో అసిస్టెంట్డైరెక్టర్గా పని చేశారు. అప్పటి నుంచి ఏడేళ్ళలో డైరెక్టర్ అయ్యారు. కోవైచెళి యన్ నిర్మించిన చందమామకి దర్శకత్వం వహించారు. కాని ఆ చిత్రం కొన్ని ఇబ్బందుల వల్ల విడుదల కాలేదు. రాంబాబుగారు తీసిన నేను మా ఆవిడ చిత్రంతో ఆయన డైరెక్షన్ హాస్య చిత్రాల వైపు మళ్ళింది. చంద్రమోహన్, ప్రభ ఇందులో హీరో హీరోయిన్లు. అక్కడి నుంచి వరుసగా ఏమండోయ్ శ్రీ మతిగారు (చంద్రమోహన్), ఇల్లంత సందడి (చంద్రమోహన్) చిత్రాలతో కామెడీ డైరెక్టర్ అనే ముద్ర బలపడింది. ఇప్పటి వరకూ 75 చిత్రాలకి దర్శకత్వం వహించారు. రాజేంద్రప్రసాద్తో చేసిన ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్ళాం, ఇద్దరు పెళ్ళాల ముద్దుల పోలీస్ సూపర్ హిట్ కామెడీ చిత్రాలు. నరేష్, సీత కాంబినేషన్లో తీసిన పోలీస్ భార్య కూడా హిట్ అందుకుంది. ఆయన 75 చిత్రాలలో దాదాపు 50 చిత్రాలు హిట్టయ్యాయి. అందులో 40 చిత్రాలు కామెడీ హిట్లు. శోభన్ బాబు హీరోగా చేసిన సంసారం చక్కని కుటుంబ కథా చిత్రం. అక్కినేని నాగేశ్వరరావు గారితో చేసిన దాగుడు మూతల దాంపత్యం మంచి హిట్ చిత్రం. అసలు నరసింహరావు గారు అనగానే రాజేంద్రప్రసాద్తో చేసిన వరస కామెడీ చిత్రాలు గుర్తుకువస్తాయి. ఆయన చేసినన్ని కామెడీ చిత్రాలు తెలుగులో బహూశా ఎవ్వరూచేసి ఉండరేమో. అన్ని కామెడీ చిత్రాలు చేసిన డైరెక్టర్గా తన ఇంటిపేరు నిలబెట్టుకున్న రేలంగి గారికి తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ప్రత్యేక స్థానముంది. దాసరి గారికి ప్రియాతిప్రియమైన శిష్యులలో ప్రథములు రేలంగి నరసింహారావు. అందువల్లనేనేమో 74 వ సినిమా ఎర్రబస్సుకు దాసరి సెకండ్ యూనిట్ డైరెక్టర్గా రేలంగిని నియమించారు. సభ్యత, సంస్కారం, సహృదయత, సరళంగా మాట్లాడడం - రేలంగి నరసింహారావు ప్రత్యేతలు. ఆయన్ని కలిసిన ఎవ్వరి కైనా ఎంత సహజంగా సింపుల్గా ఉన్నారనిపిస్తుంది. అస్సలు సినిమా మనిషికి ఏ ఎక్స్ట్రాలు లేవేంటి అనిపించడం సహజం.

త్యాగాలు మావి భోగాలు ద్రోహులకా!

● కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణపై కేంద్రానికి లేఖ ఇవ్వాలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్



జనగామ, ప్రభ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎందరో అమరుల త్యాగ ఫలంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో త్యాగాలు మావి, భోగాలు తెలంగాణను వ్యతిరేకించిన ద్రోహులకా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కోవ లక్ష్మణ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కేవీఎల్ఎన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో అమరుల త్యాగ ఫలమే రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. రాష్ట్రాన్ని వ్యతిరేకించిన ద్రోహులే నేడు ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉంటూ తెలంగాణ ద్రోహులుగా మారారని అన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నారని, అభివృద్ధి ముసుగులో ప్రజలను మోసం చేస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు.

గత ప్రభుత్వంలో నిరుద్యోగులకు 610జీఓల ద్వారా 80 వేల ఉద్యోగాలు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు ఉద్యోగాలు పొందారని విమర్శించిన కేసీఆర్ నేడు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్రంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు అరకొర నిధులు కేటాయించి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమిని, దళిత ముఖ్యమంత్రి, తండాలు గ్రామపంచాయతీల ఏర్పాటు చేయడం, 6 శాతం రిజర్వేషన్ నుండి పది శాతానికి పెంచుతామని చెప్పి దళితులను విస్మరించారన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకను నొక్కివేసే విధంగా ఉద్యమాలు చేపడితే 144సెక్షన్ విధిచండం ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ టీఆర్ఎస్ పార్టీ, టీడీపీ పార్టీ ఒకే పార్టీగానే కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, అందుకే టీడీపీ పార్టీలో ఉన్న వారంతా టీఆర్ఎస్‌లో మంత్రులుగా కొనసాగుతున్నారని, ఉద్యమాలు చేసిన వారంతా రోడ్డున పడే పరిస్థితి తీసుకు రావడానికి కేసీఆర్‌కే చెల్లిందన్నారు. పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, భూకబ్జాలు, అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. బీజేపీ అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుందని, అందుకోసం తెలంగాణ రాష్ట్రం కూడా టీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ మార్చి చివరికల్లా గ్రామగ్రామాన బీజేపీ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఎస్సీలపై చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ కోసం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీతో కేంద్రానికి లేఖ ఇప్పించాలని ఆయన అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎస్సీ వర్గీకరణపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధితో యూపీఏ ప్రభుత్వానికి లేఖ ఇచ్చామని అప్పుడు పార్లమెంటులో బిల్లు పెడితే తాము మద్దతు ఇస్తామని చెప్పినా కూడా కాంగ్రెస్ పార్టీ వర్గీకరణపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం బీసీ వర్గీకరణ పార్లమెంటులో బిల్లులో లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిందని, రాజ్యసభలో వ్యతిరేకించి వీగిపోయే విధంగా ప్రయత్నం చేసిందని గుర్తు చేశారు. వర్గీకరణ బిల్లు వీగిపోకుండా చేయాలనే వివిధ పార్టీలచే మంతనాలు చేస్తున్నారని, ఇప్పటికైనా వర్గీకరణపై బీజేపీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఇంచార్జీ అంజన్‌కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్‌రెడ్డి, పెద్దగాని సోమయ్య, అజీవన సహయోగి, జిల్లా ఇంచార్జీ హన్మంతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగరి మహెందర్, కొంతం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శివరాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

4 గంటలు..30 ప్రశ్నలు

● సీసీఎస్‌లో వర్మను విచారించిన అధికారులు ● జీఎస్‌టీ వివాదంలో తొలిసారి ఠాణాకు ఆర్జీవీ ● షూటింగ్ నుంచి వ్యక్తిగత దూషణల వరకు సాగిన విచారణ ● శుక్రవారం మరోమారు విచారణకు రావాలని ఆదేశం



సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో వర్మ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ రూపొందించిన 'గాడ్ సెక్స్ అండ్ ట్రూత్' షార్ట్ ఫిలిం వివాదం చిలికి చిలికి చివరకు వర్మ పోలీస్ స్టేషన్ గడప తొక్కేలా చేసింది. జీఎస్టీ వివాదంలో ఆయనపై మహిళా సంఘాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నోటీసులు పంపగా రెండుసార్లు ఆయన షూటింగ్ బిజీ వల్ల డుమ్మా కొట్టారు. అయితే మూడో నోటీసుతో శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్‌లోని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌కు వర్మ విచారణకు హాజరయ్యారు. సీసీఎస్ అదనపు డీసీపీ రఘువీర్ నేతృత్వంలోని పోలీసు బృందం వర్మను సుదీర్ఘంగా విచారించింది.

సుమారు నాలుగు గంటల పాటు కొనసాగిన విచారణలో ముందస్తుగానే ప్రిపేర్ చేసుకున్న 25-30 ప్రశ్నలను వర్మకు సంధించారు. వాటిలో ఐటీ యాక్ట్ ప్రకారం మహిళలను అశ్లీలంగా చూపించడం తప్పు.. దీనికి మీ సమాధానం ఏమిటి? మీ ట్విట్టర్, ఫేస్‌బుక్ అకౌంట్లలో పెట్టిన పోర్న్ స్టార్ మియా మాల్కోవా ఫోటోలు ఎక్కడివి? ఓ టీవీ చానల్ చర్చలో విశాఖపట్నంకు చెందిన మహిళ మీద మీరు చేసిన కామెంట్లు అభ్యంతరకరం కాదా? దేవితో పోర్న్ సినిమా తీస్తాననడం ఎంతవరకు కరెక్ట్? ఈ సినిమాకు భారతీయ చట్టాలు వర్తించవు అని మీరు అంటున్నారు.. దీనికి మీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయి? సినిమాను అమెరికాలో తీశాను. అక్కడ నుంచే ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేశామని చెబుతున్నారు. సినిమాను ఎలా తీశారు? పెట్టుబడి ఎవరు పెట్టారు? విమియో వెబ్‌సైట్‌కు ఈ సినిమాను ఎంతకు అమ్మారు? సినిమాలో నటించిన మాల్కోవాకి డబ్బులు ఎక్కడి నుంచి ఇచ్చారు? తదితర ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.

జీఎస్టీని వర్మ తీయలేదట: సీసీఎస్ అదనపు డీసీపీ

జీఎస్టీ సినిమాను తాను తీయలేదని దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ చెప్పారని సీసీఎస్ అదనపు డీసీపీ రఘువీర్ తెలిపారు. ఈ రోజు వర్మను విచారించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ సినిమాలో తనకు ఎలాంటి సంబంధం లేదని, కేవలం కాన్సెప్ట్ మాత్రమే తనదని వర్మ చెప్పారని తెలిపారు. ఈ నేపథ్యంలో కేసుకు సంబంధించి చాలా సాంకేతిక సాక్ష్యాధారాలు సేకరించాల్సి ఉందని, అన్ని వైపుల నుంచి కేసును లోతుగా దర్యాప్తు చేస్తామని తెలిపారు. సత్యమేవ జయతేను సత్య మియా జయతే అంటూ వర్మ ట్వీట్ చేసిన అంశాన్ని కూడా ఈ కేసులోనే చేరుస్తామని చెప్పారు. నగ్నంగా ఉన్న మాల్కోవాతో వర్మ ఉన్న ఫోటోలను ఆయన ల్యాప్‌టాప్ నుంచి డౌన్‌లోడ్ చేసి, ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతామని, ఆ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఈ ఫోటోలన్నీ ఎలా వచ్చాయి? మీరు ఏం తీశారు? ఎందుకు తీశారు? అనే విషయాలను తదుపరి విచారణలో ప్రశ్నిస్తామని డీసీపీ తెలిపారు. సినిమాను ఎక్కడ తీసినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. భారతీయ పౌరుడు విదేశాల్లో తప్పు చేసినా ఇక్కడ శిక్షించవచ్చని తెలిపారు. సినిమా షూటింగ్‌లో ఆయన ఇన్వాల్వ్ అయ్యారా? లేదా? అనే విషయాన్ని తేల్చాల్సి ఉందని చెప్పారు. స్కైప్ ద్వారా తాను డైరెక్ట్ చేశానని.. ఆ సినిమా అశ్లీల చిత్రం కాదని, ఒక ఆర్ట్ ఫిల్మ్ అని వర్మ చెబుతున్నారు.. అయితే ఆయన చెప్పే విషయాలను తాము పట్టించుకోబోమని డీసీపీ తెలిపారు.

రుజువైతే ఏడేళ్ల వరకూ జైలు శిక్ష పడే అవకాశం

ఈ కేసు సాధారణ కేసు కాదని, ఆషామాషీగా విచారించలేమని, టెక్నికల్‌గా చాలా ఆధారాలను సేకరించాల్సి ఉందన్నారు. ఒకవేళ వర్మ దోషిగా తేలితే రెండేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్షపడే అవకాశం ఉందని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి కేసుల్లో 50 శాతం రుజువయ్యాయని చెప్పారు. విచారణకు వర్మ పూర్తిగా సహకరించారని తెలిపారు. ఆయనను అరెస్ట్ చేసే అంశానికి సంబంధించి ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కోర్టులో ప్రవేశపెట్టేందుకు అవసరమైన ఆధారాలను సేకరించిన తర్వాతే అరెస్ట్‌పై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కేసును మరింత లోతుగా విచారణ జరిపేందుకు ఆయనకు మరో నోటీస్ ఇచ్చామన్నారు. విచారణను పూర్తి చేయడానికి సమయం పడుతుందన్నారు. సినిమాకు సంబంధించి సోషల్ మీడియాలో వర్మ అనేక లింక్స్ పెట్టారని చెబుతున్నారని.. ఈ లింక్స్‌ను పరిశీలిస్తామని లింక్స్ అందుకున్న వారి నుంచి సమాచారం సేకరిస్తామని, ఆ లింక్స్ వర్మ అఫీషియల్ పేజీ నుంచి వెళ్లాయో.. లేదో పరిశీలిస్తామని, ఈ ఆధారాలు కేసు దర్యాప్తులో కీలకంగా మారుతాయని తెలిపారు.

పాస్‌పోర్ట్ వెరిఫై చేస్తాం

వర్మ పాస్‌పోర్ట్ వెరిఫై చేస్తామని, అతను నిజంగానే ఇతర దేశాలకు వెళ్లి జీఎస్టీని తీశాడా? అన్నది విచారిస్తామన్నారు. ఇంకా మిగతా టెక్నికల్ ఆధారాలకు సంబంధించి మూడు రోజుల సమయం కావాలని వర్మ కోరారని, ఈ విషయంలో లీగల్ సలహా తీసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామని అదనపు డీసీపీ రఘువీర్ స్పష్టం చేశారు.

వర్మ ల్యాప్‌టాప్ సీజ్..

వర్మతో విచారణను ముగించిన పోలీసులు ఆయన ల్యాప్‌టాప్‌ను సీజ్ చేశారు. తదుపరి విచారణకు శుక్రవారం రావాలని నోటీసు జారీ చేశారు. ఇదిలా ఉండగా, వర్మ కేసు విచారణ నేపథ్యంలో ఎలాంటి ఘటనలు తావివ్వని రీతిలో సీసీఎస్ పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.

శిక్ష పడుతుందో? లేదో? చెప్పలేం: దేవి

వర్మపై కేసు వేసిన సామాజిక కార్యకర్త దేవి స్పందించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ఇది తాను ఒక్కదాన్నే వేసిన కేసు కాదని, మహిళా సంఘాలు వేసిన కేసని అన్నారు. ఇది మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని, ఈ కేసును సీరియస్‌గా తీసుకోవాలని పోలీసులను కోరామని అన్నారు. నేరం జరిగిందని విచారణలో తేలితే ఆ నేరం ఏ స్థాయిలో జరిగితే అందుకు తగ్గ శిక్షపడేలా చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారని దేవి తెలిపారు. అయితే చట్టాల్లో చాలా తికమకలుంటాయని, దానికి తోడు ఐటీ యాక్ట్ మరింత తికమకగా ఉంటుందని అన్నారు. కనీసం చార్జిషీటు పడే వరకు ఏమీ చెప్పలేమని వ్యాఖ్యానించారు. డబ్బున్నవారు పవర్‌ఫుల్ లాయర్లను పెట్టుకుంటారని, చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటారని అన్నారు. శిక్ష పడుతుందా? లేదా? అనేది చెప్పలేమని, అయితే పోలీసుల పట్ల తమకు నమ్మకం ఉందని దేవి అన్నారు. వర్మను తీసుకొచ్చి ఇంతసేపు విచారిస్తారని తాను అనుకోలేదని, కానీ పోలీసులు విచారించి, సాక్ష్యాధారాలను పరిశీలిస్తున్నారన్నారు.

మహిళ దారుణ హత్య

● తల, మొండెం వేరుచేసిన హంతకులు

● వివాహేతర సంబంధమే హత్యకు కారణమా?



హత్యకు గురైన మహిళ వినోద

గూడూరు, ప్రభ న్యూస్ : వివాహిత మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం వరంగల్ జిల్లా, గూడూరు మండలంలో చోటుచేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోనుగోడు గ్రామ శివారు టేకులతండాకు చెందిన భూక్య వినోద (35) కౌలుకు తీసుకున్న మొక్కజొన్న చేనుకు నీళ్లుకడుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుందని తెలిపారు. చిన్నకుమారుడు, వారి బంధువులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో వారు గూడూరు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై యాసిన్, రామారావులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సంఘటన వివరాలను సిఐ రమేష్ నాయక్, డిఎస్పి నరేష్ కుమార్‌లకు అందచేశారు. వారు సంఘటన స్థలానికి చేరుకొని విచారణను చేపట్టారు. పోలీస్ డాగ్ స్కాడ్‌తో విచారణ చేసి ఆధారాలను సేకరించే ప్రయత్నం చేశారు. మృతురాలి భర్త మూడురోజుల క్రితం హైదరాబాద్‌కు ఉపాధి పని కోసం వెళ్లినట్లు బంధువులు తెలిపారు. కొన్ని రోజులక్రితం వ్యవసాయ బావి వద్ద స్టాటర్ పోయిందని పక్క చేలులోని రైతులతో గొడవ జరిగిందని తెలిపారు. అయోధ్యపురం గ్రామంలోని ఓ వ్యక్తితో వివాహేతర సంబంధమే ఈ హత్యకు దారితీసి ఉండొచ్చని బంధువుల ఆరోపిస్తున్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులున్నారు.

ఏప్రిల్‌లో బదిలీలు, ప్రమోషన్లు

● ఉప ముఖ్యమంత్రి కడియం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉపాధ్యాయ సంఘాలతో శనివారం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి ఉపాధ్యాయ సంఘాల అన్ని సమస్యలను విన్నారు. సమావేశం మంచి సుహృద్భావ వాతావరణంలో జరిగిందని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెప్పారు. రాష్ట్రంలో 10 శాతం మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల వ్యవహార శైలితో అందరికీ ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారని ఇదేవిధంగా పనిచేస్తూ అక్షరాస్యతలో దేశ సగటుకంటే తక్కువగా ఉన్నందున మరో 15 శాతం అక్షరాస్యతను పెంచినట్టయితే దేశ సగటును అధిగమిస్తామని అందుకు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ఇకపై ఉపాధ్యాయ సంఘాలతో ప్రతి మూడు నెలలకొకసారి సమావేశం ఏర్పాటు చేస్తామని, సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌ను కూడా అందిస్తామన్నారు. సీఎల్స్, ఐచ్ఛిక సెలవులపై పాత విధానాన్నే అవలంభిస్తామని ఉపాధ్యాయ సంఘాలకు చెప్పారు.

జూన్ 1 నుంచి ఏప్రిల్ 12 వరకు విద్యా సంవత్సరం కొనసాగించాలని నిర్ణయించిన నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి ఇదే విధానం అమలు జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్‌లోపు పరిష్కరించి సర్వీస్ రూల్స్ రూపొందించి పదోన్నతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే బదిలీలపై ఏప్రిల్‌లో మరోసారి జరిగే సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. డిప్యూటీ డిఈవో, డిఈవోల భర్తీకి చర్యలు తీసుకుంటామని అయితే పర్యవేక్షణపై ప్రత్యామ్నాయంపై పరిశీలిస్తున్నట్టు చెప్పారు. సీసీఈ కొనసాగించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు.

పరీక్షలను యథావిధిగా నిర్వహిస్తాం

ఇంటర్, డిగ్రీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని, పరీక్షల నిర్వహణకు ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు సహకరించబోమని చెప్పిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రాములు, ప్రధాన కార్యదర్శి చావ రవి, టి పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పి సరోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి చెన్నకేశవరెడ్డి ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు భుజంగరావు, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు మారెడ్డి అంజిరెడ్డి, తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాలస్వామి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడీ రాజన్న, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె కృష్ణుడు తదితరులు పాల్గొనగా ఉన్నత విద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, పాఠశాల విద్య సంచాలకులు జి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ రూపకల్పనపై ఈటల సమీక్ష

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో జరిగిన ఈ సమీక్షలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణరావు, కార్యదర్శి శివశంకర్, సంయుక్త కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యత మేరకు వివిధ పద్దులపై చర్చించారు.

స్ట్రీట్ వెండర్స్ కోసం ప్రణాళిక

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నగర వీధుల్లో వ్యాపారం చేసుకునే స్ట్రీట్ వెండర్స్ కోసం నియమ నిబంధనలు రూపొందించే ముందే ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. స్ట్రీట్ వెండర్స్ చట్టంలోని మినహాయింపులను ఇంతకు ముందు అమలు చేయలేదని పిటిషనర్ పేర్కొనడం అవాస్తవమని ప్రభుత్వం తెలిపింది.



రిమ్స్‌కు మరిన్ని నిధులు

● కేంద్ర సహాయ మంత్రి హంసరాజ్ గంగారాం

ఆదిలాబాద్ , ప్రభన్యూస్ : రిమ్స్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 150 కోట్ల నిధులు విడుదల చేసిందని, దీంతో రిమ్స్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి హంసరాజ్ గంగారాం అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హంసరాజ్ గంగారాం మాట్లాడుతూ రిమ్స్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేసిందని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 150 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు. రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి కేంద్రం అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధుల మంజూరు కు కృషి చేస్తుందని, రిమ్స్ డాక్టర్ కె అశోక్ సైతం రిమ్స్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె అశోక్ రోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. తాము కేంద్ర ప్రభుత్వం మంత్రుల అయినప్పటికి రాష్ట్రప్రభుత్వానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఇందులో భాగంగానే రిమ్స్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే అనేకంగా అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందేందుకు తనవంతు కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

హస్తినలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు పుట్టిన రోజు వేడుకలను తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు, వ్యక్తిగత కార్యదర్శులు, సిబ్బంది దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ అధికార నివాసమైన 23, తుగ్లక్ రోడ్‌లో ముఖ్యమంత్రి 65వ జన్మదినాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఢిల్లీలోని ముఖ్యమంత్రి అదనపు వ్యక్తిగత కార్యదర్శి అమరేందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో నివసిస్తున్న వందలాది మంది తెలంగాణ వాసులు, కేసీఆర్ అభిమానులు, తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలతో ఆయన నివాస భవనం హోరెత్తిపోయింది.

2030 నాటికి రోడ్లపైకి ఎలక్ట్రిక్ వాహనాలు

● చార్జింగ్ స్టేషన్లకు ప్రత్యేక టారిఫ్

● విద్యుత్ సంస్థల సీఎండీ ప్రభాకరరావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశంలో విద్యుత్ వాహనాల పరిశ్రమ దిన దినాభివృద్ధి చెందుతన్నదని దీనికి తగ్గట్టుగా విద్యుత్ సంస్థలు సంస్థాగతంగా సన్నద్ధం కావాలని దక్షిణాది విద్యుత్ సంస్థల సంఘం అధ్యక్షుడు టీఎస్ విద్యుత్ సంస్థల సీఎండీ డి.ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. పాండిచ్చేరిలో ప్రారంభమైన రెండురోజుల ఎస్ఆర్‌పిసి 33వ సదస్సులో భాగంగా శనివారం ప్రభాకర్ రావు అధ్యక్షోపన్యాసం చేశారు. సదస్సులో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యుత్ సంస్థల అధిపతులు వెలిబిచ్చిన అభిప్రాయాలు, సమస్యలు తదితర అంశాలపై ప్రభాకర్ రావు స్పందించారు. కాలుష్యాన్ని బాగా తగ్గించడానికి ఎకో ఫ్రెండ్లీ వాహనాల వాడకాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. భారత్‌లో కూడా విద్యుత్ వాహనాల పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు.

2030 నాటికి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థలో నూటికి నూరుశాతం, వ్యక్తిగత వాహనాల్లో 40శాతం విద్యుత్ వాహనాల వినియోగం ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. పెట్రోల్ మాదిరిగానే వాహనాలకు విద్యుత్ చార్జింగ్ సదుపాయాలను వేగంగా, విరివిగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఆటోమొబైల్ పరిశ్రమ నుంచి వస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ వాహనాలకు చార్జింగ్ చేసే ఏజెన్సీలను ప్రత్యేక విద్యుత్ వినియోగదారులుగా గుర్తించి వారికి ప్రత్యేక టారీఫ్ నిర్ణయించాలన్నారు.

బొగ్గు కొరతపై జాగ్రత్త

విద్యుత్ ఉత్పత్తికి అవసరమన బొగ్గు నిల్వలు చాలినంతగా లేక పోవటం వల్ల ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని కేంద్ర విద్యుత్ సంస్థ (సీఇఏ)కు తెలిపామన్నారు. సీఇఏ కూడా కోల్ కంపెనీలతో సంప్రదింపులు జరిపిందన్నారు. విద్యుత్ ఉత్పి కేంద్రాల్లో చాలినంత బొగ్గును నిల్వచేయాలని కోరిందన్నారు. భవిష్యత్తులో బొగ్గు కొరత ఎదురు కాదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేవారు. గ్రిడ్ ఆపరేషన్లను విఘాత పరిచే విధంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని సీఎండీ ప్రభాకర్ రావు వెల్లడించారు. వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

24గంటల విద్యుత్‌పై హర్షం

తెలంగాణరాష్ట్రంలో వ్యవసాయరంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం పట్ల సమావేశం హర్షం వెలిబుచ్చింది. సమావేశానికి ఆతిథ్యమిచ్చిన నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ డైరెక్టర్ తంగ పాండ్యన్ తన ప్రారంభ ఉపన్యాసంలో తెలంగాణ రాష్ట్రం 24గంటల విద్యుత్‌ను ప్రస్తావించారు. విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నదని కొనియాడారు. తమిళనాడు, కర్నాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి రాష్ట్రాల వారు కూడా తెలంగాణ సర్కార్‌ను అభినందించారు.

ఎస్టీ జాబితాలో వాల్మీకులను చేర్చాలి

● 12న ఢిల్లీలో న్యాయ విజ్ఞాపన దీక్ష: వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి ప్రకటన



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని వాల్మీకీ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్ చేసింది. ఆ మేరకు ఆ సంస్థ అధ్యక్షుడు ఎం. సుభాష్‌చంద్రబోస్ ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గత ఏడాది డిసెంబర్ 2న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకులను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చుతూ ఏకగ్రీవ తీర్మానం చేసిందని ఆయన గుర్తు చేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, రానున్న మలిదశ బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటులో బిల్లు పెట్టి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వాల్మీకులు ఎస్టీలుగా, ఎస్సీలుగా రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో సైతం 5 జిల్లాల్లో ఎస్టీలుగా కొనసాగుతున్నప్పటికీ, మిగతా 8 జిల్లాల్లోనే అన్యాయం జరుగుతూ వచ్చిందని సుభాష్ చంద్రబోస్ వివరించారు. న్యాయబద్ధమైన తమ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అమలు చేయాలని అన్నారు. ఈ మేరకు ''నేను సైతం - చలో ఢిల్లీ'' పేరుతో ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. వాల్మీకుల న్యాయ విజ్ఞాపన దీక్ష పేరుతో మార్చి 12న తాము చేపట్టబోయే ప్రదర్శనకు పార్టీలకు అతీతంగా వాల్మీకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

విభజన వల్లే ఏపీ సమగ్రాభివృద్ధి

● మాజీ కేంద్ర మంత్రి జైరాం రమేష్



తిరుపతి, ప్రభ న్యూస్ బ్యూరో: సమైక్య రాష్ట్రం విభజించడం వల్లనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలన్నీ సమగ్రంగా అభివృద్ధి చెందడానికి దోహదపడిందని కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 హామీలు, అమలు అనే అంశంపై తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ నేతృత్వంలో ఏర్పాటైన ప్రత్యేకసమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైరాం రమేష్ మాట్లాడుతూ విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో మేలు జరిగిందన్నారు. విభజన జరగకపోతే ఒక్క హైదరాబాద్ మాత్రమే అభివృద్ధి చెందేదని, విభజన కారణంగా జాతీయ స్థాయి విద్యాసంస్థలు, పరిశ్రమలు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు తరలి వస్తున్నాయన్నారు. విభజన అశాస్త్రీయంగా జరిగిందని పదే పదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న విమర్శలను ఖండిస్తూ ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతో పోరాడి విభజన చట్టాన్ని సశాస్త్రీయంగా చేసుకోవచ్చునన్నారు. వాస్తవానికి సశాస్త్రీయంగా తెలుగువారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే విభజన చేయడం జరిగిందన్నారు. విభజన చట్టంలో కాంగ్రెస్ పార్టీ కొన్ని అంశాలను పొందుపర్చడం వల్లనే ఐఐటి, ఐజర్ వంటి విద్యాసంస్థలు తిరుపతికి వచ్చాయన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్‌ను, వైజాగ్‌లో పెట్రోల్ యూనివర్శిటీ, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విభజన చట్టంలో పెట్టామన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్తి న్యాయం చేస్తుందన్నారు.

24,25న న్యాయాధికారుల సమావేశం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్ జూబిలీ హిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఈ నెల 24, 25న రెండు రోజుల పాటు నిర్వహించనున్న సౌత్ జోన్ రీజినల్ కాన్ఫరెన్సులో పాల్గొనే న్యాయాధికారులను నామినేట్ చేస్తూ ఉమ్మడి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు 20 మంది సీనియర్ సివిల్ జడ్జీలు,10 మంది జూనియర్ సివిల్ జడ్జీలను నామినేట్ చేసినట్లు రిజిస్ట్రార్ జనరల్ తెలిపారు. న్యాయ సంస్థల్లో పెరిగిపోతున్న నాణ్యత, సవాళ్లు, అవకాశాలు అనే అంశంపై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

11 రైళ్లలో ఆకస్మిక తనిఖీలు


హైదరాబాద్, ఆంధ్రప్రభ : దక్షిణమధ్య రైల్వే పరిధిలోని 11 రైళ్లల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న 196 మందిపై కేసులు నమోదు చేశారు. శనివారం ఉదయం నిర్వహించిన ఈ తనిఖీల్లో టికెట్ లెస్ ట్రావెలర్స్‌కు జరిమానా విధించి రూ.63,375 వసూలు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. జోన్ పరిధిలోని మనోహరాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ ,ప్యాసింజర్ రైళ్లలో ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో హైదరాబాద్ డివిజన్ రైల్వే డీఆర్ఎం అరుణ్‌కుమార్ జైన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనెజర్ శ్రీధర్, సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ సెంథిల్, ఆర్‌పిఎఫ్ స్టాఫ్ పాల్గొన్నారు.



ఔషధాలు,వైద్యపరికరాలకు
వేర్వేరు జీఎస్టీ ఉండాలి

న్యూఢిల్లీ: ఔషధ సంస్థల జీఎస్టీ రేట్ల నుంచి వైద్యపరికరాలను వేరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిక్కీ సూచించింది. ఔషధాలకు, వైద్య పరికరాలకు ఒకేవిధమైన పన్నురేటు సరికాదని, దీనిని విభజించాలని కోరింది. ఇండియా ఫార్మా-మెడికల్ డివైస్ - 2018 సదస్సు సందర్భంగా వైద్యపరికరాల తయారీ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఒకరు కేంద్ర రసాయన, ఎరువుల శాఖమంత్రి అనంత్ కుమార్‌ను కలిశారు. ఆయుష్మాన్ భారత్ బీమా పథకం అమలు గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని ఫిక్కీ ఒక ప్రకటనలో పేర్కొంది. నూతన చట్టం ద్వారా ఔషధాల నుంచి ఆరోగ్య పరికరాలను వేరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపింది. అంతర్జాతీయ విధానాల మేరకు మనదేశంలోనూ చర్యలు ఉండాలని కోరారు. దేశీయ సంస్థలు ఐఎస్ఓ, ఐఈసీ ప్రమాణాలు పాటించడం ద్వారా ఎగుమతులకు అవకాశం కలగడంతోపాటు, దేశీయ రోగులకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వైద్యపరికర ఉత్పత్తి సంస్థల సీఈవో స్పష్టంచేశారు. ఔషధ తయారీ రంగంలో సమ్మిళిత అభివృద్ధి సాధనకు ప్రభుత్వం కొత్తగా వైద్య పరికరాల పాలసీని రూపొందిస్తున్నదని చెప్పారు. ప్రతి ఒక్కరికీ వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా వాణిజ్య మార్జిన్ల హేతుబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరికరాలపై దిగుమతి సుంకం పెంచకపోవడం పరిశ్రమకు సానుకూల అంశంగా పేర్కొన్నారు. దేశీయ దిగుమతులపై ఆధారపడకుండా, ఔషధ పరిశ్రమ పునరుజ్జీవానికి తక్షణ చర్యలు అవసరమని చెప్పారు. ఇందుకు నూతన పరిశోధనలు, ఆవిష్కణలను ప్రోత్సహించాలని, మేకిన్ ఇండియా ద్వారా దేశీయ ఔషధ ఉత్పత్తులకు ఊతమివ్వాలని అన్నారు. జాతీయ ఫార్మా ప్రైసింగ్ అథారిటీ ద్వారా ఫార్మా రంగంలో మరింత పారదర్శకత తీసుకువచ్చేలా, నియంత్రణలను హేతుబద్ధీకరించాలని ఫార్మా సంస్థలసీఈవోతాజా ప్రకటనలో వెల్లడించారు.

సౌదీ సదస్సుకు జైట్లీ



న్యూఢిల్లీ: 12వ ఇండో-సౌదీ అరేబియా సంయుక్త కమిషన్ (జేసీఎం) మీటింగ్‌లో పాల్గొనేందుకు కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ రెండు రోజుల సౌదీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. రియాద్‌లో జరిగే ఈ సదస్సుకు జైట్లీ వెంట మరికొందరు అధికారులు కూడా పాల్గొంటున్నారని ఆర్థికశాఖ వర్గాలు అధికారిక ప్రకటనలో వెల్లడించాయి. నేడు సౌదీ-ఇండియన్ బిజినెస్ కౌన్సెల్‌ను జైట్లీ ప్రారంభిస్తారు. ఆ తర్వాత సౌదీ జాతీయ హెరిటేజ్ అండ్ కల్చరల్ ఫెస్టివల్‌లో ఇండియా పెవిలియన్‌ను సందర్శిస్తారు. సౌదీ వాణిజ్య,పెట్టుబడుల మంత్రి మజిద్ అల్- ఖస్సాబితో సోమవారం సమావేశం అవుతారు. ఈ పర్యటనలో ఆదేశ ఉన్నత అధికారుల ప్రతినిధుల బృందంతోనూ జైట్లీ భేటీ అవుతారు. తిరిగి అదే రోజు సాయంత్రం స్వదేశానికి బయలుదేరి వస్తారని ఆర్థికశాఖ ప్రకటన వెల్లడించింది.

ఇండియన్ హోటల్స్ పునరుజ్జీవ చర్యలు

న్యూఢిల్లీ: వచ్చే ఐదేళ్ల కాలానికి వ్యూహాత్మక ప్రణాళికను ఇండియన్ హోటల్స్ ప్రకటించింది. ఎబిడిటా మార్జిన్లను 8 శాతం మేరకు పెంచుకునే దిశగా కార్యచరణ రచించింది. బ్యాలెన్స్‌షీట్ స్థిరీకరణకు ఆస్తుల పునరుద్ధరణ చర్యలు తీసుకోనున్నది. పునరుద్ధరణ, పునర్నిర్మాణం, పునర్‌ఆలోచన ప్రాతిపదికన భవిష్యత్ లక్ష్యాలు ఉంటాయని ఇండియన్ హోటల్స్ ఎండీ, సీఈవో పునీత్ చత్వాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆదాయ, లాభాల పెంపు చర్యలను పకడ్బందీగా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నామన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన బ్రాండ్‌కు దేశ, విదేశాల్లో మరింత ప్రాచుర్యం లభించేలా చేస్తామన్నారు. మా సేవల్లో తాజాదనం అంశాన్ని కొనసాగిస్తామని చెప్పారు. అంతర్జాతీయంగా నాలుగు ఖండాల్లో 144 అనుబంధ హోటళ్లను నిర్వహిస్తున్నామని, 11 దేశాల్లో 72 ప్రాంతాల్లో సేవలు విస్తరించడం జరిగిందని గుర్తుచేశారు.

ఎయిర్ ఒడిశా తొలి ఉడాన్ విమానం

అహ్మదాబాద్: ప్రాంతీయ విమాన సేవలకు ఉద్దేశించించిన ఉడాన్ పథకం కింద ఎయిర్ ఒడిశా తొలి విమానం రెక్కలు విప్పుకుంది. ముంద్రాలో గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఉడాన్ విమానాన్ని ప్రారంభించారు. భువనేశ్వర్‌కు చెందిన విమానయాన సంస్థ 50 ప్రాంతీయ రూట్లలో ప్రయాణీకులకు సేవలు అందించేందుకు అనుమతులు పొందింది. ఎయిర్ ఒడిశాను రాధాకాంత్ పానీ కుటుంబం ప్రమోట్ చేసింది. అహ్మదాబాద్‌కు చెందిన జీఎస్ఈసీ ఏవియేషన్ నెట్‌వర్క్‌లో రాధాకాంత్ కుటుంబం 60 శాతం వాటాను కలిగివుంది. తొలిదశలో అహ్మదాబాద్- జామ్‌నగర్‌తోపాటు, డ్యూ- అహ్మదాబాద్ మార్గంలో సేవలు అందించనుందని ఎయిర్ డెక్కన్ వ్యవస్థాపకుడు జీఆర్ గోపీనాథ్ వెల్లడించారు. డ్యూ విమాన సర్వీసును ఈనెల 25న ప్రారంభించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంగీకరించారు.



ఆదాయపన్నుల శాఖలో
ఈ-స్క్రూటినీ విధానం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇక నుంచి ఆదాయ పన్ను చెల్లింపునకు సంబం దించిన రిటన్స్ దాఖలు చేసుకోవంటంలో ఈ స్క్రూటిని విధానం అమల్లోకి తెస్తు న్నట్టు కేంద్ర ఆదాయ పన్నులశాఖ జాయింట్ కమిషనర్ మణిచంద్రన్ వెల్ల డించారు. శనివారం పార్క్ హోటల్‌లో ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అక్కౌంట్స్ ఇం డియా తెలంగాణ రాష్ట్ర విభాగం డైరెక్ట్ ట్యాక్సెస్ అన్న అంశంపై ఒక రోజు సెమినార్ నిర్వహించింది .తెలంగాణ విభాగం ఛైర్మెన్ అర్.చెంగళ్ రెడ్డి అద్యక్షతన నిర్వ హించిన ఈ కార్యక్రమంలో జేసి మణిచంద్రన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లోని ప్రధాన అంశాలపై మణిచంద్రన్ వివరణ ఇచ్చారు. దేశంలో మౌళిక రం గాలైన విద్య,వైద్యం , వ్యవసాయ రంగాలకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలి పారు. పన్నుల చెల్లింపుదారులు ఇక పైరిటన్స్ సబ్మిట్ చేసుకోవటంలో వ్యక్తిగ తంగానే కాకుండా సీఏల కన్సల్టేషన్ కూడా అవసరం లేదన్నారు. ఈ ప్రాసెసింగ్ ద్వారా ధృవపత్రాలను ఈ స్క్రూటిని ద్వారా పరిశీలించనున్నట్టు తెలిపారు. ఈ -స్క్రూటిని విధానంలో ఆడిటర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. షేర్ల మూలధనం, పన్నులు , వాటాల ప్రభావం తదితర అంశాలపై సదస్సులో ప్రస్తావించారు. అనంతరం ఛైర్మన్ ఆర్.చెంగల్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల పంజాబ్ నేష నల్ బ్యాంక్ ఉదంతంపై కేంద్రప్రభుత్వం కమిటీని నియమించిందన్నారు. ఢిల్లీకి చెందిన శివాజీ బి జాగరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీలో ఆరుగురు సీఏ లతోపాటు ఒక ప్రభుత్వాధికారి సభ్యులుగా ఉన్నట్టు వెల్లడించారు. పంజాబ్ బ్యాం కులో జరిగిన నిబంధనల ఉల్లంఘనలు , తప్పిదాలు , వాటికి సంబందించిన దిద్దు బాటు చర్యలు , తదితర అంశాలపై శివాజి కమిటీ సమగ్రమంగా అధ్యయనం చేసి ఆర్‌బీఐకి నివేదిక అందచేస్తుందని చెంగళ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదాయ పన్నుల విభాగం నిపుణులతోపాటుగా వివిధ ప్రాంతాలనుంచి 150 మంది చార్జెట్ అక్కౌం టెంట్లు ఈ సదస్సులో పాల్గొని తమ సందేహాలను నివృతి చేసుకున్నారు.

ఈవీ పాలసీ అక్కర్లేదు



• ఎలక్ట్రిక్ వాహన పాలసీపై కేంద్రం యూటర్న్! • తెరపైకి మొబిలిటీ ఎలక్ట్రిఫికేషన్ విధానం • ఊపిరి పీల్చుకున్న కార్ల తయారీ సంస్థలు • రెండు మూడేళ్లలో రోడ్డుపైకి బ్యాటరీ బైకులు,కార్లు • అగ్రశ్రేణి కంపెనీల ప్రకటన • ఆటోఎక్స్‌పో- 2018 సక్సెస్

న్యూఢిల్లీ: మితిమీరుతున్న కాలుష్యం, పెట్రో వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఎలక్ట్రిక్ వాహనాలను సత్వరమే రోడ్డెక్కించాల్సిన అవసరం ఉంది. కొన్ని ప్రత్యేక నియమ నిబంధనల ప్రకారం వీటిని వాహన ఉత్పత్తి సంస్థలు నిర్మించాలి. ఈ మేరకు సమగ్ర ఎలక్ట్రిక్ వాహన పాలసీని రూపొందిస్తాం. గత ఏడాది కాలంగా హడావుడి చేసిన కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా మనసు మార్చుకున్నది. ఈ నిర్ణయంపై యూ టర్న్ తీసుకుంది. సమగ్ర ఎలక్ట్రిక్ వానహ పాలసీ అవసరం లేదని చెప్పడం ద్వారా తమ ఉద్దేశాన్ని పరోక్షంగా వెల్లడించినట్లయింది. మూడు రోజుల కిందట కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి గడ్కరీ చెప్పిన మాటలు మార్కెట్ వర్గాలకు సాంత్వన చేకూర్చాయి. ఈవీ పాలసీకి బదులుగా కాస్తంత సరళతర నిబంధనలతో ఎలక్ట్రిక్ మొబిలిటీ ట్రాన్సిషన్ విధానం అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇంతకు ముందు ఈవీ షెడ్యూల్‌ను వేగవంతం చేయాలన్న సంకేతాలు అందుకున్న అనేక కార్ల కంపెనీలు, తాజా నిర్ణయంతో ఊపిరిపీల్చుకున్నాయి. తమ ఉత్పత్తులను విద్యుదీకరించే సవాళ్లలో నిర్ణీత గడువు ఒత్తిడిని ఎదుర్కొంటున్న సంస్థలు తాజా ప్రతిపాదనను స్వాగతిస్తున్నాయి. చార్జింగ్ మౌలికవనరులు, ఎలక్ట్రిఫికేషన్ వ్యవస్థ సమకూర్పు, విద్యుత్ అందుబాటు సౌకర్యం, పరికరాల సరఫరా, బ్యాటరీల సేకరణ వంటి అంశాలపై సదరు కార్ల కంపెనీలు ఒకింత ఆందోళ చెందాయి. హ్యూందాయ్, టాటా మోటార్స్ వంటి అగ్రశ్రేణి కార్ల ఉత్పత్తి సంస్థలైతే వచ్చే యేడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో ఎలక్ట్రిక్ కార్లను మార్కెట్‌లోకి తీసుకొస్తామని ప్రకటించాయి. మారుతి సుజుకి మాత్రం 2020 వరకు గడువు కోరింది. అయితే ఈవీ పాలసీకి బదులు ట్రాన్సిషన్ విధానం తెరపైకి రావడం కార్ల కంపెనీలపై ఒత్తిళ్లను తగ్గించింది.

బిగ్‌బైక్‌లపై పన్ను తగ్గింపునష్టదాయకం..

ఖరీదైన విదేశీ ద్విచక్ర వాహనాలపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిం చడం వ్యతిరేక ఫలితం ఇస్తుందని మెజార్టీ వర్గాలు అభి ప్రాయపడుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయం సరికాదని పే ర్కొంటున్నాయి. మేకిన్ ఇండియా విధానానికి ఇది శరాఘాతం అవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా 800 సీసీ ఇంజిన్ వాహనాలపై 60 నుంచి 75 శా తం పన్ను ఉంది. దీనిని 15-25 శాతం తగ్గించడం మూలంగా, పలు కం పెనీలు ఇండియాలో విడిభాగాల ప్లాంట్ల నిర్మాణంపై పునరాలోచన చేసే ప్ర మాదం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. అధిక దిగుమతి సుం కాలను ఎదుర్కొనే క్రమంలో బీఎండబ్ల్యూ, మోటోరాడ్డ్, నార్టాన్, ఇండియన్, ఎంవీ అగస్టా వంటి కొన్ని సంస్థలు ఇక్కడ చేపట్టి విడిభాగాల తయారీ పాంట్లు తుదిదశకు చేరుకున్న విషయం ఈ సందర్భంగా గమనార్హం.


ఆటో ఎక్స్‌పో -2018కి విశేష ఆదరణ

మొత్తంగా ఆరు లక్షల మంది సందర్శకులతో ఆటో ఎక్స్‌పో - 2018 ఆదరణ చూరగొన్నది. గ్రేటర్ నోయిడాలో వారం రోజుల పాటు జరిగిన ఈ ద్వైవార్షిక ప్రదర్శనకు గతేడాదికంటే ఎక్కువ మంది సందర్శకులు వచ్చారు. 14వ ఎడిషిన్‌లో పర్యావరణహిత వాహనాల థీమ్‌కు ప్రాధాన్యత కల్పించారు. ఎలక్ట్రిక్, హైబ్రిడ్, ఇథనాల్, బయో డీజిల్ ఆధారిత వాహనాలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్న నేపథ్యంలో, రానున్న రెండు మూడేళ్లలో ఇందుకు అనుగుణంగా వాహనాలను రోడ్డెక్కిస్తామని మారుతి, హుందాయ్, టాటామోటార్స్ వంటి అగ్రశ్రేణి సంస్థలు స్పష్టం చేశాయి. ఎలక్ట్రిక్ బైకులు, స్కూటర్లను తయారు చేస్తామని దిచక్ర వాహన సంస్థలు బజాజ్ ఆటో, టీవీఎస్ మోటార్ కంపెనీలు ప్రకటించాయి. 119 సంస్థలు పాల్గొన్న ఈ వేడుకలో 500పైగా ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు. 53 వాహనాల తయారీదారులు 100 ఉత్పత్తులను ఔత్సాహికులకు పరిచయం చేశారు. ఇందులో కొత్తగా మార్కెట్లోకి వచ్చిన 22 ఉత్పత్తులు ఉన్నాయి. అంతేగాక 18 విభాగాల్లో 81 ఉత్పత్తులను మార్కెట్ ముందుంచారు. కియా, కవాసాకి, క్లీవ్‌ల్యాండ్ సైకిల్‌వర్క్ వంటి 14 సంస్థలు ఈ ప్రదర్శనలో కొత్తగా అడుగుపెట్టాయి. ఇక జాగ్వార్ ల్యాండ్‌రోవర్, ఫోర్డు, వోక్స్‌వ్యాగన్, హార్లే డేవిడ్‌సన్, బజాజ్ ఆటో,రాయల్ ఎన్‌ఫీల్డ్, వీఈ వాణిజ్య వాహనాలు ఎక్స్‌పోకి దూరంగా ఉండిపోయాయి.

జూమ్‌కార్‌లో మహీంద్రా పెట్టుబడులు


ప్రజా రవాణా వాహనాలు, ట్రాక్టర్ల తయారీ దిగ్గజ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా జూమ్‌కార్ కంపెనీలో 176 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనుంది. అమెరికాకు చెందిన సెల్ఫ్ డ్రైవ్ రెంటల్ కార్, షేర్డ్ మొబిలిటీ సంస్థ అయిన జూమ్‌కార్‌తో ఈమేరకు ఒప్పందాలపై సంతకాలు చేసింది. దీంతో 16 శాతం వాటా మహీంద్రా అండ్ మహీంద్రాకు లభిస్తుంది. పరిమితి కాలానికి (వారం లేదా నెల రోజుల వ్యవధి) వినియోగ దారులు ఆన్‌లైన్ ద్వారా వాహనాలను బుక్ చేసుకునే సౌలభ్యం జూమ్‌కార్ కల్పిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వ్యాపారాన్ని విస్తరించాలని ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం ఈ కంపెనీకి 20 లక్షల మంది కస్టమర్లు ఉన్నారు. గతేడాది ఈ సంస్థ పీఈడీఎల్ పేరిట సైకిల్ షేరింగ్ సేవలను ఢిల్లీలో ప్రారంభించింది. ఈ స్మార్ట్‌ఫోన్ ఆధారిత లాకింగ్ సిస్టం ఈ సైకిల్ ప్రత్యేకత. ముంబై, బెం గళూరు, పూణెతోపాటు ఇతర నగరాలకూ ఈ పీఈడీఎల్ వాణిజ్యాన్ని విస్తరించారు. జూమ్‌కార్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న సంస్థల్లో ఎం అండ్ ఎంతోపాటు, ఫోర్డ్, నోకియా క్యాపిటల్, నోకియా గ్రోత్,అంఫైర్ ఏంజెల్స్, సెక్వోయా క్యాపిటల్ తదితర సంస్థలు ఇంతకు మునుపే పెట్టుబడులు పెట్టాయి.

నాడు



''మనం ప్రత్యామ్నాయ ఇంధన వన రుల వైపు దృష్టిసారించాలి. మీకు (కార్ల కం పె నీలు) ఇష్టం ఉన్నా.. లేకున్నా..ఈ ది శగా నేను ముందుకెళ్తాను. మీ అభి ప్రాయం కోసం ఎ దురు చూడటం లేదు. డీ జెల్, పెట్రోల్ వాహనాల ఉత్ప త్తులను రోడ్డె క్కనీ యం. మీరు మె చ్చినా.. మెచ్చకపోయినా.. నా ఆలో చన అమ లుచేస్తాను. దాంతో మీ అభివృద్ధే తగ్గుముఖం పడుతుంది. ఇప్పు డు న్న వృద్ధి కొనసాగితే, జాతీయ రహదారిని మరొక వరుస విస్తరించాల్సి వస్తుంది. ఇందుకు 80 వేల కోట్లు వెచ్చించాల. ఒక వేళ ఎలక్ట్రిక్ వాహనాల తా యారీకి మీరే చొర వచూపాలి. లేదంటే ప్రభుత్వమే బలంవంతంగా ఆ పని చేయి స్తుంది' అని గతేడాది సెప్టెంబర్‌లో గడ్కరీ హెచ్చరించారు. ఇప్పుడు స్వరం తగ్గించారు. పాలసీ అక్కర్లేదు.. పరివర్తన విధానం అమలు చేస్తే చాలని అంటున్నారు.

నేడు



''ఇప్పుడు కొద్దిమేర కార్యాచరణ అవ సరం. ఏరోజుకారోజు మార్కెట్లోకి కొత్త టెక్నా లజీ వస్తోంది. నియమాలు, నిబంధ నలు, పా లసీల కంటే టెక్నాలజీ ఎప్పుడూ ముందే ఉం టుంది. అం దునా, ఇండియా వంటి దేశాల్లో అమ లులో ఉన్న నిబంధనలు, నియం త్రణలు ఒక్క సారి గా మార్చివేయడం కష్టతరం. అందువల్ల ఎలక్ట్రిక్ కార్ల ది శగా కఠిన నిర్ణ యాలు అమలు సాధ్యం కాదు. కాకుంటే, ఆ దిశగా కా ర్యాచరణ ప్రారం భిం చడం అవసరం'' ఈవీ పాలసీ నిర్ణయ మార్పుపై నీతి ఆయోగ్ ముఖ్య కార్య దర్శి అమితాబ్‌కాంత్ వివరణ ఇది.

పరిహాసమా..!

'ఎలక్ట్రిక్ కార్లను వీలైనంత తర్వగా రోడ్డెక్కించాలని మాకు ఒకరోజు మీ రే చెప్పారు. హడావుడి చేశారు. పెట్రోల్, డీజెల్ కార్ల అమ్మకాలను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఇప్పుడేమో ఎలక్ట్రిక్ వాహన పాలసీ అవసరం లేదంటున్నారు. మాతో పరిహాసం ఆడుతున్నారా? పరిశ్రమ మనుగడకు ఇది మార్గం కాదు. ప్రస్తుత వ్యవస్థను మార్చమంటున్నారు.. దానికి మేం సిద్ధమే. భవిష్యత్‌లో ఇబ్బందులు ఉండొద్దనే అనుకుంటున్నాం' అని కార్ల తయారీ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఒకరు ఆవేదన వ్యక్తంచేశారు.

అమెజాన్‌లో జియో అమ్మకాలు



ఇకపై జియో ఫోన్లు ఈ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్‌లో లభ్యం కానుంది. రిలయన్స్ జియో, అమెజాన్ ఇండియా తమ భాగస్వామ్యాన్ని ధ్రువీకరించాయి. ఈ భాగస్వామ్యంలో జియో ఫోన్‌ను ఈక్కామర్స్ వెబ్‌సైట్లో కొనుగోలు చేసేందుకు వీలు కల్పిస్తున్నామని పేర్కొన్నాయి. ఈ వారం ప్రారంభంలో మొబిక్విక్ ద్వారా కూడా జియోఫోన్ బుకింగ్‌లను చేపట్టవచ్చని కంపెనీ చెప్పింది. రూ.1500కు జియోఫోన్‌ను అమెజాన్ ఇండియా లిస్ట్‌చేసింది. ముందస్తు మాదిరిగానే జియోఫోన్‌ను యాక్టివేట్ చేసుకోవడానికి, యూజర్లు తమ డివైజ్, దాని ఒరిజినల్ బాక్స్, ఆధార్ నెంబర్‌తో పాటు రిలయన్స్ డిజిటల్ స్టోర్ లేదా రిలయన్స్ జియో పార్టనర్ స్టోర్‌ను సందర్శించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28 వరకు దీనిపై ప్రత్యేక లాంచ్ ఆఫర్లను కూడా అమెజాన్ అందుబాటులో ఉంచుతోంది. అమెజాన్ పే బ్యాలెన్స్ ద్వారా జియో ఫీచర్ ఫోన్‌ను కొనుగోలు చేస్తే, కస్టమర్లకు 50 రూపాయల క్యాష్‌బ్యాక్ అందిస్తామని కంపెనీ చెప్పింది.

స్వల్పంగా తగ్గిన పసిడి



బులియన్ మార్కెట్లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, స్థానికంగా డిమాండ్ తగ్గడంతో బంగారం ధర స్వల్పంగా తగ్గింది. 10 గ్రాముల పసిడి రూ. 70 రూపాయలు తగ్గి రూ. 31,750కు చేరింది. పెళ్లిళ్ల సీజన్ కారణంగా గత మూడు రోజుల నుంచి పెరుగుతూ వచ్చిన బంగారం ధర రూ.31,820 స్థాయికి పరుగులు తీసింది. కాగా, వెండి ధరలు పుంజుకున్నాయని బులియన్ మార్కెట్ వర్గాలు తెలిపాయి. కిలోవెండి రూ. 370 పెరిగి రూ. 39.750గా ఉంది. నాణేల తయారీదారుల డిమాండే ఇందుకు కారణమని పేర్కొన్నాయి. ఎనిమిది గ్రాముల బంగారం ధర 24,800 రూపాయల వద్ద స్థిరపడింది. కాగా గత రెండు రోజుల్లో పసిడి ధర రూ .520 లాభపడింది. ప్రపంచవ్యాప్తంగా బంగారం 0.50 శాతం పడిపోయి 1,346.50 డాలర్లకు చేరుకుంది.

విశాఖ ఉక్కు లక్ష్యం రూ. 16వేల కోట్లు

• జనవరి నాటికి రూ. 13వేలకోట్లు టర్నోవర్ • ప్రగతి పథాన విశాఖ స్టీల్‌ప్లాంట్ • నేడే 37వ వ్యవస్థాపక దినోత్సవం • 32మంది మహనీయుల ప్రాణత్యాగం ఫలితం ఉక్కుసాధన


విశాఖపట్నం, ప్రభన్యూస్ బ్యూరో: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రగతిపథంలో ముందుకు సాగుతోంది. 2018 మార్చినాటికి రూ. 16వేల కోట్ల టర్నోవర్ సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది. ఈ ఏడాది జనవరినాటికి రూ.13వేల కోట్ల టర్నోవర్ సాధించగలిగింది. మిగిలిన రెండు నెలల్లో మరో మూడువేల కోట్లు టర్నోవర్ సాధిం చేందుకు అధికారులంతా పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారు. ఉక్కు ఉత్పత్తులకు అం తర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ నెలకొం ది. చైనా నుంచి ఒక దశలో తీవ్ర పోటీ ఎదురైనప్పటికీ అన్నింటినీ తట్టుకుని ఇప్పుడు వి శాఖ ఉక్కు ఇతర సంస్థలకు దీటుగా ఉత్పత్తితో పాటు విక్రయాలు జరుపుతుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం నాడు 37వ వ్యవ స్థాపక దినోత్సవ వేడుకలు జరుపుకోవ డానికి అంతా సన్నద్ధమైంది. వివరాల్లోకి వెళ్తే.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాంతో ఉవ్వెత్తున ఎగసిన ప్రజా ఉద్య మానికి అప్పటి కేంద్రప్రభుత్వం తలవంచక తప్పలేదు. ఉక్కు కర్మాగారం విశాఖపట్నంలోనే స్థాపించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరి గిన ఉద్యమంలో 32 మంది ప్రాణత్యాగం చేసిన తరువాత కేంద్రం స్పందించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా విశాఖపట్నంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటయ్యింది. ఈ ప్లాంట్ ఏర్పా టుకు 1971లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేశారు. 1982 ఫిబ్రవరి 18న విశాఖ స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభించింది. నాటి నుంచి నేటి వరకు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ మూడున్నర దశాబ్దాలను పూర్తి చేసు కుంది. ఈ నేపథ్యంలోనే శనివారం 36వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సిఎండి మదుసూధన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

పడిలేచిన కడలి తరంగం

ఎన్నో అంచనాలతో ప్రారంభమైన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రారం భంలోనే అనేక ఒడుదుడుకులను ఎదుర్కొంది. కర్మాగారం నిర్మాణం ఆలస్యం కావడంతో వ్యయం పెరిగి అప్పులు కూడా పెరిగిపోయాయి. వడ్డీ భారంతో 1998వ సంత్సరానికి స్టీల్‌ప్లాంట్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. అటువంటి పరిస్థితు ల్లో స్టీలు ప్లాంటు యాజమాన్యం, అధికారులు, కార్మికులు స మిష్టిగా పనిచేసి, కష్టించి ఉత్పత్తిని పెంచి, ప్రభుత్వ సహకారం కూడా కొంత తోడవ్వడంతో తక్కువ కాలంలోనే లాభాల బాట పట్టించారు. అంతేకాకుండా 2004 సంవత్సరానికి టర్నోవర్ రేంజ్ సాధించింది.

ఆర్ఐఎన్ఎల్‌గా ఆవిర్భావం

1972లో శంకుస్థాపన చేయబడిన విశాఖ స్టీల్‌ప్లాంట్ 1982 ఫిబ్రవరి 18 వరకూ స్టీల్ అథారటీ ఆఫ్ ఇండియా (సెయిల్) ఆధ్వర్యంలో ఉండేది. భారత ప్రభుత్వం 1982 ఫిబ్రవరి 18న రాష్ట్రీ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్)గా ఏర్పాటు చేసింది. ఆనాటి నుంచి విశాఖ ఉక్కు కర్మాగారం స్వతంత్ర ప్రతపిత్తిగల సంస్థగా కొనసాగుతోంది.



లాభాల బాటలో...

విశాఖ ఉక్కు కర్మాగారం 2001 నుంచి ఉత్పత్తిని క్రమంగా పెంచుకుంటూ అప్పులను తీర్చుకుంటూ లాభాల బాటలో పయనిస్తూ దేశీయ పారిశ్రామిక యవనికపై గర్వంగా నిలబడింది. మూడు మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఉత్పత్తి ప్రారంభించిన ఈ కర్మాగారం రూ.12,300 కోట్లతో విస్తరణ దిశగా ముందుకు సాగడంతో 6.3 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించింది. తాజాగా మరో నాలుగువేల కోట్లతో పాత యూనిట్లను ఆధునీకరించింది. దీంతో మరో పది లక్షల టన్నుల సామర్థ్యం పెంచుకోగలిగింది. ప్రస్తుతం 7.3 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తుంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ద్వారా 18,800 మంది శాశ్వత ఉద్యోగులు, మరో 25వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉపాధి పొందుతున్నారు. అయితే సొంత గనులు లేకపోవడం వల్ల లాభాల నుంచి ముడిసరుకుకు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రం నుంచి బైలడిల్లా ప్రాంతం నుంచి ముడిసరుకును ఇక్కడకు దిగుమతి చేసుకుంటుంది. ఎన్ఎండిసి నిబంధనల ప్రకారం అక్కడ నుంచి అవసరమైన గనులను కొనుగోలు చేస్తోంది.

ఎన్నో అవార్డులు సొంతం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు అనేక అవార్డు కూడా కైవసం చేసుకుంది. ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఓ సర్టిఫికెట్, ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఐఎస్ఓ-5001 సర్టిఫికెటేను సొంతం చేసుకుంది. అలాగే పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ సిఎస్ఆర్ అవార్డు 2013 సిఐఒ-100, క్వాంటీ సర్కిల్ తదితర పురస్కారాలను సొంతం చేసుకుంది.

సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ..

సామాజికసేవా కార్యక్రమం(సిఎస్ఆర్)లో భాగంగా ఉక్కు యాజమాన్యం జిల్లాలోని పరిశ్రమలకు ఆదర్శ నీయంగా నిలిచింది. వేల కోట్ల రూపాయలతో నిర్వాసితులకు కాలనీలు పరిసర ప్రాంతాల అభివృద్ధికి , ఉక్కు నగరం పర్యా వరణ పరిరక్షణకు యాజమాన్యం అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తుంది.

20 మి.టన్నుల సామర్థ్యం లక్ష్యం

చైనా వరుసుగా ఏర్పాటు చేస్తున్న స్టీల్ ఫ్యాక్టరీలతో విశాఖ ఉక్కు కొంత వరకు విలవిలలాడాల్సిన పరిస్థితులు నెలకొంది. నాణ్యతలేని ఉక్కును తక్కువ ధరకు చైనా కంపెనీలు విక్రయిస్తుండం, ధర తక్కువ కావడంతో ప్రజలు కూడా వాటిపైనే ఆసక్తి చూపించడంతో నాణ్యత కలిగి ఉన్నప్పటికీ విశాఖ ఉక్కు కొనుగోలు తగ్గుముఖం పట్టాయి. విశాఖ స్టీల్‌కు మార్కెట్‌లో అత్యంత ఆదరణ ఉంది. దీంతో దుబాయ్‌తో సైతం అనేక దేశాలకు విశాఖ ఉక్కును ఎగుమతి చేస్తుండడం అనేక ప్రాంతాల్లో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి ఉక్కు విక్రయాలు పెరిగేలా చేయడంలో సిఎండి మధుసూధన్ పూర్తి స్థాయిలో సఫలమయ్యారు. ప్రస్తుతం విశాఖ ఉక్కు ప్రగతి పదాన పయనిస్తుంది. అయితే పరిశ్రమలో తరచూ జరుగుతున్న ప్రమాదాలు మాత్రం కొంత వరకు ఉద్యోగులను ఆందోళనలోకి నెట్టే పరిస్థితి నెలకొంది. అయినప్పటికి ఉక్కు ఉద్యోగులు ఉక్కు సంకల్పంతో స్టీల్ ఉత్పత్తి , విక్రయాలు పెంచేందుకు రాత్రి పగలు తేడా లేకుండా విదులు నిర్వహిస్తున్నారు. 2025 నాటికి 20 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే లక్ష్యంగా వీరు ముందుకు సాగుతున్నారు.

డ్వాక్రా రుణాలు రద్దుచేస్తాం

ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్



వలేటివారిపాలెం , ప్రభ న్యూస్: తాము అధికారంలోకి రాగానే డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణాలను నాలుగు విడతలుగా రద్దుచేస్తామని ప్రతిపక్షనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలం బంగారక్కపాలెం నుంచి పోకూరు వరకు 13.4 కిలోమీటర్లు ప్రజాసంకల్పయాత్ర సాగింది. ప్రజాసంకల్ప యాత్రలో జగన్‌కు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మేళతాళాలు, మంగళవాయి ద్యాలతో, పార్టీ జెండాలతో, పూలతో ఘన స్వాగతం పలికారు. జగన్‌కు దారి పొడవునా మహిళలు నీరాజనాలు పలికారు. జగన్ రోడ్డు ఇరువైపులా నిలబడి ఉన్న ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. మహిళల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులందరికీ ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటానని అక్కడ వేచి ఉన్న వృద్ధులందరికీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వలేటివారి పాలెంలో పొగాకు రైతులతో మాట్లాడారు. పొగాకు రైతులు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పొగాకుకు సరాసరి క్వింటా రూ.150లకు కొనుగోలుచేస్తే గిట్టుబాటు అవుతుందని రైతులు జగన్ దృష్టికి తీసుకెళ్లారు. గత ఏడాది క్వింటాకు రూ.116.40లకు సరాసరిన కొనుగోలుచేశారని రైతులు చెప్పారు. ఈ ప్రాంత రైతులందరూ వర్షాభావంపై ఆధారపడి పొగాకు పండిస్తున్నట్లు రైతులు ఆయనకు తెలియజేశారు. ఎలాంటి నీటి వనరులు లేవని ఎకరాకు ఐదు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పలు మార్లు ధర్నా, రాస్తారోకోలు చేశామని తెలిపారు. రైతుకు మద్దతు ధర కల్పిస్తామని జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు.

'రౌండ్‌టేబుల్'కు జనసేన మద్దతు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలన్న ప్రధానమైన డిమాండ్‌తో విభజన హామీల సాధన సమితి ఆదివారం విజయవాడలో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ మద్దతు తెలిపారు. ఐదు కోట్ల మంది ప్రజల గొంతుక ప్రతిధ్వనించాలన్న లక్ష్యంతో తమ పార్టీ ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ఒక ప త్రికా ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో జనసేన ప్రతినిధి కూడా పాల్గొంటారని వెల్లడించారు.

బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయడం కోసం బంద్‌లు, రాస్తారోకోలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్ణయించింది. బీసీ రాజ్యాధికారం కోసం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం బీసీ భవన్‌లో జరిగిన బీసీ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, జి రమేష్, సి రాజేందర్, జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు అన్ని పార్టీలు 50 శాతం టికెట్లను కేటాయించాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టడం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టడం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. దేశంలో 56 శాతం ఉన్న బీసీలకు ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాధికారం లేకుండా బీసీలను దిక్కులేని వారిగా చేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో బీసీ బిల్లు పెట్టడానికి ఇదే సరైన సమయం అని ఇప్పుడు సాధించుకోకపోతే ఇంకెప్పుడు సాధించుకోలేమని అందుకే బీసీలు మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు.

20 నుంచి ఖైదీల స్పోర్ట్స్ మీట్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో జైళ్ళలో ఉన్న ఖైదీలకు ఈ నెల 20 నుంచి 22 వ తేదీ వరకు స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నారు. చర్లపల్లిలోని కేంద్ర కారాగారంలో ఈ క్రీడల పోటీలను నిర్వహిస్తున్నామని జైళ్ళ శాఖ డిజి వికె సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్,కబడ్డీ తదితర క్రీడలలో ఖైదీలకు పోటీలను నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని అన్ని జైళ్ళలో ఉన్న ఖైదీలు ఈ పోటీలలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. 20 వ తేదీన పోటీలను సంస్కరణల ద్వార పరివర్తన పొందిన మాజీ ఖైదీ ప్రారంభించనున్నారని, 22 వ తేదీన జరుగనున్న స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి హాజరు కానున్నారని వివరించారు.

హోలీమేరీ కాలేజీకి అవార్డు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : గడిచిన దశాబ్దకాలంగా సాంకేతిక విద్యలో తనదైన ప్రతిభను నిరూపించుకుంటున్న హోలీమేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల బెస్ట్ ఎమర్జింగ్ కాలేజీ అవార్డును సొంతం చేసుకుంది. శనివారం ఢిల్లీలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ అరిమండ వరప్రసాదరెడ్డి కేంద్రమంత్రి సత్యపాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 2001లో ప్రారంభమైన ఈ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో స్థిరపడ్డారు. అందుకుగానూ కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును అందజేసింది.

రైతు జేఏసీ ఆధ్వర్యంలో రేపు బంద్

ఆర్మూర్‌రూరల్, ప్రభ న్యూస్ : ఎర్రజొన్న, పసుపు పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని, ప్రభుత్వం ఎర్రజొన్నలకు ప్రకటించిన మద్దతు ధర రైతులకు సమ్మతం కాదని పేర్కొంటూ రైతు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంబంద్‌కు పిలుపునిచ్చారు. శనివారం ఆర్అండ్‌బి అతిథిగృహంలో సమావేశమైన రైతు కమిటీ ప్రతినిధులు ప్రభుత్వం క్వింటాలుకు రూ.2300 ధర కల్పించడం, రైతులకు సరిపోదని పేర్కొంటు అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్రగా వచ్చారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం ఎర్రజొన్నకు రూ.4500, పసుపుకు రూ.15 వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ రైతు ఆశించిన మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ, సూర్యాపేట జిల్లా
ఫారం-సి నోటిఫికేషన్

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు 10అ మినహాయింపు అనుసరించి రూల్ 6/12 చూడుము)

కలెక్టరు ఫైల్ నెం.జి/390/18 — తేది : 17.02.2018

సి.ఎ.ఎల్ఎ/ఆర్.డి.ఓ./ఫైల్ నెం.సి/1481/2017 — తేది : 12.02.2018

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారు దిగువ నిర్దిష్టపరిచిన సూర్యాపేట జిల్లాలోని మోతె మండలంలోని మామిళ్ళగూడెం గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం య.20.17 1/2 గుంటలు భూమిని 365 బిబి సూర్యాపేట నుండి ఖమ్మం వరకు జాతీయ రహదారి విస్తరణ కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము ఉన్నదని భావించనైనది.

కావున సూర్యాపేట జిల్లాలోని మోతె మండలంలోని మామిళ్ళగూడెం గ్రామములో ఉన్న భూమిని సుమారు విస్తీర్ణం య.20.17 1/2 గుంటలు భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది

గ్రామము : మామిళ్ళగూడెం — మండలం : మోతె — జిల్లా : సూర్యాపేట

క్రమ సంఖ్య	సర్వే నెంబర్ ఎస్.డి. రికార్డు	టైటిల్ రకము	భూమి రకము	భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ. గుం. మరియు చ॥ గ॥	భూమి పట్టాదారు, అనుభవదారు, ఆసక్తిదారుడు / తండ్రి పేరు లేదా భర్త పేరు	హద్దులు	ప్రదేశముపై ఉన్న చెట్లు, కట్టడములు మరియు ఇతరములు
1	2	3	4	5	6	7	8
1	37	పట్టా	ఖుష్కి	0.02	పోటు ఉపేందర్ రావు తండ్రి సత్యనారాయణ (ప / అ)	ఉ - 37 ద - 39 తూ - వాగు ప - 38	
2				0.07	పాలడుగు రమేష్ తండ్రి నాగయ్య (ప), తాళ్ళూరి శైలజ భర్త రవీందర్ రావు (అ)	ఉ - 37 ద - 39 తూ - వాగు ప - 38	బావి, తాటి చెట్లు-10 ఫెన్సింగ్
3	38	పట్టా	ఖుష్కి	0.05	గడ్డికొప్పుల వీరారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి (ప), పాలడుగు రమేష్ తండ్రి నాగయ్య (అ)	ఉ - 37 ద - 39 తూ - 37 ప - 36	
4				1.10	గడ్డికొప్పుల వెంకట్ రెడ్డి తండ్రి వీరారెడ్డి (ప/అ)	ఉ - 37 ద - 39 తూ - 37 ప - 36	2.5" పివిసి పైపులు బావి
5				0.03	గడ్డికొప్పుల వీరారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి (ప), సుంకర రమేష్ చంద్ర చౌదరి తండ్రి లక్ష్మణ్ రావు (అ)	ఉ - 37 ద - 39 తూ - 37 ప - 36	
6	36	పట్టా	ఖుష్కి	1.00 1/2	సుంకర రమేష్ చంద్రచౌదరి తండ్రి లక్ష్మణ్ రావు (ప), తాళ్ళూరి రవీందర్ రావు తండ్రి సూరయ్య (అ)	ఉ - 36 ద - 35 తూ - 38 ప - 32	2.5" పివిసి పైపులు, మామిడి చెట్లు - 8, టేకు చెట్లు-140
7				0.33 1/2	గద్దె పద్మావతి భర్త లచ్చయ్య (ప/అ)	ఉ - 36 ద - 35 తూ - 38 ప - 32	2.5" పివిసి పైపులు
8	31	పట్టా	ఖుష్కి	0.01	మామిడి నర్సింహ రావు తండ్రి చంద్రారెడ్డి (ప), సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి (ప), గిల్లిపెల్లి ఉమ భర్త లక్ష్మారెడ్డి (ప), తాటికొండ పూర్ణచందర్ రెడ్డి తండ్రి మట్టారెడ్డి (ప), అంబటి నాగమణి భర్త మోహన్ రెడ్డి (అ)	ఉ - 31 ద - తూ - 32 ప - 06	
9	32	పట్టా	ఖుష్కి	0.08	అంబటి మోహన్ రెడ్డి తండ్రి భద్రారెడ్డి (ప) అంబటి నాగమణి భర్త మోహన్ రెడ్డి (అ)	ఉ - 32 ద - 33 తూ - 36 ప - 31	తాటి చెట్లు-10
10					అంబటి అమృతారెడ్డి తండ్రి చిన్న భద్రారెడ్డి (ప / అ)	ఉ - 32 ద - 33 తూ - 36 ప - 31	
11				0.11	అంబటి ఎల్లారెడ్డి తండ్రి భద్రారెడ్డి (ప/అ)	ఉ - 32 ద - 33 తూ - 36 ప - 31	తాటి చెట్లు-6
12				0.18	అంబటి వెంకట్ రెడ్డి తండ్రి చిన్న భద్రారెడ్డి (ప / అ) అంబటి కళింగ రెడ్డి తండ్రి చిన్న భద్రారెడ్డి (ప / అ)	ఉ - 32 ద - 33 తూ - 36 ప - 31	తాటి చెట్లు-12
13				0.03 1/2	అంబటి మోహన్ రెడ్డి తండ్రి భద్రారెడ్డి (ప) అంబటి నాగమణి భర్త మోహన్ రెడ్డి (అ)	ఉ - 32 ద - 33 తూ - 36 ప - 31	
14	33	పట్టా	ఖుష్కి	0.05	అంబటి మోహన్ రెడ్డి తండ్రి భద్రారెడ్డి (ప) అంబటి నాగమణి భర్త మోహన్ రెడ్డి (అ) అంబటి అమృతా రెడ్డి తండ్రి చిన్న భద్రారెడ్డి (అ)	ఉ - 32 ద - 34 తూ - 36 ప -	
15				0.03	అంబటి మోహన్ రెడ్డి తండ్రి భద్రారెడ్డి (ప) అంబటి ఎల్లారెడ్డి తండ్రి భద్రారెడ్డి (అ)	ఉ - 32 ద - 34 తూ - 36 ప -	
16				0.21	గోళ్ళ రవిబాబు తండ్రి మాల కొండయ్య (ప / అ)	ఉ - 06 ద - 07 తూ - 31 ప - 05	
17	6	పట్టా	ఖుష్కి	0.21	గడ్డికొప్పుల ఎల్లారెడ్డి (ప) గడ్డికొప్పుల హైమావతి భర్త ఎల్లారెడ్డి (అ)	ఉ - 06 ద - 07 తూ - 31 ప - 05	
18				0.04	గడ్డికొప్పుల శ్రీనివాస్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (ప / అ)	ఉ - 06 ద - 07 తూ - 31 ప - 05	
19	5	పట్టా	ఖుష్కి	0.03 1/2	గడ్డికొప్పుల జయమ్మ భర్త నారాయణ రెడ్డి (ప) భూక్యా నీలా భర్త రాములు) నాయక్ (అ	ఉ - 05 ద - 04 తూ - 06 ప - రోడ్డు	
20				0.28 1/2	గడ్డికొప్పుల జయమ్మ భర్త నారాయణ రెడ్డి (ప/అ)	ఉ - 05 ద - 04 తూ -06 ప - రోడ్డు	బావి, 2.5" పి.వి.సి పైపులు, తాటిచెట్లు-2, టేకుచెట్లు-13
21	39	పట్టా	ఖుష్కి	0.07 1/2	గద్దె లింగయ్య తండ్రి రంగయ్య (ప/అ)	ఉ - 38 ద - 39 తూ - వాగు ప - 35	
22				0.02	గద్దె రామకృష్ణ తండ్రి లింగయ్య (ప / అ)	ఉ - 38 ద - 39 తూ - వాగు ప - 35	
23				0.01 1/2	గద్దె లచ్చయ్య తండ్రి లింగయ్య (ప) గద్దె పద్మావతి భర్త లచ్చయ్య (అ)	ఉ - 38 ద - 39 తూ - వాగు ప - 35	
24				0.01	గద్దె పద్మావతి భర్త లచ్చయ్య (ప) నూతలపాటి వెంకటేశ్వర్లు తండ్రి నందామయ్య (అ) నల్లమోతు గోవిందరావు తండ్రి వెంకట రామయ్య (అ)	ఉ - 36 ద - వాగు తూ - 39 ప - 34	
25	35	పట్టా	ఖుష్కి	0.02	బొల్లి రాములు తండ్రి నర్సయ్య (ప/అ)	ఉ - 36 ద - వాగు తూ - 39 ప - 34	
26				0.03	గద్దె పద్మావతి భర్త లచ్చయ్య (ప), కూరాకుల రాధాకృష్ణ తండ్రి కోటయ్య (అ)	ఉ - 36 ద - వాగు తూ - 39 ప - 34	
27	77	పట్టా	ఖుష్కి	0.02 1/2	గడ్డికొప్పుల శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట నారాయణ రెడ్డి (ప/అ)	ఉ - 06 ద - 77 తూ - వాగు ప - 04	
28				0.05	గడ్డికొప్పుల వీరారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి (ప/అ)	ఉ - 06 ద - 77 తూ - వాగు ప - 04	ప్లాట్
29				0.06 1/2	గడ్డికొప్పుల ఎల్లారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి (ప) బచ్చు రామకృష్ణ తండ్రి వెంకయ్య (అ -0.01 1/2), షేక్ జానిమియా తండ్రి మదార్‌సాబ్ (అ-0.02), గడ్డికొప్పుల హైమావతి భర్త ఎల్లారెడ్డి (అ-0.03)	ఉ - 06 ద - 77 తూ - వాగు ప - 04	ప్లాట్
30	4	పట్టా	ఖుష్కి	0.18	పాలడుగు సాయిబాబు తండ్రి వీరా రామచందర్ రావు (ప), గడ్డికొప్పుల హైమావతి భర్త ఎల్లారెడ్డి (అ-0.02), దండ పద్మ భర్త వీరారెడ్డి (అ-0.04), గడ్డికొప్పుల ఎల్లారెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి (అ-0.02 1/2), గడ్డికొప్పుల నర్సిరెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి (అ-0.02 1/2), శంకరమద్ది పద్మ భర్త వెంకట్ రెడ్డి (అ-0.04), గడ్డికొప్పుల వెంకట్ రెడ్డి తండ్రి ముక్కయ్య (అ-0.03)	ఉ - 05 ద - 04 తూ - 77 ప - వాగు	బాత్‌రూమ్, స్టేర్‌కేస్
31	244	పట్టా	ఖుష్కి	0.02	నవిలె వెంకన్న తండ్రి మైసయ్య (ప) రామినెని సాంబశివరావు (అ)	ఉ - రోడ్డు ద - 244 తూ - ప - 247	ఫెన్సింగ్ , 2.5" పివిసి పైపులు, ప్లాట్
32	247	పట్టా	ఖుష్కి	0.07	నవిలె నాగయ్య తండ్రి వెంకటయ్య (ప) నవిలె అప్పయ్య తండ్రి రామ కోటయ్య (ప) నవిలె భద్రయ్య తండ్రి రామకోటయ్య (ప), నవిలె గోపయ్య తండ్రి రామకోటయ్య (ప), రామినేని సాంబశివరావు (అ - 0.05) నవిలె పుష్ప, భర్త రామకోటయ్య (అ-0.01), నవిలె శ్రీనివాస్ తండ్రి రోశయ్య (అ) (0.01)	ఉ - 246 ద - 247 తూ - 244 ప - 248	బావి (నవిలె పుష్ప) (నవిలె శ్రీనివాస్)
33	248	పట్టా	ఖుష్కి	0.04	నవిలె సత్యవతి భర్త వెంకన్న (ప), నవిలె వెంకన్న తండ్రి రోషయ్య (ప), నవిలె అంజమ్మ భర్త రోషయ్య (ప), నవిలె శ్రీనివాస్ తండ్రి రోషయ్య (ప), నవిలె బిక్షం తండ్రి మైసయ్య (ప) నవిలె ఈదయ్య తండ్రి మైసయ్య (ప), నవిలె వెంకన్న తండ్రి మైసయ్య (ప), నవిలె తిరుపతయ్య తండ్రి గురువయ్య (ప), రణపంగు ప్రకాశం తండ్రి హనుమంతు (ప), రనపంగు హనుమంతు (ప), కామరాజు రవికుమార్ (అ)	ఉ - 245 ద - 248 తూ - 247 ప - 250	
34	259	పట్టా	ఖుష్కి	0.08	గుండెబోయిన శ్రీశైలం తండ్రి లింగయ్య (ప), నార్నె వెంకట నాగ సత్యనారాయణ ప్రసాద్ తండ్రి వెంకట గురునాథం (ప) చలమల్ల వెంకటేశ్వర రావు తండ్రి (ప) గార్లపాటి రామారావు తండ్రి వెంకటేశ్వరరావు (ప), గుజ్జు వెంకయ్య తండ్రి రామచంద్రయ్య (అ-0.03), కొండమన్‌మోహన్ తండ్రి నాగేశ్వర రావు (అ-0.05)	ఉ - 258 ద - 259 తూ - 259 ప - 289	
35				0.16	గుండెబోయిన లింగయ్య తండ్రి బక్కయ్య (ప/అ)	ఉ - 259 ద - 259 తూ - 259 ప - 289	
36				0.20	దూబని రామయ్య తండ్రి గురువయ్య (ప/అ)	ఉ - 258 ద - 259 తూ-259 ప - 289	బావి, తాటి చెట్లు-22
37	289	పట్టా	ఖుష్కి	0.07	దూబని రామయ్య తండ్రి గురువయ్య (ప/అ)	ఉ - 304 ద - 289 తూ - 259 ప - 290	
38				0.21	దూబని రామయ్య తండ్రి గురువయ్య (ప), కొరివి వీరమల్లు తండ్రి లింగయ్య (అ)	ఉ - 304 ద - 289 తూ - 259 ప - 290	
39				0.21	సజ్జా జ్యోతి భర్త బుజ్జి బాబు (ప/అ)	ఉ-304 ద-289 తూ-259 ప-290	
40	293	పట్టా	ఖుష్కి	0.30	తెళ్ళబోయిన ధనమ్మ భర్త వెంకన్న (ప/అ), తెళ్ళబోయిన సింహాద్రి తండ్రి వీరయ్య (అ), తెళ్ళబోయిన వెంకన్న, తండ్రి సింహాద్రి (అ)	ఉ-294 ద-293 తూ-290 ప-292	
41					తెళ్ళబోయిన సింహాద్రి తండ్రి వీరయ్య (ప/అ)	ఉ-295 ద-292 తూ-290 ప-292	
42	292	పట్టా	ఖుష్కి	1.20	తెళ్ళబోయిన వెంకన్న తండ్రి సింహాద్రి (ప/అ)	ఉ-295 ద-292 తూ-290 ప-292	
43					తెళ్ళబోయిన ధనమ్మ భర్త వెంకన్న (ప/అ)	ఉ-295 ద-292 తూ-290 ప-292	
44	295	పట్టా	ఖుష్కి	0.11	చెరువుపల్లి వెంకమ్మ భర్త రాములు (ప), కంచరకుంట్ల నరసింహా రెడ్డి తండ్రి రాంరెడ్డి (అ-0.04 1/2), కంచరకుంట్ల శ్యాంసుందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి (అ-0.06 1/2)	ఉ-295 ద-292 తూ-292 ప-గ్రామ శివారు తుమ్మలపల్లి	
45	294	పట్టా	ఖుష్కి	0.02 1/2	చెరువుపల్లి వెంకమ్మ భర్త రాములు (ప/అ)	ఉ-294 ద-292 తూ-304 ప-295	
46				0.03 1/2	కంచరకుంట్ల లక్ష్మీనర్సింహా రెడ్డి తండ్రి రామిరెడ్డి (ప/అ)	ఉ-294 ద-292 తూ-304 ప-295	
47	304	పట్టా	ఖుష్కి	0.04	రణబోతు హనుమంతరెడ్డి తండ్రి లింగారెడ్డి (ప), శోభారాణి (అ-0.02), దోమల లక్ష్మమ్మ భర్త రేపాలు (అ-0.02)	ఉ-304 ద-390 తూ-304 ప-294	
48	258	పట్టా	ఖుష్కి	0.14	నవిలె తిరుపతమ్మ భర్త రామయ్య (ప), నవిలె రామస్వామి, తండ్రి గోపయ్య(అ) నవిలె సత్యం తండ్రి గోపయ్య (అ), నవిలె రామస్వామి తండ్రి గోపయ్య (అ-0.06), నవిలె చక్రయ్య (అ-0.02)	ఉ-257 ద-259 తూ-256 ప-304	
49	256	పట్టా	ఖుష్కి	0.04	యాతాకుల వెంకన్న తండ్రి పాపయ్య (ప) నవిలె చక్రయ్య (అ-0.02), నవిలె ఆండాలు తండ్రి రోషయ్య (అ-0.02)	ఉ-256 ద-259 తూ-255 ప-257	
50	255	పట్టా	ఖుష్కి	0.17	రణపంగు హనుమంతు (ప) నవిలె ఆండాలు భర్త రోశయ్య (అ-0.11), నవిలె మైసయ్య, తండ్రి చిన్న వెంకయ్య (అ-0.06)	ఉ-255 ద-259 తూ-254 ప-256	
51				0.26	నవిలె మైసయ్య తండ్రి చిన్న వెంకయ్య (ప / అ)	ఉ - 252 ద - 250 తూ - 251 ప - 255	
52	254	పట్టా	ఖుష్కి	0.13	నవిలె అంజయ్య తండ్రి రోషయ్య (ప) నవిలె వెంకన్న తండ్రి రోషయ్య (ప), నవిలె శ్రీనివాస్ తండ్రి గోపయ్య (ప), నవిలె మైసమ్మ భర్త బాలనర్సయ్య (ప), రనపంగు ప్రకాశం తండ్రి హనుమంతు (ప) రనపంగు హనుమంతు (ప), నవిలె శ్రీనివాస్ తండ్రి రోషయ్య (అ-0.06) నవిలె వీరమల్లు తండ్రి పుల్లయ్య (అ-0.07)	ఉ - 252 ద - 250 తూ - 251 ప - 252	
53	253	పట్టా	ఖుష్కి	0.00	నవిలె మైసయ్య తండ్రి వెంకయ్య (ప),	ఉ - 252	

(మిగతా 8వ పేజీలో)

(7వ పేజీ తరువాయి)

				1/2	నవిలె వీరమల్లు తండ్రి పుల్లయ్య (అ)	ద - 250 తూ - 251 ప - 252	
54	245	పట్టా	ఖుష్కి	0.21	రణపంగు ప్రకాశం తండ్రి హనుమంతు (ప / అ)	ఉ - 245 ద - డొంక తూ- ప - 246	
55	246	పట్టా	ఖుష్కి	0.16	రణపంగు ప్రకాశం తండ్రి హనుమంతు (ప / అ)	ఉ - 245 ద - 247 తూ - 245 ప - 245	
56				151 చ॥మీ॥	గడ్డికొప్పుల వెంకట్‌రెడ్డి తండ్రి ముక్కయ్య	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	ప్లాట్
57				376 చ॥మీ॥	నల్ల లింగమ్మ భర్త వీరారెడ్డి	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	ఆర్‌సిసి ఇల్లు
58				317 చ॥మీ॥	వంగేటి ఇందిరమ్మ భర్త నర్సిరెడ్డి	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	ఆర్‌సిసి ఇల్లు
59	4	పట్టా	ఖుష్కి	160 చ॥మీ॥	గడ్డికొప్పుల నర్సిరెడ్డి తండ్రి బిక్షంరెడ్డి	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	షాపు
60				160 చ॥మీ॥	గడ్డికొప్పుల ఎల్లారెడ్డి తండ్రి బిక్షంరెడ్డి	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	షాపు
61				302 చ॥మీ॥	మల్లోజు వెంకటేశ్వర్లు తండ్రి సత్యమయ్య	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	
62				343 చ॥మీ॥	గడ్డికొప్పుల ఎల్లారెడ్డి తండ్రి గోపిరెడ్డి	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	
63				335 చ॥మీ॥	మల్లేష్ (అ)	ఉ - రోడ్డు ద - 77 తూ - 77 ప - 03	
64	3	పట్టా	ఖుష్కి	152 చ॥మీ	వెంకటనారాయణ (అ)	ఉ - డొంక ద - 02 తూ - డొంక ప - 02	ఆర్‌సిసి ఇల్లు
65				191 చ॥మీ॥	గుండెపురి వెంకన్న తండ్రి సీతారాములు	ఉ - డొంక ద - 02 తూ - డొంక ప - 02	ఆర్‌సిసి ఇల్లు
66				143 చ॥మీ॥	అర్వపల్లి వెంకటేశ్వర్లు తండ్రి నర్సయ్య	ఉ - డొంక ద - 02 తూ - డొంక ప - 02	టైల్స్ ఇల్లు
67				16 చ॥మీ॥	అంబటి వెంకట్‌రెడ్డి తండ్రి భద్రారెడ్డి (అ)	ఉ - డొంక ద - 02 తూ - డొంక ప - 02	
68	2	పట్టా	ఖుష్కి	34 చ॥మీ॥	అర్వపల్లి వెంకటేశ్వర్లు తండ్రి నర్సయ్య	ఉ - 03 ద - 02 తూ - 03 ప - రోడ్డు	టైల్స్ ఇల్లు
69				30 చ॥మీ॥	గడ్డికొప్పుల సీతారాంరెడ్డి (అ)	ఉ - 03 ద - 02 తూ - 03 ప - రోడ్డు	ఆర్‌సిసి ఇల్లు
70	417	పట్టా	ఖుష్కి	58 చ॥మీ॥	అంజయ్య తండ్రి బొడ్డయ్య	ఉ - 416 ద - 417 తూ - రోడ్డు ప -	ఇల్లు
71				92 చ॥మీ॥	కేసాని సతీష్ తండ్రి నర్సయ్య	ఉ - రోడ్డు ద - 417 తూ - 02 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
72				40 చ॥మీ॥	యస్.కె.జానిమియా తండ్రి సర్వర్‌పాషా	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
73				143 చ॥మీ॥	యస్.కె.కాశమ్మ భర్త మీరాసాహెబ్	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
74				25 చ॥మీ॥	చింతకుట్ల అరుణ భర్త కోటిరెడ్డి	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
75				134 చ॥మీ॥	వంగేటి వాసవికుమారి భర్త మధుసూదన్	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప -	ఆర్‌సిసి ఇల్లు
76				84 చ॥మీ॥	నాయిని పద్మ భర్త వెంకటేశ్వరరావు	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
77				18 చ॥మీ॥	ఎస్.కె.సయ్యద్ హుస్సేన్ తండ్రి మదార్‌సాబ్	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
78				225 చ॥మీ॥	ఎస్.కె.పటాన్ బేగం తండ్రి హుస్సేన్	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
79				164 చ॥మీ॥	దాసోజు నాగమణి భర్త గోపాచారి	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
80				495 చ॥మీ॥	కొరివి పెద కోటయ్య తండ్రి	ఉ - రోడ్డు ద - 417 తూ - 417 ప - 417	ఆర్‌సిసి ఇల్లు
81				105 చ॥మీ	జానీబేగంబీ, భర్త సయ్యద్ మియా	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
82				104 చ॥మీ	నాయిని వెంకటేశ్వర్లు తండ్రి	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
83				107 చ॥మీ॥	జానిబేగంబీ భర్త సయ్యద్ మియా	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
84				107 చ॥మీ॥	అంబటి భుజంగరెడ్డి తండ్రి నర్సిరెడ్డి	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
85				95 చ॥మీ॥	బచ్చు రామకృష్ణ రావు తండ్రి వెంకయ్య	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
86				105 చ॥మీ॥	మల్లోజు సోమయ్య తండ్రి పిచ్చయ్య	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
87				58 చ॥మీ॥	యస్.కె. జానిమియా తండ్రి కాసీం	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
88				47 చ॥మీ॥	యస్.కె. కాసీం తండ్రి మదార్‌సాబ్	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
89				124 చ॥మీ॥	యస్.కె. రంజాన్ తండ్రి బాబు	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	ఆర్‌సిసి ఇల్లు
90				1434 చ॥మీ॥	కోడి హరిబాబు తండ్రి హన్మయ్య	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	మిల్లు
91				201 చ॥మీ॥	జటంగి సైదులు తండ్రి సౌడయ్య	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 417	మిల్లు
92				99 చ॥మీ॥	యస్.కె. సైదులు తండ్రి జానిమియా	ఉ-రోడ్డు ద- 417 తూ- 417 ప- 410	
93				204 చ॥మీ॥	వందనపు శ్రీమన్నారాయణ తండ్రి నాగయ్య	ఉ-రోడ్డు ద- 410 తూ- 417 ప- 410	ఆర్‌సిసి ఇల్లు
94				141 చ॥మీ॥	నవిల వెంకన్న తండ్రి చంద్రయ్య	ఉ-రోడ్డు ద- 410 తూ- 410 ప- 410	ఆర్‌సిసి ఇల్లు
95	410	పట్టా	ఖుష్కి	81 చ॥మీ॥	కొరివి చిన్నరాములు తండ్రి పుల్లయ్య	ఉ-రోడ్డు ద- 410 తూ- 410 ప- 410	ఆర్‌సిసి ఇల్లు
96				52 చ॥మీ॥	కొండ సోమమ్మ భర్త లింగం	ఉ-రోడ్డు ద- 410 తూ- 410 ప- 410	టైల్స్ ఇల్లు
97				75 చ॥మీ॥	రాజామహ్మద్ తండ్రి చిన్నకాసిం	ఉ-రోడ్డు ద- 410 తూ- 410 ప- 410	ఆర్‌సిసి ఇల్లు
98				75 చ॥మీ॥	యస్.కె. సైదులు తండ్రి చిన్నకాసిం	ఉ-రోడ్డు ద- 410 తూ- 410 ప- 410	ఆర్‌సిసి ఇల్లు
99				325 చ॥మీ॥	యస్.కె. అబ్బాస్ తండ్రి సైదులు	ఉ-రోడ్డు ద- 410 తూ- 410 ప- 410	ఆర్‌సిసి ఇల్లు
100				25 చ॥మీ॥	బాసవరపు చిన్న వీరబాబు తండ్రి సత్యం	ఉ-రోడ్డు ద- 410 తూ- 410 ప- 244	
101	410	పట్టా	ఖుష్కి	926 చ॥మీ॥	పాఠశాల (స్కూల్)	ఉ-రోడ్డు ద- 244 తూ- 410 ప- 244	
102	244	పట్టా	ఖుష్కి	1152 చ॥మీ॥	పాఠశాల (స్కూల్)	ఉ- రోడ్డు ద- 244 తూ- 410 ప- 244	ఆర్‌సిసి ఇల్లు
103				143 చ॥మీ॥	నవిల రామకోటయ్య తండ్రి వెంకటి	ఉ- రోడ్డు ద- 244 తూ- 244 ప- 244	
104				161 చ॥మీ॥	నవిల గోపయ్య	ఉ- రోడ్డు ద- 244 తూ- 244 ప- 247	బేస్‌మెంట్
105	245	పట్టా	ఖుష్కి	0.08 గుంటలు	రణపంగు ప్రకాష్ తండ్రి హనుమంతు (ప) ఇగ అప్పయ్య తండ్రి నాగయ్య (అ)	ఉ- 245 ద- రోడ్డు తూ- 2455 ప- 246	
106				525 చ॥మీ॥	రణపంగు ప్రకాష్ తండ్రి హనుమంతు (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	ఆర్‌సిసి ఇల్లు
107				352 చ॥మీ॥	వీరబోయిన లింగయ్య తండ్రి బొర్రయ్య (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	ఆర్‌సిసి ఇల్లు
108				264 చ॥మీ॥	చింతమల్ల వెంకన్న తండ్రి రామయ్య (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	ఆర్‌సిసి ఇల్లు
109				217 చ॥మీ॥	బీరుమల్ల వెంకటరాములు తండ్రి తిరుపతయ్య (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	ఆర్‌సిసి ఇల్లు
110				37 చ॥మీ॥	రజియాబేగం తండ్రి బడేసాహెబ్ (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	ఇల్లు
111				197 చ॥మీ॥	నవిల ఉపేందర్ తండ్రి వెంకటేశ్వర్లు (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	ఆర్‌సిసి ఇల్లు
112				37 చ॥మీ॥	రజియాబేగం తండ్రి బడేసాహెబ్ (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	
113				324 చ॥మీ॥	యస్.కె.జానిబీ భర్త జానిమియా (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 225 ప- 225	ఆర్‌సిసి ఇల్లు
114				205 చ॥మీ॥	యస్.కె.మీరా తండ్రి సైదులు (అ)	ఉ- 225 ద- రోడ్డు తూ- 409 ప- 225	ఇల్లు
115	409	పట్టా	ఖుష్కి	89 చ॥మీ॥	నవిల పుల్లయ్య తండ్రి వీరయ్య (అ)	ఉ- 409 ద- రోడ్డు తూ- 409 ప- 225	
116				204 చ॥మీ॥	మజీద్ (అ)	ఉ- 404 ద- రోడ్డు తూ- 409 ప- 409	బిల్డింగ్
117				285 చ॥మీ॥	ఉయ్యాల వెంకన్న తండ్రి అబ్బులు (అ)	ఉ- 404 ద- రోడ్డు తూ- 409 ప- 409	ఆర్‌సిసి ఇల్లు
118				135 చ॥మీ॥	యస్.కె. సోందు తండ్రి బడెసాహెబ్ (అ)	ఉ- 404 ద- రోడ్డు తూ- 409 ప- 409	ఇల్లు
119				17 చ॥మీ॥	మిట్టపల్లి పుల్లయ్య తండ్రి భద్రయ్య (అ)	ఉ- 404 ద- రోడ్డు తూ- 409 ప- 409	ఇల్లు
120				48 చ॥మీ॥	కటారి వెంకటమ్మ భర్త గుర్వయ్య (అ)	ఉ- 404 ద- రోడ్డు తూ- 409 ప- 409	ఇల్లు
121				204 చ॥మీ॥	నవిల మైసయ్య తండ్రి వెంకయ్య (అ)	ఉ- 404 ద- రోడ్డు తూ- 409 ప- 409	ఆర్‌సిసి ఇల్లు
122				318 చ॥మీ॥	నవిల నర్సయ్య తండ్రి వీరస్వామి (అ)	ఉ- 409 ద- రోడ్డు	ఆర్‌సిసి ఇల్లు

(మిగతా 9వ పేజీలో)

అందరికీ ఆరోగ్య పరీక్షలు

డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలోని ప్రతిఒక్కరికి మెరుగైన విద్య, వైద్య అందించాన్న లక్ష్యంతో సిఎం కేసీఆర్ మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరోగ్య కార్డులు అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆధీనంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాల్లో డయాగ్నిస్టిక్స్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని సిఎం కేసీఆర్ భావిస్తున్నరని తెలిపారు. ఈ కేంద్రంలో సుమారు 50 రకాల టెస్టులను నిర్వహిస్తామన్నారు.శనివారం హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో ఏషియన్ కాంగ్రెస్ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటలాజిస్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ, ఆరోగ్య కార్డులను అందించడానికి కేసీఆర్ చేస్తున్న కృషిలో భాగంగా తమ విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విద్యార్థులందరికి ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నామన్నారు. అలాగే విద్యాశాఖ ద్వారా వారికి ఆరోగ్య కార్డులు అందించాలని ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రజారోగ్యానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం వచ్చాక అమలు జరుగుతున్న కేసీఆర్ హెల్త్ కిట్స్ వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. అంతకుముందు ప్రసవాలకు వచ్చిన మహిళల గర్భసంచిని అనేక ప్రైవేటు డాక్టర్లు తొలగించిన విషయాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం గుర్తు చేశారు. అవసరం ఉన్నా....లేకున్నా దానిని తొలగించి అనేక మంది మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కానీ తెరాస అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితుల్లోపూర్తి మార్పు వచ్చిందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రులను తీర్చిదిద్దడంతో పాటు రోగులకు మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు. వీటితో పాటు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా ప్రభుత్వం పలు రకాలుగా ప్రొత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా గర్భిణీస్త్రీలకు ఆరు నెలల పాటు రెండు వేల రూపాయల చొప్పున మొత్తం రూ.12వేలు ఇస్తున్నామన్నారు.

మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

ఏపీ శాసనమండలి విప్ షరీఫ్ డిమాండ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మైనారిటీలకు బీసీ-ఎఫ్ కేటగిరి కేటాయించి 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలుగుదేశంపార్టీ ఏపీ శాసనమండలి విప్ ఎంఎ షరీఫ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపించి చేతులు దులుపుకుందని ఆయన ఆరోపించారు. మైనారిటీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నందున ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని, తెలంగాణ ప్రభుత్వం కూడా దీనిపై పోరాటం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశంపార్టీ తెలంగాణ అనుబంధ సంఘం రాష్ట్ర మైనారిటీ సెల్ విభాగం శనివారం ఎన్టీఆర్ భవన్‌లో సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ అధ్యక్షత వహించగా, తెదేపా టిఎస్ అధ్యక్షుడు రమణ, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇ.పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 12శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, బడ్జెట్ కేటాయింపులు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ, అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపిన తెలంగాణ ప్రభుత్వం ఇంతవరకు న్యాయవాదులను కూడా నియమించలేదని అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న విషయం స్పష్టమవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాల భర్తీకి ఇస్తున్న నోటిఫికేషన్‌లో 12శాతం మైనారిటీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాకుంటే 8శాతం ఉద్యోగాలను బ్యాక్‌లాగ్ పోస్టులుగా పక్కనబెట్టి ఆ తర్వాత భర్తీ చేయాలని షరీఫ్ డిమాండ్ చేశారు. ట్రిపుల్ తలాక్‌ను క్రిమినల్ కేసుగా పరిగణించరాదని ఆయన అభిప్రాయపడ్డారు. ముస్లిం మనోభావాలు దెబ్బతీనేలా ట్రిపుల్ తలాక్ బిల్లు ఉన్నందున దాన్ని సెలక్టు కమిటీకి పంపాలని తెదేపా రాజ్యసభ చైర్మన్ లేఖ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. దీనిపై తమ పార్టీ మైనారిటీ సెల్ తరపున ముస్లిం పర్సనల్ లా బోర్డు బాధ్యులతో చర్చించిందని షరీఫ్ తెలిపారు. మైనారిటీ నిరుద్యోగ యువతకు తెరాస ప్రభుత్వం ఉపాధి కల్పనకు మార్గాలు చూపడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర పరిశ్రమలశాఖ నుంచి ఎలాంటి మద్దతు లేదని, చిన్న వ్యాపారులకు ఇచ్చే ముద్రా రుణాలు కూడా మైనారిటీలకు ఇవ్వడం లేదని షరీఫ్ ఆరోపించారు. ఇది మైనారిటీలకు వ్యతిరేక ప్రభుత్వమని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన హెచ్చరించారు.క్రియాశీలకంగా ఉన్న మైనారిటీ నాయకులకు పార్లమెంట్, అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చిన ప్రోత్సహిస్తామని టి.టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ చెప్పారు. వచ్చే ఎన్నికలకు సమాయత్తం కావాలని, గతంలో మాదిరిగానే తెదేపాకు ముస్లిం మైనారిటీలు అండగా నిలవాలని ఆయన కోరారు.

'కడెం' క్రాస్ రెగ్యులేటర్‌కు రూ.84.15లక్షలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కడెం ప్రాజెక్టు ఎడమ ప్రధానకాలువపై క్రాస్ రెగ్యులేటర్‌ను ప్రభుత్వం నియమించింది. ఇందుకు గాను రూ.84.15లక్షల అంచనాతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు విజ్ఞప్తిమేరకు క్రాస్ రెగ్యులేటర్‌ను మంజూరుచేస్తున్నట్లు ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు శనివారం తెలిపారు. కడెంకాలువల ద్వారా విడుదల చేసిన నీటిని వృథాచేయొద్దని మంత్రి రైతులకు సూచించారు. కాలువల ద్వారా నీటిని వృథాచేయకుండా అవసరంమేరకు నీటిని మాత్రమే వినియోగించుకోవాలన్నారు. కడెం డిస్ట్రిబ్యూటరీ 30కింద 10,252ఎకరాలకు సాగునీరు అందుతున్నది. డి-30 కెనాల్ నుండి గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డెలివరీ ఛాంబర్ మధ్యన క్రాస్ రెగ్యులేటర్ ఏర్పాటులేనందున సాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదు. దీంతో డి-30కెనాల్ ఆయకట్టు చివరిభూములకు నీరందని పరిస్థితి నెలకొంది. దండేపల్లి, చింతపల్లి, కుందేల్ పహాడ్, కొరివిచేల్మ ఏజెన్సీప్రాంతాల్లోని రైతాంగానికి కడెం డి-30కెనాల్ కీలకం. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులతో చర్చలు జరిపి క్రాస్ రెగ్యులేటర్ నిర్మించాలని మంత్రి హరీశ్ నిర్ణయించారు.

డ్రామాలు కట్టిపెట్టు బాబు

వైకాపా నేత ధర్మాన

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రామాలు కట్టిపెట్టి ప్రత్యేకహోదాకోసం వైసీపీ ఎంపీల రాజీనామాను స్వాగతించి టీడీపీ ఎంపీలతో కూడా రాజీమానాలు చేయించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధర్మాన మాట్లాడుతూ ఇకపై చంద్రబాబు నాటకాలను రాష్ట్ర ప్రజలు క్షమించరని హెచ్చరించారు. బీజేపీ ఏపీకి అన్యాయం చేస్తోందని వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ తొలినుంచి చెబుతూనే ఉందన్నారు. రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పోరాటం చేయకపోగా , ప్రత్యేక హోదాకంటే ప్యాకేజి మేలని స్వాగతించారన్నారు. ప్రత్యేక హోదాకోసం వీధివీధినా , వాడవాడనా తమపార్టీ పోరాటం చేస్తుంటే తెలుగుదేశంపార్టీ నేతలు తమపార్టీని హేళన చేశారని గుర్తు చేశారు. ఏపీకి టీడీపీ , బీజేపి పార్టీలు కలిసి అన్యాయం చేశాయన్నారు. నాలుగేళ్లుగా ఒక్క మాటకూడా అనని చంద్రబాబు ఇప్పుడు కూడా అజ్ఞాతంలో ఉండి లీకులు ఇస్తున్నారన్నారు. కేంద్రబడ్జెట్ ప్రవేశపెట్టి 16రోజులైనా ఇంతవరకూ చంద్రబాబు మీడియా ముందుకు రాకుండా ఎందుకు తప్పించుకుని తిరుగుతున్నారని ప్రశ్నించారు. 2017జనవరిలో కేంద్రబడ్జెట్ ప్రవేశపెట్టిన మూడు గంటల్లోనే ప్రెస్‌మీట్ పెట్టి మనమే ఎక్కువ సాధించామని ప్రకటించిన చంద్రబాబు ఇపుడు ఎందుకు నోరు మెదపడంలేని ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు.

ఇరాన్- భారత్ బంధం బలమైనది



- ఉగ్రవాద నిర్మూలనకు ఉమ్మడి పోరు
- ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన డ్రగ్స్ ట్రాఫికింగ్
- చాబహార్ పోర్టులో ఇరాన్ పాత్ర అభినందనీయం
- ఇరాన్ అధ్యక్షుడు రౌహానీతో ప్రధాని మోడీ
- ఇరు దేశాల మధ్య9 ఒప్పందాలు

న్యూఢిల్లీ : భారత్-ఇరాన్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల ప్రధానులు పలు అంశాలపై కీలక ఒప్పందాలు చేసుకున్నారు. రక్షణ, వ్యాపార, ఉగ్రవాదం వంటి పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. 9 అంశాలపై ఇరు దేశాల ప్రతినిధులు ఒప్పందాలు చేసుకుని పత్రాలు మార్చుకున్నారు. దీనికి ముందుకు ఇరాన్ అధ్యక్షుడు రౌహానీని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రపతి భవన్‌లో సాదర స్వాగతం పలికారు. మోడీ వెంట రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తో పాటు పలువురు కేంద్రమంత్రులు ఉన్నారు. అనంతరం ఇరు దేశ ప్రధానులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లా డారు. ఇరాన్‌తో స్నేహ సంబంధాలు పెంపొందించే దిశగా భారత్ కీలక అడుగులు వేసింది. ఈ సందర్భంగా నిర్వహిం చిన ద్వైపాక్షిక చర్చల్లో ఇరు దేశాలు వ్యాపార, వాణిజ్య, రక్షణ రంగాల్లో సహాయ సహకారం అందిపుచ్చుకుంటాం. భారత్‌లో వ్యాపార పెట్టుబడులు పెట్టాలని కోరడం జరిగింది. ఈ విషయమై భారత్‌లో అందుబాటులో ఉన్న వనరులు, చట్టాలు, సదుపాయాలు తెలియజేశాం. ప్రపంచాన్ని ఉగ్రవా దం, డ్రగ్స్ ట్రాఫికింగ్ పట్టిపీడిస్తున్నాయి. దీని నిర్మూలనకు భాగస్వాములు కావాలని కోరినట్టు మోడీ తెలిపారు. ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ భారత్‌ను సందర్శించడం చాలా ఆనందంగా ఉంది. ఆర్థికాభి వృద్ధిపై సలహాలు, సూచనలు ఇవ్వ డం జరిగింది. ఎంతో ప్రధానంగా, వ్యూహాత్మకం గా అభివృద్ధి చేపడు తున్న చాబహా ర్ పోర్టు విషయం లో ఇరాన్ నాయ కత్వం వహించ డం ఎంతో అభినం దనీయమని మోడీ అన్నారు. పన్ను మినహా యింపుతో పాటు వీసా జారీని సులభతరం చేయడం వంటి పలు అంశాలపై రౌహానీ సానుకూలంగా స్పందిం చినట్టు తెలిపారు. అదేవిధంగా విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్, రౌహానీతో పలు అంశాలపై చర్చలు నిర్వహించారు.

ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ మాట్లాడుతూ... ఉగ్రవా దంపై పోరాటం విషయంలో భారత్‌కు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. దేశాల మధ్య ప్రాంతీయ వైరుధ్యాలు సాధారణంగా ఉంటాయని, వీటిని చర్చలు, రాజకీయంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. జాతీయ, అంతర్జాతీయంగా హాట్ టాపిక్‌గా మారిన అన్ని విషయాలపై చర్చించాను. ఇరాన్‌తో పాటు ఇండియాలో క రాడా ఉగ్రవాదం తీవ్ర నష్టం చేకూరుతోంది. ఆయిల్, గ్యాస్ అంశాలపై సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. చాబహార్ పోర్టు నుండి జెడాన్ వరకు రైల్వే లైన్ వేయడంలో భారత్ ఆర్థికంగా సాయం చేస్తున్నది. భారత్-ఇరాన్ మధ్య నెలకొన్న బంధం చారిత్రాత్మకమైంది. మోడీ 2016లో టెహ్రాన్‌ను సందర్శిం చిన సమయం నుండే ఇరు దేశాల మధ్య బంధం మరింత బలమైంది. నాటి పర్యటన ఫలాలు ఇప్పుడు అందుతున్నా యి. ఎలాంటి సహాయమైనా భారత్‌కు అందించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉంది. ఆర్థికాభివృద్ధి కోసం వ్యాపార, బ్యాంకింగ్, వీసా వంటి రంగాల్లో నిబంధనలు కూడా సులభతరం చేయడానికి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.





ఇరాన్‌కు చెందిన మారిటైమ్ ఆర్గనైజేషన్, భారత్‌కు చెందిన పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ (ఐపీజీఎల్) మధ్య చబహార్‌లోని బెహిషీ పోర్ట్ ఫేజ్ 1లో సౌకర్యాలకల్పనకు 18 నెలలు

9 అంశాలపై కీలక నిర్ణయం

లీజ్‌కు తీసుకోవడం జరిగింది. రెట్టింపు పన్ను మినాహాయింపు, ఆదాయంపై పన్నులకు సంబంధించి ఆర్థిక ఎగవేత నివారణ, దౌత్యపరమైన పాస్‌పోర్టులు ఉన్నవారికి వీసా నుండి మినహాయింపు, ఔషధాలతో పాటు మరో నాలుగు అంశాలపై ఒప్పందాలు చేసుకోవడం జరిగింది.

ఇరాన్ అధ్యక్షుడు రౌహానీతో రాష్ట్రపతి, ప్రధాని

పెళ్లింట విషాదం



- సిలిండర్ పేలి 9 మంది మృతి
- 20మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

జైపూర్(రాజస్థాన్): రాజస్థాన్‌లోని బీవర్‌లో ఓ పెళ్లింట్లో శనివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బీవర్‌లోని నంద్‌నగర్‌లో పెళ్లి సందర్భంగా సందడిగా ఉన్న ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి తొమ్మిదిమంది అక్కడికక్కడే సజీవదహనమయ్యారు. మరో 20 మంది గాయపడ్డారు. సిలిండర్ దగ్గర నిర్లక్ష్యంగా పనిచేయడంతో పేలుడు సంభవించినట్టు చెబుతున్నారు. ఆ సిలిండర్ పక్కనే నిండుగా ఉన్న మరో సిలిండర్ ఉండటం వల్ల ప్రమాద తీవ్రత పెరిగినట్టు సమాచారం. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. క్షతగాత్రుల్ని ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.పేలుడు ధాటికి ప్రమాదం జరిగిన చోట రెండతస్తుల భవనం కుప్పకూలిపోయింది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఓ మహిళ ఉన్నట్టు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. అయితే ఇంటి ఎదుట ఉంచిన రెండు కార్లు కూడా పేలుడు ధాటికి ధ్వంసమయ్యాయి. సహాయక సిబ్బంది శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీస్తున్నారు. ఇంకా శిథిలాల కింద మృతదేహాలు ఉండొచ్చని, సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రధాని సలహా మేరకే విలీనం..

- ఆఫీస్ బేరర్ల మీటింగ్‌లో పన్నీర్ అంతరంగం

చెన్నై: తమిళనాడు డిప్యూటీ సీఎం పన్నీర్ సెల్వం చాలాకాలం తర్వాత ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సలహా మేరకే తన కూటమిని సీఎం పళనిసామి కూటమితో విలీనం చేశానని స్పష్టం చేశారు. పార్టీని బతికించుకోవాంటే పళనిసామితో జతకట్టండని ప్రధాని తనకు సలహా ఇచ్చారని ఆయన సలహామేర కే తాను పళనితో కలిసిపోయానని పార్టీ బేరర్లసమావేశంలోచెప్పుకొచ్చారు. ప్రధానిసలహాతోనేనేను పళని ప్రభుత్వంలో చేరా. నాకు మంత్రి పదవి అనుభవించాలన్న కోరిక లేదు. అమ్మ నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేనుచేసింది. రెండు సార్లు ముఖ్యమంత్రిని చేసింది.ఆ గౌరవం చాలు. అని ఓపీఎస్ తన మనసులోని భావాలను పంచుకున్నారు. అయితే వారిద్దరి మధ్య ఈ సంభాషణ ఎప్పుడు జరిగిందన్న విషయాన్ని మాత్రం ఓపీస్ బయట పెట్టలేదు. 2016 ఆగస్టులో అన్నాడీఎంకే పార్టీలో రెండు వర్గాలు ఏర్పడటంతో చాలాకాలం పోటీ రాజకీయాలు నడిచాయి. అయితే గతేడాది ఆగస్టులో పన్నీర్-పళని వర్గాలు ఒక్కటయ్యాయి. ఈనేపథ్యంలో పన్నీర్ సెల్వం ఆఫీస్ బేరర్ల సమావేశంలో తన అంతరంగాన్ని పంచుకున్నారు.

కించపరుస్తుంటే.. మాట్లాడరా?



హైదరాబాద్,ఆంధ్రప్రభ : టీఆర్ఎస్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం బాగా పని చేస్తుందని కితాబిస్తుంటే.. రాష్ట్ర బీజేపీ నేతలు మాత్రం విమర్శలు చేయడంలో ఆంతర్యమేమిటిని టీ పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ నెంబర్ వన్ అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జెట్లీ ప్రశంశిస్తున్నప్పుడు.. తెలం గాణ బీజేపీ కార్యాలయానికి తాళం వేసుకోవేడమే మంచిందని పొన్నం సలహా ఇచ్చారు. శనివారం ఆయన కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణాను ప్రధాన మంత్రి నరేంద్రమోడి పార్లమెంట్‌లో కించపర్చే విధంగా మాట్లాడుతుంటే.. టీఆర్ఎస్ ఎంపీలు చవటలు, దద్దమ్మలుగా మౌనంగా ఉన్నారని ఆయన విమర్శించారు. టీఆర్ఎస్ ఎంపీలు చీము నెత్తురు లేదని, డీఎన్ఏ పరీక్షించుకోవాలన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే బీజేపీ, టీఆర్ఎస్ మధ్య అనైతిక స్నేహం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. తలుపులు మూసి తెలంగాణ ఇచ్చారని ప్రధానమంత్రి మాట్లాడటం సరికాదన్నారు. విభజన హామీల అమలుపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. ఏపీకి చెంబు, మట్టి ఇచ్చిన మోడి తెలంగాణకు అవుకథ చెబుతున్నారని ఆయన విమర్శించారు. ఎంపీ కవిత పార్లమెంట్‌లో జై ఆంధ్ర అనడంతో తెలంగాణ అమరవీరుల ఆత్మఘోషిస్తోందన్నారు. ఏ బిల్లుపైనా కౌంటింగ్ పెట్టినప్పుడు తలుపులు వేస్తారనే విషయం తెలుసుకోవాలన్నారు.

మార్చి 10న కొదండరామ్ పార్టీ ప్రకటన?

- మిలియన్ మార్చ్ రోజున బహిరంగ సభ :టీజేఏసీ

హైదరాబాద్,ఆంధ్రప్రభ : టీజేఏసీ చైర్మన్ కోదండరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయే కొత్త పార్టీని మార్చి 10 న ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం కోసం ఉద్యమ ఘట్టాల్లో మార్చి 10కి ప్రత్యేకస్థానం ఉన్నది. 2011 మార్చి 10న ట్యాంక్‌బండ్ వద్ద తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ నిర్వహించగా.. రాష్ట్ర నలుమూలల నుంచి తెలంగాణ వాదులు పెద్దసంఖ్యలో హాజరై తెలంగాణ ఆకాంక్షను చాటిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు టీజేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కొత్త పార్టీ (తెలంగాణ జన సమితి)కి సంబంధించిన ప్రకటన మార్చి 10న చేస్తే సెంటిమెంట్ వర్కవట్ అవుతుందనే ఆలోచనలో టీజేఏసీ నేతలు ఉన్నట్లు సమాచారం. అదే రోజు పెద్ద బహిరంగసభను కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆ సభ హైదరాబాద్‌లోనా..? లేక వరంగల్‌లో నిర్వహించాలనే అంశంపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. కాగా పార్టీ ఏర్పాటు, బహిరంగ సభతో పాటు నిర్మాణంపై తదితర అంశాలపై ఆదివారం జరిగే టీజేఏసీ స్టీరింగ్ కమిటి సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. స్టీరింగ్ కమిటి సమావేశంలో పార్టీని ప్రకటించేతేదీని కూడా ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ రిజిష్టేషన్‌కు సంబంధించిన అంశంపై ఒక ప్రత్యేక టీమ్ పని చేస్తున్నది. పార్టీ ప్రకటన రోజునే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారిని కూడా చేర్చుకోవాలనే ఆలోచనతో టీజేఏసీ నేతలు ఉన్నట్లుగా తెలుస్తోంది.

టీఆర్ఎస్‌ది ప్రజావ్యతిరేక విధానం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కేంద్రమంత్రులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడా ప్రశంసించిన సందర్భాలు లేవని, కానీ తెరాస పార్టీ మైండ్ గేమ్ ఆడుతూ.... వారు ప్రశంసించినట్లుగా ఉత్తుత్తి ప్రచారం చేస్తోందని భాజపా రాష్ట్ర శాఖ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. కేంద్ర మంత్రులు మీడియా ముందుకు వచ్చిగానీ, పార్లమెంట్‌లోగానీ తెరాస ప్రభుత్వాన్ని ప్రశంసించిన సందర్భాలు లేవన్నారు. అయినప్పటికీ తెరాస నేతలు గ్లోబెల్ ప్రచారం చేస్తుండడం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర మంత్రులు ప్రశంసించినట్లుగా వారి వద్ద ఆధారాలు ఉంటే దమ్ముంటే బయపెట్టాలని సవాల్ విసిరింది. శనివారం నాంపల్లి భాజపా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ప్రకాశ్‌రెడ్డి, ఎన్‌వి. సుభాష్. కె. నరేష్ తదితరులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెరాస ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి రామ్‌కృపాల్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రత్యక్ష్యంగా చూడాలని కోరినప్పటికీ....రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధకారులు చూపించలేదన్నారు.

కోర్టుకు చేరిన కుంభకోణం

- ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావం
- సీబీఐ కస్టడీకి నిందితులు
- కొనసాగుతున్న ఈడీ సోదాలు
- రూ. 5,674 కోట్లు స్వాధీనం
- కాంగ్రెస్, బీజేపీ పరస్పర ఆరోపణలు

న్యూఢిల్లీ/ముంబై: పిఎన్‌బి కుంభకోణంలో రూ.11,400 కోట్ల మోసపూరిత లావాదేవీలకు సంబంధించి నీరవ్ మోడీ కంపెనీకి అధీకృత చేవ్రాలుదారుగా వ్యవహరిస్తున్న వ్యక్తితో పాటుగా ఇద్దరు అధికారులను సిబిఐ శనివారం అరెస్టు చేసింది.నీరవ్ మోడీ, అతడి కంపెనీలు, అతడి మేనమామ మెహుల్ చోక్సీలపై జనవరి 31న దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధించి బ్యాంక్ రిటైర్డ్ డిప్యూటీ మేనేజర్ గోకుల్‌నాథ్ షెట్టి, పిఎన్‌బి సింగిల్ విండో ఆపరేటర్ మనోజ్ ఖారత్, హేమంత్ భట్‌లను సిబిఐ కస్టడీలోకి తీసుకుంది. అరెస్టయిన ముగ్గుర్ని ముంబైలో ఒక ప్రత్యేక కోర్టు వచ్చే నెల మూడవ తేదీ దాకా సిబిఐ కస్టడీకి పంపించింది. ఈ సందర్భంగా ఈ కుంభకోణం దేశ ఆర్థిక వ్యవస్థ దుష్పరిణామాలను కలిగి ఉంటుందని ప్రత్యేక సిబిఐ జడ్జి ఎస్.ఆర్.తంబోలి వ్యాఖ్యానించారు. నేరం అత్యంత తీవ్రమైనది కావడంతో కేసు విచారణ కోసం దర్యాప్తు అధికారులకు తగినంత సమయం కావాల్సి ఉంటుందని అన్నారు. రూ.280 కోట్ల మోసం రూ.6,000 కోట్లకు పెరిగే అవకాశం ఉందని రిమాండ్ నివేదిక(సిబిఐ దాఖలు చేసిన దరఖాస్తు) చెబుతున్నది అని కోర్టు పేర్కొంది.

కుంభకోణం జరిగిందిలా...

ప్రాథమిక దర్యాప్తు ప్రకారం కుంభకోణం జరిగిన తీరును సిబిఐ రిమాండ్ నివేదిక పూసగుచ్చినట్టుగా వివరించింది. షెట్టి, తన కింద పనిచేస్తున్న ఖారత్‌తో కలిసి ఎలాంటి అనుమతి, అధికారం లేకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడి మోసపూరితంగా ఎల్ఓయూలు జారీ చేసినట్టు బైటపడింది. నిందిత కంపెనీలతో చేతులు కలిపిన షెట్టి కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌కు చెందిన ట్రేడ్ ఫైనాన్స్ మాడ్యూల్‌లో నమోదు కాని విధంగా మోసపూరితమైన స్విఫ్ట్ మెస్సేజ్‌లను జారీ చేశాడు. షెట్టి ఆదేశాలను తలదాల్చిన ఖారత్ స్విఫ్ట్ మెస్సేజ్‌ల రూపకల్పన, తనిఖీ చేసేవాడు. ఆ తర్వాత వాటిని షెట్టి ట్రాన్స్‌మిట్ చేసేవాడు. ఇదంతా 2017లో జరిగింది. స్విఫ్ట్‌లో లాగ్‌లను షెట్టి సహా అనేక మంది అధికారులు పాస్‌వర్డ్‌లతో వినియోగించేవారని పిఎన్‌బీ అంతర్గత దర్యాప్తు నివేదికల ద్వారా తెలిసింది. ఇదంతా ఎప్పుడూ జరిగే వ్యవహారమని, అనేక మంది ఇతరులు సైతం ఇంతకుముందు ఈ పనిచేశారని ఖారత్ అంగీకరించాడు. కానీ వారి మాత్రం అతడు బైటపెట్టలేదు. కుంభకోణంలో మరింత మంది పిఎన్‌బి అధికారులు, బైటి వ్యక్తుల ప్రమేయాన్ని తోసిపుచ్చలేము. దర్యాప్తునకు షెట్టి సహకరించడంలేదు. కుట్రను రుజువు చేసే ఎలాంటి పత్రం లేదా దరఖాస్తులు పిఎన్‌బి కార్యాలయంలో లభించలేదు.

నీరవ్ చేవ్రాలుదారు భట్ 16 కంపెనీల డైరెక్టర్

భట్ నీరవ్ మోడీకి అధికృత చేవ్రాలుదారు. మోడీ కంపెనీల తరపున అకౌంట్ ఓపెనింగ్ ఫారాలపై సంతకం చేసే అధికారం భట్, కవితా మన్‌కికార్ అనే వ్యక్తికి ఉంది. నీరవ్ మోడీ గ్రూప్‌కు చెందిన దాదాపు 15 నుంచి 16 కంపెనీలకు డైరెక్టర్‌గా సైతం భట్ వ్యవహరిస్తున్నాడు. యావత్ కుంభకోణం జరిగిన తీరు, అందులో పిఎన్‌బి, నీరవ్ మోడీ గ్రూప్ అధికారుల ప్రమేయం/పాత్రల గురించి భట్‌కు పూర్తిగా తెలుసు. అయితే కుంభకోణం తీరుతెన్నులు, క్విడ్‌ప్రోక్యూ గురించి అతడు నోరు విప్పడంలేదు.

తేల్చాల్సింది ఎంతో ఉంది

మోసపూరితమైన ఎల్ఓయూలకు సంబంధించి కొన్ని ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. అతిపెద్ద కుట్ర, కుంభకోణం కచ్చిత పరిమాణం, ఇతర నిందితుల గుర్తింపు/పాత్రలు, కుంభకోణంలోకి మళ్ళించిన ప్రజా నిధుల నిగ్గు తేల్చాల్సి ఉంది అని సిబిఐ రిమాండ్ నివేదిక పేర్కొంది. ముగ్గురు నిందితులను సాధ్యమైన ఎక్కువ కాలం కస్టడీకి పంపించాలని కోరింది.

అరెస్టయినవారు లబ్ధిదారులు కారు

నిందితుల రిమాండ్ కోసం సిబిఐ చేసుకున్న అభ్యర్ధనను డిఫెన్స్ లాయర్లు వ్యతిరేకించారు. అరెస్టయినవారు లబ్ధిదారులు కారని, కుంభకోణంలో అసలు లబ్ధిదారులు అందనంత దూరంలో ఇంకెక్కడో ఉన్నారని వాదించారు.

ముంబై బ్రాంచ్‌లో సీబీఐ సోదాలు

ముంబైలోని పిఎన్‌బి బ్రాడీ రోడ్ బ్రాంచ్‌లో సోదాలు చేపట్టినట్టు సిబిఐ అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించిన కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. స్విఫ్ట్ సందేశాలు పంపించే ప్రక్రియ, అంతర్జాతీయంగా నిధుల బదలీకి పంపించే నోటిఫికేషన్లు, బ్యాంక్ అంతర్గత సాఫ్ట్‌వేర్ పనితీరు గురించి బ్రాంచ్ అధికారులను సిబిఐ అధికారులు ప్రశ్నించారని వారు తెలిపారు.

ముగ్గురు నిందితులను కోర్టుకు హాజరుపరుస్తున్న సీబీఐ



ఉప్పందించింది ఒకానొక బ్యాంక్ మాజీ డైరెక్టర్!

పిఎన్‌బీ కుంభకోణానికి సంబంధించి వజ్రాల వ్యాపారి, తదితరులపై దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు శనివారం క రాడా వారి సోదాలు కొనసాగించారు. ఈడీ నీరవ్ మోడీ కేసులో దేశవ్యాప్తంగా మరో 21 చోట్ల సోదాలు చేపట్టింది. పుస్తక విలువ ప్రకారం రూ.25 కోట్ల విలువైన వజ్రాలు, బంగారం, విలువైన రాళ్ళు, లోహాలు, ఆభరణాలను స్వాధీనం చేసుకుంది. ఇప్పటిదాకా స్వాధీనం చేసుకున్న మొత్తం విలువ రూ.5,674 కోట్లకు చేరుకుంది అని ఏజెన్సీ ఒక ప్రకటన చేసింది.

ఈ నెల 15న మొదలైన సోదాలు ఆదివారం కూడా కొనసాగుతాయని ఈడీ అధికారులు తెలిపారు. ఈడీ అధికారులు వారి దర్యాప్తులో భాగంగా ఈ కేసు గుట్టువిప్పిన ఒకానొక ప్రభుత్వ రంగ బ్యాంక్ డైరెక్టర్‌తో క్రమం తప్పకుండా మంతనాలు జరుపుతున్నారని వారు చెప్పారు.

నీరవ్‌ను పట్టుకుంటాం

వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ ప్రమేయంతో కూడిన పిఎన్‌బి కుంభకోణం యూపీఏ హయాంలోనే చోటు చేసుకుందని బీజేపీ నేత, కేంద్ర రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అసత్యాలు ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. శనివారమిక్కడ విలేకరులతో మాట్లాడుతూ నీరవ్ మోడీ దేశం నుంచి పారి పోగలిగినప్పటికీ ప్రభుత్వం అతడిపై చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. సూత్రధారులు దేశం నుంచి పారిపోయేందుకు సహకరించేలా మేం కుట్ర లు చేయ డంలేదు. బదులుగా బీజేపీ ప్రభు త్వం వా రిని పట్టు కుంటుం దన్నారు.

మాపై దాడి చేస్తే.. కాంగ్రెస్ కే దెబ్బ

పిఎన్‌బీ కుంభ కోణానికి సం బంధించి ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న దాడి ఆ పార్టీనే తిరిగి దెబ్బ తీస్తుందని కేంద్రమంత్రి, బీజేపీ నేత ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. ఆ పార్టీ అధికారంలో ఉండగా బ్యాంకింగ్ వ్యవస్థలను ధ్వంసం చేసిందని ఆరోపించారు. యూపీఏ హయాంలో 2011లో ప్రారంభమైన కుంభకోణంపై గగ్గోలు పెట్టడం కాంగ్రెస్‌కు సరికాదని ఆయన అన్నారు. వ్యాపారి చోక్సీకి అదనపు రుణం ఇవ్వాలనే అలహాబాద్ బ్యాంక్ ప్రతిపాదనను బ్యాంక్ డైరె క్టర్ల లో ఒకరైన దినేష్ దుబే వ్యతిరేకించారని మంత్రి తెలిపారు. అయితే అప్పటి ప్రభుత్వం ఆయనపై మండిపడింది. ఆయనతో రాజీనామా చేయించింది. యూపీఏ ప్రభుత్వం అప్రమత్తం చేసేవారి బదులుగా కుంభకోణానికి కారకులను కాపాడిందని ప్రకాశ్ జవదేకర్ ఆరోపించారు.

దొంగలు పారిపోతుంటే ప్రధాని మొద్దు నిద్ర

నీరవ్ మోడీ ప్రమేయం ఉన్న పిఎన్‌బి కుంభకోణానికి బీజేపీ బాధ్యత వహించాలని కాంగ్రెస్ నేత కపిల్ సిబాల్ పట్టుబట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ పెట్టుబడిదారి విధానానికి కొమ్ముకాయడాన్ని సంస్థాగతపరుస్తున్నారని ఆరోపించారు. శనివారమిక్కడ విలేకరు లతో మాట్లాడుతూ దేశానికి కాపలాదారుగా నరేంద్ర మోడీ నిద్ర పోతుంటే దొంగలు జాతి సంపదతో పారిపోతున్నారని విమర్శిం చారు. సిబిఐ తాజాగా దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వ హయాంలోనే నిందితుడికి లెటర్స్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎల్ఓ యులు)పై సంతకాలు పెట్టారని తెలిపారు. మోడీ మాట్లాడు తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఇదేనా అని ఆయన నిల దీశారు. కుంభకోణంపై ప్రశ్నలకు ఆర్థిక మంత్రి, ఆర్‌బిఐ బదులుగా ఇతర మంత్రులు బదులిస్తున్నారని, వారికి ఏం తెలుసునని అన్నారు. జెమ్స్ అండ్ జ్యువలరీ బిజినెస్‌లో లిస్ట్‌కాబడిన కంపెనీల మార్కెట్ కేపిటలైజేషన్ రూ.41.66 బిలియన్లు కాగా దాని స్థూల కరెంటు రుణం రూ.94 బిలియన్లకు చేరుకుందని కపిల్ సిబాల్ వేలెత్తి చూపారు.

రికవరీ చేయడమెలా?.. ఐబీఏ అంతర్మథనం

ముంబై: పిఎన్‌బి కుంభకోణంపై భారతీయ బ్యాంకుల సంఘం(ఐబీఏ) శనివారమిక్కడ సమావేశమైంది. సమావేశ వేదికను ఐబిఏ ప్రధాన కార్యాలయం నుంచి ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయానికి ఆఖరి నిముషంలో మార్చడం మీడియా నుంచి తప్పించుకుంది. నగదును రికవరీ చేయడమెలా ప్రధానాంశంగా చర్చ జరిగిందని సమావేశానికి హాజరైన బ్యాంకర్లలో ఒకరు తెలిపారు. కుంభకోణ బాధిత బ్యాంకుల్లో ఎస్‌బిఐ, అలహాబాద్, యాక్సిస్ బ్యాంకులకు తోడు కొన్ని విదేశీ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఐబీఏ ఛైర్‌పర్సన్, అలహాబాద్ బ్యాంక్ ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఉషా అనంతసుబ్రమణియం, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ దీనబంధు మహాపాత్ర, ఐసిఐసిఐ బ్యాంక్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఎన్.ఎస్.కన్నన్, ఐబీఏ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బి.రాజకుమార్, తదితరులు ఐబీఏ సమావేశానికి హాజరయ్యారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ, సూర్యాపేట జిల్లా
ఫారం-సి నోటిఫికేషన్

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్దమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్దమైన పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు 10అ మినహాయింపు అనుసరించి రూల్ 6/12 చూడుము)

కలెక్టరు ఫైల్ నెం.జి/431/18 తేది : 17.02.2018
ఆర్.డి.ఓ/ఎల్.ఎ.ఓ.ఫైల్ నెం.సి/2175/2017 తేది : 16.02.2018

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారు దిగువ నిర్దిష్టపరిచిన సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలంలోని అయిలాపురం గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.31.26 1/2 గుంటలు భూమిని 365 బిబి సూర్యాపేట నుండి ఖమ్మం వరకు జాతీయ రహదారి విస్తరణ కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము ఉన్నదని భావించనైనది.

కావున సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలంలోని అయిలాపురం గ్రామములో ఉన్న భూమిని సుమారు విస్తీర్ణం ఎ.31.26 1/2 గుంటలు భూమి యొక్క వివరములో ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

గ్రామము : అయిలాపురం మండలం : చివ్వెంల జిల్లా : సూర్యాపేట

క్రమ సంఖ్య	సర్వే నెంబర్ ఎస్.డి. రికార్డు	టైటిల్ రకము	భూమి రకము	భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ. గుం. మరియు చ॥ గ॥	భూమి పట్టాదారు, అనుభవదారు, ఆసక్తిదారుడు / తండ్రి పేరు లేదా భర్త పేరు	హద్దులు	ప్రదేశముపై ఉన్న చెట్లు, కట్టడములు మరియు ఇతరములు
1	2	3	4	5	6	7	8
1	104	పట్టా	ఖుష్కి	0.16	బానోతు బుజ్జి తండ్రి మధార్(ప/అ)	ఉ-102 ద-104 తూ-100 ప-103	బోర్లు-2
2	104			2.25	బాణోతు జాంలా తండ్రి చీన్య (ప) తూము వెంకన్న తండ్రి మల్సూరు (ప) మద్రు మధుబాబు తండ్రి వెంకటేశ్వర్లు (ప), బండారు మల్లేష్ తండ్రి పెంటయ్య (ప), నక్కా అంజయ్య తండ్రి శ్రీహరి (ప), పసుల వెంకటేష్ తండ్రి రాములు (ప) పగిళ్ళ గన్నారెడ్డి తండ్రి శ్రీరాంరెడ్డి (ప) బానోతు పంతులు తండ్రి చిన్యా(ప), పడ్డా కోట్లా విజయప్రతాప్ తండ్రి అంతయ్య (ప), రాపర్తి వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మయ్య (ప), బానోతు గోమలి తండ్రి లక్‌పతిప), (బానోతు బుజ్జి భర్త మధారు (ప), బానోతు శంకర్ తండ్రి నాన్య (ప) కూర్మ జగన్ తండ్రి ఉపేందర్ (ప) పోశం శ్రీరాములు తండ్రి వీరయ్య (ప) బోడ అచ్చాలు తండ్రి రాములు (ప) బానోతు రాములు తండ్రి నాన్య (ప) శేరి శ్రీనివాస రెడ్డి తండ్రి రామలింగ రెడ్డి (ప), దరావత్ లక్ష్మా తండ్రి బిక్షం (ప) బానోతు బాలు తండ్రి భద్రు (ప) బానోతు లచ్చి తండ్రి రాములు (ప) దారావత్ భీంలా తండ్రి జేత్య (ప) బానోతు దన్నా తండ్రి రనిజ (అ) (0.27), బానోతు సోమ్లు తండ్రి రణిజా (అ) (0.27), బానోతు నరహరి తండ్రి రణిజా (అ) (1.09), బానోతు గోమలి తండ్రి లకుపతి (అ) బానోతు దన్నా తండ్రి రనిజ (అ) బానోతు సోమ్లు తండ్రి రణిజా (అ) బానోతు నరహరి తండ్రి రణిజా (అ) (0.01), బానోతు లీలా భర్త శ్రీను (అ) (0.01)	ఉ-102 ద-104 తూ-100 ప-103	బావి, గుడి
3	102	పట్టా	ఖుష్కి	0.03	పంచ్వా వెంకన్న తండ్రి మంగలయ్య (ప), పచ్వా ప్రణీత భర్త రమణ (అ)	ఉ - 101 ద - 104 తూ - 100 ప - 103	
4	103	పట్టా	ఖుష్కి	0.20	ధరావత్ చందియా (ప), బోడ హచ్చు తండ్రి బిక్షం (ప), బోడ అచ్చాలు తండ్రి రాములు (ప), పోశం శ్రీరాములు తండ్రి వీరయ్య (ప) పగిళ్ళ గన్నా రెడ్డి తండ్రి శ్రీరాం రెడ్డి (ప), బానోతు నరహరి తండ్రి రణిజా (ప), ధరావత్ బిబీ భర్త కిషన్ (అ) (0.01) పల్స లింగయ్య తండ్రి వెంకయ్య (అ) (0.00 1/2), ఏడుపాటి మాధవరావు తండ్రి కొండయ్య (అ) (0.02), గోగినేని వెంకటరమణ తండ్రి చెలమయ్య (అ) (0.02 1/2), బానోతు సోమ్లా తండ్రి రనిజ (అ) (0.03 1/2), బానోతు దన్నా తండ్రి రనిజ (అ) (0.031 1/2), బానోతు బుజ్జి భర్త మధారు (అ) (0.03 1/2) బానోతు బాలు తండ్రి భద్రు (అ) బానోతు శేరు తండ్రి భద్రు (అ) (0.03 1/2)	ఉ - 102 ద - 103 తూ - 104 ప - 107	ఇండ్లు (బానోతు బుజ్జి)
5	124	పట్టా	ఖుష్కి	0.19 1/2	మేక వెంకన్న తండ్రి వెంకటరత్నం (ప/అ)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	
6	124	పట్టా	ఖుష్కి	0.16	మారెబోయిన నరేష్ కుమార్ తండ్రి క్రిష్ణ (ప / అ)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	
7	124	పట్టా	ఖుష్కి	0.08	బద్దం లింగారెడ్డి తండ్రి సత్తిరెడ్డి (ప / అ)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	
8	124	పట్టా	ఖుష్కి	0.06 1/2	మేక వెంకన్న తండ్రి వెంకటరత్నం (ప) గొడ్డేటి నాగరాజు తండ్రి వెంకటయ్య (అ) (0.01 1/2), సామ సంధ్య భర్త వెంకట్ రెడ్డి (అ), (0.01 1/2) బద్దం రాజి రెడ్డి, (అ) నక్కా వెంకటరమణ తండ్రి లింగయ్య (అ) (0.01 1/2) నక్కా వంశీ తండ్రి వెంకటరమణ (అ), (0.01) సామ మల్లారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి (అ) (0.01)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	
9	124	పట్టా	ఖుష్కి	0.03 1/2	మేక వెంకన్న, తండ్రి వెంకటరత్నం (ప / అ)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	
10	124	పట్టా	ఖుష్కి	1.05	బానోతు సోమ్లు తండ్రి రణిజా (ప), తాటికొండ ధనమ్మ భర్త సత్యనారాయణ (ప), జక్కుల సునీత భర్త నాగరాజు (ప), బానోతు గోమలి భర్త లకుపతి (ప) ఇమ్మడి చంద్రశేఖర్ తండ్రి బుచ్చయ్య (ప), బానోతు నరహరి తండ్రి రణిజా (ప), బానోతు ధాళి భర్త సోమ్లు నాయక్ (ప), గొడ్డెటి శంభయ్య తండ్రి వీరయ్య (ప), మేక వెంకన్న తండ్రి వెంకటరత్నం (ప), మారెబోయిన నరేష్ కుమార్ తండ్రి క్రిష్ణ (ప), బద్దం లింగారెడ్డి తండ్రి సత్తిరేడ్డి (ప). గజ్జి మల్లయ్య తండ్రి ముత్తయ్య (ప), పోలెబోయిన శ్రీను తండ్రి బిక్షపతి (ప), పోలెబోయిన మల్లయ్య తండ్రి లింగయ్య (ప), పోలెబోయిన బిక్షపతి తండ్రి లింగయ్య (ప), నర్రా ఉమారాణి, భర్త నర్సింహారావు (అ) (0.15), దేశబోయిన వెంకటరమణ, తండ్రి మల్లయ్య (అ) (0.12), మామిడి రాములమ్మ భర్త వెంకటయ్య (అ), మామిడి దేవయ్య తండ్రి మైసయ్య (అ) మామిడి నర్సయ్య తండ్రి వెంకటయ్య (అ) (0.04), పోలెబోయిన సురేష్ తండ్రి సైదులు (అ) (0.05), కోట ఎల్లయ్య తండ్రి వీరయ్య (అ) (0.00 1/2), బుడిగె సైదులు, తండ్రి మధారు (అ), (0.04) కోట జయమ్మ, భర్త వెంకన్న (అ) (0.04 1/2)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	బోరు-1, తాటిచెట్లు-5 (కోట జయమ్మ)
11	124	పట్టా	ఖుష్కి	0.02	జక్కుల సునిత భర్త నాగరాజు (ప / అ)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	
12	124	పట్టా	ఖుష్కి	0.03	పోలెబోయిన బిక్షపతి తండ్రి లింగయ్య (ప / అ)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	తాటి చెట్లు-1
13	108	పట్టా	ఖుష్కి	0.03 1/2	నూకల బిక్షపతి తండ్రి శంకరయ్య (ప), నక్క సింహాద్రి తండ్రి వీరయ్య (ప) పగిళ్ళ సుమిల భర్త గన్నారెడ్డి (ప), బానోతు లకుపతి తండ్రి రామచంద్రు (ప), నూకల నాగమ్మ భర్త బిక్షపతి (ప), కోట జయమ్మ భర్త వెంకన్న (అ) (0.03 1/2)	ఉ - 108 ద - 124 తూ - 107 ప - 123	
14	123	పట్టా	ఖుష్కి	2.04 1/2	బానోతు దన్నా తండ్రి రణిజా (ప), బానోతు భారతి భర్త నాగు (ప), పోలెబోయిన శ్రీను తండ్రి బిక్షపతి (ప), నర్ర ఉమారాణి భర్త నర్సింహ రావు (ప), గునగంటి క్రిష్ణయ్య తండ్రి వెంకటయ్య (ప), గొడ్డెటి శంభయ్య తండ్రి వీరయ్య (ప), మామిడి రాములమ్మ భర్త వెంకటయ్య (ప), గజ్జి మల్లయ్య తండ్రి ముత్తయ్య (ప), జక్కుల సునిత భర్త నాగరాజు (అ) (0.16), పోలెబోయిన సురేష్ తండ్రి సైదులు (అ) (0.12 1/2), కోట ఎల్లయ్య తండ్రి వీరయ్య (అ) (0.01), అలివేలు తండ్రి ఎళ్లయ్య (అ) (0.04) కోట జయమ్మ భర్త వెంకన్న (అ) (0.18) కోట ఎల్లయ్య తండ్రి వీరయ్య (అ) కోట వీరస్వామి తండ్రి వెంకటయ్య (అ) కోట యశోద భర్త శ్రీను (అ) కోట జయమ్మ భర్త వెంకన్న (అ) (0.03), కోట యశోద భర్త శ్రీను (అ) (0.21) బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (అ), గందమళ్ళ జయమ్మ భర్త సాయిలు (అ), రాగి రామపు తండ్రి జానయ్య (అ), రాగి సామేలు తండ్రి జానయ్య (అ) (0.04) బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (అ) (0.03 1/2), బోయిల్ల ఆనంద్ తండ్రి వెంకయ్య(అ) (0.01 1/2)	ఉ - 121 ద - 123 తూ - 127 ప - 122	బావి-1 తాటి చెట్లు-3 (కోట ఎల్లయ్య, కోట వీరస్వామి, కోట యశోద, కోట జయమ్మ)
15	123	పట్టా	ఖుష్కి	0.03	మామిడి రాములమ్మ భర్త వెంకటయ్య (ప/అ) మామిడి దేవయ్య తండ్రి మైసయ్య(అ), మామిడి నర్సయ్య తండ్రి వెంకటయ్య(అ)	ఉ-121 ద-123 తూ-124 ప-122	
16	123	పట్టా	ఖుష్కి	0.06	పోలెబోయిన శ్రీను తండ్రి బిక్షపతి (ప), పోలెబోయిన బిక్షపతి తండ్రి లింగయ్య (అ)	ఉ-121 ద-123 తూ-124 ప-122	
17	122	పట్టా	ఖుష్కి	0.11	కోట యల్లయ్య తండ్రి వీరయ్య (ప), గండమల్ల జానమ్మ భర్త సాయిలు (ప) రాగి రాయపు తండ్రి నర్సింహ (ప) బోయిల్ల రాజురత్నం తండ్రి వెంకయ్య (ప) బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (ప),యలగందుల నారాయణ తండ్రి యల్లయ్య (ప), మామిడి వెంకన్న తండ్రి మల్లయ్య (ప) నరాల వెంకటరమణ తండ్రి హుస్సేని (అ), అరిగె ఉపేంద్ర భర్త లచ్చయ్య (అ), (0.01) కోట యశోధ భర్త శ్రీను (అ) (0.10)	ఉ-119 ద-122 తూ-123 ప-136	
18	122	పట్టా	ఖుష్కి	0.06	బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (ప/అ) గందమళ్ళ జానమ్మ భర్త సాయిలు (ప/అ) రాగి రాయప్ప తండ్రి జానయ్య(అ) రాగి సామేలు తండ్రి జానయ్య(అ)	ఉ-119 ద-122 తూ-123 ప-136	
19	122	పట్టా	ఖుష్కి	0.10	బోయిల రాజరత్నం తండ్రి వెంకయ్య (ప), బోయిల ఆనంద్ తండ్రి వెంకయ్య (అ)	ఉ-119 ద-122 తూ-123 ప-136	టేకు ప్లాంట్స్-30
20	122	పట్టా	ఖుష్కి	0.10	గందమళ్ళ జానమ్మ భర్త సాయిలు (ప/అ)	ఉ-119 ద-122 తూ-123 ప-136	
21	122	పట్టా	ఖుష్కి	0.05	బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (ప / అ)	ఉ-119 ద-122 తూ-123 ప-136	టేకు ప్లాంట్స్-30
22	119	పట్టా	ఖుష్కి	0.19 1/2	బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (ప / అ)	ఉ-119 ద-122 తూ-123 ప-118	
23	119	పట్టా	ఖుష్కి	0.16 1/2	గందమళ్ల జానమ్మ భర్త సాయిలు (ప / అ)	ఉ-119 ద-122 తూ-123 ప-118	
24	119	పట్టా	ఖుష్కి	0.16 1/2	బోయిల్ల రాజరత్నం తండ్రి వెంకయ్య (ప / అ), బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (ప)	ఉ-119 ద-122 తూ-123 ప-118	
25	119	పట్టా	ఖుష్కి	0.16 1/2	రాగి రాయప్ప తండ్రి నర్సింహా (ప), గందమళ్ల లక్ష్మి భర్త రాములు (అ), బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య(ప)	ఉ-119 ద-122 తూ-123 ప-118	
26	118	పట్టా	ఖుష్కి	0.04	శేషురాజు వెంకయ్య తండ్రి వీరయ్య (ప), శేషురాజు వజ్రమ్మ భర్త నర్సయ్య (అ)	ఉ-118 ద-136 తూ-119 ప-204	
27	118	పట్టా	ఖుష్కి	0.07	ఎల్లందుల నారాయణ తండ్రి ఎల్లయ్య (ప/అ), నల్లబోతుల సుగుణమ్మ భర్త పుల్లయ్య (అ), బోయిల్ల నవీన్ తండ్రి ఆనంద్ (అ)	ఉ-118 ద-136 తూ-119 ప-204	బావి-1 టేకు చెట్లు-3
28	118	పట్టా	ఖుష్కి	0.03	నక్క గుర్వయ్య తండ్రి మల్లయ్య (ప/అ), బోయిల్ల జానయ్య తండ్రి వెంకయ్య (అ)	ఉ-118 ద-136 తూ-119 ప-204	
29	118	పట్టా	ఖుష్కి	1.13	నక్క గుర్వయ్య తండ్రి మల్లయ్య (ప/అ)	ఉ-118	

(మిగతా 11వ పేజీలో)

పెట్టుబడికి భరోసా ఏది?

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనకు గురిచేసింది. దేశంలో నల్లధనాన్ని నియంత్రించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం నోట్ల ముద్రణను పరిమితం చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) ద్వారా ప్రతినెలా నగదు రూపంలో రూ.200 కోట్లు మాత్రమే విడుదల అవుతున్నాయి. ఆర్థిక శాఖ అధికారుల అంచనా ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా చెలామణిలో ఉన్న మొత్తం రూ.700 కోట్లు మాత్రమే. ఇప్పుడున్న పరిస్థితుల్లో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలకు నెలనెలా నిధులను సమకూర్చడమే గగనమవుతోంది.

అందుకు తోడు వచ్చే ఏప్రిల్ నెలాఖరు మొదలుకుని అమలు చేయాలని సంకల్పించిన పంట పెట్టుబడి మద్దతు పథకానికి నిధుల సమకూర్పు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ పథకానికి ఏకకాలంలో సుమారు రూ.6వేల కోట్లు అవసరమవుతుండడంతో మంత్రివర్గ ఉపసంఘానికి మార్గం తోచడంలేదు. అలాగని గడిచిన ఆరు నెలల కాలంగా రైతు కుటుంబాలకిస్తున్న వాగ్దానాన్ని అమలు చేయకుంటే మనుగడే ప్రశ్నార్థకం కానుంది. దేశవ్యాప్తంగా నగదు కొరత సమస్య తీవ్రంగా ఉన్న ఈ పరిస్థితుల్లో అంత పెద్ద మొత్తాన్ని ఏ విధంగా సమకూర్చుకోవాలో తెలియక ప్రభుత్వం, అధికార యంత్రాంగం సతమతమవుతోంది. ఆర్థికపరమైన అంశాలపై ఉన్నతాధికారులు మంత్రివర్గ ఉపసంఘానికి వాస్తవ నివేదికను వెల్లడించడంతో వారంతా ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారమార్గం ఆలోచించాలని మంత్రులు నిర్ణయించారు.

విస్తరణాధికారుల ద్వారా బట్వాడా

ఖరీఫ్ నుంచి అమలు చేయాలని నిర్ణయించిన పంట పెట్టుబడి రాయితీ పథకం మొత్తాన్ని వ్యవసాయ విస్తరణాధికారుల ద్వారా బట్వాడా చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి అమలుకు చర్యలు తీసుకోవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. త్వరలోనే వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు, శాస్త్రవేత్తలతో, జిల్లా వ్యవసాయాధికారులతో చర్చించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రాష్ట్ర రైతాంగానికి ముందస్తు పెట్టుబడిగా ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.4వేల చొప్పున ఎలాంటి ఇబ్బంది లేకుండా సమకూర్చాలనే అంశంపై లోతుగా చర్చించి విధానాలను రూపొందిస్తామని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలపై దేశమంతా తెలంగాణవైపు చూస్తోందన్నారు. రెవెన్యూ రికార్డు ప్రక్షాళన తర్వాత రాష్ట్రంలో 71,75,000 మంది రైతు ఖాతాలు ఉన్నట్లు లెక్క తేలిందన్నారు.

నిధుల కోసం ఎదురుచూపు!

(మొదటిపేజీ తరువాయి)

పాటు అధికారులు సైతం ప్రశంసలు కురిపిస్తూనే ఉన్నారు. రాష్ట్రా న్ని సందర్శించిన కేంద్ర మంత్రులు ఇక్కడ చేపడుతున్న పథకాలను ప్రశంసించడం తెలిసిందే. మిషన్ భగీరథను మెదక్ జిల్లాలో ప్రారంభించడానికి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ సైతం ఈ పథకం అద్భుతమని వ్యాఖ్యానించి సీఎం కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనతో పాటు రాష్ట్రా న్ని సందర్శించిన పలువురు మంత్రులు, 15వ ఆర్థిక కమిషన్, నీతి అయోగ్ వైస్ చైర్మన్ తదితరులు కూడా మెచ్చుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈ నెల 9,10 తేదీల్లో రాష్ట్రా న్ని సందర్శించిన ఆర్థిక సంఘం కార్యదర్శి అరవింద్ మెహతా అయితే కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమని చెప్పి ఆకాశానికి ఎత్తేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారు అరవింద్ సుబ్రమణ్యన్ కూడా అంతే.... ఇక్కడ చేపడుతున్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. రైతులకు పెట్టుబడిగా రూ.4000 చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని కేసీఆర్‌కు చెప్పారు. అంతేకాదు ఏకంగా... ఐ యామ్ యువర్ ఫ్యాన్.... అని కేసీఆర్‌కు చెప్పారు. అంతేగాక సోమవారం హైదరాబాద్ రానున్నట్లు కూడా సీఎంకు చెప్పారు. అరవింద్ సుబ్రమణ్యన్‌ను కేసీఆర్ తన ఇంటికి భోజనానికి క ూడా ఆహ్వానించారు. అంతా బాగుంది...కానీ, నిధుల విడుదలలో మాత్రం రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్న ప్రేమ అంతంత మాత్రమేనని అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం నిరుత్సాహపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం లోకసభలో 2018 -19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వాటికి నిధులు ఇవ్వకపోవడంతో నిధుల మంజూరిలో తెలంగాణపై కేంద్రం వివక్షప్రదర్శిస్తోందనే విమర్శలకు బలం చేకూరింది. రైల్వే ప్రాజెక్టుల పరంగా కూడా రాష్ట్రా నికి పెద్దగా ప్రాజెక్టులేవీ మంజూరు కాలేదు. 18 లక్షల ఎకరాలకు సాగునీరందించే కాళేశ్వరం ఎత్తిపోతలకు జాతీయ హోదాతో పాటు రూ. 10,000 కోట్లను గ్రాంటుగా ఇవ్వాలని ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. అదే విధంగా రాష్ట్ర విభజన చట్టం,2014 లో పేర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కుకర్మాగారం, గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు, మిషన్ క ాకతీయకు రూ. 5,000 కోట్లు, మిషన్ భగీరథకు రూ. 19,205 కోట్లు మంజూరు చేయాలని ప్రీబడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం విజ్ఞప్తిచేసింది. అంతేగాక పలు కొత్త రైళ్లు, కొత్త ప్రాజెక్టులు, డబ్లింగ్, ట్రిప్లింగ్, విద్యుదీకరణ కార్యక్రమాలను మంజూరు చేయాలని ప్రభుత్వం కోరింది. రాష్ట్రా నికి రావాల్సిన పన్నుల వాటా, గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో వాటాల విషయం కూడా ప్రభుత్వం ప్రస్తావించింది. బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుల విషయం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తన ప్రసంగంలో ప్రస్తావించలేదు. జీఎస్టీ అమలులో 90 శాతం వ్యాపారులను చేర్చడం , డిజిటలైజేషన్‌ను అమలు చేసేందుకు కృషి చేయడం, కేంద్ర ప్రాయోజిత పథకాలను విజయవంతం చేస్తున్నప్పటికీ నిధుల మంజూరులో కేంద్రం కనికరం చూపడంలేదని అధికారులు, ప్రజాప్రతినిధులు విమర్శిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్ల ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని అయినప్పటికీ , కేంద్ర సర్కార్ నోటితో పొగిడి నొసటితో వెక్కిరిస్తున్న చందంగా వ్యవహరిస్తోందని వారు మండిపడుతున్నారు. రాష్ట్రా నికి న్యాయపరంగా దక్కాల్సిన నిధులు, గ్రాంట్ల విషయంలో కేంద్రం ఔదార్యం చూపాలని వారు కోరుతున్నారు.



కోల్‌కతా: చందమామ మ్యూజియంను సందర్శించడానికి బారులు తీరిన బెంగాల్ వాసులు

6 జిల్లాలకు కొత్త డీఈవోలు

● పదోన్నతులిచ్చి డీఈవోలుగా పోస్టింగ్‌లు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో 6 జిల్లాలకు శాశ్వత జిల్లా విద్యాశాఖాధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 31 జిల్లాల్లో కేవలం మూడు జిల్లాలకు మాత్రమే శాశ్వత డీఈవోలు కొనసాగుతున్నారు. వారితోపాటు ఇప్పుడు మరో 6 జిల్లాలకు శాశ్వత డీఈవోలను నియమించడంతో మొత్తం 9 జిల్లాలకు పర్మినెంట్ డీఈవోలు కొనసాగుతున్నట్టు అయింది. పాఠశాల విద్యా శాఖలో పదోన్నతులు పొందిన ఆరుగురికి జిల్లా విద్యాశాఖాధికారులుగా పోస్టింగ్ ఇచ్చారు. పదోన్నతులు పొందిన వారిలో ముగ్గురు డిప్యూటీ జిల్లా విద్యాశాఖాధికారులు ఉండగా, ఇద్దరు అసిస్టెంట్ డైరక్టర్లు, ఒకరు ఎస్‌సీఈఆర్‌టీ లెక్చరర్ ఉన్నారు. వారికి జిల్లా విద్యాశాఖాధికారులుగా నియామకం చేస్తూ ఉన్నత విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్లు పొందిన వారు ఇప్పటికే జిల్లా విద్యాశాఖాధికారులుగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న జిల్లాలకు డీఈవోలుగా ఎవరిని నియమించలేదు. పైగా పదోన్నతులు పొందిన వారికి పోస్టింగ్ ఇచ్చిన జిల్లాలకు ఎఫ్ఏసీ డీఈవోలుగా పనిచేస్తున్న వారిని ఎక్కడకు బదిలీ చేశారో స్పష్టం చేయలేదు.

	పేరు	పోస్టింగ్
1.	పి మదన్ మోహన్	డీఈవో ఖమ్మం
2.	పి సరోజిని	డీఈవో నల్గొండ
3.	బి వెంకటనర్సమ్మ	డీఈవో హైదరాబాద్
4.	ఎం దీపిక	డీఈవో కరీంనగర్
5.	ఈ విజయలక్ష్మి	డీఈవో సంగారెడ్డి
6.	జనార్ధన్‌రావు	డీఈవో ఆదిలాబాద్

(10వ పేజీ తరువాయి)						ద-136 తూ-119 ప-204	
30	118	పట్టా	ఖుష్కి	0.07 1/2	శేషురాజు వీరయ్య తండ్రి చంద్రయ్య (ప), శేషురాజు పిచ్చయ్య తండ్రి వీరయ్య (అ) (0.04 1/2), శేషురాజు చక్రయ్య తండ్రి వీరయ్య (అ) (0.01 1/2), శేషురాజు సైదులు తండ్రి వీరయ్య (అ) (0.01 1/2)	ఉ-118 ద-136 తూ-119 ప-204	
31	118	పట్టా	ఖుష్కి	0.21	మేడబోయిన రాజలింగం తండ్రి నర్సింహా (ప/అ), మేడబోయిన వసంత భర్త రాజలింగం (ప)	ఉ-118 ద-136 తూ-119 ప-204	తాటి చెట్లు-25
32	118	పట్టా	ఖుష్కి	0.02	చింతకాయల లచ్చయ్య తండ్రి కన్నయ్య (ప), కంటు పద్మ భర్త రవి (అ)	ఉ-118 ద-136 తూ-119 ప-204	తాటి చెట్లు-9
33	118	పట్టా	ఖుష్కి	0.23	శేషురాజు వెంకటయ్య తండ్రి వీరయ్య (ప / అ)	ఉ-118 ద-136 తూ-119 ప-204	బావి-1 చింత చెట్టు-1
34	204	పట్టా	ఖుష్కి	0.14	పోలెబోయిన వినోద భర్త రామారావు (ప / అ)	ఉ-204 ద-143 తూ-118 ప-తరి	తాటి చెట్లు-3
35	204	పట్టా	ఖుష్కి	1.25	నక్కా లింగయ్య తండ్రి పెద్ద గుర్వయ్య (ప / అ)	ఉ-204 ద-143 తూ-118 ప-తరి	తాటిచెట్లు-10
36	204	పట్టా	ఖుష్కి	0.30 1/2	నక్కా పుల్లయ్య తండ్రి పెద్ద గుర్వయ్య (ప / అ)	ఉ-204 ద-143 తూ-118 ప-తరి	
37	204	పట్టా	ఖుష్కి	0.26 1/2	నక్కా వెంకన్న తండ్రి పెద్ద గుర్వయ్య (ప / అ)	ఉ-204 ద-143 తూ-118 ప-తరి	
38	203	పట్టా	తరి	0.14	నక్కా పుల్లయ్య తండ్రి పెద్ద గుర్వయ్య (ప / అ)	ఉ-203 ద-203 తూ-204 ప-201	
39	203	పట్టా	తరి	0.08	నక్కా వెంకన్న తండ్రి పెద్ద గుర్వయ్య (ప/అ)	ఉ-203 ద-203 తూ-204 ప-201	
40	201	పట్టా	తరి	1.10	నక్కా వెంకన్న తండ్రి పెద్ద గుర్వయ్య (ప/అ), నక్కా పుల్లయ్య తండ్రి పెద్ద గుర్వయ్య (ప/అ), నక్కా లింగయ్య తండ్రి పెద్ద గుర్వయ్య (ప/అ)	ఉ-201 ద-202 తూ-203 ప-200	
41	200	పట్టా	తరి	0.04	చింతకాయల లచ్చయ్య తండ్రి కన్నయ్య (ప/అ)	ఉ-200 ద-153 తూ-201 ప-199	
42	200	పట్టా	తరి	0.18	చింతకాయల ఎల్లయ్య తండ్రి కన్నయ్య (ప), చింతకాయల వెంకన్న తండ్రి ఎల్లయ్య (ప/అ)	ఉ-200 ద-153 తూ-201 ప-199	
43	202	పట్టా	తరి	0.04	నక్కా లింగయ్య తండ్రి పెద్ద గుర్వయ్య (ప/అ)	ఉ-200 ద-153 తూ-201 ప-199	
44	153	పట్టా	తరి	0.11	మర్రి వెంకన్న తండ్రి నర్సింహా (ప/అ)	ఉ-200 ద-152 తూ-202 ప-154	
45	154	పట్టా	తరి	0.04	కుసునోజు శ్రీనివాస్ తండ్రి లక్ష్మినర్సు (ప), గుర్రం శశిధర్‌రెడ్డి తండ్రి లక్ష్మికాంత్‌రెడ్డి (అ)	ఉ-199 ద-154 తూ-153 ప--	
46	199	పట్టా	తరి	0.22 1/2	కుసునోజు వెంకన్న తండ్రి వెంకటరత్నం (ప), మెడబోయిన వెంకటమ్మ భర్త లచ్చయ్య (ప), ఇరండి పున్నమ్మ భర్త సత్యం (ప), నక్క వెంకన్న తండ్రి వీరయ్య (ప), గుర్రం శశిధర్‌రెడ్డి తండ్రి లక్ష్మికాంత్‌రెడ్డి (అ)	ఉ-198 ద-154 తూ-200 ప-169	
47	199	పట్టా	తరి	0.33 1/2	నక్క వెంకన్న తండ్రి వీరయ్య (ప) ఇరండి పున్నమ్మ భర్త సత్యం (ప/అ)	ఉ-198 ద-154 తూ-200 ప-169	
48	199	పట్టా	తరి	0.11	మేడబోయిన వెంకటమ్మ భర్త లచ్చయ్య (ప/అ)	ఉ-198 ద-154 తూ-200 ప-169	
49	155	పట్టా	ఖుష్కి	0.04	బోడపట్ల రేణుక భర్త జానయ్య (ప/అ)	ఉ-168 ద-155 తూ-తరి ప-156	
50	155	పట్టా	ఖుష్కి	1.03	కుసునోజు బ్రహ్మాచారి తండ్రి లక్ష్మినర్సయ్య (ప/అ)	ఉ-168 ద-155 తూ-తరి ప-156	చింత చెట్టు
51	156	పట్టా	ఖుష్కి	0.31	నార్ల లింగమ్మ భర్త వెంకన్న (ప) కంది కమలమ్మ భర్త చిరంజీవి (ప) ఆంగోతు దయాకర్ తండ్రి లచ్చు (ప), నార్ల ఇందిర భర్త శ్రీహరి (ప), ఆంగోతు రెడ్యా తండ్రి చక్రు (ప), దారావత్ సైదులు తండ్రి హరిసింగ్ (ప), ఆరిగే చక్రమ్మ భర్త వెంకటయ్య (ప), ధారావత్ బుచ్చి తండ్రి లచ్చిరాం (ప), ధారావత్ రాజు తండ్రి హరిసింగ్ (ప), ధారావత్ మారా భర్త గంగ్య (ప), ధారావత్ భల్లు తండ్రి గంగ్య (ప), కుసునోజు బ్రహ్మాచారి తండ్రి లక్ష్మినర్సయ్య (అ) (0.20), నార్ల సోమమ్మ భర్త వీరయ్య (అ) (0.11)	ఉ-169 ద-156 తూ-155 ప-169	తాటి చెట్లు -15 (కుసునోజు బ్రహ్మాచారి)
52	156	పట్టా	ఖుష్కి	0.05	ఆంగోతు దయాకర్ తండ్రి లచ్చు (ప/అ)	ఉ-169 ద-159 తూ-155 ప-169	తాటి చెట్లు-5
53	156	పట్టా	ఖుష్కి	0.30	ఆంగోతు రెడ్యా తండ్రి చక్రు (ప/అ)	ఉ-169 ద-159 తూ-155 ప-169	తాటి చెట్లు-15
54	156	పట్టా	ఖుష్కి	0.30	అరిగె చక్రమ్మ భర్త వెంకటయ్య (ప/అ) నార్ల లింగమ్మ భర్త శ్రీరాములు(ప)	ఉ-169 ద-159 తూ-155 ప-169	
55	156	పట్టా	ఖుష్కి	0.01	నార్ల ఇందిరమ్మ భర్త శ్రీహరి (ప/అ)	ఉ-169 ద-159 తూ-155 ప-169	
56	167	పట్టా	ఖుష్కి	0.04	ఆంగోతు సామ్య తండ్రి చందియా (ప) ఆంగోతు బీమ్లా తండ్రి సామ్యా (అ)	ఉ-167 ద-159 తూ-169 ప-166	
57	167	పట్టా	ఖుష్కి	0.01 1/2	ఆంగోతు మంగ్తా తండ్రి బిచ్చా (ప/అ)	ఉ-167 ద-159 తూ-169 ప-166	
58	167	పట్టా	ఖుష్కి	0.04	ఆంగోతు మాన్‌సింగ్ తండ్రి రాగ్య (ప) ఆంగోతు రామ్‌జీ తండ్రి రాగ్య (ప/అ)	ఉ-167 ద-159 తూ-169 ప-166	
59	167	పట్టా	ఖుష్కి	0.16 1/2	ఆంగోతు రాములు తండ్రి జగనం (ప) ఆంగోతు మంగ్తా తండ్రి బిచ్చా (ప) ఆంగోతు వెంకన్న తండ్రి బిచ్చా (ప) ఆంగోతు రాంజా తండ్రి రాగ్య (ప) ఆంగోతు మాన్‌సింగ్ తండ్రి రాగ్య (ప) ఆంగోతు శివులా తండ్రి జగనం (ప) ఆంగోతు సామ్య తండ్రి చందియా (ప) ఆంగోతు చక్రు తండ్రి చందియా (ప) ఆంగోతు నందా తండ్రి బిచ్చా (ప) ఆంగోతు మాత్రు తండ్రి కపురియా (ప) ఆంగోతు రాజ్యా తండ్రి కపురియా (ప) ఆంగోతు తిజ్యా తండ్రి కపురియా (ప) ఆంగోతు రవి తండ్రి సేవ్యా (అ)	ఉ-167 ద-159 తూ-169 ప-166	
60	167	పట్టా	ఖుష్కి	0.08	ఆంగోతు రాజ్యా తండ్రి కవూర్యా (ప) ఆంగోతు మాత్రు తండ్రి కవూర్యా (ప) ఆంగోతు మెతీరాం తండ్రి మాత్రు (అ)	ఉ-167 ద-159 తూ-169 ప-166	
61	167	పట్టా	ఖుష్కి	0.04	ఆంగోతు రాములు తండ్రి జగ్నా (ప) ఆంగోతు లక్‌పతి తండ్రి రాములు (అ)	ఉ-167 ద-159 తూ-169 ప-166	
62 63	166	పట్టా	ఖుష్కి	0.10	ధరావత్ నాగు తండ్రి టీకం (ప/అ) ధరావత్ వీరన్న తండ్రి టీకం (ప) ధరావత్ సుజాత తండ్రి వీరన్న (అ)	ఉ-165 ద-162 తూ-167 ప-163	
64	166	పట్టా	ఖుష్కి	1.02 1/2	ధరావత్ భిక్షం తండ్రి టీకం (ప/అ) ధరావత్ కౌసల్య భర్త భద్రు (ప/అ) ధరావత్ వీరన్న తండ్రి టీకం (ప/అ) ధరావత్ నాగు తండ్రి టీకం (ప/అ)	ఉ-165 ద-162 తూ-167 ప-163	
65	166	పట్టా	ఖుష్కి	0.08 3/4	ధరావత్ భిక్షం తండ్రి టీకం (ప) ధరావత్ బోడికి భర్త వీరన్న (అ) (0.08 1/4), ధరావత్ వెంకన్న తండ్రి గంగ్యా (అ) (0.00 1/2)	ఉ-165 ద-162 తూ-167 ప-163	
66	166	పట్టా	ఖుష్కి	1.10	ధరావత్ లచ్చిరాం తండ్రి సోమ్లా (ప/అ)	ఉ-165 ద-162 తూ-167 ప-163	
67	166	పట్టా	ఖుష్కి	0.20	ధరావత్ లచ్చిరాం తండ్రి సోమ్లా (ప) ధరావత్ హరిసింగ్ తండ్రి లచ్చిరాం (అ) (0.10 1/2), భానోతు లింగ్యా తండ్రి జుర్యా (అ) (0.00 1/2) ఆంగోతు సోమ్లా తండ్రి సెవ్లా (అ) (0.08) బానోతు పీకా తండ్రి చిన్యా (అ) (0.01)	ఉ-165 ద-162 తూ-167 ప-163	
68	166	పట్టా	ఖుష్కి	0.02	ధరావత్ వీరన్న తండ్రి టీకం (ప) ధరావత్ బోడ్కి, భర్త వీరన్న (అ)	ఉ-165 ద-162 తూ-167 ప-163	
69	166	పట్టా	ఖుష్కి	0.01	షేక్ రఫి తండ్రి మొహినొద్దీన్(ప/అ)	ఉ-165 ద-162 తూ-167 ప-163	
70	163	పట్టా	ఖుష్కి	0.16 1/2	ఆంగోతు చక్రు తండ్రి చందియా (ప) ధరావత్ బోడ్కి భర్త వీరన్న (అ) (0.02)ఆంగోతు సోమ్లా తండ్రి సెవ్లా (అ)(0.12) ఆంగోతు రాంజి తండ్రి రాగ్య (అ) (0.00 1/2), ఆంగోతు బుజ్జి భర్త వెంకన్న (అ) (0.02)	ఉ-164 ద-162 తూ-166 ప-164	
71	163	పట్టా	ఖుష్కి	0.09 1/2	ఆంగోతు సక్రు తండ్రి చందియా (ప/అ)	ఉ-164 ద-162 తూ-166 ప-164	
72	164	పట్టా	ఖుష్కి	0.14	బానోతు బోడ్యా తండ్రి దేవూజి (ప) బానోతు శంకర్ తండ్రి బోడ్యా (ప) ఆంగోతు బుజ్జి తండ్రి వెంకన్న (అ)	ఉ-165 ద-163 తూ-166 ప-గ్రామ శివా రు బాలెంల	
73	164	పట్టా	ఖుష్కి	0.07	బానోతు సామ్య భర్త జార్య (ప/అ)	ఉ-165 ద-163 తూ-166 ప-గ్రామ శివా రు బాలెంల	
74	164	పట్టా	ఖుష్కి	0.03 1/2	బానోతు రాంకోటి తండ్రి దేవులా (ప/అ) (0.03) బానోతు వెంకన్న తండ్రి చిన్యా (అ) బానోతు రాంజి తండ్రి చిన్యా (అ) (0.00 1/2)	ఉ-165 ద-163 తూ-166 ప-గ్రామశి వారుబాలెంల	
75	164	పట్టా	ఖుష్కి	0.07	బానోతు బాను తండ్రి సామ్య(ప/అ)	ఉ-165 ద-163 తూ-166 ప-గ్రామ శివా రు బాలెంల	
76	164	పట్టా	ఖుష్కి	0.01	బానోతు బోడ్యా తండ్రి దేవూజీ (ప/అ)	ఉ-165 ద-163 తూ-166 ప-గ్రామ శివారు బాలెంల	
	మొత్తం విస్తీర్ణం			య.31.26 1/2 గు.			

ఇట్టి ప్రకటన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్దమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్దమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2013 (కేంద్ర చట్టం 30/2013 సెక్షన్ 11(1) ప్రకారము సంబంధిత భూయజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములో జిల్లా కలెక్టర్, సూర్యాపేట, భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సూర్యాపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, సూర్యాపేట వారు భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సూర్యాపేట వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములలో ప్రవేశించి సర్వే భూమి కొలతలను చేసుకొనుటకు మరియు ఇత్యాధి పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులు ఏదైనా అభ్యంతరములు ఉన్న యెడల చట్టంలోని సెక్షన్ (15) ప్రకారం జిల్లా కలెక్టర్, సూర్యాపేట/భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సూర్యాపేట గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60)దినముల లోపల ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తమ అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి ఉన్నది.

సం/-	సం/-	సం/-
సమర్థ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, సూర్యాపేట	**జాయింట్ కలెక్టరు సూర్యాపేట**	**జిల్లా కలెక్టరు సూర్యాపేట**

16 నుంచి ఏఐసీసీ ప్లీనరీ

● రాహుల్ ఎన్నికకు ఆమోదం

● యువతకు పెద్దపీటవేస్తామన్న రాహుల్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ఏఐసీసీ ప్లీనరీ సమావేశం మార్చి 16 నుంచి 18వరకు మూడురోజుల పాటు జరగనుంది. ఈ మేరకు శనివారం న్యూఢిల్లీలో సమావేశమైన కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఏఐసీసీ కార్యాలయం లో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, మాజీప్రధాని మన్మోహన్‌సింగ్, చిదంబరం, గులాంనబీ ఆజాద్, మల్లికార్జున్‌ఖర్గే తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్లీనరీ సమా వేశాలను మూడు రోజుల పాటు మార్చి16, 17, 18 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించాలని స్టీరింగ్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు సమావేశం ఎజెండా, ఆమోదించాల్సిన తీర్మానాలు తదితర అంశాలను చర్చించింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కొన్ని కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. సంస్థాగ తంగా భారీ స్థాయిలో మార్పులు చేర్పులు చేయనున్నట్లు తెలిపారు. యువ నాయకత్వానికి పెద్దపీట వేయనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఏఐసీసీ కమిటీలలో మహిళలకు 33 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 20శాతం పదవులు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. కాగా మూడు రోజుల పాటు జరగను న్నప్లీనరీలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహు ల్‌గాంధీ ఎన్నికను ఏఐసీసీ ప్లీనరీ ఆమోదించ నుంది. ఆ తర్వాత 25మంది



సభ్యులతో నూతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. పార్లమెంటు సమా వేశాలు మార్చి 5నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో సీనియర్ నేతలు,ఎంపీలంతా ఢిల్లీలోనే ఉండాల్సి రావడంతో ప్లీనరీ వేదికను ఢిల్లీలోనే ఏర్పాటు చేశారు.

బడాబాబులకు పరమాన్నాలు
అన్నదాతకు పస్తులు



న్యూఢిల్లీ: రైతుకు పంట రుణాల మాఫీ నానాటికి అందని ద్రాక్షను తలపిస్తున్నది. ముఖ్యంగా బ్యాంకులు అన్నదాత పట్ల వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా మారింది. భారతీయ రిజర్వు బ్యాంకు నుంచి మారుమూల పల్లెల్లో ఒకే ఒక్క ఉద్యోగితో నడిచేసగటు సహకార బ్యాంకు దాకా రైతును ఆదుకోవడంలో సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నా యి. అదే వేల కోట్లలో పేరుకుపోయిన బడా బాబుల మొం డి బకాయిలను ఆఘమేఘాల మధ్య రద్దు చేస్తుంటాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇలా రద్దు చేయడానికి సైతం లక్ష్యాలు విధించుకోవడం ఆశ్చర్యకరం. మొండి బకాయిా ల రద్దుకు బదులుగా వాటిని వసూలు చేయడంలో ఏమాత్రం చొరవ చూపించని బ్యాంకులను కేంద్ర ప్రభు త్వం సైతం చూసీచూడనట్టుగా వదిలేస్తున్నది. అదే రైతుల కు పంట రుణాల మాఫీ కోసం కేంద్రం చుట్టూ తిరుగు తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నది. ముఖ్యంగా అత్యధికంగా చిన్నక మతాలతో కూడుకున్న తెలంగా ణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల పట్ల కేంద్రం ఈ విషయం లో సరిగ్గా స్పందిం చడంలేదని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు పలు సందర్భాల్లో వ్యాఖ్యానించిన దృష్టాంతాలు ఉన్నాయి.

రైతులకు ఊరట రాష్ట్రాలకు సమ్మెట

వ్యవసాయ రుణమాఫీ మొదలైందిలా

కేంద్ర ప్రభుత్వం 1990లో దేశవ్యాప్తంగా సాగు రుణ మాఫీని ప్రకటిం చింది. భారత ప్రభుత్వం 2008లో వ్యవసా య రుణ మాఫీ, రుణ ఉపశమన పథకాన్ని అమలు చేసింది. అప్పట్లో సాగు సంక్షోభాన్ని నివారించడానికి వీటిని అమలు చేయా ల్సి వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు 2014లో, తమిళ నాడు 2016 లో రుణ మాఫీ పథకాలను అమలు చేశాయి. తదనంతర కాలంలో మహా రాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలు సైతం ఇదే బాట పట్టాయి.

కేంద్ర ప్రభు త్వం అండగా ప్రభు త్వ రంగ బ్యాం కులు ఆదుకుం టాయన్న ధీమాతో పంట రుణ మాఫీ పథకం అమలును ఘనం గా చేపట్టిన రాష్ట్రాలు పోనుపోను సదరు పథకం తమకు భారంగా పరిణమించడాన్ని చవిచూశాయి. ఆ క్రమంలో భారాన్ని తట్టుకోవడానికి పలు మార్గాలను అవలంబించాయి.

వ్యవసాయ రుణ ఖాతాలు 7.7 కోట్లు

షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల(ఎస్‌సిబిలు) వద్ద 2016, మార్చి మాసాంతానికి దాదాపు 77 మిలియన్ల వ్యవసాయ రుణ ఖాతాలు ఉన్నాయి. సగటు రుణ పరిమాణం రూ.1.16 లక్షలు. వీటిలో దాదాపు 70 శాతం పంట రుణాల కోసం వినియోగిస్తున్న ఖాతాలు. బకాయి పడిన రుణ మొత్తంలో ఈ ఖాతాల వాటా దాదాపు 67 శాతం. 3 కోట్ల 80 లక్షల మంది పంట రుణాలు తీసుకోగా వారిలో అత్యధికులు చెల్లించాల్సిన బకాయి రూ.1 లక్ష దాకా ఉంది. సగటు రుణ మొత్తం రూ.44,088.

ఆర్బీ ఐ ద్వంద్వ వైఖరి

వేల కోట్లకు చేరుకున్న బడాబాబుల మొండి బకాయిల రద్దుకు పచ్చ జెండా చూపించే భారతీయ రిజర్వు బ్యాంకు.. రైతుల రుణ మాఫీకి మాత్రం నానా కుంటి సాకులు చెబుతున్నది. వ్యవ సాయ రుణ మాఫీ లాంటి ఉపశమనాలు కలిగించడానికి బదులుగా మరింత సైద్ధాంతిక పరిష్కారాల వైపుకు మళ్ళాలని ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హితబోధ చేశారు. రుణ మాఫీ తాలూకు దుష్ప లితాలను పూసగుచ్చినట్టుగా వివరించారు.రైతులు ప్రభుత్వ రంగ బ్యాంకులకు బదులుగా వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం వల్లనే వారిపై రుణభారం పెరుగుతున్నదని పటేల్ విమర్శిం చారు. రుణ మాఫీ కారణంగా రైతుల్లో రుణ క్రమశిక్షణ కొరవడుతున్నదని, తీసుకున్న రుణాలకు క్రమం తప్పకుండా వడ్డీ చెల్లించాలనే ఆలోచన లేకుండాపోతు న్నదని ఆరోపించారు.

ఐదేళ్ల కాలంలో
బకాయిల రద్దు మూడింతలు

ప్రభుత్వ డేటా ప్రకారం యూపీఏ ప్రభుత్వ హయాంలో 2012-13 ఆర్థిక సంవత్సరానికి పిఎస్‌బిలు రద్దు చేసిన మొండి బకాయిల విలువ రూ.27,231 కోట్లు. అదే ఎన్డీయే సర్కారు హయాంలో 2016-17 ఆర్థిక సంవత్సరానికి వాటి విలువ అక్షరాల రూ.81,683 కోట్లకు చేరుకుంది. ఈ రెండింటికి మధ్య ఐదేళ్ల కాలంలో ఎంతెంత మొత్తం రద్దు అయ్యింది ఒకసారి పరిశీలిస్తే... 2013-14లో రూ.34,409 కోట్లు, 2014-15లో రూ.49,018 కోట్లు, 2015-16లో 57,585 కోట్ల విలువైన మొండి బకాయిా లను పిఎస్‌బిలు రద్దు చేశాయి.

కేంద్రం ఇకనైనా కరుణించాలి

వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు ముంచుకొస్తున్నా యి. దానిని దృష్టిలో ఉంచుకొని ఎన్డీయేప్రభుత్వం ఇటీవల బడ్జె ట్‌లో రైతులు, గ్రామీణ భారతంపై కేటాయింపుల వర్షం కురిపించింది. కానీ వాటి వల్ల రైతులకు వెంటనే ఒనగూరే ప్రయోజనాలు లేవని వ్యవసాయ, నిపుణులు అంటున్నా రు. ఆర్బీఐ మార్గదర్శనంలో పంట మాఫీలో రాష్ట్ర ప్రభు త్వాలకు హార్దికంగా, ఆర్థికంగా సహకరించడం ద్వారా కేంద్రం తాను రైతుల పక్షపాతిని అంటూ తరచు చెప్పే మాటను ఆచరణలో చూపాలని వారు కోరుతున్నారు.

ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక మరుగుదొడ్లు

నాగ్‌పూర్: మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లా యంత్రాంగం ట్రాన్స్ జెండర్లపై వరాల జల్లు కురిపించింది. ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ట్రాన్స్ జెండర్ల కోసం నాగ్‌పూర్ సిటీలో రెండు మరుగుదొడ్లను నిర్మించాలని నిర్ణయించింది. సార్థి ట్రస్ట్ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసిన సార్థి ట్రస్ట్‌ప్రతినిధులు ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేక టాయిలెట్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో జిల్లా యంత్రాంగం ట్రాన్స్ జెండర్లకు అనుకూలంగా నిర్ణయంతీసుకుంది.ఆయా ప్రాంతాల్లో టాయ్‌లెట్స్ నిర్మించాలని సార్థి ట్రస్ట్ కోరింది. అని జిల్లా కలెక్టర్ సచిన్ కుర్వే తెలిపారు. నాగ్ పూర్ సిటీలో దాదాపు 1200 ట్రాన్స్ జెండర్లు నివసిస్తున్నట్లు సార్థి ట్రస్ట్ సీఈవో నికుంజ్ జోషి తెలిపారు. ట్రాన్స్ జెండర్ల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి మగు రుదొడ్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాప్రభ

వన్డేలు గెలిచాం...

టీ20లు గెలుస్తాం

నేడు తొలి టీ20 మ్యాచ్



సా. 6.00 గం. నుంచి సోనీ టెన్ 1,3 ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలో వన్డే సిరీస్‌ను గెలుచుకున్న కోహ్లీ సేన టీ20 సిరీస్‌లో ఆతిథ్య జట్టుతో ఢీకొనడానికి ఉత్సాహంతో సమాయత్తమవుతోంది. మూడు టీ20 మ్యాచ్‌లో సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ నేడు జొహన్నెస్‌బర్గ్‌లో జరుగనుంది. వన్డేల్లో చూపిన జోరును టీ20ల్లో కూడా కోహ్లీ సేన ప్రదర్శించాలని ఉవ్విళ్లూరుతోంది. కాగా వెటరన్ క్రికెటర్ సురేష్ రైనా దాదాపు ఏడాది తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి రావడంతో అందరి దృష్టి రైనావైపు మళ్లింది. దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ తమ తొలి టీ20 మ్యాచ్ 2006లో రెయిన్‌బో నేషనల్ పార్క్‌లో ఆడి గెలిచింది. అనంతరం 2007లో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో ధోనీ సేన టైటిల్‌ను గెలుచుకుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి చూస్తే.. భారత్ 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో గెలిచింది. పొట్టి ఫార్మాట్లో భారత్‌కు మంచి పట్టును ప్రదర్శిస్తోంది. ఈ టీ20 సిరీస్‌కు రైనాతో పాటు కెఎల్ రాహుల్, జయదేవ్ ఉనిద్కత్‌లు జట్టు సభ్యుల్లో చేరారు. శుక్రవారం ఈ ముగ్గురు సెంచూరియన్‌లో ఆరో వన్డే ప్రారంభానికి ముందు ప్రాక్టీస్ సెషన్లో పాల్గొన్నారు. స్థానిక వండరర్స్ మైదానంలో ఈరోజు వారు ప్రాక్టీస్ చేశారు. భారత్‌లో చివరిసారిగా శ్రీలంకతో ఆడిన టీ20 మ్యాచ్‌లో కీలక ఆట గాళ్లు కోహ్లీ, భువనేశ్వర్ కుమార్‌లకు విశ్రాంతినిచ్చారు. అయితే ఈ సారీ పరిస్థితి భిన్నంగా ఉంది. ఎవరెవరు తుది జట్టులో చోటు సంపాదిస్తారో సస్పెన్స్‌గా మారింది.

తుది జట్టులో రైనాకు చోటు ఖాయం!

శ్రేయాస్, రైనాలను పోలిస్తే వన్డేల్లో రాణించిన శ్రేయాస్‌ను పక్కటపెట్టే అవకాశముంది. లేదా పాండ్యాను పక్కన పెట్టి వీరిద్దరికి చోటిచ్చే అవకాశముంది. టీ20ల్లో 6 మ్యాచ్‌లాడిన శ్రేయాస్ 5 ఇన్నింగ్స్ ల్లో 88 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 30. వన్డేల్లో బౌలింగ్ పరవాలేదనిపించాడు. అయితే రైనా దక్షిణాఫ్రికాలో 2010లో ఆడిన టీ20 మ్యాచ్‌లో 101 పరుగులు చేశాడు. రైనా తన కెరియర్‌లో మొత్తం 63 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లాడి 1300 పరుగులు చేశాడు. ఇందులో ఒకసెంచరీ, మూడు అర్ధ సెంచరీలున్నాయి. బౌలింగ్‌లో 12 వికెట్లు తీశాడు. రైనా చివరిసారిగా 12 నెలల క్రితం టీ20 సిరీస్‌ను ఇంగ్లండ్‌లో ఆడాడు. మూడు మ్యాచులలో 104 పరుగులు చేశాడు. బౌలింగ్‌కు ఎక్కువ అవకాశం రాలేదు. 2017-18లో దేశీయంగా జరిగిన అంతర్జాతీయ టీ20 మ్యాచులకు ఎంపిక కాకపోవడంతో రైనా ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఫిట్‌నెస్ పరీక్షను గట్టెక్కడంతోపాటు, సయూద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో యూపీ తరపున ఆడుతూ 9 మ్యాచుల్లో 314 పరుగులు చెసి తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ కారణాల దృష్ట్యా రైనాకు చివరి 11మంది జట్టు సభ్యుల్లో చోటు ఖాయమని చెప్పవచ్చు.

ఉనాద్కత్‌కు అవకాశం దక్కేనా

ఐపీఎల్‌లో అత్యధిక మొత్తంకు అమ్ముడుపోయిన బౌలర్ ఉనాద్కత్ కు టీ20 చివరి జట్టులో చోటుకు అవకాశముంది. గతంలో శ్రీలంకతో ఆడిన మ్యాచ్‌లో నెహ్రా రిటైర్మెంట్ తర్వాత భువనేశ్వ ర్‌కు విశ్రాంతి ఇచ్చి ఉనాద్కత్‌కు అవకాశ మిచ్చారు. ఈసారీ ఉనాద్కత్ బుమ్రా, భువనేశ్వర్ లున్నారు. ముగ్గురిని బరిలోకి దించుతారా అన్నది వేచి చూడాల్సిందే. వన్డేలో మెరిసిన శార్దూ ల్ ఠాకూర్‌కూడా బరిలో ఉన్నాడు. స్పిన్నర్లో పాండ్యా తో పాటు, చాహల్, యాదవ్‌లున్నారు. బ్యాటింగ్ విషయానికి వస్తే.. రాహుల్ రావడం కొంత విస్మయానికి గురిచేస్తున్నది. రోహిత్ పుంజు కోవడం, ధావన్ రాణిస్తుం డటంతో ఎవరిని పక్కన పెడతారో వేచిచూడాల్సిందే.

భారత్: కోహ్లీ(కెప్టెన్), ధావన్, రోహిత్‌శర్మ, సురేష్‌రైనా, శ్రేయాస్ అయ్యర్, మనీష్ పాండే, దినేష్ కార్తిక్, ధోనీ(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, యుజువేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, అక్సర్‌పటేల్, భువనేశ్వర్ కుమార్, బుమ్రా, జయదేవ్ ఉనాద్కత్, శార్దూల్ ఠాకూర్

దక్షిణాఫ్రికా: డుమిని(కెప్టెన్), ఫర్హాన్ బెహ్రాదీన్, జూనియర్ డ్యాలా, డివిల్లియర్స్, రీజా హాండ్రిక్స్, క్రిస్టియన్ జొంకర్, క్లాసెన్ (వికెట్ కీపర్), డేవిడ్ మిల్లర్, మోరిస్, డేన్ పీటర్సన్, ఆరోన్ ఫాంగిసో, అండిలే ఫెహ్లుక్‌వాయో, తాబారిజ్ షమ్సి, జోన్ జోన్ స్మట్స్.




రికార్డుకు చేరువలో మహిళా భారత్

- నేడు మూడో టీ20 మహిళా మ్యాచ్
- వన్డే సిరీస్ గెలిచాం టీ20 కూడా మాదే

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాపై వన్డే సిరీస్‌ను గెలుచుకున్న భారత క్రికెట్ జట్టు టీ20 సిరీస్‌నుకూడా గెలుచుకొని రికార్డు సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మహిళా జట్టు నేడు మూడో టీ20 దక్షిణా ఫ్రికాతో ఆడనుంది. సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో ఉంది. కాగా, వన్డే సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో గెలుచుకుంది. ఒకవేళ టీ20 సిరీస్‌ను గెలిస్తే ఒక పర్యటనలో భాగంగా దక్షిణాఫ్రికా గడ్డపై రెండు సిరీస్‌లు గెలిచిన రికార్డు భారత మహిళా జట్టు సొంతమవు తుంది. ఇది భారత పురుషుల జట్టుకు కూడా మార్గదర్శకం కానుంది. కోహ్లీ సేన ఇప్పటికే వన్డే సిరీస్‌ను 5-1 తేడాతో గెలుచుకొని టీ20 సిరీస్‌కు సమాయత్తమవుతోంది. హర్మన్ ప్రీత్ కౌర్ సేన 2016లో ఆస్ట్రేలియా పర్యటనలో ఆజట్టుపై కూడా టీ20 సిరీస్ గెలిచింది. స్థానిక వండరర్స్ స్టేడియంలో జరుగనున్న మహిళా టీ20 మ్యాచ్ తర్వాత కోహ్లీ సేనకూడా ఇక్కడే సఫారీలతో తొలి టీ20 ఆడనుంది. ఆదివారం కావడంతో ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఈ రెండు మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూస్తారని అంచనా. మహిళా జట్టు ఇప్పటివరకు జరిగిన రెండు టీ20ల్లో లక్ష్య సాధనకే ప్రాధాన్యం ఇచ్చారు. తొలి మ్యాచ్‌లో 7 వికెట్లు, రెండో మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వెటరన్ క్రికెటర్ మిథాలి రాజ్ పొట్టి ఫార్మాట్ క్రికెట్‌లో కూడా అద్భుతంగా రాణి స్తూ.. తొలి టీ20లో 48 బంతుల్లో 54 పరుగులు చేయగా, రెండో టీ20లో 61 బంతుల్లో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లను కొట్టేసింది. మరో వైపు స్మృతి మంధాన కూడా ఈ పర్యటనలో పూర్తి స్థాయిలో రాణిస్తోంది. లెఫ్ట్ హ్యాండర్ మంధాన ప్రత్యర్థులకు చుక్కలు చూపి స్తోంది. వన్డేల్లో తన ప్రతాపాన్ని చూపిన మంధాన రెండో టీ20లో సఫారీల బౌలింగ్ ను ఉతికిపారేసింది. 43 బంతుల్లో 57 పరుగు లు చేసింది. ఇందు లో మూడు భారీ సిక స్సర్లు న్నాయి. ఇక బౌలింగ్ విభాగంలో గాయపడి మ్యాచ్ లకు దూరమైన జులన్ గోస్వామి లేని లోటును శిఖా పాండే తీరుస్తోంది. మరోపక్క లెగ్ స్పిన్నర్ పూనం యాదవ్, ఆఫ్ బ్రేక్ స్పిన్నర్ అంజు పాటిల్, ఆల్ రౌండర్ దీప్తి శర్మ తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నారు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టులో సమస్యలు పెరుగు తున్నాయి. ఆ జట్టు బౌలర్లు చేతులెత్తేసినట్లే కన్పిస్తోంది. భారత్ 165పరుగుల లక్ష్యంను ఛేదించడంతో వారి లొసుగులు బయట పడుతున్నాయని సఫారీల మేనేజ్ మెంట్ భావి స్తోంది. అదేవిధంగా వారి ఫీల్డింగ్ కూడా లోపాయి కారిగా మారింది. వారి బ్యాటింగ్‌లో ఎక్కువ భాగస్వామ్యాలు రికార్డు కాకపో వడం కూడా ఆజట్టును బలహీనంగా మారుస్తోంది. అంత మాత్రంతో భారత్, నికెర్క్ సేనను తక్కువ అంచనా వేసే వీలులేదు. సఫారీల జట్టు ఆటగాళ్లలో వేగంగా పుంజుకునే సామర్థ్యం దాగివుందని పరిశీలకు లంటున్నారు. అయితే రెండు టీ20ల్లో ఓడిన సఫారీల జట్టు ఒత్తిడిని జొహన్నెస్‌బర్గ్ ప్రేక్షకుల ముందు ఒత్తిడిని ఎదుర్కొంటుదనటంలో ఏమాత్రం సందేహం లేదు.



కోహ్లీ నుంచి నేర్చుకోవాల్సిందే: మర్‌క్రమ్



సెంచూరియాన్: దక్షిణాఫ్రికా వన్డే జట్టు కెప్టెన్ ఏడెన్ మర్‌క్రమ్ తాను కోహ్లీ నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని వ్యాఖ్యానించాడు. సిరీస్‌ను భారత్‌కు 1-5తో కోల్పోయిన సఫారీజట్టు ఓటమినుంచి పాఠాలు నేర్చుకునేందుకు సిద్ధపడింది. అంతేకాక కోహ్లీ సిరీస్‌లో 558 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను గెలుచుకున్నాడు. గెలవడానికి కోహ్లీ దూకుడుగా వ్యవహరించే తీరు అన్ని సందర్భాల్లో కన్పిస్తుందని మర్‌క్రమ్ అన్నాడు. కోహ్లీ నుంచి నేను నేర్చుకోవాల్సింది చాలా ఉంది. అంతేకాక భారత జట్టునుంచి కూడా నేను నేర్చుకోవాల్సిన అంశాలున్నాయి. అదేవిధంగా మాజట్టు కూడా వారినుంచి నేర్చుకోవాల్సి ఉంది. ఇక్కడ నేను కొన్నింటినే ప్రస్తావిస్తున్నాను అని మర్‌క్రమ్ శనివారం మీడియా సమావేశంలో పేర్కొన్నాడు.

మా జట్టుతో పోలిస్తే కోహ్లీ భారీ వ్యత్యాసాన్ని చూపాడు. ఆయన తపన ఆట అధ్వితీయం. పరుగుల కోసం, గెలుపుకోసం కోహ్లీ పడే తపన అత్యున్నతం ఈ కారణంతోనే ఆయన ఉత్తమ ఆటగాళ్లలో కోహ్లీ ఒకడుగా నిలిచాడు. భారత స్పిన్నర్లు కూడా కీలక భూమిక పోషించారు. అయితే వారిని ఉపయోగించిన తీరును ప్రశంసించాలి. ఆ ఫలితం కోహ్లీకే దక్కుతుంది అని మర్‌క్రమ్ చెప్పాడు. తమ ఓటమిపై వ్యాఖ్యానిస్తూ.. మర్‌క్రమ్ వ్యాఖ్యానిస్తూ... మా జట్టు అనుకున్న స్థాయిలో ఆడలేకపోయిందని తెలిపారు. ఓటమిని కూడా బాధ్యతాయుతంగా ఒప్పుకుంటున్నాం. ఎందుకంటే మా తప్పులు తెలుసుకోవడానికి అవకాశం దొరికింది. కోహ్లీ జట్టు సవాలును ఎదుర్కొన్నాం. అత్యుత్తమ జట్టు చేతిలో ఓడాం అని అన్నాడు.

జట్టు ఇంకా బలోపేతం కావాలి

- సమష్టి చర్చల ద్వారా లోపాలు గుర్తిస్తాం : విరాట్ కోహ్లీ



సెంచూరియాన్: వన్డే సిరీస్‌ను 5-1తేడాతో గలిచినప్పటికి భారత్ ఇంకా కొన్ని అంశాల్లో మెరుగు పడాల్సిన ఆవశ్యకత ఉందని కెప్టెన్ కోహ్లీ అన్నాడు. అప్పడే వచ్చే ఏడాదిలో జరుగనున్న ప్రపంచకప్‌లో అత్యుత్తమ పోటీని ఇవ్వగల్గుతామన్నాడు. 'జట్టు ఆటగాళ్లందరం సమావేశమై మా తప్పిదాలను గుర్తించి, వాటి సవరణలకు తగిన వ్యూహాన్ని రూపొందించుకోవాల్సి ఉంది. బలోపేతం చేయాల్సిన అంశాలు చాలా కన్పిస్తున్నాయి. వాటిలో జట్టు మెరుగు పడాల్సి ఉంది. జట్టు సభ్యులందరం చర్చించి.. సమష్టిగా ముందడుగు వేస్తాం' అని కోహ్లీ వన్డే సిరీస్ ముగిసిన అనంతరం జరిపిన మీడియా సమావేశంలో అన్నాడు. చివరి వన్డేలో భువిని పక్కన పెట్టి శార్దూల్ ఠాకూర్‌కు అవకాశమివ్వడం పట్ల మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు కోహ్లీ బదులిస్తూ.. భువీ శక్తిని కాపాడు కోవాల్సిన అవసరముంది. ఆ కారణంతోనే భువీకి విశ్రాంతిని చ్చామని అన్నాడు. ఒక ఆటగాడికి విశ్రాంతి నిచ్చినంతా మాత్రాన ఆ ఆటగాడి సామర్థ్యం పట్ల అనుమానంగా చూడకూడదని కోహ్లీ వ్యాఖ్యానించాడు. మా మిడిలార్డర్ ను పటిష్టం చేసుకోవాల్సిన అవసరముందన్నాడు. శ్రేయాస్, రహానేలకు అవసరమైన అవకాశాలిస్తున్నాము. ఒక్క మ్యాచ్‌లో దూరముంచుతే వారి కెరియర్‌పైనే ప్రతికూల ప్రభావం చూపుతుందన్నాడు. చాహల్, యాదవ్‌లు అన్ని మ్యాచుల్లో ఆడేసత్తా ఉందని కోహ్లీ ఈసందర్భంగా తెలిపారు.

ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాట్స్‌మన్ కోహ్లీ: రవిశాస్త్రి



సెంచూరియాన్: కోహ్లీ తన ఆటతీరుతో ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడని భారత జట్టు ప్రధాన కోచ్ రవిశాస్త్రి అన్నాడు. కోహ్లీ, జో రూట్, కానె విలియమ్సన్, స్టీవెన్ స్మిత్‌లను ప్రపంచ క్రికెట్‌లో ఉత్తమ బ్యాట్స్‌మన్లుగా భావిస్తుంటారు. అయితే, కోహ్లీని అత్యుత్తమ క్రికెటర్‌గా పేర్కొనడం పేర్కొనడం రవిశాస్త్రి వ్యక్తిగత భావనగా చెప్పవచ్చు. వన్డే సిరీస్ అనంతరం రవిశాస్త్రి మీడియా ప్రతినిధులతో సమావేశంలో పాల్గొన్నాడు. కోహ్లీ వన్డే సిరీస్‌లో 558 పరుగులు చేయడం, సిరీస్‌ను గెలుచుకోవడంపై మాట్లాడుతూ.. బ్యాటింగ్ అనేది సగటుకు సంబంధించిన అంశం కాదు. పరుగులు తీసే పద్ధతే అది. ఎప్పుడైతే ఒక బ్యాట్స్‌మన్ పరుగులు చేస్తాడో ఆ అనుకూలత లేదా ప్రభావం జట్టుకు తోడవుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రస్తుతం ప్రపంచంలో కోహ్లీయే అత్యుత్తమ బ్యాట్స్‌మన్ అని శాస్త్రి మీడియాతో సంభాషిస్తూ వ్యాఖ్యానించాడు. ఒక కోహ్లీ వైఖరితో జట్టులో గెలవాలన్న తపన పెంపొందిందన్నాడు. నాయకత్వం అలాగుంటేనే ఇతరులు సంతోషంగా అనుసరిస్తారు అని శాస్త్రి చెప్పారు. జట్టు ఆటగాళ్లలో తీక్షణత, గెలవాలన్న పట్టుదల పెరిగిందన్నాడు. ఈ పర్యటన నాకు సంతోషాన్నిచ్చిందని.. అంతేకాక గర్వంగా ఉందని కోచ్ అన్నాడు. ఈ విజయం ఫలితం మొత్తం జట్టును నడిపిని నాయకుడికే చెందుతుందన్నాడు. కోహ్లీ నాయకత్వం వహించడమేకాక, తన ఆటతో జట్టును విజయ పథాన నిలిపాడని పేర్కొన్నాడు. జట్టు విజయంలో స్పిన్నర్లు చాహల్, యాదవ్‌ల పాత్ర కూడా వెలకట్టలేనిదని శాస్త్రి చెప్పాడు.

తలకు దెబ్బ తగిలినా.. పతకం గెలుచుకుంది

- స్విస్ స్కీయర్ మాతిల్డే గ్రేమౌడ్

ప్యోంగ్ చాంగ్: ఆటకు సిద్ధమవుతూ.. తలకు గాయమైనప్పటికి స్లోప్‌స్టైల్ స్కీయింగ్‌లో పాల్గొన్న స్విట్జర్లాండ్ స్కీయర్ మాతిల్డే గ్రేమౌడ్ రజత పతకాన్ని గెలుచుకుంది. శిక్షణ సమయంలో ఆమె తల మంచు దిమ్మతో ఢీకొంది. అనంతరరర ఆమె దాదాపు అపస్మారక స్థితికి చేరుకుంది. కాని తిరిగి కోలుకుంది. వైద్యులు ఆమెను పరీక్షించి ఆమెకు తీవ్ర గాయం కాలేదన్నారు. దీనితో 36 గంటలలోపలే ఆమె పోటీకి సన్నద్ధం కావడమేకాక బరిలోకి దిగి రజత పతకంను గెల్చుకుంది. కాగా అమెరికా ఫుట్‌బాల్ లీగ్‌కు చెందిన ఎన్‌ఎఫ్‌ఎల్ తలకు తీవ్రంగా దెబ్బ తగిలినప్పటికి ఆటలోకి అనుమతించడాన్ని విమర్శించింది. అయితే ఒలింపిక్స్‌లో స్కీయింగ్ ఈవెంట్లను నిర్వహించే అంతర్జాతీయ స్కీయింగ్ ఫెడరేషన్ వెలువరించిన నిబంధనల పుస్తకంలో గాయాలను గుర్తించడం..చికిత్స తిరిగి ఆటలోకి అనుమతించడం వంటి నిబంధనలు మాతిల్డేకు అనుకూలంగా ఉండటంతో డాక్టర్లు ఆమెను పోటీలో పాల్గొనవచ్చని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 'నేను వెళ్లకిలా పడ్డాను. తల గట్టిగా ఢీకొంది. శిక్షణ ఇచ్చే ఇన్‌స్ట్రక్టర్లు ఏమంటున్నారో నాకు తెలుస్తోంది. నేను షాక్‌కు గురయ్యాను నెమ్మదిగా కిందికి స్కీయింగ్ చేశాను. అప్పటికి నేను ఏడుస్తున్నాను. నిజానికి నాకేం జరిగిందో తెలియదు. నిన్న జరిగిన శిక్షణను పూర్తిగా మర్చిపోయాను. అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించి సీటీ స్కాన్ చేసి అంతా బాగుందని చెప్పారు. అనంతరం నేను మా స్థావరానికి తిరిగి వెళ్లాను కొంచె తల నొప్పి మాత్రం వచ్చింది. అంతా బాగానే ఉంది' అని మాతిల్డే చెప్పింది. ఈ పోటీలో స్వర్ణపతకాన్ని స్విట్జర్లాండ్ కే చెందిన సారా హోయిఫ్లిన్ గెలుచుకుంది. కాంస్య పతకాన్ని బ్రిటన్‌కు చెందిన ఇసాబెల్ అట్కిన్ గెలుచుకుంది.



చెన్నై ఓపెన్ విజేత జోర్డన్ థాంప్సన్

చెన్నై: చెన్నై ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీలో ట్రోఫీని ఆస్ట్రేలి యా ఆటగాడు జోర్డన్ థాంప్సన్ గెలుచుకున్నాడు. శనివారం జరిగిన ఫైనల్లో భారత ఆటగాడు యుకి బాంబ్రిపై టాప్‌సీడ్ ఆస్ట్రేలియాకు చెందిన జోర్డాన్ థాంప్సన్ 5-7, 6-3, 5-7 తేడాతో విజయం సాధించాడు. తొలి సెట్లో ఇద్దరు ఆటగాళ్లు బ్రేక్‌లు సాధించారు. థాంప్సన్ సర్వీసింగ్ చేసి 6-5 లీడ్‌ను సాధించాడు. అనంతరం 7-5 లీడ్‌తో సెట్‌ను గెలుచుకున్నాడు. రెండో సెట్లో బాంబ్రి ఆటను నియంత్రించి 6-3 తేడాతో గెలుచుకున్నాడు. నిర్ణయాత్మక మూడో సెట్లో థాంప్సన్ పూర్తి అనుభవాన్నంతా ప్రదర్శించి బలమైన షాట్లతో 3-0 లీడ్‌ను సంపాదించాడు. మరోపక్క బాంబ్రి కూడా పూర్తి స్థాయి ఆటను ప్రదర్శించి పాయిం ట్లను పెంచుకున్నాడు. అయితే చివరలో థాంప్సన్ బాగా ఆడి 7-5 తేడాతో సెట్‌ను, మ్యాచ్‌ను గెలుచుకున్నాడు.

నేషనల్ రేస్ వాకింగ్ పోటీలు సందీప్‌కుమార్, ప్రియాంకకు స్వర్ణాలు

న్యూఢిల్లీ: నేషనల్ రేస్ వాకింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 50 కిలోమీటర్ల నడక పోటీలో జాతీయ రికార్డు నెలకొల్పిన క్రీడాకారుడు సందీప్ కుమార్ స్వర్ణ పతకంను గెలుచుకున్నాడు. అండర్-20 క్రీడా విభాగంలో 10 కిలోమీటర్ల నడక పోటీలో ప్రియాంక పటేల్ స్వర్ణ పతకంను గెలుచుకుంది. 31ఏళ్ల సందీప్ హర్యానా తరపున ప్రాతినిధ్యం వహించాడు. తన నడకను పూర్తిచేయడానికి సందీప్ 3 గంటల 56 నిమిషాల 39.71 సెకన్లసమయం తీసుకున్నాడు. అతడు గతంలో నెలకొల్పిన జాతీయ రికార్డు సమయం కంటే 40 సెకన్లు తక్కువ. సర్వీసెస్‌కు చెందిన జితేందర్ సింగ్ రాథోర్ రజత పతకంను హర్యానాకే చెందిన డామెన్‌సింగ్ కాంస్య పతకంను గెలుచుకున్నారు. అండర్-20 మహిళా విభాగం 10 కిలోమీటర్ల నడక పోటీలో ప్రియాంక పటేల్ యూపీకి ప్రాతినిధ్యం వహించింది. ఆమె తన నడకను 49:01.81 నిమిషాల్లో పూర్తి చేసుకొని స్వర్ణం గెలుచుకుంది. ఇది తాజా జాతీయ రికార్డు. కాగా యూపీకే చెందిన మరో అథ్లెట్ బంధనా పటేల్ రజత పతకను, పంజాబ్‌కు చెందిన రమన్‌దీప్ కౌర్ కాంస్య పతకంను గెల్చుకున్నారు.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

Lively Interaction For Ever
ఆంధ్రప్రభ
lifepage2012@gmail.com
లైఫ్
I

అలనాటి...నాయిక

జమున

గోదారిగట్టుందీ..గట్టు మీద చెట్టుంది..పాటలో పిట్ట మనసులో ఏముంది...అంటూ కొంటెగా ప్రశ్నించినా ..మావయ్యా నీ మొగుడెవరయ్యా.. అని ఆటపట్టించినా.. ఒకరికే చెల్లు.. జమిందారిణిగా హుందాతనాన్ని ఒలికించినా.. పల్లెటూరి పిల్లగా అమాయకత్వం నటించినా..కలెక్టర్ జానకిగా అధికార దర్పాన్ని ప్రదర్శించినా..తల్లి మాధుర్యాన్ని అందించినా.... ఆమెకెవరూ సరిసాటి రారు. ఆమె ఆనాటి తరం కథానాయిక జనాబాయి..కంగారు పడకండి.. అది జమున అసలు పేరు. మహారాష్ట్ర మూలాలున్న ఆమె కుటుంబం హంపికి, అక్కడి నుంచి గుంటూరు జిల్లా దుగ్గిరాల చేరింది. అక్కడే నాటకాలతో అలరిస్తూ చిత్రరంగానికి చేరారామె. శ్రీకృష్ణ తులాభారంలో సత్యభామగా ఆమె చూపిన నటన కథానాయికలకు ఓ పాఠ్యాంశం అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ఆ సమయంలో వినయం, ఒద్దిక, నెమ్మదిగా ఉండడం తొలితరం కథానాయికల స్వభావం. ఆ కథానాయిక పాత్రకు చలాకీతనం రంగరించారు జమున. తెరపై సెలయేరులా పారే ఉత్సాహాన్ని చూపించారు. అప్పటి నాయికల్లో జమున ఒక అల్లరి పిల్ల. యవ్వనపు కొంటెతనం, వగరు, పొగరు కలిసిన పాత్రలకు మారు పేరు. కనుబొమలు దగ్గరయ్యే అహంకారం ఆమెకు పెట్టని ఆభరణం. దాదాపు రెండువందల చిత్రాల్లో విభిన్నమైన చిత్రాల్లో నటించారీ దిగ్గజ నటి. తెలుగు తెరకు మరో మహానటి...జమున అంతరంగం...



నన్నేమీ అడగకుండానే... సావిత్రిపై సినిమానా?!

నా వ్యక్తిత్వానికి తగిన పాత్రలు చేయడం వల్ల తెరపై అత్యంత సహజంగా కనిపించగలిగాను. చిన్న వయసులో పరిశ్రమకు రావడం...ఆ తెలియనితనం, అల్లరి అంతా నా నటనలో కనిపించేది. నటిగా నన్ను పోలిన పాత్రలు దొరకడం నా అదృష్టం. ఇక నాకు ఆత్మాభిమానం ఎక్కువ. ఇది కొందరికి పొగరుగా కనిపించేది. ఈ పిల్లకు కోపమెక్కువ అనుకునేవాళ్లు. కానీ నేనెప్పుడూ ఎవరితోనూ అగౌరవంగా ప్రవర్తించలేదు.

తెలుగు అమ్మాయినే...

కర్ణాటకలోని హంపిలో నేను పుట్టాను. మా పూర్వీకులు మహారాష్ట్రీయులు. తాత ముత్తాతలు పీష్వా వంశీయులు. నా ఆరేళ్ల వయసులో గుంటూరు జిల్లా దుగ్గిరాలకు వచ్చాం. నాన్న పొగాకు వ్యాపారం చేస్తుండేవారు. బాల్యంలోనే తెలుగు నేలకు వచ్చాను కాబట్టి భాష నేర్చుకోవడంలో ఎలాంటి ఇబ్బంది కలగలేదు. కన్నడలో కొన్ని సినిమాలు చేశాను. పుట్టిల్లు నా తొలి చిత్రం. ఈ సినిమాకు అందుకున్న పారితోషికం నెలకు ఐదు వందలు. అప్పుడు అది చాలా పెద్ద మొత్తం. మా ఇంట్లో సినిమా రంగంలో ఎవరూ లేరు. నా తర్వాతా ఎవరూ రాలేదు.

అగ్ర నటుల అలక...

భూకైలాస్ సినిమా చిత్రీకరణ సమయంలో చోటుచేసుకుందీ సంఘటన. అప్పటికి నాకు నాయికగా పేరొచ్చింది. తమిళ, కన్నడ చిత్రాల్లో నటిస్తూ తీరిక లేకుండా ఉన్నాను. ఈ చిత్రంలో తెలుగు చిత్ర పరిశ్రమ ఇద్దరు అగ్ర నటులు రామారావు, నాగేశ్వరరావు నటిస్తున్నారు. ఎన్టీఆర్ రావణాసురుడు, ఏఎన్నార్ నారదుడు. నాది మండోదరి పాత్ర. ఊరి అవతల షూటింగ్ పెట్టుకున్నారు. నా పాత్ర చిత్రీకరణ ఉదయం నుంచే ఉంది. కంపెనీ వాళ్లు కారు పన్నెండు గంటలకు పంపించారు. నేను సెట్‌కు వచ్చేప్పటికి మధ్యాహ్నం అయ్యింది. బ్రదర్స్ ఇద్దరూ వేచి చూస్తున్నారు. రామారావు గారు విషయం అర్థం చేసుకున్నారేమో పట్టించుకోలేదు. నాగేశ్వరరావు గారు ఈ పిల్లకు పొగరు బ్రదర్ మనం బుద్ధి చెప్పాలి. మనం ఈవిడతో సినిమా చేయకూడదు అంటూ సరిగ్గా నారదుడి పాత్రే పోషించారు. దాంతో ఎన్టీఆర్ కూడా సరే బ్రదర్ అన్నారు. తర్వాత మూడేళ్లు వాళ్ల చిత్రాల్లో నన్ను నాయికగా తీసుకోలేదు. నేను చేసిన తప్పేమీ లేదు. వాళ్లు చూపించిన కారణాలు ఈ పిల్లకు పొగరుంది, కాలు మీద కాలేసుకుంటుంది, సమయానికి రాదు, క్షమాపణ కోరదు..ఇలాంటివి. కాలు మీద కాలు వేసుకుని కూర్చోవడం నాకు అలవాటు. తప్పు చేయనిది క్షమాపణ ఎందుకు చెప్పాలి. మీరు సినిమాలు ఇవ్వకుంటే ఇవ్వకపోయారు అనుకున్నాను.

నా ఖ్యాతి తగ్గలేదు..

ఎన్టీఆర్ ఏఎన్నార్ సినిమాలు ఇవ్వకున్నా...నా అవకాశాలు ఏమీ తగ్గలేదు. ఏడాదికి ఎనిమిది చేతిలో ఉండేవి. ఆరు సినిమాలు విడుదలయ్యేవి. బాయ్ కాట్ తర్వాత నా మార్కెట్ ఏమాత్రం తగ్గలేదు. హరనాథ్, జేవీ రమణమూర్తి, శ్రీధర్, జగ్గయ్య లాంటి కొత్త కథానాయకులు సినిమాలు చేయడం ప్రారంభించారు. దాంతో పెద్ద హీరోలు సినిమాలు చేయకున్నా వీళ్లతో మంచి విజయాలు దక్కాయి. మరోవైపు ఎన్టీఆర్, ఏఎన్నార్ చిత్రాలు నాయిక కాంబినేషన్ కుదరక సరిగా ఆడలేదు. ఈ మూడేళ్లలో నాకు ఎక్కువ విజయవంతమైన చిత్రాలు దక్కగా...ఎన్టీఆర్ ఏఎన్నార్ చేసిన కొన్ని చిత్రాలు సరిగా ఆడలేదు. దాంతో జమున పెద్ద హీరోల సరసన నటించకున్నా పరిశ్రమలో నిలబడుతుంది అనే పేరొచ్చింది.



సయోధ్య కుదిర్చిన చక్రపాణి...

ఇంతలో నాగిరెడ్డి చక్రపాణి గుండమ్మ కథ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నారు. రామారావు, నాగేశ్వరరావు హీరోలు, ఎన్టీఆర్ సరసన సావిత్రి, గుండమ్మగా సూర్యకాంతం, నాగేశ్వరరావుకు జోడీగా నన్ను అనుకున్నారు. పరిశ్రమకు ఇది మంచి పద్ధతి కాదు. రేపు చిన్న నటులు కూడా మేము వాళ్లుంటే నటించం, వీళ్లతో నటించం అంటారు అని చెప్పి కేవీ రెడ్డి గారు, చక్రపాణి గారు ఒకరోజు మమ్మల్ని పిలిచారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఒక గదిలో ఉన్నారు. నేనూ నాన్న పక్క గదిలో వేచి చూస్తున్నాం. జమునను గుండమ్మ కథలో తీసుకోవాలని నిర్ణయించాం మీరేం అంటారు అంటూ కేవీ రెడ్డి గారు వాళ్లిద్దరనీ అడిగారు. మేము వద్దనడం లేదు అయితే ఒక క్షమాపణ పత్రం రాసి ఇవ్వమనండి అని అన్నారట. రెడ్డి గారు మా దగ్గరకు వచ్చి అదే విషయాన్ని చెప్పారు. దాంతో నాన్నగారు మా అమ్మాయి ఏం తప్పు చేసిందని క్షమాపణ పత్రం రాయాలి అంటూ అడిగారు. తప్పేంటో మా ముందే చెప్పమనండి నేను తప్పకుండా క్షమాపణ చెప్పిస్తా అంటూ నాన్నగారు అన్నారు. చక్రపాణి గారితో నేను అన్నాను.'' చక్కన్న గారూ మీరు నాకు తండ్రితో సమానం. మిస్సమ్మ నుంచి మీ చిత్రాల్లో నటిస్తున్నాను. మా అందరినీ ముఖాముఖి కూర్చోబెట్టండి. నా తప్పు చెబితే వాళ్ల ముందే తప్పుని ఒప్పుకుంటా'' అన్నాను. వాళ్ల ముందు పంచాయితీ ఎందుకు...ఇంతకీ మీరు క్షమాపణ రాస్తారా రాయరా అన్నారు. ఊరికే క్షమాపణ చెప్పి ఆత్మాభిమానం చంపుకోలేను అన్నాను. ఇది నా ఒక్కరికి వచ్చిన సందర్భం కాదు. ఆడవాళ్ళు ఆత్మాభిమానం చంపుకోకుండా ఏ రంగంలోనూ నెగ్గలేకపోతున్నారు.



విడివిడిగా చర్చలు...

ఆ తర్వాత నాగిరెడ్డి, ఎన్టీఆర్, నేనూ నాన్నగారు ఒకసారి, నేనూ నాన్నగారు చక్రపాణి, నాగేశ్వరరావు గారు విడివిడిగా చర్చలకు కూర్చున్నాం. రామారావుతో కేవీ రెడ్డి గారు...ఈ సినిమా చేయాలయ్యా ఎన్టీఆర్ అన్నారు. సరే సార్ అంటూ అంగీకరించారు ఎన్టీఆర్. ఇక్కడ చక్రపాణి గారు నాగేశ్వరరావును ఒప్పించారు. నేను ఇద్దరికీ కృతజ్ఞతలు చెప్పాను. అప్పుడు ఏఎన్నార్ ఈ పిల్ల ఎలక పిల్లంత లేదు మూడేళ్లు మమ్మల్ని ఏడిపించింది అంటూ నవ్వారు. అలా గుండమ్మ కథ ప్రారంభమైంది. ఇక అలాంటి సందర్భం మా ముగ్గురి మధ్యా ఎప్పుడూ రాలేదు. తర్వాత కాంగ్రెస్ ఎంపీగా ఉన్నప్పుడు..ఒక రాజకీయ సభలో నేను ఎన్టీఆర్‌నే సత్యభామ పాత్రలో తన్నానంటూ మాట్లాడాను అని అపవాదు సృష్టించారు. అసలా మాట అన్నది నేను కాదు. సభలో మాట్లాడుతున్న సమయంలో నా పక్కనున్న సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఆ మాటన్నారు. మీ పత్రికల వాళ్ళు ఆ మాటలు తీసుకొచ్చి నా నోట్లో పెట్టారు. ఎన్టీఆర్ ఏనాడు ఆ విషయాన్ని గురించి నాతో అనలేదు.

ఫిలింఫేర్ ప్రత్యేకం...

దక్షిణాదిలో ఫిలింఫేర్ పురస్కారం పొందిన రెండో నాయికను నేను. మొదట పద్మినీకి వచ్చింది. మూగ మనసులు సినిమా హిందీ రీమేక్ మిలన్‌లో నటించాను. ఆ చిత్రానికి అవార్డ్ దక్కింది.

ఛాయాదేవి ఏం తింటుంది...?

సావిత్రి నాకు మంచి స్నేహితురాలు. చెల్లీ అంటూ ఆప్యాయంగా పిలిచేది. గుండమ్మ కథ చిత్రీకరణ సమయంలో మధ్యాహ్న భోజన సమయానికి నటీనటులం అంతా కూర్చొని భోజనం చేసేవాళ్లం. ఎవరి భోజనాలు వాళ్లు తీసుకొచ్చేవాళ్లం. హీరోయిన్, ఆర్టిస్ట్ అంటూ బేధాలేవి లేవు. అంతా హాయిగా కలిసి ఉండేవాళ్లం. ఒక రోజు ఒక వరుసలో సూర్యకాంతం గారూ నేనూ, సావిత్రి, ఛాయాదేవి మరోవైపు కూర్చున్నారు. నేను ఫక్తు శాకాహారిని, సావిత్రి చక్కగా అన్నీ తినేసేది. అంతా తింటుండగా..ఛాయాదేవి ఒక పెద్ద ముక్క తీసుకుని నములుతోంది. నేను సావిత్రితో అక్కా ఛాయాదేవి ఏం తింటుంది అని అడిగాను. మాంసం అని సావిత్రి చెప్పడంతో ఛీ...ఎలా తింటారు అని గట్టిగా అన్నాను. దాంతో సావిత్రి నా నెత్తిమీద ఒక్కటి వేసి..అలా అనకూడదు చెల్లీ నీకు ఇష్టం లేకుంటే తినకు కానీ తినేవాళ్ల ముందు అసహ్యించుకోకూడదు అని చెప్పింది.

సూర్యకాంతం మంచితనం...

పేరుకు గయ్యాళి పాత్రల్లో నటించే సూర్యకాంతం...తెర వెనుక మంచి మనసు గలది. ఎన్ని క్యారియర్‌లు తీసుకొచ్చేదో. వాటిలో పెద్దవీ, చిన్నవీ, చిరుతిళ్లకి ప్రత్యేకంగా ఉండేవి. ఒకరోజు వేలెడంత టిఫిన్ తీసుకొచ్చింది. దానిలో నాలుగైదు చిన్న అరలున్నాయి. వాటిలో ఒక్కో దాంట్లో ఒక్కో పచ్చడి ఉంది. అలాంటిదే నాకూ ఒకటి తీసుకొచ్చి ఇచ్చింది.

నిర్మలమ్మా..జొన్నన్నం

బంగారు తల్లి చిత్రం సమయంలో నేను గర్భవతిని. ఏది తిన్నా వాంతులయ్యేవి. ఏదీ ఇమిడేది కాదు. ఆ చిత్రంలో బురదలో చేసే ఒక సన్నివేశం ఉంది. అది చేసిన తరవాత చాలా ఆకలేసింది. తినడానికి లేదు. ఈలోగా నిర్మలమ్మ తను తెచ్చుకున్నది కొంచెం పెట్టింది. తియ్యగా ఉంది. ఆదరవుగానూ అనిపించింది. ఏంటది అనడిగా..జొన్నన్నం అని చెప్పింది. వాంతి కాకపోవడంతో నిర్మలమ్మను జొన్నన్నం తీసుకురమ్మని అడిగే దాన్ని.



సావిత్రి ఎంత ఏడ్చిందో...

నేనూ సావిత్రి తోబుట్టువుల్లా ఉండేవాళ్లం. ఆమె వ్యక్తిగత జీవితం గురించి నాతో చెప్పుకునేది. మా అబ్బాయి బారసాలకు వచ్చి బాగా ఏడ్చింది. చెల్లీ పుణ్యం కొద్దీ పురుషుడు దానం కొద్దీ బిడ్డలు అని ఊరికే అనలేదు. నీ భర్త చూడు ఎంత బాగా చూసుకుంటున్నాడో, జెమినీ నన్ను మోసం చేశాడు అంటూ బాధపడింది. అతనికి అమ్మాయిల పిచ్చి ఉందని సావిత్రికి తెలుసు. మేమూ చెబుతున్నాం. అయినా నమ్మింది. ఆమెకు చెన్నైలో వరుసగా మూడు ఇళ్లు ఉండేవి. సావిత్రి సంపాదించినంత మొత్తం చిత్ర పరిశ్రమలో ఎవరూ సంపాదించి ఉండరు. తన బంగళా మేడపై ఈతకొలను కట్టించింది. మైసూర్ నుంచి మంచి గంధం చెక్కలు తెప్పించి పెద్ద పూజగది తయారుచేయించుకుంది. ఆ గది మొత్తం గంధం చెక్కతో చేసిందే. ఆమె అంత గొప్పగా, విలాసవంతంగా ఎవరూ ఉండి ఉండరు. ఆ తర్వాత ఒకరోజు సావిత్రి కొడైకెనాల్‌లో ఉందని తెలిసి వెళ్లాను. అక్కడ ఆమెకు పెద్ద బంగళా ఉండేది. చెన్నైలో ఒక బంగళా అమ్మినా కోటి రూపాయలు వస్తుంది. మిగతావి అద్దెలు వస్తాయి. పిల్లలతో హాయిగా ఉండు. భర్త విషయం మర్చిపో అని చెప్పాను. కానీ ఆ జ్ఞాపకాలు వదలడం ఆమె వల్ల కాలేదు. చివరకు బాగా మద్యానికి బానిసైంది. ఆస్తి పాస్తులు కరిగిపోయాయి. అక్క కోమాలోకి వెళ్లిందని తెలిసి ఆసుపత్రికి వెళ్లాను. అంత మనిషి గుర్తుపట్టలేనంతగా చిక్కిపోయింది. అప్పుడు అంజయ్య ముఖ్యమంత్రి.



ఆయనతో మాట్లాడి అమెరికా వైద్యం కోసం పంపించేందుకు ఏర్పాట్లు చేయించాను. వైద్యులు అక్కడిదాకా ప్రయాణం చేసే స్థితిలో సావిత్రి లేదన్నారు. చివరకు ఎవరూ లేని దానిలా కన్నుమూసింది.

చందమామంటే ఎంతో ఇష్టం..

నాకు చందమామంటే ఎంతో ఇష్టం. చిన్నప్పట్నుంచీ చదివేదాన్ని. మూడేళ్ళుగా చూడలేకపోతున్నాను. నా మక్కువ తెలుసుకుని మా వారు ప్రతి నెలా చందమామ తెచ్చిచ్చేవారు. అప్పటి నుంచి నా దగ్గర అన్ని సంచికలున్నాయి. మావారు చనిపోయిన అనంతరం నేను చందమామ చూడడం లేదు. చిన్నప్పటి నుంచీ నాకు బొమ్మలంటే ప్రాణం. నా ఆరేళ్ళ వయసులో మా నాన్న గారు కొనిచ్చిన సరస్వతి దేవి బొమ్మ ఇప్పటికీ నాదగ్గరుంది.

దెయ్యముందని జగ్గయ్య భయపెట్టారు...

జల్సా రాయుడు సినిమా చిత్రీకరణ సమయంలో జగ్గయ్య మమ్మల్ని ఆటపట్టించేవారు. అప్పట్లో హోటళ్ళలో ఉంచేవారు కాదు. షూటింగ్ స్పాట్‌లోనే ఓ గదిలో ఉంచేవారు. అలా సారథి స్టూడియోస్‌లోనే మాకు మూలగా ఓ గది ఇచ్చారు. ఆ గదిలో ఇదివరకు ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకుందనీ, దెయ్యమై తిరుగుతోందనీ జగ్గయ్య భయపట్టేవారు. ఆ రోజులే వేరు. చక్కగా కలిసిపోయే వాళ్ళం. కబుర్లు చెప్పుకునే వాళ్ళం.

నాగేశ్వరరావుకు 70 బంగారు కాసుల బహుమానం

ఎన్టీఆర్, ఏఎన్నార్‌తో విభేదాల సమయంలోనే ఏఎన్నార్ ఇంటి గృహప్రవేశం చేసుకున్నారు. అందర్నీ పిలిచారు. అ సమయంలో వారి పక్కన కృష్ణకుమారి హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె నాగేశ్వరరావుకు బహుమానంగా 70బంగారం కాసులు ఇచ్చింది. నేను ఒక్క కాసు తీసుకెళ్ళాను. అప్పట్లో కాసు బంగారం ధర 75 రూపాయలు.

నా ఆహార్యం నేనే సమకూర్చుకునే దానిని

పండంటి కాపురం, కలెక్టర్ జానకి, మూగమనసులు, సత్యభామ, ఇలా ఏ చిత్రంలోనైనా ఆహార్యంపై శ్రద్ధ పెట్టేదానిని. సత్యభామకు ఎలాంటి డ్రెస్ ఉండాలి. నగలు ఎలా ధరించాలి..ఇలా ప్రతి ఒక్క అంశాన్నీ ఎంపిక చేసుకునే దానిని. పండంటి సంసారంలో చీరలు నేనే డిజైన్ చేయించుకున్నాను. కలెక్టర్ జానకిలోనూ అంతే. జమీందారిణి పాత్ర గంభీరంగానూ, పొగరుగానూ ఉంటుంది కాబట్టి అందుకు తగ్గట్టుగా ఆహార్యాన్ని ఎంపిక చేసుకున్నా. కలెక్టర్ పాత్రలో హుందాతనం ఉంటుంది కాబట్టి అలాగే చేసుకున్నాను. చీర బోర్డర్లలో ఆ తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ఈనాటి కథానాయికలు తెలుగు వారు కాదు. నటిస్తారు..డబ్బింగ్ చెప్పించుకుంటారు. నటన గురించీ, మెళకువల గురించీ వారికి నేను చెప్పేదేముంటుంది? అని ప్రశ్నిస్తూ తన అంతరంగ ఆవిష్కరణను ముగించారు జమున.

- సుబ్రహ్మణ్యం వివిఎస్ కూచిమంచి,
- రమేష్ గోపిశెట్టి
- ఫొటోలు మూర్తి మల్లాల

ఏం తెలుసని సావిత్రి జీవిత కథతో సినిమా తీస్తారు.

ఈ మధ్య ఎవరో దర్శకుడు సావిత్రి జీవిత కథతో సినిమా చేస్తున్నారని విన్నాను. ఆమె గురించి అతనికి ఏం తెలుసని సినిమా రూపొందిస్తున్నాడో తెలియదు. ఆమెతో అనుబంధం ఉండి బతికున్న ఒకే ఒకదాన్ని నేను. నాలాంటి వాళ్లను కనీసం సంప్రదించకుండా సినిమా చేస్తున్నారు. అయినా సావిత్రికి తెరరూపమివ్వ గల నాయికలు ఉన్నారా ఇప్పుడు. అసలు భాషే తెలియకుండా నటిస్తున్నారు. ఇక వాళ్లు వేసుకునే దుస్తుల గురించి మాట్లాడకుండా ఉంటేనే మంచిది..?

ఏ ఒక్కరి వల్లో సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు రాలేదు...


ఏ ఒక్కరి వల్లో సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందంటే నేను అంగీకరించను. ఎందుకంటే...1953నాటికే ఇక్కడ సారథి స్టూడియో ఉంది. నిర్మాత గంగాధర రావుగారుండేవారు. నేను ఇక్కడ నటించిన తొలి కథా నాయికను. తీసిన తొలి సినిమా జల్సా రాయుడు. ఎన్నో చిత్రాలను ఇక్కడ తీశారు.

మూగ మనసులులో గౌరి పాత్ర చేస్తానన్న సావిత్రి..

బాబూ మూవీస్ వారు మూగ మనసులు సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నారు. దర్శకులు ఆదుర్తి సుబ్బారావు. నాగేశ్వరరావు, సావిత్రి, నిర్మాత దర్శకులు బాబూ మూవీస్ కార్యాలయంలో కూర్చుని చర్చిస్తున్నారు. కథ సిద్ధమైంది. పాత్రలు ఎవరితో చేయించాలని మాట్లాడుతున్నారు. గౌరీ వేషం కోసం నన్ను పిలిచారు. సావిత్రి తను రాధ కాకుండా గౌరీ పాత్ర చేస్తానని అడుగుతోంది. నాగేశ్వరరావు గారు గౌరీ పాత్ర లంగా వోణి వేసుకోవాలి. నేను ఒకటి చరిస్తే పడాలి. నిన్ను కొడితే బాగుంటుందా అన్నారు. ఈ పాత్ర నేను చేయాలంటే భాష మాత్రమే కాదు గోదావరి యాస తెలిసుండాలి. కొంత సాధన చేయించి చూద్దాం అనుకున్నారు. కె విశ్వనాథ్ ఆదుర్తి దగ్గర సహాయకులుగా ఉండేవారు. ఆయన నాకు యాస నేర్పించే బాధ్యత తీసుకున్నారు. రెండు మూడు రోజులు పూర్తి స్క్రిప్టు తీసుకొచ్చి సంభాషణలు ఎలా పలకాలో నేర్పించారు. మామ అని నేను పిలిస్తే మావ అనమని చెప్పారు. నేను స్క్రిప్టు నేర్చుకుంటూ రాత్రి తలకింద ఆ స్క్రిప్టు పెట్టుకుని పడుకునేదాన్ని. అలా పూర్తిగా యాస నేర్చుకుని చిత్రీకరణకు వెళ్లాను.

మనసును ఉపయోగించటం తెలియాలి!

మీ మనస్సు అని దేనినైతే పిలుస్తున్నారో, అది ఒక సంక్లిష్టమైన ముద్రల సమూహం. అది మీ పంచేంద్రియాల ద్వారా మీ జీవితంలో, ప్రతిక్షణం గ్రహించినవి. మీరు ఏది చూసినా, ఏది విన్నా, ఏది వాసన చూసినా, రుచి చూసినా లేదా స్పర్శ చూసినా అది మీ మనస్సులోకి వెళ్తుంది. ఇది కొంత సమాచారంగా అక్కడ ఉంటుంది. మీలోనికి ఎటువంటి సమాచారం వెళ్లింది అన్న దానిని బట్టి, మీరు ఒక రకమైన సంస్కారాలు ఏర్పరచుకుంటున్నారు. ఈ సంస్కారాలు ఒక రూపు దాల్చి వాటిని మీరు మీ వ్యక్తిత్వం అని అంటున్నారు.




మనస్సును ఒక టేప్ రికార్డర్ అని, అన్నిటినీ అది భద్రపరుచుకుంటుందని సద్గురు చెబుతున్నారు. దీనిని సరిగ్గా వినియోగిస్తే ఇది ఒక దివ్యమైన అవకాశానికి సంభా వ్యతగా కూడా మారగలదని అంటున్నారు.

సాధకుడు: మనస్సు మాట వినేలా చెయ్యడం ఎలా?

సద్గురు: మీ మనస్సు మాట విననక్కర్లేదు. మీరు నిజానికి మనస్సు అని దేనినైతే పిలుస్తున్నారో అది ఈ సమాజపు చెత్తబుట్ట. దానితో మీరెక్కడికి వెళ్లినా సరే, చుట్టూ ఏమి జరుగుతున్నా సరే, పోగు చేస్తూ, పోగు చేస్తూ, పోగు చేస్తూ..ఉంటారు. ఇప్పుడు మీకు ఉన్న మనస్సుని పరీక్షించి చూస్తే, మీ మనస్సు అన్నది మీరు ఎటువంటి వాతావరణంలో అయితే ఉన్నారో, దానిని బట్టే ఉంటుంది. ఉదాహరణకి, మీరు ఆఫ్రికాలో ఒక కుగ్రామంలో పుట్టినట్లైతే, మీరు మరో విధంగా ఆలోచిస్తూ, అను భూతి చెందుతూ ఉంటారు కదూ... ? మీ మనస్సులో ఉన్నది, కేవలం కొంత సమాచారం మాత్రమే. ఇది, మీ జీవితాను భవం వల్ల వస్తుంది. ఇందు లోపలకు చాలా వరకు మీ ఎరుక లేకుండానే వెళ్లింది. ఏదో కొద్దిగా మాత్రం ఎరుకతో వెళ్లింది. మీరు ఇప్పుడు మీ మనస్సు అని దేనినైతే పిలుస్తున్నారో, అది ఒక సంక్లిష్టమైన ముద్రల సమూహం. అది మీ పంచేంద్రియాల ద్వారా మీ జీవితంలో, ప్రతిక్షణం గ్రహించినవి. మీరు ఏది చూసినా, ఏది విన్నా, ఏది వాసన చూసినా, రుచి చూసినా లేదా స్పర్శ చూసినా అది మీ మనస్సులోకి వెళ్తుంది. ఇది కొంత సమాచారంగా అక్కడ ఉంటుంది. మీలో నికి ఎటువంటి సమాచారం వెళ్లింది అన్న దానిని బట్టి, మీరు ఒక రకమైన సంస్కారాలు ఏర్పరచు కుంటున్నారు. ఈ సంస్కా రాలు ఒక రూపు దాల్చి వాటిని మీరు మీ వ్యక్తిత్వం అని అంటు న్నారు. ఇదంతా కూడా, మీరు ఎరుక లేకుండా పోగు జేసుకున్న ఒక చిందరవందర. ఇదంతా కూడా, మీరు స్పృహ తో పోగుజేసుకుని ఉండి ఉండొచ్చు. కానీ, ఇదంతా కూడా ఎరుక లేకుండా పోగు జేయబడినదే..!

మీరు ప్రపంచంలోని చెత్త అంశాలన్నీ తీసుకుని వచ్చినా, ఏది ఏమిటీ అన్నది మీకు సరిగ్గా తెలిసినట్లైతే, అది మీ జీవితాన్ని పెంపొందిం చగలదు. ఇప్పుడు మీ మనస్సు మీ మాట విననక్కరలేదు. మీ మనస్సు అన్నది కొంత సమాచారం. సమాచారం మాత్రమే. మీరు కనుక స్పృహతో ఉన్నట్లైతే, మీరు దానిని, మీ ప్రయోజనం కోసం, ఎంతవరకు అవసరమో అంతవరకే ఉపయోగిస్తారు. అదే, మీరు ఎరుకతో లేకపోయినట్లైతే, మీ వినాశనానికి ఉపయోగిస్తారు. ఈ ప్రపంచంలోని ప్రతి విషయాన్ని, అది అందంగా ఉందా? అసహ్యంగా ఉందా? అని కాకుండా, మీకు దాని గురించి తెలిసినట్లైతే, దానిని ఎలా వాడుకోవాలో తెలిసినట్లైతే, అది మీకు ఉపయోగపడుతుంది. మీరు ప్రపంచంలోని చెత్త అంశాలన్నీ తీసుకుని వచ్చినా, ఏది ఏమిటీ అన్నది మీకు సరిగ్గా తెలిసినట్లైతే, అది మీ జీవితాన్ని పెంపొందించగలదు. మీరు దానిని స్పృహతో వాడినట్లైతే, ప్రతిదీ కూడా మీ జీవితాన్ని మెరు గుపరచగలదు. మీరు ఎరుక లేకుండా ఉన్నట్లైతే, ప్రతిదీ మీ జీవితానికి హాని కరమే కావచ్చు. అందుకని మీ మనస్సు మీ మాట వినక్కర్లేదు.

మీ మనస్సు ఒక టేప్ రికార్డర్ వంటిది. అది అన్నిటినీ రికార్డ్చేసి పెట్టింది. మీరు నిద్ర పోతూ ఉన్నా, మెల కువ గా ఉన్నా ఇది పని చేస్తుంది. ఇది ఎప్పుడూ మిమ్మల్ని వింటూనే ఉంది. వినడం మాత్రమే కాదు, ప్రతిదాన్నీ రికార్డ్ చేస్తూ ఉంది. ఇప్పుడు సమస్య ఏమిటంటే, మీ పర్మిషన్ లేకుండానే, ఇది రికార్డ్ చేసిన వాటిని ప్లే కూడా చేస్తూ ఉంది. అది, రికార్డ్ చేసినవన్నీ ఊరికే అలా ప్లే చేస్తూ ఉంది. మీకు నచ్చినా, నచ్చక పోయినా...! అది సరైన సమయమైనా, కాకపోయినా!! అది రికార్డ్ చేసిన సంగీతమంతా కూడా ప్లేచేస్తూనే ఉంది. విషయం ఇదే.



సద్గురుబోధ


ఇప్పుడు ఇది ఎలాంటిదో మనం ఒక ప్రయోగం చేసి చూడొచ్చు. మీరు, మీ కార్ ఎక్కారు. ఒక చోటికి వెళ్లాలని ఉంది. ఎక్కడికి కావాలో అక్కడికి వెళ్తుంటే పరవాలేదు. ఇటు వెళ్లాలనుకుంటే, అదిమరెటో వెళ్తోంటే, అలాంటి వాహనం ప్రమాదకరమైనదే కదా..? ఇప్పుడు మీరు అలాంటి ప్రమాదకరమైన వాహనంలోనే ప్రయాణం చేస్తున్నారు. మీ వాహనంలోనికి మీరు రోజులో కొన్ని గంటలు ఎక్కుతున్నారు. ఈ మనస్సు అనే వాహనం ద్వారానే , మీరు జీవిత మంతా ప్రయాణం చేస్తూ ఉన్నారు..కదూ? మీకు దీనిమీద కంట్రోలు ఉందా? కంట్రోలు లేని వాహనం ఉపయోగించి, మీరు ఎక్కడికో చేరుకోవాలను కుంటున్నారు. ఇది అలా పనిచేయదు.

ఉదాహరణకు మీరు కార్ డ్రైవ్ చేస్తున్నారనుకోండి, అది కంట్రోల్ తప్పినప్పుడు, మొట్టమొదటిగా ఏమి చెయ్యాలనుకుంటారు? బ్రేకులు వెయ్యాలనుకుంటారు. అది ఏమైనా సరే, మీరు ఒకటే అనుకుంటారు. ఎలాగో ఒకలా దానిని ఆపాలని..! ఇప్పుడు సరిగ్గా మీరు మీ మనస్సుతో, ఇదే అనుకుంటున్నారు. మీరు కనుక రోజులో కనీసం కొన్ని క్షణాలైనా ఎరుకతో మీ మనస్సుని ప్రశాంత పరచు కోగలిగితే, ఈ మనస్సనేది ఒక అద్భుతమైన సాధనమన్నది మీరు గుర్తిస్తారు. ఈ మనస్సు అనే అద్భుతాన్ని, మీరు ఇప్పుడు ఎంతో వినాశకరంగా వాడుతున్నారు. ఇది మీకు ఎంతో పారవశ్యాన్ని తెచ్చిపెట్టగలదు. దివ్యత్వానికి నిచ్చెన కాగలదు.

- సద్గురు జగ్గీవాసుదేవ్

శివధనుర్భంగం

సంక్షిప్త రామాయణం



జనకుడు శివధనుస్సును గురించి ఇలా వివరించాడు. మా వంశానికి మూల పురుషుడు నిమి. మా వంశంలో ఆరవ వాడైన దేవరాతుడు యజ్ఞం చేసి యజ్ఞ ఫలాన్ని కోరాడు. దేవతలు ఈ శివధనుస్సును దేవరాతునికి ఇచ్చారు.


నేను పూర్వం యజ్ఞశాల నిర్మాణం నిమిత్తమై భూమిని దున్నుతుండగా నాగలి చాలున ఒక బాలిక వెలువడింది. ఆ బాలికను పుత్రికగా స్వీకరించాను. సీత అని నామకరణం చేసి పోషించాను. సీత అయోనిజ అయినందున ఆమెను వివాహం చేసుకోదలచిన వాడు శుల్కం చెల్లించాలని నిశ్చయించాను. శుల్కం పరాక్రమమే! శివధనుస్సును ఎక్కుపెట్టిన వానికి సీతను ఇచ్చి పెండ్లి చేస్తానని ప్రకటించాను. దేవతలు, రాజకుమారులు ఎందరో ప్రయత్నించారు. కాని కనీసం ధనుస్సును ఎత్తలేకపోయారు. రాజకుమారులు అవమానంగా భావించి నా బలాలపై దాడి చేశారు. నా చతురంగ బలాలను ధ్వంసం చేశారు. నేను తపోనిష్ఠుడనై దేవతల ద్వారా మరల చతురంగ బలాలను పొందాను.

శివధనుస్సు విశేషాలను తెలిపి, జనకుడు 'దానిని తెమ్ము' అని ఆజ్ఞాపించాడు. అయిదు వేల మంది మహాబలవంతులు శివధనుస్సును ఉంచిన పెట్టెను లాక్కుని వచ్చారు. రాముడు, జనక విశ్వామిత్రుల అనుమతిని పొంది పెట్టెను తెరిచి ధనుస్సును చూశాడు. రాముడు ధనుస్సును పట్టుకుని అనాయాసంగా పైకి ఎత్తాడు. వింటి నారిని తొడిగాడు. దానిని ఆకర్ణాంతం లాగాడు. ధనుస్సు ఫెళ్ళున విరిగింది. ఆ భయంకరమైన ధ్వనికి కొండలు బ్రద్దలయ్యాయి. భూమి కంపించింది. జన కుడు, విశ్వామిత్రుడు, రామ లక్ష్మణులు తప్ప తక్కిన వారందరూ మూర్ఛపో యారు. తన కుమార్తెకు అత్యంత బల పరాక్రమవంతుడైన భర్త లభించాడని జనకుడు పొంగిపోయాడు. జనకుడు విశ్వామిత్రుని అనుమతిని పొంది, ఆహ్వాన పత్రికలు ఇచ్చి దశరథుని వద్దకు దూతలను పంపాడు. వారు మూడు రోజులు అవిరామంగా ప్రయాణించి అయోధ్య చేరారు. జనక మహారాజు సందేశాన్ని తెలిపి, దశరథునికి ఆహ్వానపత్రికలను అందజేశారు. రామలక్ష్మణుల కళ్యాణ వార్త విని అయోధ్య ప్రజలు ఆనందించారు. దశరథుడు భార్యలతో, భరత శత్రుఘ్నులతో మంత్రి పురోహిత దండనాథులతో బంధుమిత్ర పరివార సమేతుడై వెళ్ళాడు. జనకుడు గౌరవాదరాలతో ఎదురేగి, స్వాగత సత్కారాలు జరిపాడు. దశరథ మహారాజా! నీ కమా రులు పరాక్రమాన్ని ప్రదర్శించి లోకవిఖ్యాతులు అయ్యారు. మీ రాక మాకు ఆనంద దాయకం, బ్రహ్మర్షి వసిష్ఠుని రాక మాకు మహద్భాగ్యం. రఘువంశంతో బాంధవ్యం వల్ల మా వంశం పావన మయింది. రేపు నా యజ్ఞం సమాప్తం అవు తుంది. పిమ్మట ఋషుల అనుమతితో వివాహ కార్యాన్ని జరిపిద్దాం అన్నాడు జనకుడు. దశరథుడు జనకుని మాటలు విని, దానాన్ని స్వీకరించడం దాత నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది అని పెద్దల ద్వారా విని ఉన్నాను. మీ అభీష్టం ప్రకారమే శుభ కార్యాన్ని జరిపిద్దాం అన్నాడు. అతని వినయ స్వభావాన్ని చూసి జనకుడు ముగ్ధు డయ్యాడు. శ్రీరామలక్ష్మణులు తండ్రికి, గురువులకు నమస్కరించారు. దశరథుడు వారిని కౌగలించుకుని, వారి మూర్ధ ములను మూర్కొని మురిసిపోయాడు.

- కె ఓబులేశు

9052847742

భగవద్గీత



నేనే అధియజ్ఞుడిని

అధ్యాయం 8,

శ్లోకం 4

అధిభూతం క్షరో భావః
పురుషశ్చాధిదైవతమ్ ॥
అధియజ్ఞో హమేవాత్ర
దేహే దేహభృతాం వర ॥

తాత్పర్యం

ఓ దేహధారులలో శ్రేష్ఠుడా! నిరంతర పరిణామశీలమైన భౌతిక ప్రకృతి అధిభూతమనబడుతుంది. సూర్యచంద్రుల వంటి సర్వదేవతలను కూడియుండెడి విశ్వరూపమే అధి దైవతమనబడుతుంది. దేహధారుల హృదయంలో పరమాత్మ రూపంలో నిలిచియుండే దేవదేవుడనైన నేనే అధియజ్ఞుడను.

భాష్యం

'అధిభూతము' అనగా ఈ భౌతిక స్వభావము. ఇది శాశ్వతముగా మారుతూ ఉంటుంది. పుట్టుట, పెరుగుట, కొనసాగుట, ఉత్పత్తి చేయుట, క్షీణించుట, నశించుట అను ఆరు పరిణామాలకు గురి అవుతూ ఉంటుంది. ఈవిధముగా ఆది, అంతాలను కలిగి ఉంటుంది. విశ్వరూపము లేదా విరాట్ రూపమునే 'అధి దైవతము' అంటారు. ఇందు దేవతలూ వారి లోకాలు సైతమూ భాగములే. ఇక హృదయము నందుండే పరమాత్మనే 'అధియజ్ఞుడు' అని అంటారు. ఇతడు భగవంతుడి కంటే భిన్నుడు కాడు. దీనిని తెలియజేయుటకు 'చ' అనే పదాన్ని వాడటం జరిగినది. భగవంతుని భక్తుడికి పరమాత్మ కార్యాలన్నీ అనాయాసంగా అర్థమవుతాయి. అలా అర్థము కానివారు విరాట రూపము ద్వారా పరమాత్మను ధ్యానిస్తారు.

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యథాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు


యాదాద్రి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. వీటిలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వాహన సేవలు జరగనున్నాయి.

ముఖ్య కార్యక్రమ వివరాలు : 23వతేదీ శుక్రవారం ఎదుర్కోలు ఉత్సవం, 24వ తేదీ శనివారం కళ్యాణ మహోత్సవం, 25వతేదీ ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవం, 26వతేదీ సోమవారం శ్రీ స్వామివారి చక్రతీర్థ మహోత్సవము (శ్రీబాలాలయములో ఉదయం 11గంటలకు), 27వ తేదీ మంగళవారం శృంగార డోలోత్సవము జరుగుతాయి.

చింతన

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

అజప తత్త్వం



23-5-47

ఈ ఉదయం 8గంటలకు కాషాయాంబరధారులొకరు వచ్చి "స్వామీ, మనోనిగ్రహానికి అజప మంత్రం జపిస్తే మంచిదా? ఓంకారమా? ఏది ఉపయోగకారియో సెలవీయవలె" నన్నారు. "అజపమంటే ఏమని మీ భావం? 'సోహం, సోహం' అని నోటితో జపిస్తే అజపమవుతుందా? అజప అంటే వాక్కుతో ఉచ్చరింపకయే తనంతట తానుగా జరిగే జపాన్ని తెలుసుకొనుట అన్నమాట. అసలు, జపతత్త్వం గ్రహించక వేళ్లు లెక్కపెడుతూనో, జపమాల తిప్పుతూనో, నోటితో 'సోహం, సోహం' అంటూ అక్షరలక్షలు జపించుటేనని భావిస్తారు. జపానికి ముందు 'ప్రాణాయామే వినియోగః' అని చెప్పే ఉన్నారు. ముందు ప్రాణాయామం చేసి మంత్రం జపించమని అర్థం. ప్రాణాయామమంటే నోరు మూయమనేగదా? ప్రాణనిరోధం వల్ల, పంచభూతాలను బంధిస్తే, ఉన్న తత్త్వమే మిగులుతుంది. అది 'అహ మహ'మని సదా తానుగ జపిస్తూ ఉంటుంది. అదే అజపం. ఆ తత్త్వం అవగతం చేసుకొను అజపం గాని, నోటితో జపించేది అజపమెట్లాగవుతుంది. ఎడతెగని ఆజ్యధారవలె తానై జపించే సత్యవస్తు సందర్శనమే, అజప, గాయత్రీ అన్నీను. ఉపనయనకాలమందే, అంగన్యాస, కరన్యాసాది, దిగ్బంధాలతో ప్రాణాయామం ఉపదేశించి, అభ్యాస పరిపాకానుసారం అజపను గ్రహింపుమన్నారు. అది విచారించక ఏమో అజప మంటారు. ఓంకారమూ అంతే. "ఓం" అనేది అంతటా నిండిన పరిపూర్ణ వస్తువేనాయె. దాన్ని వాక్కుతో ఎట్లా జపించటం? **(ఓ మిత్యేకాక్షరం బ్రహ్మం అద్వితీయం సనాతనం)** ఈసూత్రం గ్రహించక మూలాధారంలో గణపతికి ఇన్ని వేలనీ, తదితర చక్రములన్నిటిలోనూ బ్రహ్మకు అన్నివేలని ఏవో లెక్కలు వేసి, పెద్ద పెద్ద గ్రంథాలు వ్రాశారు. జపించే దెవరో ముందు తెలుసుకుంటే జపమేదో తెలుస్తుంది. జపించే వాడెవడని వెదకి పట్టబోతే, ఆ జపమే తానయి కూర్చుంటాడు" అన్నారు భగవాన్. "నోటితో జపించిన దానికి ఫలితమే లేదా?" అన్నారింకొకరు. "లేదని ఎవరన్నారు. అది చిత్త శుద్ధికి కారణమౌతుంది. చేయగా, చేయగా పరిపక్వత కలిగి ఎప్పటికైనా సరియైన దోవతీస్తుంది. మంచిగాని, చెడ్డగాని చేసిందేదీ వృథా పోదు. కాకుంటే ఒకటికన్న మరొకటి మేలని అధికారి ననుసరించి అంతరాలు చెప్పవలసి ఉన్నది" అన్నారు భగవాన్. భగవాన్ వ్రాసిన ఉపదేశ సారమే ఇందుకు ప్రమాణం. అందులోని ద్విపదలున్నూ భగవద్ర చితములే గనుక ఇక్కడ వ్రాస్తున్నాను.

ఉత్తమ స్తోత్రము లుచ్చము పాంశు॥
చిత్తజ పములలోఁ జింతయు త్తమము॥
సరిదాజ్య ధారపోల్ సరళచిం తనము॥
విరళచిం తనకన్న వీర్యవ త్తౌను॥

- సూరినాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

దినఫలాలు

మేష రాశి: నూతన కార్యక్రమాలు ఆర్థికంగా ప్రారంభించగలుగుతారు. దూరప్రయాణాలు అనుకూలం. విద్యావిషయంలో సూక్ష్మత పెరుగుతుంది. మంచి కార్యాలలో పేరు, ప్రఖ్యాతులు లభిస్తాయి. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. ప్రభుత్వ వ్యవహారాల్లో వ్యతిరేకత ఉంటుంది. ఆదాయ మార్గాలు సులభతరమవుతాయి.

వృషభ రాశి: ఆర్థిక విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. స్థిరాస్తి విక్రయాలు వంటివి ఉపకరిస్తాయి. విద్యావిషయాల్లో ఆటంకాలను అధిగమించగలుగుతారు. ఆరోగ్య విషయంలో ఖర్చులు పెరుగుతాయి. ఆదాయవృద్ధిలో ఆటంకాలు కొనసాగుతాయి.

మిథున రాశి: వాహన విషయాల్లో చిరాకులు ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలత ఉంటుంది. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. పనులలో వేగం పెరుగుతుంది. ఆదాయంలో గట్టి ప్రయత్నాలు లాభిస్తాయి.

కర్కాటక రాశి: శ్రమ అధికమవుతుంది. మానసిక ధైర్యం పెరుగుతుంది. శుభవార్తలు వింటారు. పిల్లల విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. శత్రుభీతిపోతుంది. ఆదాయమార్గాలు అనుకూలం.

సింహ రాశి: ఆందోళనకర పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ఆర్థిక క్రమశిక్షణ తప్పనిసరి. పెట్టుబడుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తప్పనిసరి. వ్యాపార అంచనాలు ఆశించినంతగా పొందలేకపోతారు. ఆదాయంలో అయోమయ పరిస్థితులున్నా అధిగమించగలుగుతారు.

కన్యా రాశి: విదేశీ లావాదేవీలు కలసి వస్తాయి. ఆహ్లాద పరిస్థితులు గృహరీత్యా ఉంటాయి. వ్యాపార విజయాలు కొనసాగుతాయి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి విషయాల్లో చిరాకులు పరిష్కరింపబడతాయి. ఆదాయ మార్గాలు సులభతరమవుతాయి.

తులారాశి: మానసిక రుగ్మతలు కొనసాగుతాయి. కోర్టు వ్యవహారాలు లాభిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. మెరుగైన పరిస్థితులు ఆరోగ్య రీత్యా ఆనందాన్ని కలిగిస్తాయి. అతి తొందర ద్వారా కార్యక్రమాల్లో పొరపాట్లు దొర్లుతాయి. ఆదాయంలో మంచి లాభాలను కూడగట్టుకొనే ప్రయత్నాలు అనుకూలిస్తాయి.


వృశ్చిక రాశి: శ్రమ ఉన్నా ఫలితాలు కూడా అనుకూలం. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ప్రయాణాలు అనుకూలం. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అసహన పరిస్థితులు వ్యాపారపరంగా ఉంటాయి. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: స్థిరాస్తి సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన స్నేహాలు ద్వారా లబ్ది చేకూరుతుంది. వ్యాపార ప్రతిబంధకాలను ఎదుర్కోగలుగుతారు. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. గతంలోని తప్పులు సరిదిద్దుకొనే అవకాశాలు లభిస్తాయి. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. కోర్టు వ్యవహారాల్లో ఏకాగ్రత తప్పనిసరి. శ్రమ అధికమవుతుంది. బాధ్యతలు పెరుగుతాయి. ఆదాయం గట్టి ప్రయత్నాలతో మాత్రమే సాధ్యం.

కుంభరాశి: శుభపరిణామాలు ప్రారంభమవుతాయి. విద్యాప్రయత్నాలు లాభిస్తాయి. శుభవార్తలు వింటారు. ఆకస్మిక వ్యయం లేకపోలేదు. ఆరోగ్య విషయంలో ప్రతికూలత ఉంటుంది. ప్రత్యర్థుల ద్వారా చిరుసమస్యలు ఉంటాయి. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు మాత్రం ఆనందాన్ని కలిగిస్తాయి.

మీనరాశి: ఆర్థిక సమస్యలు వేధిస్తాయి. వాహన విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. కోర్టు వ్యవహారాల్లో ప్రతికూల పరిస్థితులు విస్మయాలని కలిగిస్తాయి. ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యమైన పనులు విషయంలో ఏకాగ్రత తప్పనిసరి. ఆదాయంలో జాగ్రత్తతో కూడిన నిర్ణయాలు ఉపకరిస్తాయి.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com



సంస్కృతి

నాగరిక శబ్దాల్లో ఏ శబ్దం ముందు పుట్టి ఉంటుంది అని గనుక ఆలోచిస్తే జానపద శబ్దమేనని సమాధానమివ్వక తప్పదు. సంచరణ శీలత కలిగి, ఆటవికుడై మృగజీవనము సాగించే ఆదిమమానవుడు వ్యవసాయక జీవనం వైపునకు దృష్టిని మళ్లించాడు. ఆ తరువాత మనిషి నాజూకుతనం వైపు, అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, రాజకీయమైన చరిత్రను నిర్మించుకుంటున్న కొద్దీ నగరాలుగా మారడానికి అవకాశం ఏర్పడింది. ఇలా వ్యక్తి పురోగాభివృద్ధి కలిగింది.



జానపద సమాజం స్త్రీల జీవనం

జానపదం అంటే పల్లెటూరు అని అర్థం. నగరాలకు దూరంగా, అసంస్కృతంగా, జనపదాల్లో నివసించే వారి మధ్య ఉంటూ వారి మానసిక భావనా స్వరూపాన్ని, సుఖదుఃఖాలను, ఖేదమోదాలను, యధాతథంగా ఆవిష్కరించే వాఙ్మయమంతా జానపద వాఙ్మయం.

ఆచార్య నాయని కృష్ణకుమారి చెప్పినట్లు 'నాగరిక శబ్దానికి భిన్నంగా వాడుతున్న శబ్దం జానపదం. ప్రతిభతో పాటు వ్యుత్పన్నతను జోడించి, దానివల్ల బుద్ధికి పదునుపెట్టి ఆవిష్కరించిందంతా నాగరికతమవుతుంది. వ్యుత్పన్నత యొక్క ఛాయ సోకకుండా సహజమూ అపరిష్కృతమూ అయిన మేధ యొక్క విలసనమంతా జానపద మనిపించుకుంటుంది''.



నాగరిక శబ్దాల్లో ఏ శబ్దం ముందు పుట్టి ఉంటుంది అని గనుక ఆలోచిస్తే జానపద శబ్దమేనని సమాధానమివ్వక తప్పదు. సంచరణ శీలత కలిగి, ఆటవికుడై మృగజీవనము సాగించే ఆదిమమానవుడు వ్యవసాయక జీవనం వైపునకు దృష్టిని మళ్లించాడు. ఆ తరువాత మనిషి నాజూకుతనం వైపు, అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, రాజకీయమైన చరిత్రను నిర్మించుకుంటున్న కొద్దీ నగరాలుగా మారడానికి అవకాశం ఏర్పడింది. ఇలా వ్యక్తి పురోగాభివృద్ధి కలిగింది.

ఒకదేశ నాగరికతను, సంస్కృతిని అవగాహన చేసుకోవడానికి ఆ దేశంలోని స్త్రీల స్థానాన్ని అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. హిందూ సమాజం స్త్రీకి అత్యున్నత స్థానాన్నిచ్చి గౌరవించింది. రాణిగా, గృహపత్నిగా, కుటుంబాన్ని పాలించే అధికారిణిగా స్త్రీ ఉంటుంది. ''త్రిగుణాత్మకమైన ప్రకృతియే స్త్రీ, స్త్రీ శబ్దంలో సకార, తకార, రకారాలున్నాయి. సకారం సత్త్వగుణానికి, తకారం తమోగుణానికి, రకారం రజోగుణానికి చిహ్నాలు. సత్త్వగుణ లక్షణమైన మృదుత్వం, అణకువ, సహనశీలము, తమోగుణ లక్షణాలైన సిగ్గు, భయం, మందత్వం స్త్రీలలో ఎక్కువగా ఉంటాయి. రజోగుణ లక్షణాలైన ధైర్యం, సాహసం, స్వతంత్రతలు సూక్ష్మరూపంగా ఉంటాయి''.

స్త్రీ సహజంగా శక్తిస్వరూపిణి. పురుషుడిలాగా స్త్రీలో కూడా సాహసం, సామర్థ్యం, చాకచక్యం, సూక్ష్మజ్ఞానం నివురుగప్పిన నిప్పువలె ఉంటాయి. సమయం వచ్చినపుడు తనలో వున్న సహజశక్తిని నిరూపిస్తుందనడానికి క్రింది గేయం ఉదాహరణ.

''సుక్కబొట్టు పెట్టుకోని చంద్రన్న
సూరుకింద నిలుచుంటిరో చంద్రన్న
దోరోడు సూసే సూపులకు చంద్రన్న
సుక్కబొట్టుసున్నమాయెను చంద్రన్న
పచ్చగాజు లేసుకోని చంద్రన్న
పైరుగొయ్యి నేబోతిరో చంద్రన్న
వాడు సూసే సూపులకు చంద్రన్న
పచ్చగాజులు పగిలిపోయరో చంద్రన్న
గొడ్డలి చేతబట్టుకోని చంద్రన్న
గుడిముందు నిలుసుంటిరో
చంద్రన్న
గొడ్డలి సూసి
దొరోడు చంద్రన్న
గోడ దూకి పారిపోయరో చంద్రన్న''[1]

అని తన ధైర్యసాహసాల్ని నిరూపించుకున్నది.

జానపద స్త్రీ పాటలు-పుట్టుక

జానపద సాహిత్యంలో స్త్రీల పాటలకొక ప్రత్యేకస్థానం ఉంది. ''సంగీత సాహిత్యములు శారదాదేవి స్తనద్వయములు, సంగీతముతోడి చెలిమిలేని సాహిత్యము సరస్వతీదేవి పరిపూర్ణ స్వరూపము కాజాలదని విజ్ఞుల అభిప్రాయం. అట్టి సంగీత సాహిత్య సమ్మిళిత గేయములే స్త్రీల పాటలు'' అని జి.యస్.మోహన్ అన్నారు.

స్త్రీల పాటల్లోని కవిత్వం మధురాతి మధురం. రమణీయ భావశోభితం, రసార్ద్ర, సర్వజన మనోరంజకాలైన ఈ పాటలు మనదేశ నాగరికతా సంస్కృతులనే గాక, ప్రాచీన సంప్రదాయాల్ని, ఆచార వ్యవహారాల్ని అడుగడుగునా జ్ఞప్తికి తెస్తాయి.

స్త్రీల పెదవుల నుంచి వెలువడే ప్రతి పాట ఒక ప్రత్యేక గౌరవాన్ని రంగరించుకొని మానవ హృదయాల్ని చక్కిలిగింతలతో ఊయలలూపుతుందంటే ఆశ్చర్యం లేదు.

తొట్టిలో పాపను పరుండబెట్టి నిద్రపుచ్చుతూ పాడే లాలిపాటలు మొదలు వృద్ధాప్యం వచ్చి జీవితానుభవాలను చిత్రీకరించే తత్త్వాల దాకా వీరిగళాల నుంచి గగనవీధి దద్దరిల్లేలాగ భావపూరితమైన పాటలు ఎన్నో వెలువడుతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే మానవజాతి ప్రతిబింబాన్ని ప్రతిధ్వనింపజేసే సాహిత్యం జానపద సాహిత్యం.

పురుషునితో పాటు, సంఘంతో పాటు, సమాజంతో పాటు అన్ని రంగాలలోను, అన్నివైపుల నుండి స్త్రీ మనకు కనిపిస్తుంది. ''కష్టసుఖాల్ని సమానంగా పంచుకొని సమాజపు పల్లకీని ఓ భుజంతో మోస్తుంది. అందుకే స్త్రీలేని కావ్యం, కథ, గడప, వాకిలి లేదు. అలా స్త్రీ లేని వాకిలి ఉన్నా ఓరవాకిలే అది. మకరందం లేని మందారమే అది. విందూ పసందు లేని ఓ సందే అది.''[1]

జానపద స్త్రీలు కోడికూతతో నిద్రలేచి మేలుకొలుపులు పాడుతుంటారు. వారి మేలుకొలుపులు పాటలు వింటుంటే మనస్సుకు ఎంతో ఆనందం కలుగుతుంది.

''శ్రీసూర్యనారాయణ మేలుకో
హరి సూర్యనారాయణ మేలుకో
మేలుకో మేలుకో ఆదినారాయణ''[2]

జానపద సాహిత్యంలో స్త్రీ మనస్తత్వ చిత్రణ జరిగినంతగా మరే వాఙ్మయంలోను జరగలేదనడం యదార్థం. స్త్రీ జీవితంలోని వివిధ ఘట్టాలలో పుట్టుక, నామకరణం, సమర్త, వివాహం, సీమంతం, వేవిళ్లు, ప్రసవం, కుటుంబ నిర్వహణ, అత్తగారింట్లో పలువురు బంధువుల పట్ల ప్రవర్తన, గృహనిర్వహణ, మేలుకీడులు, న్యాయాన్యాయాలు మొదలైనవి జానపద గేయ సాహిత్య భాండాగారంలో అమూల్య రత్నాలుగా వెలుగుతున్నాయి. అదే విధంగా వ్యవసాయాది పరిశ్రమల్లో శ్రామిక వనితల జీవన సరళిని తెలిపే అద్వితీయ గేయాలు జాతి సాంఘిక చరిత్రకే దర్పణాలుగా ఉంటాయి.



- డా॥ కస్తూరి వెంకటరమణమ్మ
7093239555

భక్తులనాకట్టుకునే ఐనవోలు మల్లన్న జాతర

తెలంగాణ రాష్ట్రంలో సుప్రసిద్ధ శైవక్షేత్రాలలో ఒకటైన వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఐనవోలు మల్లికార్జునస్వామి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన ప్రాశస్తి వున్నది. ఈ ఐనవోలు మల్లన్న జాతర ముక్కోటి ఏకాదశి నుండి మొదలుకొని ఉగాది పర్వదినం వరకు మూడు నెలలపాటు నిరాటంకంగా సాగుతుంది. ఈ ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం కాకతీయుల కళావైభవానికి దర్పణంగా నిలుస్తున్నది. ఈ దేవాలయం అష్టోత్తర స్తంబాలతో విశాల ఆలయ ప్రాంగణంజిల్లా కీర్తిని చాటే విధంగా వున్న కాకతీయుల శిల్పకళా తోరణాలు, విశాలనృత్యమండపంతో అలరారుతూ వున్నది. దేవాలయం చుట్టూ రక్షణ కోసం నిర్మించిన శిల్ప ప్రహరీ యాత్రికులను మరింత మంత్రముగ్ధులను చేస్తున్నది. ఈ దేవాలయాన్ని ప్రతాపరుద్రుని కాలంలో అయ్యన్నదేవుడనే మంత్రి నిర్మించినట్లు సత్యాశ్రయుని శాసనం ఆధారంగా తెలుస్తున్నది. 1077-1129 మధ్యకాలంలో రాజ్యపాలన చేసిన ఆరో విక్రమాదిత్యుడి కాలంలో పట్టణాన్ని అయ్యన్నవోలుగా పిలువబడినట్లు దేవాలయంలోని శాసనం తెలుపుతున్నది. గర్భాలయంలో ఉన్న మల్లికార్జునస్వామి నాలుగుచేతులలో త్రిశూలం, ఢమరుకం, ఖడ్గం బండారి(పసుపు)మూతిపై కోర మీసం, అసుర శిరస్సులు కలిగిన మకరతోరణాల, సర్వాభరణ ధారుడై భీతి కొల్పే విధంగా ఉగ్రనేత్రాలతో అపూర్వ తేజస్సు కల్గిన మూలవిరాట్టుకు ఇరువైపులా స్వామివారి గర్భాలయంలో భక్తులను దర్శనమిస్తూ ఉంటారు. స్వామివారి ప్రియసతులైన బలిజ మేడలమ్మ, గొల్లకేతమ్మ (పార్వతి, గంగాభవాని) అమ్మవారులు కూడా భక్తులను తన్మయపరిచి భక్తి పారవశ్యంతో ముంచెత్తుతారు. స్వామివారి అమ్మవార్ల పాదాల వద్ద వున్న శ్వేతనందా విగ్రహం నిర్వికారరూపంగా వున్న శ్వేతలింగం దర్శనమిస్తూ ఉంటుంది. అన్ని దేవాలయాలలోని శివలింగం మాదిరిగా కాకుండా వైవిధ్య భరితంగా అర్ధప్రాణమట్టం ఉండడం ఎంతో వైశిష్ట్యాన్ని సంతరించుకొని ఉంది. ఈ రకమైన శివలింగాలు దేశంలోని శైవక్షేత్రాలలో అరుదుగా ఉంటాయని వేదపండితులు చెబుతున్నారు. రాష్ట్రంలోని నలుమూలల ప్రాంతాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తజనసందోహం జాతరకు వచ్చి స్వామివారిని దర్శనం చేసుకొని బోనాలు, నజరుపట్నం, పెద్దపట్నం వేయడం ఒగ్గు పూజారులచేతిలో డమరుకాన్ని మోగిస్తూ శివున్ని స్తుతిస్తూ మొక్కులను స్వామివారికి అమ్మవార్లకు జాతరకు హాజరయ్యే భక్తులు గజ్జెలలాగులను ధరించి **అయిలోని మల్లన్న దండాలో... మమ్మేలు మాస్వామీ దండాలో...**అంటూ భక్తి పారవశ్యంతో గంతులు వేస్తూ స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మూలవిరాట్టును దర్శనం చేసుకుని వారి మొక్కులను చెల్లించుకుంటారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న నృత్యమండపంలో పూనకంతో భక్తులు గజ్జెలతో తడిసిన దుస్తులు ధరించి శివతాండవం చేస్తూ దేవుడిని ప్రత్యేకంగా కొలవడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది.



- కొలనుపాక కుమారస్వామి
9963720669

కాకతీయులు ఎవరు?

కాకతీయ సామ్రాజ్యం నెలకొల్పడానికి ముందు వీరు రాష్ట్రకూటులకు సేనానులుగా వుండేవారన్నది ఒక వాదన. మరొక వాదన ప్రకారం వీరు వేంగి చాళుక్యులకు సామంతులుగా వుండేవారు. ఈ రెండు వాదనలు కాక మరొక వాదన ప్రకారం కాకతీయులు నేటి మెదక్ జిల్లాలోని కల్పగూరు (ఇది నేటి సంగారెడ్డి పట్టణానికి పూర్వనామం) నుంచి ప్రారంభించారని కూడా చరిత్ర చెబుతోంది.

ఏది ఏమైనా ఈ కాకతీయులు ఎవరన్నది, ఎక్కడివారన్నది ఇప్పటివరకు గుప్తంగానే ఉండిపోయింది. కాకతిని పూజించే వారు కాబట్టి కాకతీయులుగా పిలవబడ్డారన్నది కొందరి అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఇది సరయినదేనా? ఈ సమయంలో మరొక అంశాన్ని పరిశీలించవలసి వుంటుంది. కాకతీయ సామ్రాజ్యంలో ''కాకతి' అనే గ్రామం కూడా ఉంది. కానీ, సరైనా ఆధారాలు లేవు. 'కాకతీయ' పదం ఆవిర్భావం పరిశీలించడానికి ముందుగా ఈ కాకతీయ పదం ఎలా ఏర్పడిందో తెలుసుకోవలసి ఉంటుంది.

'కాకతీయ' అనే పదానికి మూలపదాలు ఇవి. క+అగ్ని +అతీయ. ఈ పదాల కలయిక 'కాకతీయ'గా మారింది. దీని అర్థం ఏమిటంటే 'మహేశ్వరానికి అగ్నివంటి ప్రేయసి' అని అర్థం వస్తుంది. ఈ విధంగా చూసినప్పుడు ఈ పదం యొక్క అర్థం 'కాళిక' అని వస్తుంది. నిజానికి కాకతీయుల ఇలవేల్పు కాళికనే! కాకతీయ కాళిక అత్యంత భయంకరంగా ఉంటుంది.

ప్రస్తుతం స్థూలంగా లభిస్తున్న ఆధారాలను బట్టి 'బేతరాజు' అనే ఒక వీరుడు నాటి అనుమకొండ నుంచి కాకతీయ సామ్రాజ్యానికి శ్రీకారం చుట్టాడు. ఈ 'అనుమకొండ' అనేది నేటి హనుమకొండ. బేతరాజు ఈ సామ్రాజ్యాన్ని స్థాపించింది క్రీ.శ.1000లో. అటు తరువాత 1199లో గణపతిదేవుడు ఈ రాజ్యాన్ని ఒక మహా సామ్రాజ్యంగా తీర్చిదిద్దడంలో కృతకృత్యుడయ్యాడు.

ఒక మహోన్నతమైన సమగ్ర ఆంధ్ర రాజ్యస్థాపన జరగడంతో పాటు రాజధానిని ఓరుగల్లుకు మార్చాడు. గణపతి దేవుని కాలంలోనే, ఘోరమైన దండయాత్రలకు సహితం తట్టుకుని నిలబడగలిగే స్థాయిలో ఈ ఓరుగల్లు కోట నిర్మించబడింది.

గణపతిదేవునికి పుత్రసంతానం లేదు. అందువల్ల తన పుత్రిక అయిన రుద్రమను రుద్రదేవునిగానే పిలుచుకున్నాడు. రుద్రమ దేవునిగానే పరిపాలన సాగింది. ఎందుకంటే, శాసనాల్లో సహితం రుద్రమను రుద్రదేవునిగానే పేర్కొనబడింది. పురుషుని స్థాయిలో పరాక్రమవంతురాలు ఈ రుద్రమదేవి.

అటు తరువాత రాణీ రుద్రమ పరిపాలన సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహోధ్యాయం.

చివరికి రాణి రుద్రమకు కూడా మగసంతానం కలుగలేదు. ఆమె సంతానం ముగ్గురు కుమార్తెలు.

ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయమేమిటంటే, రాణీ రుద్రమ తన ముగ్గురు కుమార్తెలను మూడు వేరు వేరు వర్ణాల వారికి ఇచ్చి వివాహం జరిపించింది. వారిలో ఒకరు ఉత్తర భారతం నుంచి వచ్చి కొలువులో చేరిన ఒక నమ్మినబంటయిన కాయస్థ వంశీకునికి భార్యగా మారడమనేది ఏమాత్రం ఊహకు అందనిది. అయితే, ఈ వంశానికి చెందిన అంబదేవుడు మరొక కుమార్తెకు జన్మించిన ప్రతాపరుద్రుని రాజుగా ప్రకటించినప్పుడు స్వతంతపాలకునిగా ప్రకటించుకుని స్వామిద్రోహానికి పాల్పడ్డాడు.

అయితే, ఇది కేవలం అసూయతోనే జరిగిందా? లేక మరేదైనా కారణముందా? అనేది ఇప్పటివరకు ఎవ్వరూ తీర్మానించే స్థాయికి చేరలేకపోయారు.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని చూసినప్పుడు, కొంత అవలోకన చేసినప్పుడు కాకతీయ సామ్రాజ్యం అప్పుడే బలహీనపడడం ప్రారంభమయ్యిందని చెప్పక తప్పదు.

నేటి వరంగల్ కోట నేటి నగరం నుంచి దాదాపు ఏడు కిలో మీటర్లుంటుంది. ఎవరైనా సరే ఈ కోట గోడ గురించి మాట్లాడితే, కోటకు అనేక కట్టుదిట్టాలున్నాయని, మట్టిగోడ తరువాత శత్రుదుర్భేద్యమయిన రాతిగోడ ఉందని చెప్తారు.


నిజమే! 7.5 చదరపు కిలోమీటర్ల మేర కోటగోడలు, 1.3. చ.కిలోమీటర్ల మేర 45 చోట్ల కోట బురుజులు ఈ కోటకు శ్రీరామ రక్షగా నిర్మించబడ్డాయి. కానీ, మరోవైపు ఒక మనిషి పిడికెడు హృదయంలో చెలరేగే జ్వాల ఎంతటి ప్రమాదకరమయ్యిందో ప్రతాపరుద్రుడు నిరూపించాడు. స్వయంగా శైవుడయిన ప్రతాపరుద్రుడు కొన్ని కారణాల వల్ల వీరశైవునిగా మారిపోయాడు. ఈసమయంలోనే దైవదూషణ ప్రారంభమయింది. ఆనాడు ఎంతగానో విస్తరించి, మరింతగా విస్తరిస్తున్న జైనమతం మరింతగా విస్తరించి తన వీరశైవాన్ని ముంచివేస్తుందోనన్న భయంతో రాజ్యంలో వున్న జైనమునులందరిని ఒకేసారి కోటకు రప్పించి వారందర్ని అగ్నికి ఆహుతి చేసినట్లు చరిత్ర చెబుతోంది. బహుశా, ఈ ఘోరమైన తప్పిదమే అపరాధంగా మారి, తెలుగు వారి రాజ్యపతనానికి దారి తీసి వుండవచ్చు. ఇది కాక రాజ్యంలోనే వుండి, చాపకింద నీరులాగా పాకిపోయి చాపకింద తేరులాగా దొంగదెబ్బ తీయాలనుకునేవారు ఎటువంటి మానవీయ విలువలకు లొంగరు.

ఇలాంటి వారు బయటి నుంచి వచ్చే శత్రువులకంటే, అత్యంత ప్రమాదకరమైనవారు. రాజ్యం ఇంతటి ప్రమాదకరమైన స్థాయిలో ఉన్నప్పటికి, సామ్రాజ్యం దక్షిణాన కాంచీపురం దాటి తిరుచునాపల్లి వరకు చేరింది. ఖజానా ఒక్కసారిగా బరువెక్కిపోయింది. చివ రికి కొత్త ధనాగారాలకు కూడా కోటలో చోటు లేకపోయింది. ఈ వార్త అసలే వేడిమీదున్న ఢిల్లీ సుల్తాన్‌లకు వీనుల విందుగా చేరింది. వెంటనే ఓరుగల్లు మీదికి దండెత్తి రావడం ప్రారంభమయ్యింది. ఢిల్లీసేనలు ఎన్ని దెబ్బలు తిన్నా, మళ్లీ మళ్లీ రావడం ఆగిపోలేదు.

క్రీ.శ. 1309లో ప్రతాపరుద్రుడు తన సేనతో పాటు, సామంతుల నుంచి సేకరించిన మొత్తం సైనికబలగం తొమ్మిది లక్షలకు



పైబడింది. కానీ, అత్యంత స్వల్పమైన ఢిల్లీ సేనలు వారిని ఎదుర్కొన్న విధానం గగుర్పాటు కలిగిస్తుంది. వీళ్లల్లోని సంకల్ప బలం, తీసుకుని వచ్చిన అత్యుత్తమ అశ్వసైన్యం, అధునాతన యుద్ధపరికరాలు అన్ని లక్షల సైన్యాన్ని తునాతునకలు చేశాయి. చివరికి వారు ఫిబ్రవరి నెల క్రీ.శ. 1310లో వారు కోటలోకి ప్రవేశించగలిగారు. ప్రతాపరుద్రుడు సంధి చేసుకోక తప్పలేదు. ఢిల్లీ సేనాధిపతి వ్యక్తిగతంగా సైన్యం తరపున కొల్లగొట్టినదానితో పాటు తాము తీసుకొచ్చిన వెయ్యి ఒంటెల మీద ధనరాశులకు ఢిల్లీకి తరలించాడు. ఇటువంటి అంచనాలు లేకుండా ప్రతాపరుద్రుడు మొండిగా మారి ఢిల్లీ ప్రభువులకు కప్పం కట్టడం మానివేశాడు. దానితో మళ్లీ యుద్ధాలు మొదలయ్యాయి.



చివరికి 1323లో ప్రతాపరుద్రుడు ఓడిపోయి, శత్రువులకు బంధీగా చిక్కాడు. కానీ, మానధనుడయిన ప్రతాపరుద్రుడు మధ్యలోనే నర్మదానదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కానీ, ఇక్కడ ఒక విశేషాన్ని తప్పక చెప్పుకోవాల్సి ఉంటుంది. యుద్ధాల్లో కాకలుతీరిన కొందరు బంధువర్గం వారు, మరికొంత మంది ఇతరులు, తాము ప్రతాపరుద్రుని వర్గానికి చెందినవారు కాదన్న భావనతో ప్రతాపరుద్రుని సైన్యానికి తోడ్పాటును అందించకుండా అఖరి నిముషంలో సైన్యాన్ని హేళన చెయ్యడం, వారిని రకరకాలుగా కించపరచడం ఢిల్లీ సేనలకు జేజేలు పలకడం, చివరికి ప్రతాపరుద్రుని బంధీగా తీసుకుని వెడుతున్నప్పుడు అత్యంత సంతోషంతో గంతులు వెయ్యడం, నాట్యం చెయ్యడం వారికి మాత్రమే చెల్లింది. కానీ, చరిత్ర ఈ విషయాన్ని గ్రహిస్తుందని, ఇది తప్పని ముద్ర వేస్తుందని వీళ్లు ఊహించలేదు. ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించవలసి వుంది. రాజ్య ధనాగారం లెక్కకు మించి నిండిపోతూ ఉంటే, అసూయా పరులయిన వీళ్లు ప్రతాపరుద్రుని భాగం కోరి ఉండవచ్చు. ఇది సరైన పద్ధతి కాదని ప్రతాపరుద్రుడు వీళ్లని వారించి ఉండవచ్చు. అటు తరువాత అటువంటి పూర్వ వైభవాన్ని ఈ కోట ఏనాడు చూసి ఎరుగదు. ఆనాడుశిథిలాలు కూడా మిగలకుండా, మళ్లీ అటువంటి స్థాయి రాకుండా మొత్తం కోటంతా పూడ్చివేయబడింది. ప్రస్తుతం ఈ ఓరుగల్లు కోటకు మిగిలింది నాలుగు హంసతోరణాలు మాత్రమే! ఇది అనాటి తెలుగువారి ఘోరమైన, కఠోరమైన చరిత్ర.

- డా॥యస్. వేణుగోపాల్
9700304502



మంచి దొంగగా మోహన్ లాల్



మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ ప్రయోగాలకు పెట్టింది పేరు. స్టార్‌డమ్ ఉన్న హీరోలు వైవిధ్యమైన కథల్లో నటించడం వల్ల రచయితలు కొత్తపాత్రలు సృష్టించగలుగుతారు. ఆ మధ్య కనుపాప అనే సినిమాలో అంధుడిగా నటించి మెప్పించారు మోహన్‌లాల్. తాజాగా దొంగ పాత్రలో కనిపించనున్నారు. నిజానికి హీరో అంటే మంచి లక్షణాలున్న పాత్రలే చేస్తారు.మోహన్‌లాల్ మంచి దొంగగా నటిస్తున్నారు. సినిమా పేరు కాలకులం కొచ్చున్ని చిత్రంలో ఆయన ఈ విధంగా కనిపిస్తారు. దీనికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. బ్రిటీష్ కాలంలో సెంట్రల్ ట్రావెన్ కోర్ ప్రాంతంలో నివసించిన ఇత్తిక్కారపకి అనే దొంగ కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇతను అరవీరభయంకరుడైన దొంగట. అయితే డబ్బున్నవారిని దోచేసి, పేదలకు పంచే మంచి దొంగని అంటున్నారు. ఈ పాత్రకోసం మోహన్‌లాల్ బరువు పెరిగారు. సినిమాలో నవిలిన్ పౌలి అనే అతను హీరోగా నటిస్తున్నాడు. ఒకవిధంగా ఈ చిత్రం ఓ దొంగ బయోపిక్ అని భావించవచ్చు.



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సినీప్రముఖులు ఎఫ్.డి.సి. చైర్మన్ రామ్మోహన్‌రావు, నటులు నరేష్, ఏడిద శ్రీరాం, నాగినీడు, పరుచూరి వెంకటేశ్వరరావు, ఆర్.నారాయణమూర్తి తదితరులు

బెంగాలి భామతో నారా రోహిత్


దర్శన బానిక్

టాలీవుడ్‌కు తెలుగేతర నాయికల దిగుమతి కొనసాగుతోంది. హీరోలు తమపక్కన ఇతర భాషలకు చెందిన మోడల్ లేదా నటిని ఎంపి కచేయ మని నిర్మాతను కోరుతు న్నారు. నిర్మాణంలో ఉన్న దాదాపు యాభై చిత్రాల్లో హీరోయిన్లుగా వీళ్ళే నటిస్తున్నారు. తాజాగా నారా రోహిత్ నటిస్తున్న ఆటగాళ్లు అనే సినిమా షూటింగ్ జరుగుతోంది. దీనికి పరుచూరి మురళి దర్శకుడు. యాక్షన్, థ్రిల్లర్ నేపథ్యంలో తీస్తున్నారు. ఇందులో నాయికగా బెంగాలి భామ దర్శన బానిక్‌ను ఎంపికచేశారు. దీనికి సంబంధించిన చిత్రీకరణ కూడా మొదలైంది. ఫండ్స్ మూవీ క్రియేషన్స్ పతాకంపై వాసిరెడ్డి రవీంద్ర, వాసిరెడ్డి శివాజీ, మక్కెన రాము, వడ్లమూడి జితేంద్రలు సంయుక్తంగా ఆటగాళ్లు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో జగపతిబాబు ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

వినూత్న కథతో తొలి ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఆయన రూపొందించిన అ..! శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. అన్ని కేంద్రాల నుంచి సానుకూల స్పందన తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు ప్రశాంత్ వర్మ...అ..! విజయంపై తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ....సినిమా చూసిన ప్రేక్షకులు సాధారణంగా శుభాకాంక్షలు చెబుతుంటారు. కానీ అ..! చూసిన చాలా మంది కృతజ్ఞతలు అంటూ సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నారు. తెలుగులోనే కాక తమిళం, మలయాళం, అమెరికా నుంచి సినిమా బాగుందనే కాల్స్ వస్తున్నాయి. నేను గతంలో కొన్ని కమర్షియల్ చిత్రాలు చేయాలని సన్నాహాలు చేశాను. అవి సెట్స్ దాకా వెళ్లలేదు. అ..! కథను నానికి చెప్పినప్పుడు ఆయనే

సినిమా చూసి అ...! భినందిస్తున్నారు...

దర్శకుడు ప్రశాంత్ వర్మ



నిర్మాతగా ఉంటాననడం చాలా సంతోషమేసింది. ఇదొక కొత్త తరహా చిత్రమని ఆయన నమ్మారు. అందుకే ఎక్కడా రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మించారు. కథలో ముందు కాజల్ పాత్రే నా మనసులోకి వచ్చింది. ఆ తర్వాత ఒక్కోపాత్రను అల్లుకుంటూ వెళ్లాం. మొత్తం కథలో కొన్నిచోట్ల నేను చూసిన సంఘటనలు ఉన్నాయి. మానసిక కుంగుబాటు అతి పెద్ద సమస్యగా మారుతోంది. దాని గురించి చిత్రంలో చెప్పాం. అలాగే చైల్డ్ అబ్యూస్ లాంటి మరికొన్ని అంశాలను చూపించాం. పర్యావరణం గురించి చెట్టు మాట్లాడే సంభాషణలు కూడా సందేశాత్మకంగా చెప్పాలని రాసినవే. ఈ సినిమా రూపకల్పన వెనుక దర్శకుడిగా మంచిని చెప్పాలనే ప్రయత్నం ఉంది. సినిమా చూసిన వాళ్లలో కొంతమంది మళ్లీ వెళ్లి చూడాలి అనుకుంటున్నారు. దర్శకుడిగా నా ఆలోచన కూడా అదే. ఈ కథను పూర్తిగా విప్పి వివరంగా చెబితే మళ్లీ సాధారణ సినిమానే అవుతుంది. అందుకే సాంకేతిక అంశాలతో విభిన్నంగా చూపించాం. ఛాయాగ్రహణం,దుస్తులు, ఎడిటింగ్ ఈ సినిమా అతిపెద్ద ఆకర్షణలు అయ్యాయి. నా కొత్త చిత్రం గురించి కొద్ది రోజుల తర్వాత ప్రకటిస్తాను. అన్నారు.

నవతరం సినిమా సారథులు...!

కొత్త ప్రతిభతో నిరంతరం ప్రవాహంలా సాగుతుంటుంది చిత్ర పరిశ్రమ. వినూత్నమైన ఆలోచనతో నవతరం వస్తూనే ఉంటారు. వాస్తవానికి ఇలాంటి వాళ్లే పరిశ్రమ భవిష్యత్‌గా నిలుస్తారు. నవతరం చిత్ర సారథులు అవుతారు. ఎందరు తారలు పుట్టినా అది దర్శకుడి ఊహల్లోనుంచే. అందుకే దర్శకుడిని కెప్టెన్ ఆఫ్ ద షిప్ అంటూ పరిశ్రమ గౌరవించుకుంటుంది. తొలి చిత్రంతోనే భిన్నమైన సినిమాలు రూపొందించి ఈ గౌరవాన్ని మరింత తెచ్చుకుంటున్నారు మన కొత్త దర్శకులు. వాళ్ల చేతిలో టాలీవుడ్ భవిత భద్రంగా ఉందని నమ్మకం కలుగుతోంది....



మా సినిమా కొత్తగా ఉంటుంది అని చెప్పని చిత్ర బృందం ఉండదేమో. ఎవరికి వాళ్ల చిత్రం కొత్తగానే ఉన్నా...నిజంగా భిన్నంగా ఉండేవి కొన్నే. ఏడాదిలో విడుదలయ్యే దాదాపు రెండువందల చిత్రాల్లో ప్రేక్షకులకు సృజనాత్మకంగా ఆకట్టుకునేవి అరుదు. కొన్ని సినిమాలు పరిశ్రమను ఆశ్చర్యపరుస్తుంటాయి. అలాంటి చిత్రాలతో సంప్రదాయ మూసను మార్చేస్తున్నారు దర్శకులు. వెండితెరకు రావాలనుకునే వాళ్ల ఆలోచనా ధోరణిలో మరింత పరిపక్వత తీసుకొస్తున్నారు. కాలం కంటే కథలు ముందుండాలి అనే సూత్రాన్ని అక్షరాలా పాటిస్తున్నారు మన కొత్త దర్శకులు.

చారిత్రక కథాంశాలను తెరకెక్కించడం కత్తిమీద సాము. కానీ తొలి చిత్రానికే



అలాంటి భిన్నమైన ప్రయత్నం చేశారు దర్శకులు సంకల్ప్ రెడ్డి. 1971లో భారత్ పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. బంగ్లాదేశ్ విభజన నేపథ్యంలో దాయాదులు పోరుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంలో పాకిస్థాన్‌కు చెందిన అత్యాధునిక సబ్‌మెరైన్ పీఎన్ఎస్ ఘాజీని గూఢాచర్యం కోసం భారత జలాల్లోకి పంపింది పాకిస్థాన్ సైన్యం. ఈ సబ్‌మెరైన్‌ను మన నావికా దళం సాహోసేపేతంగా కూల్చేశారు. ప్రాణాలకు ఒడ్డి మన సైన్యం చేసిన సాహసాలను, నావికా దళ దేశభక్తినీ చూపించిందీ చిత్రం. తొలి చిత్రానికే ప్రశంసలు అందుకున్నాడీ యువ దర్శకుడు. రానా, తాప్సీ, కేకే మీనన్, అతుల్ కులకర్ణి ముఖ్య పాత్రల్లో నటించారు. త్వరలో అంతరిక్ష కథతో చిత్రాన్ని రూపొందిస్తూ మరో గొప్ప అడుగు వేయబోతున్నారు సంకల్ప్ రెడ్డి.



అర్జున్ రెడ్డి...కొన్నాళ్లపాటు తెలుగు యువత చర్చించిన సినిమా. తెలుగు సినిమా మూస ధోరణిని సమూలంగా మార్చేసిన సినిమా. ప్రతి విభాగంలో సంప్రదాయ పద్ధతుల హద్దులు చెరిపేసింది అర్జున్ రెడ్డి. ఈ చిత్రంలో ప్రతి సన్నివేశాన్నీ అత్యంత సహజంగా, సృజనాత్మకంగా సాంకేతికంగా తీర్చిదిద్దారు దర్శకుడు సందీప్ వంగా. విజయ్ దేవరకొండ, షాలినీ పాండే అభినయం అర్జున్ రెడ్డి ప్రాణంలా నిలిచింది. వైద్య విద్యార్థుల ప్రేమ కథ టాలీవుడ్‌లో సంచలన విజయం సాధించింది.



దర్శకుడు అయ్యేందుకు పుష్కరకాలం వేచి చూశారు వెంకీ అట్లూరి. ఆరేళ్లయితే తీవ్రంగా శ్రమించారు. ఇంత కాలం పడిన కష్టానికి తొలిప్రేమ రూపంలో ఘనమైన విజయమే దక్కింది. వరుణ్ తేజ్, రాశీ ఖన్నా జంటగా ఆయన రూపొందించిన తొలిప్రేమ ప్రేక్షకుల మనసు గెల్చుకుంది. అనుభవాలు ఎలాంటివైనా జీవితాంతం మోయక తప్పదంటూ చెప్పిందీ చిత్రం. సహజమైన సందర్భాలు, అనుభూతులతో ప్రతి ఒక్కరి ప్రేమ అనుభవాలను గుర్తుకుతెస్తోంది.

ప్రేమ కథనే కొత్తగా చెప్పి ఆకట్టుకున్నారు మరో దర్శకుడు వెంకీ కుడుముల.



ఆయన తాజా చిత్రం ఛలో మంచి విజయాన్ని అందుకుంది. నాగశౌర్య, రశ్మిక మండన్న జంటగా నటించారు. దర్శకుడి ఆలోచనలో నిజాయితీ ఉంటే ప్రేమ కథలు తప్పకుండా ఆదరణ పొందుతాయని చెప్పేందుకు తాజా ఉదాహారణ ఈ చిత్రం. కళాశాల ప్రేమ కథకు విభిన్న నేపథ్యాన్ని ఎంచుకున్న దర్శకుడు సినిమాలో కొత్తదనాన్ని తీసుకొచ్చాడు.

గతేడాది క్షణం చిత్రంతో థ్రిల్లర్ కథలకు టాలీవుడ్‌లో క్రేజ్ తీసుకొచ్చారు దర్శకుడు రవికాంత్ పేరేపు. ఓ పాప కోసం మొదలైన వెతుకులాట...ఎన్ని మలుపులు తిరిగిందన్న విషయాన్ని ఆసక్తికరంగా తెరపై చూపించారు. హాలీవుడ్ చిత్రాల్లో చూడగలిగే ఉత్సుకతను తెలుగు చిత్రంలో తీసుకురాగలిగారు.

అ...! వినూత్న కథను తెరకెక్కించారు కొత్త దర్శకుడు ప్రశాంత్ వర్మ. భిన్నమైన పాత్రలతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తోంది. ఇప్పటిదాకా చూడని కథా కథనాలతో కొత్త అనుభూతిని పంచుతోంది. నవతరం దర్శకుల్లోని వినూత్న ఆలోచనలు ఎలా ఉంటాయో ప్రశాంత్ వర్మ తన సినిమాలో చూపించారు.



తెలుగులో మలయాళ ఆనందం



కాలేజ్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం ఆనందం. సుమారు 4 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ మలయాళ చిత్రం 20 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడు ఇదే చిత్రాన్ని అదే పేరుతో తెలుగులో అనువదిస్తున్నారు. సుఖీభవ మూవీస్ పతాకంపై నిర్మాత ఎత్తరి గురురాజ్ తెలుగులో విడుదల చేస్తున్నారు. గణేష్ రాజ్ దర్శకత్వం వహించిన చిత్రమిది. ప్రేమమ్ ఫేమ్ నివిన్ పాల్ ఇందులో అతిథి పాత్ర చేశారు. ఇతర తారాగణం అంతా కొత్తవారే నటించారు. వీర వెంకటేశ్వర రావు, విఆర్‌బి రాజు, రవివర్మ చిలసువూరి ఈ చిత్రానికి సహ నిర్మాతలు.

నిర్మాత గురురాజ్ మాట్లాడుతూ ఆనందం కేరళలో పెద్ద విజయాన్ని సాధించింది. నాలుగింతల లాభాన్ని తెచ్చిపెట్టింది. తెలుగులో రీమేక్ చేయాలని చాలా మంది ప్రయత్నించారు. అయితే మన తెలుగు నేటివిటికి సరిపోయే అంశాలున్నాయని భావించి మేమే రిలీజ్ చేస్తున్నాం. కథ, కథనం సహతజ్వానికి దగ్గరంగా ఉంటాయి. ఇందులో ఉన్న ఇండస్ట్రీయల్ టూర్.. నాలుగు రోజుల్లో ఏం జ రిగింది? అనేది ఆసక్తికరం. మూడు లవ్‌స్టోరీలు ఆకట్టుకుంటాయి. సచిని వారియర్ సంగీతం అందించారు. మార్చిలో పాటలను, సినిమాను విడుదల చేస్తాం. హ్యాపీడేస్‌ని మరిపించే చిత్రం అవుతుందనే నమ్మకం ఉంది అన్నారు.